# లోకానికి నేనే వెలుగు




## జగద్గురువుల సాంఘిక లేఖలు
## మన దేశానికి అన్వయింపు

సంపుటి-44 జనవరి - మార్చి 2021 సంచిక - 1

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం

ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ పిల్లి అంతోని దాస్
ఫాదర్ దాసి సురేష్ కుమార్
ఫాదర్ కుర్మ తామస్

## గురువిద్యార్థుల బృందం

బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ కుమార్
బ్రదర్ మానూరి మార్కో
బ్రదర్ కల్లేపల్లి యేసుబాబు
బ్రదర్ సిగినం ప్రకాశ్
బ్రదర్ యానాద్రి బాలయేసు
బ్రదర్ కొప్పర డేవిడ్
బ్రదర్ గోన పీటర్
బ్రదర్ కంకిపాటి అనిల్
బ్రదర్ బొమ్ము మత్తయి
బ్రదర్ కదిరేపోగు జయన్న
బ్రదర్ రామంచ శరత్ కుమార్

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ॥ 100/- యం.ఓ., డి.డి.ల ద్వారా
St. John's Regional Seminary Society, Hyderabad
పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్:



**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013.
Ph: 040-27201427, 27200370, Fax: 27209505
e-mail: stjohnshyd2@gmail.com



Printed at : Jeevan Institute of Printing, 2/3 Sikh Village, Sec'bad

# లోకానికి నేనే వెలుగు

సంపుటి : 44 జనవరి–మార్చి 2021 సంచిక:1


## జగద్గురువుల సాంఘిక లేఖలు
## మన దేశానికి అన్వయింపు


**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**

ప్రధాన సంపాదకులు

**ఫాదర్ కొమ్మారెడ్డి మర్రెడ్డి**

సంచిక సంపాదకులు



భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం

రామాంతపురం, హైదరాబాదు–500 013

ఫోన్ : 040–27201427, 27200370

E-mail : stjohnshyd2@gmail.com

Website: stjohnseminaryhyd.org

# విషయసూచిక


**సంపాదకీయం ........................................................ 5**

**1. శ్రీసభ అపోస్తోలిక అధికార ప్రబోధ పత్రాలు ........................... 8**
*– ఫాదర్ కొమ్మారెడ్డి మర్రెడ్డి*

**2. పదమూడవ లియో పాపుగారు – సామాజిక నైతిక అధికార పత్రాల అంశాలు ........................................................ 14**
*– బ్రదర్ గుంట దేవకుమార్*

**3. పదకొండవ పయస్ పాపుగారు – సామాజిక నైతిక అధికార పత్రాల అంశాలు ........................................................** 24
*– బ్రదర్ శీలం విమలరాజు*

**4. పునీత ఇరవై మూడవ జాన్ పాపుగారు – నైతిక పరమైన విశ్వలేఖలు, పత్రాలు ........................................................ 43**
*– బ్రదర్ తాళ్ళూరి రాజీవ్*

**5. పునీత ఆరవ పౌలు పాపుగారు – నైతిక పరమైన సాంఘిక విశ్వలేఖలు, పత్రాలు ........................................................ 59**
*– బ్రదర్ గంగారపు అనుకిరణ్*

**6. పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు – సాంఘిక అధికార పత్రాలలోని నైతిక అంశాలు (1) ........................................................ 82**
*– బ్రదర్ తెర్లాపు యేసు*

**7. పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు – సాంఘిక అధికార పత్రాలలోని నైతిక అంశాలు (2) ........................................................ 97**
*– బ్రదర్ కురెళ్ల వినోద్‌బాబు*

**8.** పదహారవ బెనెడిక్ట్ పాపుగారు – శ్రీసభ సాంఘిక అధికార పత్రాల అంశాలు ........................................ **113**


*– బ్రదర్ బొడ్డు వినయ్*

**9.** ఫ్రాన్సీస్ పాపుగారు – నైతిక పరమైన సాంఘిక విశ్వలేఖలు, పత్రాలు ........................................ **126**


*– బ్రదర్ కచ్చా వేళాంగణిరాజు*

**10.** విశ్వాస సిద్ధాంత సభ – శ్రీసభ సాంఘిక నైతిక విశ్వలేఖలు, పత్రాలు ........................................ **145**

*– బ్రదర్ వెలగడ బాలరాజు*

# సంపాదకీయం



ప్రపంచంలోని ఏ సంస్కృతిలోనైనా మనిషి చనిపోయే టప్పుడు పలికిన చివరి మాటలను గొప్ప సందేశంగా భావిస్తాము. ఆ మహానుభావులు పలికిన మాటలు జీవితాన్నే మార్చేస్తాయి లేదా జీవన విధానంలో మలుపులు తెస్తాయి. ఆ ఆఖరి మాటలు జీవితాన్నే మలుచుకునేలా దోహద పడతాయి. మన జీవితాన్ని నెమరువేసుకుంటే, కొందరు తమ సందేశాన్ని ఆకులమీద, చెట్ల బెరడు మీద, కొందరు కొండలమీద, రాళ్ళమీద చెక్కుతారు. ఇంకొందరు విజ్ఞాన విహార, తీర్థయాత్ర స్థలాలకు వెళ్ళి, కోటలమీద, గోడల మీద, గోపురాల మీద తమ పేర్లను, ప్రేమ సందేశాలను వ్రాస్తారు. చాలా వరకు ఆ పేర్లు వాక్యాలు, సందేశాలు కాలక్రమేణా కనుమరుగైపోతాయి, కాని కొన్ని మటికి అలాగే చెరిగిపోకుండా నిలిచిపోతాయి.

సందేశాలను ఇతరులకు తెలియజేసేవారు. రాజులకాలంలో, మనము పుస్తకాలల్లో చదివిన విధంగా, సినిమాల్లో చూసిన విధంగా, దేవుల్ల–దేవదూతల కాలంలో సందేశాన్ని పక్షుల ద్వారా, రాయబారుల ద్వారా పుష్పక విమానాల ద్వారా పంపించటం జరిగేది. మరి ముఖ్యంగా రాజలకాలంలో డప్పుకొడుతూ సందేశాన్ని చాటింపు వేసేవారు. నా అనుభవ అవగాహనతో, నాకు తెలిసినప్పటి నుండి మన సందేశాన్ని, మన భావాలను లిఖిత రూపంలో పోస్టుకార్డు (Post Card) ద్వారా, అటు తరువాత బునుగు రంగులో ఉన్న ఇన్‌ల్యాండ్ ఉత్తరం (Inland Letter) ద్వారా పంపేవారు. అదేకాలంలో టెలిగ్రామ్ (Telegram) సేవలు ఉండేవి. వీటి ద్వారా చిన్న చిన్న సందేశాలను ఎంతో తొందరగా పంపేవారు. అటు తరువాత పేజర్ (Pager) అనే బిప్ బిప్ శబ్దముతో ఎలక్ట్రానిక్ సందేశం పేజర్ స్క్రిన్ మీద

కనిపించేది. ఆ పేజర్ ఉన్నవారు ఎంతో గర్వంగా ఫీల్ అయ్యేవారు, దాన్ని చూసినవారు ఆశ్చర్యానికి గురయ్యేవారు. అదే సమయంలో టెలిఫోన్ నంబరు అనుబంధంతో టెలిఫాక్స్ (Telefax) ద్వారా చిన్న సందేశాలు మొదలుకాని మోతాదు సందేశాలను కాగితాల రూపంలో ఒకరికొకరు పంపుకునేవారు. ఈ మాధ్యమం ద్వారా కూడా క్షణాలల్లో సందేశాలను ఇతరులకు పంపేవారు. ఎప్పుడతే ఎలక్ట్రానిక్ విభాగం అభివృద్ధి చెందిందో, అంతే వేగానికి అదుపులేకుండా పోయింది. సెల్‌ఫోన్ రావటంతో, ఇంకా ఇంటర్‌నెట్‌తో స్మార్టు ఫోన్ రావటంతో సందేశం పంపించే ప్రక్రియ చెప్పలేనంత, వర్ణనకు, సరిపోని వేగంతో అభివృద్ధి చెందింది. ఇంటర్‌నెట్‌లో స్మార్టు ఫోన్ రావటంతో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లుగా, టీవీలు, రేడియోలు, టార్చులైట్లు అన్ని కూడా నిరూపయోగమనిపించాయి. పూర్వకాలంలో కరెంట్‌పోతే, లాంతర్ ఎక్కడ, దీపం ఎక్కడ, అగ్గిపెట్టె ఎక్కడ అని వేదికేవారు. కాని ఇప్పుడు కరెంట్ పోయిన వెంటనే సెల్‌ఫోన్‌లో టార్చులైట్ వెలుగుతుంది. ఇలా ఇన్ని మాధ్యమాల ద్వారా మానవులు తమ సందేశాలను ఒకరితో ఒకరు పంచుకోవటం జరుగుతుంది.

శ్రీసభలో దైవసందేశం ప్రజలను ఎన్నో విధాలుగా చేరుతుంది. తండ్రి దేవుడు స్వయంగా తన ప్రజలతో మాట్లాడినారు. బైబుల్ చెపుతున్న విధంగా, దేవుడు సాక్షాత్తూగా, ప్రత్యేకంగా అబ్రహాముతో, మోషేతో, ఏలియాతో, యోనా ప్రవక్తతో, ఇర్మియాతో మాట్లాడినారు. ఇంకా తండ్రి దేవుడు ఇశ్రాయేలు ప్రజలతో, రాత్రివేళ మండుచున్న అగ్నిరూపంలో, పగలు నల్లని మబ్బులలో తన సందేశాన్ని తెలియ జేసేవారు (నిర్గమ 13.21) అటు తరువాత తండ్రి దేవుడు స్వయంగా తన కుమారుని ద్వారా మాట్లాడినారు. పౌలుగారు గలతీయులకు వ్రాసిన లేఖలో ఇలా అన్నారు. "కాలము పరిపక్వము అయినపుడు దేవుడు తన కుమారుని పంపెను" (గలతీ 4:4). ఇలా తండ్రి దేవుడు క్రీస్తు ప్రభువు బోధనలద్వారా, అద్భుతాల ద్వారా, సంఘటనల ద్వారా, ఉపమానాల ద్వారా మాట్లాడెను. ఇలా దేవుడు కళల ద్వారా, దర్శనాలద్వారా, వాణితో సంభాషించేవారు. తండ్రి దేవుడు ఇపుడు క్రీస్తు ఆధ్యాత్మిక శరీరమైన, శ్రీసభ ద్వారా తన విశ్వ సంఘ కాపరుల ద్వారా, ప్రాంతీయ

పీఠాధిపతులద్వారా, గురువుల ద్వారా, స్థితిగతుల ద్వారా, సందేశాన్ని శ్రీసభ లేఖల ద్వారా మాట్లాడుతున్నారు.

ఈ సంపుటిలో దేవుడు శ్రీసభ ద్వారా, తమ విశ్వ సంఘకాపరుల ద్వారా, శ్రీసభ లేఖల్లో మట్లాడారు అని తెలుపుతుంది. శ్రీసభ అనునది క్రీస్తు ఆధ్యాత్మిక శరీరమే, క్రీస్తు ప్రభువే స్వయంగా పాపుగార్ల అధికార పత్రాలద్వారా మానవులతో మాట్లాడతారని విశ్వసిస్తున్నాము. ఈ సంపుటిలో లేఖలన్ని వ్యాసాలన్ని సాంఘిక, నైతిక విషయాలను తెలియజేస్తుంది. ఈ అధికార పత్రాలన్ని కూడా భారతదేశపు స్థితిగతులకు అన్వయించుకునేలా వ్యాసాలు వ్రాసారు. ఫాదర్‌గారు బ్రదర్ల సహకారంతో ఈ అంశాలను వ్రాయటానికి ప్రేరేపించిన దేవాది దేవునకు కృతజ్ఞతలు. ఎంతో క్షున్నంగా చదివి, భాష, అచ్చు దోషాలను సవరించిన ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్‌గారికి వందనాలు. ఎంతో నిష్ఠతో, ఇష్టంతో చదివి, విశ్లేషించి, ధ్యానించి, వ్యాసాలను రచించిన గురు విద్యార్థులకు నా వందనాలు. ఇంకా ఈ సంపుటికి దోహద పడినవారు శ్రీమతి నజరేతు టీచరుగారు మరియు బాలరాజుగారు, ఇంకా ముద్రణ విషయములో సహాయపడిన జీవన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రింటింగ్ డైరెక్టరు ఫాదర్ మెట్టు జయరాజుగారికి మరియు వారి సిబ్బంధికి వందనాలు. ప్రియ పాఠకులారా! ఈ సంపుటిని చదవటం ద్వారా మన ఆధ్యాత్మిక ఆలోచనలు విశాలమైతాయి, శ్రీసభ మీద, పాపుగార్ల మీద గౌరవం పెరుగుతుంది. ఇంకా ఎన్నో అధికార పత్రాలు చదవాలని తలంపులు వస్తాయి. తల్లి శ్రీసభ కోసం అందరు శ్రమించి అభివృద్ధి చేద్దాం.


**ఇట్లు ప్రభు సేవలో**

**ఫాదర్ కొమ్మారెడ్డి మర్రెడ్డి**

**సంచిక సంపాదకులు**

# 1. శ్రీసభ అపోస్తోలిక అధికార ప్రబోధ పత్రాలు

– ఫాదర్ కొమ్మారెడ్డి మర్రెడ్డి



శ్రీసభ అనునది క్రీస్తు యొక్క ఆధ్యాత్మిక శరీరం (The Mystical body of Christ). ఈ శ్రీసభ సార్వజనీనమైనది, దృఢమైనది. శక్తివంతమైనది. శ్రీసభలో ఎన్నో విభాగాలు ఉన్నాయి. ఎలాగైతే ఒక రాష్ట్రంలోను, దేశంలోను పరిపాలన విభాగాలుంటాయో శ్రీసభలో కూడా బోధనా విభాగం ఉంటుంది, దానినే మనం లతీను భాషలో 'మజిస్టేరియుమ్' (Magisterium) అని సంబోధిస్తారు. 'మజిస్టేరియుమ్' అనగా శ్రీసభ అధికార బోధనా విభాగం. ఈ బోధనా విభాగంలో ముఖ్యమైనవారు పాపుగారు. మేత్రానులు, గురువులు, గృహస్త కతోలికులు. ఈ శ్రీసభ అధికార బోధనా విభాగం ఇచ్చే లేఖలను మనం శ్రీసభ అపోస్తోలిక అధికార ప్రబోధ లేఖలు లేదా శ్రీసభ పత్రాలు అని పిలుస్తాము.

శ్రీసభలో ఉన్న ప్రతి కతోలికుని విశ్వాస, ఆధ్యాత్మిక, నైతిక జీవితాన్ని క్రీస్తు బాటలో నడపడానికి, క్రీస్తు విలువల ప్రకారం జీవించటానికి ఈ పత్రాలను శ్రీసభ రచిస్తుంది. శ్రీసభ తమ అధికార బోధనలను దోషరహిత బోధనలుగా పేర్కొంటుంది. ఆధ్యాత్మిక, నైతిక విషయాల్లో శ్రీసభ దోషరహిత ప్రబోధం చేస్తుందని విశ్వసిస్తాము. దానినే మనం ఆంగ్లములో ఇన్‌ఫాలిబిలిటి (Infallibility) అని పిలుస్తాము, అంటే దోషరహితము. శ్రీసభ విశ్వాసపరంగా, నైతిక పరంగా తప్పు, అసత్యం ఎందు బోధించదు అంటే ఇది క్రీస్తు ఆధ్యాత్మిక శరీరం కాబట్టి. మనం హెబ్రీ 4:15 చూస్తే మన బలహీనతలను గూర్చి సానుభూతి చూపలేని వ్యక్తి కాదు మన ప్రదాన యాజకుడు. అంతేకాక మనవలెనే అన్ని విధములుగా శోధింపబడి, పాపము చేయని

వ్యక్తి మన ప్రధాన యాజకుడు. అందుకే శ్రీసభ నైతిక, ఆత్మీయ విషయాలపై పొరపాటు చెయ్యదు. అదేవిధముగా మనం ద్వితీయ వాటికన్ మహాసభ అధికార పత్రమైన 'ఆధునిక ప్రపంచములో శ్రీసభ' సంఖ్య 22లో చూస్తే "ఆయన (క్రీస్తు) సంపూర్ణ మానవుడుగా జీవించాడు, మానవ హస్తాలతో శ్రమించాడు, మానవ మేధస్సుతో ఆలోచించాడు. మానవుడి మనస్సుతో స్పందించాడు. మానవ హృదయంతో ప్రేమించాడు. అలా కన్య మరియు కుమారుడుగా జన్మించిన యేసుప్రభువు మమ్మూర్తులా మనలాగే జీవించాడు. ఒక పాపం విషయంలో మినహాయిస్తే మిగతా అన్నింటిలోనూ మన లాంటి మనిషిగానే బతికాడు. మనలో ఒకడై నిలిచాడు". శ్రీసభయే క్రీస్తు అయితే ఎలా తప్పు చేస్తుంది. విశ్వాస నైతిక విషయంలో మీరే ఆలోచించండి.

ఒక అంశాన్ని, లేదా సమస్యను లేదా ఒక దేశ ఆధ్యాత్మిక విషయాన్ని శ్రీసభ అధికార పూర్వకంగా రచిస్తే దానినే శ్రీసభ అధికార పత్రాలు లేదా లేఖలు అని పిలుస్తాము. వీటిలో ఎన్నో రకాల పత్రాలు ఉన్నాయి. ఆ అంశం యొక్క యోగ్యతనుబట్టి, వ్రాసిన వారిని బట్టి పత్రానికి కూడా విలువ ఉంటుంది. ఇలా శ్రీసభ అధికార పత్రాలు ఉన్నాయని ఏదో కొంతమందికి మాత్రమే తెలుసని నేను భావిస్తున్నాను. చాలామందికి తెలియదు. చాలాసార్లు ఈ అధికార పత్రాలు లతీను, ఇటాలియను, ఫ్రెంచి, స్పానిష్, ఆంగ్లములో వస్తాయి కాబట్టి మన ప్రాంతీయ వాసులకు అవి అర్థం కావు. ఇంకా తెలుగులో తర్జుమా చేసేటప్పటికి ఎనితో కాలం పడుతుంది. చాలా వరకు ఈ శ్రీసభ అధికార పత్రాలను గురు విద్యాలయంలో పనిచేసే అధ్యాపకులు, ఆచార్యులు బోధకులు తరచుగా వాడతారు. ఇంకా వీటిని వేదాంత సత్యాలపై, క్రైస్తవ అంశాలపై లోతుగా అధ్యయనం చేసేవారు. వీటిని తమ వ్రాతల్లో వాడతారు. గురుహస్త క్రైస్తవులకు చాలా తక్కువ తెలుస్తుంది. ఈ శ్రీసభ అధికార పత్రాల గూర్చి, వాటి వ్యత్యాసం గూర్చి తెలుసుకునే ముందు, ఈ అధికార పత్రాలను ఏఏ పేరుతో పిలుస్తారో చూద్దాం.

1. శ్రీసభ అధికార పత్రాలు – Encyclicals
2. శ్రీసభ అధికార పత్రాలనంతర ప్రోత్సాహ పత్రాలు – Apostolic Exhortations
3. పాపుగారి / మేత్రానుల సమావేశాంతర పత్రాలు – Post Synodal documents

4. పాపుగారి అధికార ముద్రణా శాసనాలు – Papal bull
5. పాపుగారు ఇతర దేశాలను సందర్శించిన / వీడ్కోలు చెప్తూ ఇచ్చిన సందేశం– Pope's message on visit to other countries.
6. రోము నగరి విశ్వకాపరి సందేశపు లేఖలు – Pastoral Letters of Pope
7. సందర్శకులనుద్దేశించి బుధవారపు సందేశం – Pope's message to Wednesday audience.
8. త్రికాల జపాంతర సందేశం – Pope's message after Angelus.
9. పాపుగారి స్వీయ చొరవతో శ్రీసభ చట్టంలాంటి ప్రభావం కలిగిన నియమము – మోతు ప్రోప్రియో Motu proprio.

శ్రీసభ అధికార పత్రాలలో ఎక్కువ శ్రమ, కారణం పాపుగారిదే. పాపుగారు అనువారు రోమునగరపు మేత్రాసనానికి ఒక పీఠాధిపతులు మరియు విశ్వ కతోలిక శ్రీసభకు అధిపతి మరియు పాలనకర్త. రాజకీయపరంగా వాటికన్ నగరమునకు అధినేత మన పాపుగారు. పాపుగారు అనుపదం గ్రీకు పదమైన 'పప్పాస్' అను అప్యాయకరమైన పథం నుండి వచ్చింది. అందుకే 'పప్పా' అంటే నాన్న, తండ్రి అనునది. ఈ పదం నుండే 'పోప్' వచ్చింది. దీనినే మనం తెలుగులో 'పాపుగారు' అని సంబోధిస్తున్నాము మరియు వ్రాతల్లో చూపిస్తున్నాము. పాపుగారు అంటే తండ్రి, నాన్న, డాడి అను పదాలు ప్రేమపూర్వకంగా అనిపిస్తాయి, వినిపిస్తాయి 3వ శతాబ్దం నుండియే మేత్రానులను తండ్రి, నాన్న అని పిలిచేవారు. నేటికిని మన బిషప్స్‌ని, మేత్రానులను 'తండ్రిగారా, అని సంబోధిస్తున్నాము. కాని 11వ శతాబ్దం నుండి ఈ 'పాపుగారు' అను పదం కేవలం రోము నగరపు మేత్రానులకే పరమితం అయ్యింది.

పాపుగారు తమ బోధనా అధికార పథమని అపోస్తుల హస్త అభ్యంగణము ద్వారా పొందారని మనం విశ్వసిస్తున్నాము. మన మొదటి పాపుగారు పునీత పేతురుగారు (మత్తయి 16:18–19). మరి ఆయన తరువాత ఆ పదవిని స్వీకరించి, పాలించిన వారందరిని పాపుగార్లుగా పిలుస్తున్నాము.

అపోస్తోలిక ప్రబోధ ప్రతాలు ఎంటివి? వాటిని గూర్చి వివరిస్తూ, అవగాహణ పెంచుకుందాం.

## 1. పాపుగారు మేత్రానులకు అధికారపూర్వకంగా వ్రాసిన కాపరి పత్రం (Encyclical)

పాపుగారు విశ్వకతోలిక శ్రీసభకు విశ్వాస సత్యాలమీద, నైతిక అంశాల మీద ఇంకా క్రమబద్ధమైన జీవితం మీద కాపరి లేఖలు వ్రాసేవారు. విశ్వలేఖలలో ఇవి ముఖ్యమైనవి. ఎందుకంటే వీటిని మేత్రానులను, సంఘ విశ్వాసులనుద్దేశించి వ్రాసిన పత్రాలు కాబట్టి. విశ్వకాపరియైన పాపుగారు మొట్టమొదట పత్రం 'ఉబిప్రీయుమ్' (Ubi Primum)గా పేర్కోనబడుతుంది. దీనిని 14వ బెనెడిక్ట్ పాపుగారు 1940లో వ్రాసారు. ఈ విశ్వకాపరి పత్రాలు 9వ పాయస్ పాపుగారి సమయంలో ప్రబలం అయ్యాయి. అన్ని విశ్వకాపరి పత్రాలలోకెల్లా 'భూమి మీద శాంతి (పాచెమ్ ఇన్ తెర్రిస్) అను పత్రం చాలా పెద్దది. దీనిని 23వ జాన్ పాపుగారు వ్రాసారు.

## 2. శ్రీసభ అధికార పత్రాలనంతరం ప్రోత్సాహ పత్రాలు (Apostolic Exhortations)

విశ్వకాపరి కతోలిక ప్రజలకు వ్రాసిన అధికార పత్రంలో నుండి ఒక ఆధ్యాత్మిక, నైతిక అంశాన్ని లేదా ఒక సుగుణాన్ని తీసుకొని దాన్ని క్రైస్తవ జీవితంలో అందరు పాటించాలని ఉత్తేజపరిచే పత్రాలనే మనం అధికార పత్రాలనంతర ప్రోత్సాహ పత్రాలు లేదా అపోస్తోలిక ఎస్కోటేషన్ అని పిలుస్తారు. ఈ పత్రాలు ఆధ్యాత్మిక సిద్ధాంతములను గూర్చి లేదా శ్రీసభ చట్టపరమైన అంశాల మీద అధ్యయనం చెయ్యదు.

## 3. పాపుగారి మరియు మేత్రానుల సమావేషాంతర పత్రాలు (Post-Synodal Documents)

పాపుగారు వ్రాసిన విశ్వకాపరి లేఖలో వచ్చిన అంశాలను ముఖ్యంగా సుగుణాలను తీసుకొని, ప్రాంతీయ మేత్రానులతో పాపుగారు సమావేశమై, అంశంపై ప్రార్థించి, ధ్యానించి, అధ్యాయనంచేసిన తరువాత వ్రాసిన పత్రమే సమావేశానంతర పత్రాలు అని అంటారు. కొన్ని సందర్భాలల్లో, శ్రీసభను పట్టి పీడిస్తున్న సమస్యను కూడా తీసుకుని, మేత్రానుల సమావేశమై, విశ్లేషించి వ్రాస్తారు. ఇక్కడ సమావేశములో

మేత్రానుల ప్రాంతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక ఆచరణా పద్ధతులను కూడా జోడిస్తారు ఈ పత్రాలల్లో.

### 4. పాపుగారి అధికార ముద్రణా శాసనాలు (Papal bull)

ఆంగ్లములో మనం బులిటిన్ (Bulletin) అను పదం విన్నాము. బులిటిన్ అంటే ఒక చిన్న అధికారపరమైన శాసనం లేదా వార్తల సారాంశం. ఈ 'బులిటిన్' అను పదం 'బుల్' అను పదం నుండి వచ్చింది. ఈ పేపల్ బుల్ (పాపుగారి ముద్రణా శాసనం ఏదైనా అంశాన్ని వివరించే చట్టపరమైన పత్రం. అపోస్తోలిక రాజ్యాంగం (పేపల్ బుల్) సాధారణంగా శ్రీసభ చట్టంలో మార్పు చేయడానికి లేదా విశ్వాస మరియు నైతిక అంశాలను నిశ్చయాత్మకమైన దాన్ని నిర్వచించడానికి లేదా మతపరమైన అంశాలను కొన్ని స్థితిగతులలో మార్పులు చట్టం ప్రకారం తీసుకురావటానికి ఈ పత్రాలను వ్రాస్తారు. ఈ చట్ట మార్పులపై సీసం ముద్ర వేస్తారు. ఆ ముద్రమీద పాపుగారి చిహ్నం మరియు పునీత రాయప్ప, చిన్నప్పల ముఖ బొమ్మలు ఉంటాయి.

### 5. పాపుగారు దేశాలను సందర్శించుట, ముగింపు వేళలో ఇచ్చే సందేశాల పత్రాలు (Pope's message on arrival and departure from any country)

పాపుగారు విశ్వశ్రీసభకు కాపరి. కతోలికులందరు ఆయన ఆధీనంలోనే నడవాలి, క్రైస్తవ జీవితం జీవించాలి. ఈ క్రమంలో పాపుగారు వాటికన్ అధికారిగా, విశ్వశ్రీసభకు ఆధ్యాత్మిక కాపరిగా ఇతర దేశాలను సందర్శించినపుడు, ఆ దేశాలనుండి వెళ్ళిపోయే ముందు, ఆ దేశ స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని, చెప్పే సందేశాలను చిన్నపాటి పత్రాలుగా భావిస్తారు.

### 6. పాపుగారు రోమునగర కాపరిగా, పాలక పత్రాలు అన్ని మేత్రాసనాలకి పంపటం (Pastoral Letters of Pope)

మామూలుగా ప్రాంతీయ మేత్రానులు తమ ప్రజలనుద్దేశించి కాపరి లేఖలు వ్రాస్తూ ఆధ్యాత్మిక అంశాలను ప్రోత్సహిస్తారు. అలాగే పాపుగారు రోము నగరానికి

ఒక మేత్రానులు కాబట్టి ఈ రోములో ఉన్న కార్డినల్స్‌కి, మేత్రానులకు, ఇంకా విశ్వాసులకు లేఖ వ్రాస్తారు. దీనినే మన విశ్వకాపరియైన పాపుగారు, రోమునగరి మేత్రానులుగా కాపరి లేఖలు వ్రాస్తారు.

### 7. సందర్శకులనుద్దేశించి బుధవారపు సందేశం (Pope's message to Wednesday audience)

ప్రతిరోజు లెక్కకందని సంఖ్యల్లో పర్యాటకులు, సందర్శకులు, యాత్రికులు ఎందరో సెయింట్ పీటర్స్ స్కేరులో సమావేశమైనపుడు పాపుగారు ఏదో ఒక అంశంపై సందేశిస్తారు. దీనిని కూడా మనం ఒక అధికారపత్రంగా భావిస్తాము.

### 8. త్రికాల జపాంతరం చెప్పే సందేశం (Message after Angelus)

మామూలుగా పాపుగారు పై అంతస్తులో ఉన్న ఒక కిటికి నుండి బైబిలు సందేశం చదివి, దానిమీద ధ్యానం సందర్శకులతో పంచుకొని, అటు తరువాత త్రికాల జపము చెప్పి, అందరిని పలకరిస్తారు. అప్పుడు ఆ సందర్శకులు 'వివా పాపా' అనగా పాపుగారికి జై కొడుతూ వెళ్ళిపోతారు. ఇలా మాట్లాడిన అంశం కూడా అధికార పత్రం లాంటిదే.

### 9. పాపుగారి స్వీయ చొరవతో శ్రీసభ చట్టం లాంటి ప్రభావం కలిగిన నియమం (మోతు ప్రోప్రియో–Motu Proprio)

ఈ మోతు ప్రోప్రియోని సువస్పాంతే (Sua Sponte) అంటే స్వీయ నిర్ణయం అని అర్థం. ఎవరు కోరినా, కోరకపోయినా, పాపుగారిని పలాన చట్టం, పలాన ప్రాంతానికి చెయ్యాలనిపిస్తే, తాను సంతకం చేసి, ముద్రవేసి, చట్టంలా శాసిస్తారు. దీనికి చట్టపరమైన ప్రభావం ఉంటుంది. మొట్టమొదటి మోతు ప్రోప్రియో 8వ ఇన్నోసెంట్ పాపుగారు 1484లో ప్రకటించారు.

# ౨. పదమూడవ లియో పాపుగారు - సామాజిక నైతిక అధికార పత్రాల అంశాలు

- బ్రదర్ గుంట దేవకుమార్



## జీవిత చరిత్ర: బాల్యం-చదువులు

రోమ్ నగరానికి దగ్గరలో కార్పినితో రోమన్‌లో మార్చి 2, 1810న జన్మించారు. ఏడుగురు సంతానంలో ఇతడు ఆరవ కుమారుడు. తండ్రి కౌంటులుడోవికో పిస్సీ, తల్లి అన్నా ప్రొస్పిరిభజి లియోగారి అసలు పేరు, విన్‌సెన్‌జ్ గేయోచినో పీస్సీ. ఇతడు తన సహోదరుడు గేయుస్పితో) కలిసి వెట్టిబ్రోలో ఉన్న యేసుసభ కళాశాలలో చదువుకున్నాడు. 11 సం॥ల ప్రాయంలో లతీను భాషలో పద్యాలను వ్రాసి తన ఆనందాన్ని వ్యక్త పరిచాడు. 18 ఏళ్ళ వయస్సులో లౌకిక గురువుగా ఉండ నిర్ణయించు కున్నాడు. కాని వీరి సహోదరుడు యేసుసభలో) చేరుకున్నాడు. ఇతడు (లియోగారు) రాజ్యాంగము, న్యాయశాస్త్రంపైన పట్టు సాధించి, బహుమానం పొందినాడు. అలానే వాటికన్ అధికారులు యొక్క వృష్టికి చేరుకున్నాడు. 1836న, డినోబిలో విశ్వవిద్యాలయం నుండి సాంఘిక, తత్త్వశాస్త్రంలో పండితుడిగా పట్టాను పొందినాడు.

## పదమూడవ లియో పాపుగారి జీవితంలో యథార్థ సంఘటనలు

13వ లియో పాపుగారు డిసెంబరు 31, 1837న గురువుగా అభిషిక్తులు అయినారు. కానీ, ఇతడు గురువు కాకముందే, ఫిబ్రవరి 14, 1837లో గ్రిగోరి పాపుగారి వ్యక్తిగత పరిచారక మతాధికారిగా ఎన్నుకోబడ్డారు. (27 ఏళ్ళ వయస్సులో). స్వల్పకాలంలోనే (బెనివెన్‌ట్)కి అపోస్తలిక ప్రతినిధి అయినారు. ఆ తరువాత

పెరూగీయాకు బాధ్యతలు నిర్వహించారు. జనవరి, 1843లో బ్రుసెల్స్‌కు నూన్సియోగా నియమించబడ్డారు. 1853లో 9వ భక్తినాధ పాపుగారిచే కార్డినల్‌గా ఎన్నికయ్యారు.

**పాపుగారిగా ఎన్నిక**

రష్యాకు, టర్కీకి మధ్య 1877-1878లో యుద్ధం జరుగుతోంది. జనవరి 9, 1878లో ఇటలీ రాజు విక్టర్ ఇమ్మానుయేలు-2 మరణించాడు. ఇది ఒక గొప్ప కలవరంగా మారింది. అయితే అదే సంవత్సరంలో ఫిబ్రవరి 7న, 9వ పయస్ పాపుగారు మరణించారు. ఆ దేశంలోగల ఒకవార్తా పత్రిక (Liberal News Paper) తరచుగ ఇటలీ రాజ్యం, నెమ్మదిగా వాటికన్‌ను ఆక్రమించుకోవాలి అని పరోక్షంగా సూచించేది. అయితే, అప్పుడు జరిగిన చర్చికాన్క్లావులో ఎన్నో అంశాలతో పాటు, నూతన పాపుగారిగా, కార్డినల్ పీస్‌గారిని మార్చి 3, 1878న ఎన్నుకొన్నారు. పేరు, పదమూడవ లియో పాపుగారు పేరు ధరించి, స్వీకరించి 1878 నుండి 1903 వరకు 25 సం॥లు శ్రీసభను పాలించారు. ఈయన, తన సంఘ సంస్కరణలకు, కార్మికుల హక్కులు గూర్చి పాటుపడిన వ్యక్తిగా గుర్తింపు కలిగియున్నారు. రోమన్ కతోలిక సంఘం ఇతడి పాలనలో ప్రపంచ దేశాలలో ప్రసిద్ధిగాంచింది. మధ్యయుగంలో లేని ప్రఖ్యాతిని తిరిగి సంతరించుకుంది.

**రాజకీయ పరమైన పునరుద్ధరణలు**

68 సం॥రాల ప్రాయంలో పేరు ప్రతిష్ఠ గాంచిన కతోలిక సంఘంనకు జగద్గురువుగా ఎన్నుకోబడ్డారు. అప్పట్లో వాటికన్‌కు, అధిక సంఖ్యలో ఐరోపా దేశాలకు మధ్య ఎక్కువ ఒత్తిడి, కతోలిక రాజకీయ సంఘాలు ఆయా దేశాలలో గట్టి స్థానాలలో లేకపోవడం ఒక సమస్య. అలాగే వాటికన్‌కు ప్రజాస్వామ్య దేశాలకు మధ్య స్నేహ సంబంధాలు లేకపోవటం కూడా ఒక సమస్య. చర్చిలలోనే రెండు వేరు వేరు గుంపులుగా భిన్నమైన ఆలోచనలతో వాటికన్, ఇటలీ. వీటిమధ్య వ్యతిరేక భావాలు ఉండటం గమనించాలి. లియో పాపుగారు చేసిన మొదటి కార్యాచరణాలు, మత సంస్థలనుండి ఆస్తులను వేరు చేసి వాటిని ప్రభుత్వ పరం చేసారు. అలానే, మత ఉద్యోగాలను, మతాతీత విధానాలవైపు మళ్ళించారు. ఈవిధంగా, వేరు చర్చికి

వ్యతిరేకంగా ఉన్న రాజకీయలను నియంత్రించారు. వీరి సరిక్రొత్త భావాలతో ఎందరినో ఆకట్టుకున్నారు. ఏక రాజ్యాధిపత్యంను వీరు ఎక్కువగా ఇష్టపడేవారు.

## సాంఘుక సంస్కరణలు

లియో పాపుగారు, తమ జీవితంలో ఎన్నో సాంఘిక కార్యక్రమాలు, సంస్కరణలు ద్వారా సమాజంలో వెనుకబడిన కార్మికులు అణగారిన ప్రజలకై పాటుపడినారు. వీరి పాలనలో 88 విశ్వలేఖలు ద్వారా అనేక అంశాలపై చర్చించారు. వీరు వ్రాసిన రేరుంనోవారుం, విశ్వలేఖతో కార్మికుల హక్కులు గూర్చి మాట్లాడినారు. కార్మిక ప్రజలకు తగిన వేతనాలు సక్రమంగా అందేలాగున అధికారికంగా జగద్గురువులు అడగడం జరిగింది. కుటుంబ హక్కులు, వ్యక్తిగత ఆస్తుల గూర్చి కార్మిక సంఘాల ఐక్యమత్యం (Labour Union) కలిసి పనిచేసే వ్యవహార నిర్వహణలను (Co-operative Organizations) సమ్మతించారు. వీరు వ్రాసిన విశ్వలేఖ రేరుంనోవారుం, మే 15,1891న వెలువడింది. ఈ లేఖ ద్వారా ఆయన కర్మాగారం లో కార్మికులుగా మునిగిపోయిన బ్రతుకులు అణగారిన ప్రజల ఉద్ధరణకై చర్చి తరపున రచించారు. ప్రజలలో ఎక్కువగా చైతన్యాన్ని తీసుకు వచ్చింది ఈ లేఖ.

## 1. క్వామ్‌రెలీజ్యోసా (Civil Marriage Law)

జగద్గురువు 13వ లియో రోమన్ కతోలిక సంఘంను 1878 నుండి 1903 వరకు పరిపాలించారు. వీరు 93 ఏళ్ళు జీవించారు. "కార్మిక సభ్యుడు"గా వీరు ప్రసిద్ధిగాంచారు. ఆగస్టు 16, 1898లో "సాంఘిక వివాహ చట్టంపై" పెరూ దేశ క్రైస్తవ సహోదరులను ఉద్దేశించి, మత కట్టుబాట్లను, ఏ విధంగానైనా తీసిపోనీయక, సాంఘిక చట్టాలను అనుసరించడంలో వివేకంను ఇంకా మెండుగా కనబరచాలని తెలియజేస్తూ ఈ లేఖను రచించారు.

### 1.1. చారిత్రక నేపథ్యం

పెరూ కతోలిక విశ్వాసానికి కట్టుబడి నిలిచిన గొప్ప దేశమని ప్రశంసిస్తూ, పవిత్ర కార్యకలాపాలకు మద్దతును అపోస్తోలికస్ నుండి కోరుతూ, వారి భక్తి, ధర్మం నందు రోజువారి నైపుణ్యం, ఉత్సాహంను కనబరుస్తున్నారు. దేశం మొత్తం కతోలికులు పెద్ద సంఖ్యలో రెండు సంవత్సరాల క్రితం పెరూ రాజధానిలో తమ

దేశమందు ఏర్పడిన సాంఘిక సంక్షోభాల నిమిత్తం, తమ పూర్వీకులు అందించిన విశ్వాసానికి కాపాడుకొంటూ, ప్రోత్సహించుకొంటూ, ఒక క్రొత్త ఆధ్యాత్మికానందాన్ని, ప్రేమను వ్యక్త పరిచారు. సంకోచం లేకుండా, వీరు భక్తి, ప్రేమతో బహిరంగ చర్చలలోపు పీటర్ యొక్క అధికారాన్ని అనుసరించారు. ఏవిధంగానైతే తమ పితరులు ఈ వ్యత్యాసాలతో తమ అద్భుతమైన పనితీరును చూపిన, ఈ క్షణం నుండి పెరూనాయకులపై, ఈ విషయాలు తరుపున ఎక్కువ కృషి చేయవచ్చిన ఒక నిర్దిష్ట ఆశను నింపుతుంది. కతోలిక విశ్వాసాన్ని కాపాడుకోవడంలోను, మీకు ఇవ్వబడిన మందును సరియైన రీతన ఉపదేశిస్తూ, హానికరమైన విషయాలు గూర్చి తెలియపరచండి. అలానే, మీ యొక్క అధికారాన్ని ఉపయోగించి, చట్ట శాసనాలను ఏర్పరిచే పెరూ అధికారులను కతోలిక ప్రజలు తమ అభిమతాన్ని గుర్తించేటట్లు, వారిని ప్రోత్సహించండి. దైర్యవంతులైన ధన్య పెరూపౌరులు తుదేబుస్, రోస్‌ల గొప్ప సుగుణంను జ్ఞాపకం చేసుకొండి. కతోలిక బోధనకు సాంఘిక వివాహ చట్టాలతో ఏవిధంగా తీసిపోనీయక ఉంటారని తెలియజేస్తుంది.

## 1.2. సమస్యపై లేఖ-స్పందన

పెరూ ఈ మధ్యకాలంలో చట్టాలను క్రమరహితంగా వినియోగించడం జరిగింది. కతోలికులు కాని వారి వివాహాన్ని క్రమబద్ధీకరించే రూపంలో, చర్చియొక్క అధికారాన్ని ధిక్కరిస్తూ, ఒక సాంఘిక క్రియ (చర్య)ను అనేక వర్గాల ప్రజలు కలిసి చేసుకునే వివాహ చట్టానికి అంగీకరించింది. అయితే, దీనివల్ల అసలు సాంఘిక వివాహబంధం అంటే ఏమిటి అనే ఆలోచనకు దారితీస్తుంది. కతోలిక కుటుంబాల రక్షణ అంటే ఏమిటి అని? వేరు వేరు విశ్వాసుల మధ్యగల వివాహ బాంధవ్యాన్ని తిరస్కరిస్తుంది. హోలి సీ క్రైస్తవ కుటుంబం యొక్క శాశ్వతమైన మోక్షానికి, మిశ్రమ వివాహాలు ఆటంకాలుగా ఉన్నాయి అని తెలియపరుస్తుంది. వివాహాన్ని నిషేదించే చట్టం సరికాదని భావిస్తూ, వివిధ విశ్వాసాల మధ్య వున్న గౌరవం, విధేయతను ఉల్లంఘించినట్లే అవుతుందని తెలియజేస్తుంది. అపోస్తలుల లేఖయైన ఆర్కనమ్‌దివినే సపియేటియో కొన్సిలియంలో వివాహం యొక్క గౌరవం, పవిత్రతను కాపాడటానికి చర్చి చూపించిన అప్రమత్తమైన శ్రద్ధను గూర్చి వివరిస్తుంది. చర్చి, మానవ జాతియొక్క ఉత్తమ సంరక్షకుడు యేసుకు ప్రతీకాత్మం అని, పౌర అధికారులు ఏ

విషయాన్ని సరిగ్గా నియంత్రించవచ్చో అందులో గుర్తు చేసారు. ఏదేమైనా, నిజమైన క్రైస్తవ వివాహంలో, వారికి అధికారం లేదు. ఎందుకంటే, ఈ విషయంను చర్చి యొక్క అధికార పరిధికి వదిలివేయాలి అని తెలియజేస్తుంది. ఒక అధ్యాయం యొక్క పరిశీలన ఏమిటంటే – ట్రైడెంటైన్ చట్టం ఎక్కడ సరిగా ప్రకటించబడిందో అక్కడ ఇది సులభంగా, దాని విధులను వ్యతిరేకంగా ఒప్పందం కుదుర్చుకున్న ఏదైనా వివాహం జరిగితే అది శూన్యం. ఆ చట్టం పేరుతో ప్రకటించలేదు. కానీ ఇది చాలాకాలం అమలు చేయబడింది. నమ్మకంగా గమనించబడింది. అపోస్తులుల సంఘం ఈ బోధనను కొనసాగించాలని గట్టిగా కోరుకుంటున్నాం.

## 2. ఆర్కనయ్‌దివినే సమిన్‌తీయో

ఈ విశ్వలేఖను, క్రిస్టియన్ మ్యారేజ్ క్రీస్తునందుగల వివాహ బాంధవ్యాలు గూర్చి అనే అంశంపై ఫిబ్రవరి 10, 1880న జాకరీ చేసారు. ఇది పదమూడవ పయస్ పాపుగారి యొక్క 1930లో గల "కాస్టికోన్నుచి" మరియు ఆరవ పాల్ పోప్‌గారి యొక్క 1968లో గల "హుమానె వీతె"కు ముందస్తుగా పరిగణించబడింది. 19వ శతాబ్దం చివరిలో ఈ లేఖ వివాహం యొక్క ప్రాముఖ్యతలను వివరిస్తూ బహు భార్యాత్వం, విడాకులు వంటి వివాహ ఒప్పందాన్ని బలహీనపరిచే చర్యలను గూర్చి సంక్షేపమైన రీతిలో వర్ణిస్తుంది. ఇందులో చర్చి వివాహం యొక్క రక్షకుడిని గూర్చి పేర్కొంటూ, వైవాహిక సంబంధంలో వేరొకరు జోక్యం చేసుకోలేరు అని తెలియ పరుస్తుంది.

### 2.1. చారిత్రక నేపథ్యం

కుటుంబ జీవితం సమాజానికి ముఖ్య మూల అంశం. వివాహం కుటుంబ జీవితానికి ఆధారం కాబట్టి. మత సమూహం కంటే తక్కువ కాకుండా పౌర ఆరోగ్యకరమైన పరిస్థితి వివాహ ఒప్పందం యొక్క ఉల్లంఘనపై ఆధారపడి ఉంటుందని ఈ లేఖలో బోధించారు. ఈ లేఖలో క్రైస్తవ వివాహం గూర్చి చర్చించబడింది. వివాహం యొక్క ఐక్యత, అనిర్వచనీయత, భార్య, భర్త, పిల్లల సాపేక్ష హక్కులు, విధులు ఎల్లప్పుడూ నొక్కి చెప్పబడ్డాయి. సమాజంలో వివాహం ఒక ఒప్పందం, ఇది మతకర్మ యొక్క గౌరవాన్ని పెంచుతుంది. కాని, మానవ బలహీనత, ఇష్టపూర్వకమైన కుటుంబ జీవితాలు క్రైస్తవులు క్రమశిక్షణను విచ్ఛిన్నం

చేసాయి. హేతువాదం వివాహం ఒప్పందం ఒక మతకర్మకాదనీ, కనీసం సహజ ఒప్పంద సాంగ్యము కూడా కాదనీ ప్రకటించింది. చర్చి, వివాహ ఒప్పందంపై తనకుగల అధికారాన్ని నొక్కి చెప్పడంలో, పౌరశక్తికి తను ఉత్తమ స్నేహితుడిగా, సంరక్షకుడిగా చూపించు (నిరూపించు) కుంది. కతోలికులు కాని వారితో వివాహం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే, మతం యొక్క ఆచారాలు గురించి మనస్సులు అంగీకరించి నపుడు, ఇతర విషయాలలో ఒప్పందం కోసం ఆశించడం చాలా అరుదు. ఇందుకు ప్రధానమైన కారణాలు –మతపరమైన విషయాలలో నిషేధించబడటం, కతోలిక భాగస్వామి యొక్క విశ్వాసానికి గల అపాయం, పిల్లలు సరైన విద్యకు అడ్డంకి, తరచుగా సత్యం, అసత్యం కలయికకు దారితీస్తుంది. అలానే, అన్ని మతాలు సమానంగా మంచివే అనే నమ్మకానికి దారి తీస్తుంది.

## 2.2. సమస్యపై లేఖ స్పందన

ఏది ఏమైనప్పటికీ, వివాహం ప్రారంభం, పునాది అయిన కుటుంబ సమూహాలను గూర్చి మాట్లాడటం చర్చి యొక్క ముఖ్య ఉద్దేశం. తిరుగుబాటుదారులు ఈ విషయంపై చర్చికి ఎప్పుడూ అంతరాయం కలిగించిన, అన్ని దేశాలు, అన్ని కాలాలు నాశనం చేయడానికి కృషి చేసినా వారు సత్యం యొక్క శక్తివంతమైన వెలుగును అణచివేయడంలో విఫలమయ్యారు. వివాహబంధం దేవుని చిత్తంలో గట్టిగా ముడిపడివుంది కాబట్టి ఎవరూ దానిని వేరు చేయలేరు. అయితే బహుభార్యత్వం, విడాకులు అనేవి, వివాహబంధాన్ని, వారి మధ్యగల పరస్పర హక్కులు, కర్తవ్యాలను గొప్ప గందరగోళము కలిగించి, స్త్రీ ధారుణమైన పరిస్థితికి నెట్టబడుతుంది. కేవలం, పురుషుని యొక్క కోర్కెలు తీర్చే దానిగా, సంతానాన్ని కనిపెట్టే వ్యక్తిగా పరిగణించ బడుతుంది. ఎవరైతే తన భార్యను వ్యభిచారంలో పట్టుబడితే తప్ప, వేరే ఏ విధమైన కారణమున విడిచిపెట్టి, ఇంకొక స్త్రీని వివాహమాడితే, అతడు వ్యభిచారితో) సమానము. భర్తలు, మీ భార్యలను ప్రేమించండి. క్రీస్తు చర్చకి అధిపతి, అట్లే భర్త భార్యకు అధిపతి. చర్చి క్రీస్తుకి లోబడినట్లే, భార్యలు అన్ని విషయాలలో తమ భర్తలకు లోబడి ఉండాలి. పిల్లలకు సంబంధించి, వారు తల్లిదండ్రులకు లొంగి, వారికి విధేయత చూపాలి. మన సాక్షి

నిమిత్తం వారికి గౌరవం ఇవ్వాలి. మరోవైపు, తల్లిదండ్రులు తమ పిల్లల యొక్క విద్య, సద్గుణమైన పెంపకానికి గల శ్రద్ధను తీసుకోవాలి. అయితే! ఒక స్త్రీ, తన భర్త జీవించినంతకాలం చట్టానికి కట్టుబడి ఉంటుంది. కాని ఆమె భర్త చనిపోతే ఆమెకు స్వేచ్ఛ ఉంది. ఈ కారణం వలనే వివాహం ఒక గొప్ప మత కర్మ అయినది. కాబట్టి, రాష్ట్ర అధిపతులు, తమ హక్కులను అనాలోచితంగా కాక వారికి వున్న సమయాన్ని, వివాహానికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేయాలి. విడాకులు నుండి వెలువడే చెడు ఎంతంటే స్త్రీ, పురుషులమధ్య పరస్పర నమ్మకం బలహీనపడుతుంది. పిల్లల విద్య, క్రమశిక్షణకు హాని కలుగుతుంది. కుటుంబాల మధ్య విభేదాలు తలెత్తుతాయి. స్త్రీ యొక్క గౌరవం తగ్గుతుంది. విడాకులు, కుటుంబాలు, రాష్ట్రాల శ్రేయస్సు అత్యధికంగా శత్రుత్వంగా చూడవచ్చు.

## 3. రేరుం నోవారుమ్

రేరుంనోవారుమ్‌కు గల అర్థం. "క్రొత్త విషయాలు యొక్క" రాజధాని, కార్మికుల యొక్క హక్కులు, విధులు గూర్చి పదమూడవ లియో పాపుగారు, 15 మే 1891న జారీ చేసిన లేఖ. ఇది కార్మిక వర్గాల పరిస్థితిని పరిష్కరించే క్యాతలిక్ పితృస్వామ్యాలు, ప్రేలెట్స్, ఆర్చ్‌బిషప్‌లు మరియు బిషప్‌లకు అందజేసిన బహిరంగ లేఖ. ప్రభుత్వం దాని పౌరుల మధ్య సంబంధాలు, శ్రమ, మూలధనం వంటి వివిధమైన పరస్పర విధులను గూర్చి చర్చిస్తుంది. ఈ లేఖలో గల ఆందోళన "మెజారిటీ కార్మిక వర్గంపై అన్యాయంగా నొక్కి వేయడాన్ని, దౌర్భాగ్యంను గూర్చి "మాటలాడుతూ, యూనియన్లను ఏర్పాటు చేయడానికి కార్మిక హక్కులకు మద్దతును ఇచ్చింది. ఈ లేఖను ఆధునిక కతోలిక సాంఘిక బోధన యొక్క పునాది గ్రంథంగా భావించవచ్చు. ఇందుగల అనేక అంశాలు తరువాత కాలంలో విశ్వలేఖలుగా వెలువరించాయి. అవే, ముఖ్యంగా 11వ లియో పోపుగారు, "క్రోద్రజేసియో ఆన్నో" 1931 (Pius XI) John XXII యొక్క "మాతెర్ ఎత్ మేజిస్త్రాస్", 1961, St. Paul VI యొక్క "ఒక్కోటోజిసీయా ఆదివిన్సీ 1971", St. John Paul II యొక్క "సెంటీసీముస్ ఆనుస్" 1991.

19వ శతాబ్దపు పట్టణ పేదల దుస్థితిని స్పష్టంగా చిత్రీకరించినందుకు, అనియంత్రిత పెట్టుబడిదారీ విధానాన్ని ఖండించించినందుకు ఈ లేఖ గొప్పది.

"పేదలకు ప్రాధాన్యతమైన ఎంపిక" అనేది ఆధునిక కతోలిక సూత్రం. అలానే దేవుడు పేదల పక్షాన ఉన్నాడు అనే భావన ఈ లేఖలో వ్యక్తీకరించబడింది.

## చారిత్రక నేపథ్యం

ధనిక, పేద, మూలధనం, ధనాపేక్ష హక్కులు, పరస్పర విధులకు నిర్వచించడం అంత తేలికైన విషయం కాదు. ఇవి సభ్య సమాజాన్ని ప్రమాదంలో వున్న ప్రమాదంలో పడవేసే సమస్యలు కూడా. ఇటువంటి విషయాల నిమిత్తం, ప్రపంచంలో వున్న ఆర్థిక రంగాల శక్తులకు, కార్మికులకు గల మధ్య వ్యత్యాసాలను, సామాన్య మానవుడి, బలహీనమైన పరిస్థితులను, సామాన్యులు కూడా వారి జీవితాలలో మెరుగుపడేందుకు గల సూచికలను ఇస్తూ వ్రాయడం జరిగింది.

## సమస్యపైగల స్పందన

ప్రజాశ్రేయస్సు, ప్రవేటు శ్రేయస్సు, ప్రధానమైన కర్తవ్యాలు. కామన్వెల్త్, సాధారణ స్వభావం దాని పరిపాలన, రాష్ట్ర పాలకులు, వారి పాలన అను వాటి గూర్చి క్రైస్తవ రాజ్యాంగమైన 'ఎన్‌సైక్లికల్ ఆన్ ది క్రిస్టియన్ కాన్స్టిట్యూషన్ ఆన్ ది స్టేట్"లో విఫలంగా వివరించియున్నాము. కార్మిక వర్గం యొక్క శ్రమ వారి నైపుణ్యం, వారి బలం, ఉపాధీ, భూమి సాగులో, వర్క్‌షాపులతో ప్రత్యేకించి బాధ్యతలు చాలా ముఖ్యమైనది. శ్రామిక పురుషుల శ్రమ ద్వారానే రాష్ట్రాలు ఆర్థికంగా పెరుగుతాయని చెప్పవచ్చును. పాలకులు సమాజాన్ని, ప్రజలను కాపాడుకోవాలి. ఎందుకంటే భద్రత, పరిరక్షణ అనేది ప్రభుత్వ ఉనికిని తెలియపరుస్తున్నాయి.

## భారతదేశానికి గల అనుసంధానం

భారతదేశం ఎన్నో సంస్కృతులు, సంప్రదాయాలకు పుట్టినిల్లు. ఎన్నో మతాలు, ఆచారాలు, బహుజాతి వర్ణాలు, వర్గాలు కలిగియున్న దేశం. ఇక్కడ ఎవరి విశ్వాసం, భక్తి, దైవం వారిదిగా మించి – అదే వారి నిత్య మోక్ష మార్గ సోపానంగా జీవిస్తారు. ఇక్కడి ప్రజలు వేదాలలో చెప్పబడిన "ధర్మ, అర్థ, కామ, మోక్ష" అనే మాటలను అనుసరించి ఈ లోక జీవితాన్ని సాగిస్తారు. భారతదేశంలో ముఖ్యంగా హిందుత్వం ఎక్కువ సంఖ్య కలిగిన జనవాహిని ఇక్కడ హైందవులు, ముస్లీం, సిక్కులు, క్రైస్తవులు

కలిసి జనం తమ దైనందిన జీవితాలను ఎవరి భక్తి, మతంను పోలి బ్రతుకుతారు. అయితే, ఇక్కడ వున్న సమస్య ఏమిటంటే! ఒకరు మరియొకరిని గౌరవించినా, తమ పిల్లలలను, ఒక మతం నుండి ఇతర మతంనకు (ఇతర విశ్వాసులుకు) ఇవ్వడానికి ఇష్టపడరు. ఎందుకంటే మీరు నమ్ముకున్న దైవాన్ని వేదాన్ని కించపరిచే యోచనగా దానిని పరిగణిస్తారు. ఇక వివాహం విషయానికి వస్తే, చాలా కొద్దిమంది మాత్రమే మతాంతర కుల అంతర వివాహాలను అంగీకరిస్తున్నారు. ఇతర కులాలతో వివాహ సంబంధాలు కుదుర్చుకొనరు (మతపరమైన) మత పరంగా వివాహాన్ని అర్థం చేసుకుంటే ఇది ఒక ఒప్పంద క్రైస్తవ వివాహంలో ఈ ఒప్పందాన్ని మత కర్మనుండి వేరు చేయలేనిది. వివాహం ఒక మతకర్మ. ఎందుకంటే ఇది కృపను ఇచ్చే పవిత్ర సంకేతం. ఒక పురుషుడు ఒక స్త్రీ, ఒకరితో ఒకరు అత్యంత సన్నిహితమైన సంబంధాన్ని కలిగి వుండాలని తెలియజేస్తుంది. క్రైస్తవులు వివాహాలపై అధికారం చట్టబద్ధంగా రాష్ట్ర పాలకులకు అప్పగించబడలేదు. అందుకు చరిత్రలో కూడా ఏలాంటి సాక్ష్యం నిరూపించబడలేదు. భార్య, భర్తల జీవితాలు సంతోషాలు కలిగి పరస్పర సహాయం ద్వారా ఒకరి భారాలను మరియొకరు తెలియపరచడం స్థిరమైన, నమ్మకమైన, ప్రేమ, వారి ఆస్తులన్నింటినీ ఉమ్మడిగా కలిగి ఉండటం ద్వారా, వివాహం కుటుంబాలకు మంచిని చేకూర్చుతుంది. అయితే! అతి పురాతనంగా స్త్రీ, భర్త యొక్క ఆధిపత్యంలో పెరుగుతుంది. పిల్లలుగా ఉన్నప్పుడు, తండ్రి ఆధిక్యంలో, బయటకు వెళ్ళే సమయంలో అన్నదమ్ముల సహవాసంలో ఉంటుంది. తనకు స్వేచ్ఛ ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాలలో తానుగ వ్యక్త పరచుకోలేని పరిస్థితి. వివాహ గడియ వరకు స్త్రీ తన సంరక్షణను కుటుంబ పురషాధిక్యతలో ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ, ప్రస్తుత కాలంలో స్త్రీ, వివిధమైన రంగాలలో వారి యొక్క శక్తి, సామర్థ్యంను చూపిస్తున్నారు. ముఖ్యంగా స్త్రీ యొక్క వివాహ సంబంధం గూర్చి ఆలోచిస్తే, వాళ్లకు సాంఘికంగా ఎక్కువ రక్షణ, భద్రత పరమైన విధంగా ప్రభుత్వం ఎన్నో హక్కులను కల్పిస్తుంది. బయటకు స్త్రీలు వెళ్ళే సమయాలలో, ముఖ్యంగా ప్రయాణాలలో వారికి తగినట్లు గౌరవానికి, ప్రాముఖ్యతనిస్తుంది. స్త్రీ యొక్క దాంపత్య జీవితానికి హక్కులు కల్పించి, వారికి భరోసాన్నిస్తుంది. ఒకప్పుడు బాల్య వివాహాల వల్ల, లోకమే తెలియని ప్రాయంలో, మన దేశంలో వారి జీవితాలలో చీకటి కమ్ముకోవడాన్ని మనం గుర్తు చేసుకోవాలి. వనం కోసమో, లేక వేరే ఇతర

లాభదాయకమైన కార్యసిద్ధికోసమో స్త్రీ, అంగడిలో వస్తువులా చలామణి అయ్యేది. కానీ, ఎంతోమంది మహానుభావులు స్త్రీ, పురుషులు) ఒక రాజారామ్ మోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు, టంగుటూరి ప్రకాశం పంతులు, సారాభాయ్ లాంటి వారు స్త్రీలను గురించి, వారికోసం ఎన్నో ఉద్యమాల ద్వారా పాటుపడి, వారి శ్రేయస్సుకై శ్రమించారు. అటువంటి వారి త్యాగాన్ని, శ్రమను మనం ఎల్లప్పుడు మరువలేం. మతం ఉన్న చోట హక్కులు, గౌరవం కల్పించబడతాయి. ధనిక వర్గానికి తమను తాము రక్షించుకోవటానికి అనేక మార్గాలు ఉన్నాయి, కానీ పేదల సహాయం కొరకు ప్రధానంగా, రాష్ట్రాల మీద ఆధారపడి ఉంటారు. ఈ కారణంగానే వేతనాలు సంపాదించేవారు ఎక్కువగా పేదరికానికి చెందినవారు కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకంగా చూసుకోవాలి, రక్షించాలి. శ్రామిక మనిషి, యజమాని ఉచిత ఒప్పందాలు చేసుకోనివ్వాలి. వారి మధ్య ఉన్న భేరం కంటే సహజమైన న్యాయం చాలా ముఖ్యం అనేది పురాతనమైనది. మనదేశంలో గడచిన 18, 19 శతాబ్దాలలో బాల్య వివాహాలు, దొరల ఏలుబడి సమాజంలో అంటరానితనం, వరకట్నం (పేదవారు పేదలుగా, ధనికులు ధనవంతులుగా) ఇలా ఎన్నో రకాలుగా ప్రజలు పీడించబడ్డారు. కానీ, కొంతమంది మహానుభావులు శ్రమ, అంకిత భావమైన త్యాగ నిరతి కృషితో నేటి సమాజాన్ని ఈ ప్రస్తుత పరిస్థితులలో చూడగలం. ప్రతి వ్యక్తి కూడా తనను తాను గౌరవించుకున్నట్లే, వారు ఇతరులను గౌరవించాలి. ఒకరి యొక్క సహాయాన్ని మరియొకరికి అందిస్తూ, సభ్య సమాజంలో ఎదుగుతూ ముందుకు సాగాలి. "నేను మీయందును, మీరు నాయందును ఉండుడు" (యోహాను 15:4–5). లియో XIII గారు, శ్రీసభ చరిత్రలో ఒక ముఖ్యమైన జగద్గురువులు. వీరు తన కార్య ఆచరణ, రచనలు ద్వారా కతోలికులు మాత్రమే కాక, సకల మానవ జాతి జనులు, ఒక కుటుంబంగా శాంతి, సంతోషంతో) తమదైన వివాహ, కార్మిక అంతస్తులలో ఆనందంగా ఉండాలని తెలియజేసారు. మనిషి అన్ని రంగాలలో ఎదగాలనే, అన్ని అంతస్తులలో తాను దేవుని రూపంలో సృష్టించబడినాడని, దేవుడు వారికి ఇచ్చిన గొప్పదైన మానవ జీవితాన్ని గుర్తించి, దేవుని తెలుసుకొని జీవించాలని కోరారు. ప్రపంచాన్ని శాంతి కుటుంబంగా మార్చడానికి ప్రతి ఒక్కరు, కృషి చేయాలి. ప్రతి మనిషి తన స్వలాభాలను చూసుకోక, అందరియొక్క మేలును, సాంఘిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని తెలియపరిచారు.

# 3. పదకొండవ పయస్ పాపుగారు - సామాజిక నైతిక అధికార పత్రాల అంశాలు

- బ్రదర్ శీలం విమలరాజు



## పరిచయం

చరిత్రను అవగాహన చేసుకోవడం, గతాన్ని గురించి తెలుసుకోవటం, ప్రతివ్యక్తి జీవితంలో తప్పనిసరి అంశం. వర్తమానాన్ని అవగాహన చేసుకోవడానికిగాను, మనం గతాన్ని చదవాల్సి ఉంది. ఎందరో మహానుభావులు చరిత్రను తిరగరాసారు. అటువంటి వారు మన కతోలిక శ్రీసభలో చాలామంది పునీతులు ఉన్నారు. కతోలిక శ్రీసభ అంటేనే పునీతుల నిలయం. వారి జీవితం ద్వారా శ్రీసభలోని సభ్యులకు స్ఫూర్తినిచ్చి చిరస్మరణీయులయ్యారు. పునీతులు తమ జీవిత విధానాల ద్వారా క్రైస్తవాళిపై శాశ్వత ముద్రవేసారు. ఇటువంటి కోవకు చెందినవారే పునీత పదకొండవ పయస్ పాపుగారు. పదకొండవ పయస్ పాపుగారు శ్రీసభను ముందుకు నడిపించటంలో ఎంతో తోడ్పడ్డారు. శ్రీసభపై జరిగే అరాచకాలను, యుద్ధాలను, మత కలహాలను ఎదుర్కొన్నారు. శ్రీసభను భక్తిపరంగా, ఆధ్యాత్మికంగా, ఎంతో పవిత్రతతో నడిపించారు. ఆయన జీవితంలో ఏ విధంగా ఉన్నత శిఖరాలకు ఎదిగారో తెలుసుకొందాం. పదకొండవ భక్తినాథ పాపుగారు శ్రీసభకు చేసిన మంచి పనులు గురించి, ఏవిధంగా శ్రీసభను అభివృద్ధిలో నడిపించారో మనం తెలుసుకోవడానికి ప్రయత్నించాలి.

## పుట్టు-పూర్వోత్తరాలు

11వ పయస్ పాపుగారి అసలు పేరు ఆంబ్రోగియోడామియానో అచిల్లరట్టి. ఈయన 1857వ సంవత్సరంలో మే నెలలో 31వ తేదీన మిలన్ ప్రావిన్స్‌లోని

దెసియోలో పట్టు కర్మాగార యజమాని కుమారునిగా జన్మించారు. ఆయన తల్లిదండ్రుల పేర్లు ఫ్రాన్సిస్కో, తెరెసా. ఈయన గురువుగా 1879వ సంవత్సరంలో అభిషేకం పొందారు. అటు తరువాత సెమినరీలో విద్యావృత్తిని ప్రారంభించారు.

11వ పయస్ పాపుగారు రోము నగరంలోని గ్రెగోరియాన్ విశ్వవిద్యాలయంలో మూడు డాక్టరేట్లు (తత్వశాస్త్రం, శ్రీసభ చట్టం, దైవశాస్త్రం పొందారు. పాదువాలోని సెమినరిలో ప్రొఫెసర్‌గా, 1882-1888 వరకు పనిచేసారు. అటు తరువాత ఆయన ఆంబ్రోసియన్ లైబ్రరిలో పనిచేశారు. ఈ సమయంలో రట్టిగారు ఆంబ్రోసియన్ మిసల్ (దివ్యపూజగ్రంథము) సంచికను సవరించి ప్రచురించారు. ఈయన పునీత చార్లెస్ బోరోమియా మీద రచనలు చేశారు. ఈయన తన ఖాళీ సమయంలో పర్వతాలు అధిరోహిస్తుండేవారు. 10వ పయస్ పాపుగారు ఆహ్వానం మేరకు, ఈయన వాటికన్ లైబ్రరిలో ప్రిఫెక్ట్‌గా పనిచేశారు.

1918లో బెనెడిక్ట్ XV పాపుగారు, పయస్ XI గారిని పోలాండ్‌లో అపోస్టోలిక్ విజిటర్ (అనధికార పాపల్ ప్రతినిధిగా) పనిచేయమన్నారు. రట్టిగారు 1919లో నామ మాత్రపు పీఠాధిపతిగా నియమింపబడ్డారు. అటు తరువాత పీఠాధిపతిగా, అగ్రపీఠాధిపతిగా, కార్డినల్‌గా నియమింప బడ్డారు.

15వ బెనెడిక్ట్ పాపుగారు న్యూమోనియాతో (ఊపిరితిత్తులు పనిచేయక పోవడం) వలన మరణించారు. రట్టిగారు ఫిబ్రవరి 6, 1922వ సంవత్సరంలో పాపుగారిగా ఎన్నికయ్యారు. "పయస్ XI" అనే పేరును పాపుగారు అయిన తరువాత తీసుకున్నారు. పాపల్ నినాదం ''Pax Christi in Regno Christi'' ''The peace of Christ in the kingdom of Christ'' 'క్రీస్తు పాలనలో క్రీస్తు శాంతి' అను నినాదపు వాఖ్యాన్ని స్వీకరించారు.

11వ పయస్ పాపుగారు నవంబరు 25, 1938లో రెండు సార్లు గుండెపోటుతో బాధపడ్డారు. ఆయన ఫిబ్రవరి 10, 1939న 81 సంవత్సరాల వయస్సులో మరణించారు. డాక్టర్ ఫ్రాన్సిస్కో ఆయన ప్రాథమిక వైద్యుడు హత్య చేశారు అని కొందరు నమ్ముతారు. 11వ భక్తినాధ పాపుగారు సెయింట్ పీటర్స్ బసిలికాలో

ఫిబ్రవరి 14, 1939న సమాధి చేయబడ్డారు. ఆధునిక ప్రపంచ సాంకేతిక పరిజ్ఞాన శక్తిని విస్తృత ప్రపంచానికి సువార్త పంచడంలో ఉపయోగించిన మొదటి పాపుగారు 11వ పయస్ పాపుగారు. ఈయన 1931లో వాటికన్ రేడియోను స్థాపించారు. రేడియోలో ప్రసారం చేసిన మొదటి జగద్గురువులు ఈయనయే.

ఇటలీ ప్రభుత్వంతో లాటరన్ ఒప్పందం 1929లో ఈయన ద్వారానే జరిగింది. క్రీస్తురాజు పండుగను జరుపుకొనేలా, క్రీస్తు ఈ లోకానికి రాజు అని ప్రకటించారు. ఆ రోజులలో ఎవరుబడితే వారు నేనే ఈ దేశానికి రాజు అని అనుకుంటూ ఉండేవారు. అటువంటి సందర్భంలో క్రీస్తే ఈ లోకానికి రాజు అని ప్రకటించారు. ఈయన జగద్గురువులుగా ఉన్న సమయంలో చాలా మందిని పునీతులుగా ప్రకటించారు. ఈయన పునీతులుగా ప్రకటించిన వారిలో ప్రముఖులు: 1. థామస్‌మోర్, పీటర్ కానిసియస్, డాన్‌బోస్కో, లిసియక్సు థెరెసా, జాన్ వియాన్నిగారు, రాబర్టు బెల్లారిమిన్.

**12వ పయస్ పోపుగారి విశ్వలేఖలు**

1. Ubi Arcano Dei Consilio - the hidden counsel of God - 23rd December 1923 (దాచబడిన దేవుని హితబోధ)
2. Ecclesiam Dei - The Church of God - 12 November 1923
3. Miserentissimus Redemptor - Most Merciful Redeemer - 8 May 1928 (మహా కారుణ్య రక్షకుడు)
4. Lax Veritatis - The Light of Truth - 25 December 1931
5. Acerba animi - Sorrow of Soul - 29 September 1932
6. Divini Cultus - On Divine Worship - 20 December 1928
7. Divini Illius Magistri - That divine Teacher - 31 December 1929 - On Christian Education (దైవికమైన బోధకుడు)
8. Casti Connubii - "Chaste Wedlock" On Christian Marriage - 31 December 1930 (స్వచ్ఛమైన వివాహబంధం)
9. Quadragesimo Anno - In the fortieth year on the Reconstruction of the social order (Rerum Novarum ) - 15 May 1931

11వ పయస్ పాపుగారు అనేక అధికార పత్రాలను విడుదల చేశారు. ఈయన 31 అధికార పత్రాలను గురించి తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం. అవి ఏమనగా

1. Divine Cultus - on Divine Worship - 20 December 1928
2. Divine Illius Magistri - That Divine Teacher on Christian Education - 31 December 1929
3. Casti Connubii - Chaste Wedlock on Christian Marriage - 31 December 1930
4. Quadragesimo Anno - In the fortieth year on the Reconstruction of the social order - 15 May 1931.

## 1. Divini Cultus - On Divine Worship: దైవార్చన

Divini Cultus అనేది లాటిన్‌పదం. దైవార్చన అంటే దేవుని ఆరాధించుట, పూజించుట, పవిత్ర ఆరాధన అనేక అర్థాలు ఉన్నాయి. 11వ పయస్ పాపుగారు ఈ అధికార లేఖను డిసెంబరు 20, 1928లో వ్రాసారు.

### అధికార పత్రం యొక్క నేపథ్యం

ఈ అధికార పత్రం రాయడానికి గల కారణం 1903లో 10వ పయస్ జగద్గురువులు పవిత్ర సంగీతం. గురించి చర్చించడం, వ్రాయడం దానియొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఇప్పుడు 11వ పయస్ పాపుగారు దానిని ఆధారం చేసుకొని మరికొన్ని సూచనలను, ఆజ్ఞలను ఇస్తున్నారు. పవిత్ర దైవార్చనలో సంగీతం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉంది. విశ్వ శ్రీసభలోని సంగీత సంప్రదాయం అమూల్యమైనది. భక్తి సంగీతం తరతరాలుగా పవిత్ర దైవార్చనలో అంతర్భాగంగా వర్థిల్లుతూ వస్తుంది. మనం దేవునితో ఉన్నతంగా, ఐక్యముగా ఉంటూ, మన విశ్వాసానికి సాక్ష్యమిస్తూ, దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జీవించాలి. మన ప్రార్థన మన విశ్వాస నియమాన్ని నిర్ణయిస్తుంది అని సెలెస్టిన్ అంటారు.

పురాతన కాలంలో పవిత్ర సూత్రాలు, దైవార్చన కార్యాలు ప్రజలను ఆధ్యాత్మికంగా నడిపించుటకు ఉపయోగపడేవి. వాస్తవానికి ఇది పలు పాత

దేవాలయాలలో పీఠాధిపతులు, గురువులు, ప్రజలు దేవుని స్తుతిస్తూ, దైవార్చన శ్లోకాల ద్వారా ఎక్కువమంది క్రైస్తవ మతం గురించి తెలుసుకోవడం, క్రీస్తును స్వీకరించడం జరిగింది. క్రీస్తుకు విరోధులుగా ఉన్నవారు దేవుని తెలుసుకోవడం, వాటి సిద్ధాంతాలను నేర్చుకోవటం కతోలికుల దేవాలయాలలో జరిగింది. పునీత అగస్టీను వారు కూడా భక్తిగీతాలు, పాటలు అతనిని ప్రేరేపించాయి. తన మనస్సును తాకాయి. తరువాత అన్ని దేవాలయాలలో గాయకబృందం ఉండేటట్లు, కళాకారులు, చిత్రకారులు, శిల్పులు ఉండేలా ఉపయోగపడింది. నిజానికి విశ్వాసులు పవిత్ర స్థలాలలో సమావేశమవుతున్నపుడు వారు దేవుని మీద భక్తి కలిగి ఉండటం చాలా ప్రధానమైనది. దైవార్చన నియమ నిబంధనలతో జరగడం చాలా ముఖ్యం. ఈవిధంగా దైవ ఆరాధన ఎంతో ఉపయోగపడింది. లాటరన్‌లో San Gregorio Magno పవిత్ర గీతాలను ప్రోగు చేసేవారు. మరల పవిత్ర సంగీతం నేర్చుకుని ఉండాలి.

పీఠాధిపతులు, గురువులు దైవార్చనకు సంబంధించిన కళలకు బాధ్యత వహించాలి. చిన్నప్పుడు పిల్లలకు, గురు విద్యార్థులకు, మఠవాసులకు, గ్రెగోరియన్ శ్లోకాన్ని నేర్పించాలి, బోధించాలి. తద్వారా వారు భక్తిగా పాటలు పాడటం జరుగుతుంది. ప్రాథమిక పిల్లలకు, పెద్దలకు, యువతి యువకులకు సంగీతం నేర్పించాలి. ఆధ్యాత్మిక స్ఫూర్తితో ఇది ఇస్తే వారికి మనశ్శాంతి ఉంటుంది. అదేవిధంగా దైవార్చనను గౌరవించడం, దైవ ఆరాధనలో మంచిగా పాల్గొనడం జరుగుతుంది. "దైవార్చన గడియలు" ప్రార్థనకు సంగీతాన్ని జోడించి గురువులు, విశ్వాసులు కలిసి ముక్తకంఠంతో రాగయుక్తంగా ప్రార్థిస్తే దైవారాధనకు నిండుదనం వస్తుంది. లతీను సంప్రదాయానికి చెందిన శ్రీసభలలో దైవార్చనలను లతీను భాషలోనే నిర్వహించాలి. లతీను భాషలో దివ్యపూజను సమర్పించేటపుడు, ప్రజలకు సంబంధించిన జవాబులు / response భక్తి, గీతాలను లతీను భాషలోనే ఆలపించడాన్ని ప్రోత్సహించాలి. గురు విద్యాలయాలలో సంగీత శిక్షణకు, సంగీత సాధనకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అందుకు తగిన అవకాశాలు కల్పించాలి. నైపుణ్యంగల క్రైస్తవసంగీత దర్శకులకు, గాయకులకు తర్ఫీదును ఇవ్వాలి. దైవార్చనలో, విశ్వాసులు రాగయుక్తంగా వల్లించవలసిన భావాలను, గానం చేయవలసిన

భక్తిగీతాలను వారిచేత శ్రద్ధగా అభ్యాసం చేయించాలి. అప్పుడు వారు వివిధ ఆరాధనలలోగానీ, పవిత్ర సాంగ్యాలలోగానీ, దైవార్చనలోగానీ ఎలాంటి తడబాటు లేకుండా గానం చేయగలుగుతారు. కొత్తగా సువార్త ప్రబోధం జరుగుతున్న ప్రదేశాలలో స్థానిక సంగీత సంప్రదాయాలు ఉంటాయి. దేశీయ సంగీత రూపాలను శ్రీసభ గౌరవించాలి. ఆదరించాలి. క్రైస్తవ సంగీత దర్శకులు, క్రైస్తవ భక్తి గీతాలాపన స్వర రచన చేసేవారు తమ స్వరకల్పనా ధర్మాన్ని దైవ సంకల్పంగా భావించి, శ్రీసభలో ఉన్న భక్తి సంగీతమును పెంపొందించడానికి కృషి చేయాలి. దైవ ఆరాధనలో విశ్వాసులు అపరిచితులుగా, ప్రేక్షకులుగా కాకుండా ప్రార్థన వాతావరణంలో పాల్గొనేటట్లు చూసుకోవాలి.

## భారతదేశ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు

ఈ అధికార పత్రం భారతదేశానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. నీ దేవుడైన ప్రభువును ఆరాధించి, ఆయనను మాత్రమే సేవించాలి అని వాక్యం బోధిస్తుంది. ద్వితీయ వాటికన్ మహాసభకు ముందు ప్రజలు పూజాబలిలో పాల్గొనేవారు కాని వారికి ఏమి అర్థమయ్యేదికాదు. ఎందుకంటే అప్పుడు పూజాబలి లతీను భాషలో ఉండేది. గురువు పూజ వెనుకకు తిరిగి చేసేవారు. ప్రజలు అపుడు పూజాబలిలో జపమాల, ఇతర ప్రార్థనలు చేస్తుండేవారు. ఇప్పుడు గ్రెగోరియన్ పాటలు అసలు పాడటం లేదు.

సంగీత వాయిద్యకారులు పూజలో పాటలు పాడడం, లేదా వాయిద్యం చేయమన్న ఏదో గొప్పగా భావిస్తున్నారు. కొన్నిసార్లు వారు దేవుని స్తుతించటం మర్చిపోతున్నారు. ఈ అధికార లేఖద్వారా జగద్గురువులు మిమ్మల్ని మీరు పొగుడుకొనక, దేవుని ఆరాధించండి అని బోధిస్తున్నారు. పీఠాధిపతులు, గురువులు, ఇతర పెద్దలు కొన్ని నియమాలు ఏర్పాటు చేయాలి. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఆరాధనలో ఉండటానికి సంగీత వాయిద్యాలు, పాటలు పాడేవారు చక్కటి సంగీతమును ఉపయోగించాలి. సంగీతం అనేది దేవుని పూర్ణ మనస్సుతో ఆరాధించటానికి ఉపయోగపడాలి కాని మరి దేనికి ఉపయోగపడకూడదు. కాబట్టి ఈ అంశాలన్నింటిని గురించి ప్రజలకు తెలియజేయాలి.

## 2. Divini illius Magistri: దైవికమైన బోధకుడు

Divini illius Magistri అనేది లాటిన్‌పదం. ఈ అధికార లేఖను 11వ పయస్ పాపుగారు 1929లో వ్రాసారు. డిసెంబరు 31న విడుదల చేశారు. ‘‘The christian education of youth’’ అని దానికి అర్థం. తెలుగులో దీని అర్థం ఆ ఆధ్యాత్మిక గురువు.

### అధికారపత్రం యొక్క నేపథ్యం

ఈ అధికార లేఖ క్రైస్తవ యువతీ యువకులకు 11వ పయస్ పాపుగారు తన 50వ గురుత్వ వార్షికోత్సవ సందర్భంగా వారికి అంకితం చేసారు. ఈ అధికారపత్రంలో నాలుగు భాగాలు ఉన్నాయి అవి:

- విద్యలో బాధ్యత వహించవలసిన వ్యక్తులు
- ప్రతి యొక్కనికి విద్యను అందించాలి
- విద్య పరిస్థితి ఏమిటి
- క్రైస్తవ విద్య ప్రాముఖ్యత

### 1. విద్య హక్కులో బాధ్యత వహించవలసిన వారు

విద్య అనేది కేవలం వ్యక్తిగత చర్యకాదు. కాని సామాజికమైనది. మానవుడు మూడు సమాజాలకు చెందినవాడు. అది ఒకదానికొకటి భిన్నమైనది, దేవునిచేత కలిపి ఉన్నవి. వీటిలో మానవ జన్మ ఒకటి, రెండవది కుటుంబం, పౌర సమాజం, మూడవది శ్రీసభ. ఇందులో మొదటిగా వచ్చేది కుటుంబం. కుటుంబం అనేది దేవుడు స్థాపించిన వ్యవస్థ. ఏదియేమైనా కుటుంబం ఒక అసంపూర్ణ సమాజం ఎందుకంటే దాని స్వంత అభివృద్ధికి అన్ని మార్గాలు లేవు. అయితే పౌర సమాజం ఒక సంపూర్ణ సమాజం, దాని తాత్కాలిక శ్రేయస్సు అన్ని మార్గాలు కలిగి ఉంది. అందరి దృష్టిలో పౌర సమాజం ప్రాముఖ్యతను కలిగి ఉంది. జ్ఞానస్నానం ద్వారా మానవుడు దేవుని అనుగ్రహాలను పొంది, నూతన జీవితంలోకి అడుగు పెడుతున్నాడు. ప్రభువు ఈ విధంగా అన్నారు, నాకు భూలోకంలోను, స్వర్గంలోను అధికారం ఇవ్వబడింది. ప్రపంచమంతట మీరు తిరిగి సకల జాతులకు పిత, పుత్ర,

పవిత్రాత్మ నామమున జ్ఞానస్నానమును ఇవ్వండి. ఈనాటి ఆధునికి సమాజంలో యువతీ యువకుల విద్యాభ్యాసం అన్ని విధాల సులభతరమవుతోంది. మానవులలో ఆత్మ గౌరవం, స్పృహ సామాజిక చైతన్యం పెరిగేకొద్ది వారు సమాజంలో అనేక బాధ్యతలు నిర్వర్తించటానికి ముందుకొస్తున్నారు.. విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్ది విద్యాలయాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తుంది. అన్ని ప్రాంతాలలో బోధనా సంస్థలు నెలకొల్పాలి ఇప్పటికే ఎందరో బాలబాలికలకు, యువతీ యువకులకు కనీస ప్రాథమిక విద్యావకాశాలు కూడా దక్కడం లేదు.

విద్య ప్రతి మనిషిని తనకు నిర్దేశింపబడిన గమ్యానికి చేర్చేదిగా ఉండాలి. వారి వారి శక్తి సామర్థ్యాలకు, లింగ భేదాలకు, స్వజాతి సంస్కృతీ సంప్రదాయాలకు అనువుగా విద్యను బోధించాలి. యువతీ యువకులు క్రమశిక్షణతో తమ జీవితాలను మలచుకుంటూ ఆత్మ స్థైర్యంతో ఆటంకాలను అధిగామించాలి. సమాజ సంక్షేమం కోసం తమ జీవితాలను అంకితం చేసుకోవాలి. క్రైస్తవ విద్య మానవ పరిణితికీ, వ్యక్తిగత వికాసానికి తోడ్పడాలి. క్రైస్తవ విద్య, దైవార్చనా సాంగ్యాల ద్వారా ఆత్మయందును, సత్యమునందును తండ్రి దేవుని ఎలా ఆరాధించాలో నేర్పిస్తుంది.

తల్లిదండ్రులు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలి. దేవుని పట్ల భయభక్తులతో పెంచాలి. పొరుగు వారిని ప్రేమించే సౌజన్యాన్ని వారిలో పెంపొందించాలి. సమాజంలో విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించాలి. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వము స్వయముగా పాఠశాలలను, విద్యా సంస్థలను నెలకొల్పాలి. విద్యార్థులను జ్ఞానములో, మేధాశక్తిలో పెంపొందించడానికి, బాధ్యతయుత పౌరులుగా తీర్చిదిద్దడానికి పాఠశాలలో ఎంతగానో ఉపయోగపడతాయి. తల్లిదండ్రులు తమకు నచ్చిన పాఠశాలలో తమ పిల్లలను చదివించుకోడానికి సంపూర్ణమైన స్వేచ్ఛ ఉండాలి. ఒక దేశంలోని పౌరులందరిని విద్యావంతులను చేయడం, ఆయా ప్రభుత్వాల ప్రధాన బాధ్యతలలో ఒకటి. ఎవరు కూడా తమ స్వార్థ ప్రయోజనాల కోసం విద్యావ్యవస్థను పాడుచేయకూడదు. విద్యాబోధన విధానాలు మెరుగుపరచాలి. ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చి వారిని సమర్థులుగా చేయాలి. ఇతర పాఠశాలలో చదువుకునే అనేకమంది కతోలిక విద్యార్థినీ విద్యార్థులపై చదువుకునే శ్రీసభ ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

కతోలిక విశ్వాసులందరికీ నైతిక విద్యను, మతపరమైన విజ్ఞానాన్ని అందజేయవలసిన ప్రధానమైన బాధ్యత శ్రీసభపైనే ఉంది. విభిన్న మత విశ్వాసాలను గౌరవించాలి. మతపరమైన నైతిక విద్య అందరికీ కల్పించాలి. కతోలిక పాఠశాలలో విద్యారంగంలో ఎంతో సేవ చేస్తుంది. సువార్త ఆధారంగా ప్రేమ, స్వేచ్ఛ, సంఘీభావం, సేవా ధర్మాలు కతోలిక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు అవసరమైన విద్యార్హతలను సంపాదించుకోవాలి. మతపరమైన, లౌకికమైన విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి. విద్యార్థులలో స్వయం నిర్ణయశక్తిని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలి. కతోలిక విశ్వవిద్యాలయాలలో వేదాంత విభాగం, దైవ శాస్త్ర శిక్షణ శిభిరాలు ఏర్పాటు చేయాలి. సామాన్య క్రైస్తవుల అవసరాలకు తగిన అంశాలపై శిక్షణ ఏర్పాటు చేయాలి.

## సమస్యలు

ఈ రోజుల్లో విద్యారంగంపై దాడులు జరుగుతున్నాయి. లైంగిక విద్యవల్ల కూడా చాలా ప్రమాదాలు ఉన్నాయి. చెడు ఆలోచనలు, కార్యాలు ద్వారా ఇతరులకు నష్టం జరుగుతుంది. "సహవిద్య" అని పిలువబడే క్రైస్తవ విద్యకు తప్పు, హానికరం. ప్రస్తుత విద్య స్థితి చాలా వరకు అనైతికంగా మారింది. వయస్సు పెరిగే కొద్ది బిడ్డల మనస్సులో స్త్రీ, పురుష లింగ భేదాలు, గర్భధారణ, బిడ్డల పుట్టుక గురించి ఎన్నో ప్రశ్నలు, సందేహాలు ఉద్భవించడం సహజం. ప్రస్తుతం మన దృష్టి అంతా సెక్స్ పరిజ్ఞానం వైపు మరులుతుంది. అని జగద్గురువులు అంటున్నారు.

## భారతీయ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు

ఈ అధికార లేఖలో జగద్గురువులు సంబంధించిన అంశాలు, సమస్యలు, భారతదేశ పరిస్థితులకు ఎంతగానో ఉపయోగపడుతాయి. భారతదేశంలో విద్య అనేది ఒక వ్యాపారంగా మారిపోయింది. విద్యారంగంపై చాలా దోపిడీలు, దాడులు జరుగుతున్నాయి. భార్యా భర్తలిద్దరే కుటుంబంకాదు. భార్య, భర్త, బిడ్డలు ఉన్నపుడే కుటుంబం సంపూర్ణం అవుతుంది. మానవ జీవితానికి దేవుడిచ్చిన అపూర్వ అనుగ్రహం సంతానం. బిడ్డల పెంపకానికి అత్యవసరమైనది ప్రేమ. ప్రేమలేని కుటుంబంలో బిడ్డలు మనో వ్యధలకు గురవుతారు. వారు చెడు స్నేహాలకు, అక్రమ

సంబంధాలకు, అవినీతి అక్రమాలకు లోనవుతారు. తల్లిదండ్రులు బిడ్డలకు నేర్పవలసిన విషయాలు, పనులు ఎన్నో ఉన్నాయి.

మన సమాజంలో ఎక్కువ మందికి లైంగిక విషయాలపైన అంతగా అవగాహన లేదు. కొంతమంది లైంగిక విషయాలు గురించి మాట్లాడరు, సిగ్గుపడతారు, భయపడతారు. ఇటువంటి విషయాలు పిల్లలు వారి తల్లిదండ్రులకు భయపడి అడగరు. కొంతమంది బూతు పత్రికలు, చిత్రాలు, చెడు సాహిత్యం, చెడు స్నేహం చేసి చెడిపోయే ప్రమాదం ఉంది. లైంగిక విద్య అంటే స్త్రీ, పురుష లింగభేదం గురించి, వాటి నిర్మాణం, ఎదుగుదల, ఉద్దేశము, ఉపయోగం, వినియోగం గురించి చెప్పడం మాత్రమే కాదు గానీ లైంగికం గురించి మంచి అభిప్రాయాలను కలిగిస్తూ లైంగిక విలువలను గురించి బిడ్డలకు తెలియజెప్పడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తించాలి. యువతీ యువకుల మధ్య ఎదురయ్యే ఆకర్షణ, పరిచయాల గురించి సమస్యల గురించి, తదితర అంశాల గురించి తల్లిదండ్రులు తమ బిడ్డలకు అర్థమయ్యే విధంగా చెప్పాలి.

## 3. Casti Connubii: వివాహము యొక్క పవిత్రత

ఈ అధికార పత్రము 11వ పయస్ పాపుగారిచే 1930 సంవత్సరంలో డిసెంబర్ 31న ఆంగ్లికన్ చర్చికోసం లాంచెల్ సమావేశానికి ప్రతిస్పందనంగా జగద్గురువులు ఈ అధికార పత్రమును ప్రకటించారు. ఇది వివాహం యొక్క పవిత్రతను నొక్కి చెపుతూ, కతోలికులు ఎలాంటి కృత్రిమ జనన నియంత్రణను ఉపయోగించకూడదు అని ఈ పత్రము తెలియజేయడం అయినది. ఈ అధికార పత్రము నైతిక విషయాలు గురించి ప్రభుత్వాలకు కూడా తెలియజేసింది. లాంచెత్ సమావేశంలో ఆంగ్లికన్ సంఘం పరిమిత పరిస్థితులలో జనన నియంత్రణను ఉపయోగించడాన్ని ఆమోదించింది. ఈ అధికార పత్రం నాలుగు ప్రధాన విషయాలను గురించి తెలియజేస్తుంది.

- వివాహం యొక్క పవిత్రత
- యూజెనిక్సు (ఉత్తమ సంతాన ప్రాప్తికి సంబంధించిన శాస్త్రం) వ్యతిరేకత

- జనన నియంత్రణ, లైంగిక ఉద్దేశం
- గర్భస్రావం నిషేదము

Tridentine సిద్ధాంతం కూడా వివాహం గురించి వివరించింది. కతోలిక సిద్ధాంతం ఎల్లప్పుడు వివాహ జీవితానికి వచ్చే వారికి, సిద్ధపడి పెళ్ళి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. వివాహ ప్రాముఖ్యత గురించి పునీత థామస్ అక్వినాస్ 'సుమ్మా థియోలాజికలొ' పునీత అగస్టీన్‌గారు 'ఆన్ ది గుడ్ న్యూస్ ఆఫ్ మ్యారేజ్'లో వివరించడం జరిగింది.

## వివాహం ఒక దైవ సంస్కారం

కతోలిక శ్రీసభ అనుసరిస్తున్న ఏడు దైవ సంస్కారాల్లో వివాహం ఒకటి. ఇది క్రైస్తవ సంఘాభివృద్ధికి దైవ సంస్కారమని కూడా పిలువబడుతుంది. ఈ దైవ సంస్కారంలో దంపతులు, క్రీస్తుకు, శ్రీసభకు మధ్యగల ప్రేమ ఒడంబడికకు సాక్ష్యమిస్తారు. పరస్పరం ప్రేమను పంచుకునేందుకు, ప్రామాణికంగా ఉండేందుకు, బిడ్డలను కని పెంచేందుకు కావలసిన అనుగ్రహాన్ని వివాహ దివ్య సంస్కారం ద్వారా దంపతులు పొందుతారు (ఎఫెసీ 5:25-32)

వివాహమనే దైవసంస్కారం ద్వారా దంపతులు పవిత్ర పరచబడతారు అని ద్వితీయ వాటికన్ వివరిస్తుంది. క్రీస్తు మన్నింపును, రక్షణను పరస్పరం ఇచ్చి పుచ్చుకునేందుకు అలాగే తమ బిడ్డలకు కూడా రక్షణను అందించేందుకు వివాహమనే సంస్కారం దంపతులకు అనుగ్రహిస్తుంది.

## వివాహం ఒక ఒడంబడిక

పవిత్రగ్రంథములో దేవుడు ఒడంబడికగల దేవునిగా దర్శనమిస్తాడు. దేవుడు యిస్రాయేలు ప్రజలతో ఒడంబడిక చేసుకున్నాడు. పరిశుద్ధ గ్రంథములో దేవుడు, యిస్రాయేలు ప్రజలమధ్యగల సంబంధం - భార్యాభర్తల సంబంధంతో పోల్చబడింది. (హోషెయ 2:19-20) వివాహము అనే ఒడంబడిక ద్వారా ఒక స్త్రీ ఒక పురుషుడు యిరువురు ఒకటిగా చేరి తమ జీవితాంతం ఒక సాంఘిక అనుబంధాన్ని ఏర్పరచుకుంటారు. వధూవరుల ఐక్యతను ఏర్పరిచేది ప్రేమ మాత్రమే. అన్ని

అనుబంధాలకు పునాది ప్రేమ. వారిరువురు భిన్న శరీరులుగాక, ఏక శరీరులై ఉంటారు. (మత్తయి 19:6). భార్యాభర్తల ఐక్యతను రెండు హృదయాల కలయిక అంటారు. రెండు మనసులు కలిసి ఒకటవడమే వివాహం. దేవుడు జతపరచిన జంటను మానవ మాత్రులు వేరుపరుపరాదు (మత్తయి 19:6). వ్యభిచారానికి, విడాకులకు తిరుసభ వ్యతిరేకతను తెలియజేస్తుంది. భార్యలు తమ భర్తలకు విధేయులుగా ఉండాలి. క్రీస్తు తన శ్రీసభను ప్రేమించునట్లు భర్తలు తమ భార్యలను ప్రేమించాలి. కాస్టి కానుబి (సంతాన నిరోధక శస్త్ర చికిత్సను ఖండిస్తుంది). ఆ సమయంలో యూజెన్సిక్స్ చట్టాలకు వ్యతిరేకంగా మాట్లాడటం జరిగింది. అనర్హులుగా ఉండేవారు. వివాహం చేసుకోకూడదు అని చెప్పడం జరిగింది. సంతాన నిరోధక శస్త్ర చికిత్స అనేది వ్యక్తి లేదా జంతువులతో సంతానం పొందకుండా చేసేది. ఇది ఆడవారికి, పురుషులకు కూడా ఈ శస్త్ర చికిత్స చేయవచ్చు. ఈ చికిత్స శాశ్వతంగా పిల్లలను పుట్టకుండా చేస్తుంది

1. అండవాహికాచ్ఛేదనం – ఆడవారికి
2. వంధ్యాకరణ – మగవారికి

## వాటికన్ II

జూలై 25, 1968లో రెండవ వాటికన్ మహాసభలో చర్చించిన 'పిల్లల నియంత్రీకరణ' అనే శ్రీసభ అధికార పత్రము పునీత ఆరవ పౌలు పాపుగారు రచించారు. ఇందులో 16–17 పుట సంఖ్యలలో గర్భనిరోధకాల గురించి ఉంది. మార్చి 13, 1975లో విశ్వాస సిద్ధాంతాలను కాపాడే పవిత్రసభ, కతోలిక వైద్యశాలల్లో, గర్భ నిరోధకాల గూర్చిన శ్రీసభ అధికార పత్రంలో 1–3 పుట సంఖ్యలలో చెప్పబడింది.

స్టెరిలైజేషన్ అనే ఆపరేషన్ పిల్లలలను పుట్టకుండా చేస్తుంది. ఇది దేవునికి, సృష్టికి విరుద్ధం. ఇది పూర్తిగా నిషేదింపబడింది అని 12వ పయస్ జగద్గురువులు చెప్తున్నారు. ఆదికాండము 2:28లో దేవుడు వారికి బిడ్డలను పెక్కుమందిని కని వృద్ధి చెందుడు. భూమండలము అంతట నివసించి, దానిని వశము చేసుకొనుడు

అని అన్నారు. కతోలిక శ్రీసభ అసహజమైన ఈ కృత్రిమ పద్ధతులను (సంతాన నిరోధక చికిత్సను) ఖండించింది.

### భారతదేశానికి ఇది ఏవిధంగా వర్తిస్తుంది

కాస్టికొనుబి అధికార పత్రం భారతదేశానికి ఎంతగానో వర్తిస్తుంది. ఎందుకంటే మన దేశంలో జనాభా పెరుగుదల సమస్య, పేదరికం ఈ జనాభా సంఖ్యను అరికట్టేందుకు చాలా ప్రభుత్వాలు ప్రతిదేశంలో ఎన్నో ఆధునిక పద్ధతులను ప్రచారం చేస్తూ ప్రోత్సహిస్తున్నాయి. ఆపరేషన్లు, మాత్రలు, కృత్రిమ గర్భనిరోధక పద్ధతులు ఇలా ఎన్నో మన దేశం కూడా ప్రవేశ పెట్టింది. ఇది 1954లో భారతదేశంలో ప్రారంభించారు. భారతప్రభుత్వం 1975, 1977లో కుటుంబ నియంత్రణ చేయించు కోవాలని నిబంధనను ప్రకటించింది. దీని ద్వారా చాలా మంది పురుషులు, స్త్రీలు ఈ పద్ధతిని అవలంభిస్తున్నారు. 2002–2003లో భారతదేశంలో 14, 426 వెసెక్టమీలు మరియు 4.6 మిలయన్ల ట్యూబెక్టమీలు జరిగాయి. సంతాన నిరోధక పద్ధతిద్వారా చాలా మంది సైడ్ ఎఫెక్ట్ వచ్చి చనిపోతారు అని సుప్రీంకోర్టు డిసెంబరు 2014లో మాస్ స్టెరిలైజేషన్‌ను నిషేదించింది. ప్రతి మానవుడు దేవుని దృష్టిలో చాలా విలువైన వాడు. మనం అతని రూపంలోను, పోలికలోను సృష్టింపబడినవాడు కాబట్టి మన శరీర సుఖాల కోసం, లైంగిక వాంఛల కోసం మనం ఎటువంటి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలకు వెళ్ళకూడదు.

### అండవాహికాచ్ఛేదం శస్త్ర చికిత్స వలన వచ్చే దుష్ప్రభావాలు

- ఉదరం లోపల రక్తస్త్రావం అవ్వడం
- కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ రావడం
- ఉదరం లోపల ఇతర అవయవాలకు నష్టం కలగడం
- మత్తుమందు నుండి సైడ్ ఎఫెక్ట్స్ రావటం వంటివి జరుగుతాయి.

## 4. Quadragesimo Anno: నలువదియవ సంవత్సరం

### ఈ అధికార పత్రం/ లేఖ యొక్క అర్థం

Quadragesimo Anno లాటిన్‌లో 40వ సంవత్సరం అని అర్థం మే 15, 1931వ సంవత్సరంలో జగద్గురువులు దీనిని రచించారు. దీనిని 13వ లియో

పాపుగారు వ్రాసిన "Rerum Novarum" కార్మికుల పరిస్థితులు" 1891 అనే అధికార పత్రాన్ని 40వ వార్షికోత్సవం జరుపుకున్న నేపథ్యంలో..

## చారిత్రాత్మక నేపథ్యం

40 సంవత్సరాలు తరువాత 11వ పయస్ పాపుగారు ఇందులో సామాజిక, ఆర్థికపరమైన చిక్కులను గురించి చర్చించడం జరిగింది. అనియంత్రిత పెట్టుబడి దారీ విధానం, నిరంకుశ పాలన, సోషలిజం, కమ్యూనిజం నుండి వచ్చే మానవ స్వేచ్ఛను, గౌరవ ప్రధాన ప్రమాదాలను వివరించారు. సంఘీభావం, అనుబంధ సూత్రాల ఆధారంగా సామాజిక క్రమాన్ని పునర్నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. Quadragesimo Anno అనే అధికార పత్రం రూపొందించడానికి ఎంతోమంది సహాయపడ్డారు. అందులో ముఖ్యంగా జర్మనీ జెస్యూట్స్, రోమన్ కథోలిక దైవశాస్త్ర వేత్తలు, సాంఘిక తత్వ వేత్తలు, ఓస్వాల్డ్ వానెనెల్ మరియు బ్రూనింగ్ ఉన్నారు. Rerum Novaraum అనే అధికారపత్రం ఆధునిక సామాజిక బోధన పునాదిగ్రంథంగా పరిగణింపబడుతుంది. ఈ అధికార పత్రం ఆధారంగా చాలా పత్రాలు వచ్చాయి. ఆ అధికార పత్రాలు కొన్ని చూద్దాం.

1. Pope Piux XI - Quadragesimo Anno - 1931
2. St. John XXIII - Mater et Magistra - 1961
3. St. Pope Paul VI - Octogesima Adveniens - 1971
4. St. Pope John Paul II - Centesimus Annus - 1991

## Rerum Novarum: శ్రమ పరిస్థితుల ఉపశీర్షిక

ఈ అధికార పత్రంలో పెట్టుబడి దారి విధానం, పారిశ్రామికీకరణ నేపథ్యంలో పెరిగిన సామాజిక సంఘర్షణకు కతోలిక శ్రీసభ ప్రతిస్పందనను XIII లియో పాపుగారు వ్యాఖ్యానించారు. హక్కుల పరిరక్షణ ద్వారా సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడమే రాష్ట్రపాత్ర అని జగద్గురువులు ప్రకటించారు. శ్రీసభ సామాజిక సూత్రాలు బోధించడానికి, వర్గ సంఘర్షణ లేకుండా నిర్ధారించడానికై ఈ సమస్యలపై మాట్లాడింది.

## బైబిల్

పూర్వ నిబంధనలో దేవుడు పేదలపట్ల, వితంతువులపట్ల, అనాధలపట్ల తన ప్రేమను చూపించాడు. నూతన నిబంధనలో యేసుప్రభువు 'మంచి సమరీయుడు" ఉపమానం ద్వారా, ఎవరైనను తాను దేవునిని ప్రేమింతునని చెప్పుకొనుచు తన సోదరుని ద్వేషించిన వాడు అసత్యవాది. తన కన్నులారా తాను చూచిన సోదరుని ప్రేమింపనిచో తాను చూడని దేవుని ప్రేమింపలేడు (1 యోహాను 4:20). నిన్ను నీవు ప్రేమించుకున్నట్లు నీ పొరుగు వానిని ప్రేమింపుము (మత్తయి 23:39). ఈ చిన్న వానిలో ఏ ఒక్కరికి మీరు ఇది చేసినచో నాకు చేసినట్లు అగును (మత్తయి 25:40).

పదునాలుగవ లియో పాపుగారు XIV Rerum Novarum అధికార పత్రంద్వారా మొట్ట మొదటిగా సామాజిక పరిస్థితుల గురించి రాయడం జరిగింది. ఐరోపా దేశంలో పారిశ్రామిక తిరుగుబాటు ద్వారా, ధనవంతులు అభివృద్ధి చెందారు. జగద్గురువులు సామాజికంగా అన్యాయం జరుగుతున్న మహిళలపై, పిల్లలపై, కుటుంబంపై ఉన్న సమస్యలను ఖండించారు. జగద్గురువులు సామ్యవాదమును, పెట్టుబడిదారి విధానంలో ఉన్న అన్యాయాన్ని తృణీకరించారు. 19వ శతాబ్దంలో పట్టణంలోని పేదల దుస్థితిని, అనియంత్రిత పెట్టుబడిదారి విధానాన్ని ఈ అధికార పత్రం ఖండించింది.

## హక్కులు, విధులు

సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి ఒక చట్టంగా హక్కులు, విధులు ఉండాలి అని జగద్గురువులు అన్నారు. కార్మికులకు కనీస వేతనం, పనిచేసుకొనే హక్కులు ఉండాలి. యజమానులు కార్మికులను గౌరవించాలి. పౌరుల హక్కులు దుర్వినియోగం జరగకుండా చట్టాలు రావాలి.

## కార్మికులకు సూత్రాలు

దేవున్ని ఆరాధించడానికి, కుటుంబ బాధ్యతలను నెరవేర్చడానికి ప్రజలకు తగినంత విశ్రాంతి సమయం ఇవ్వాలి. నిద్రలేకుండా కార్మికులు పనిచేయకూడదు.

యజమాని ప్రజలకు న్యాయమైన వేతనం చెల్లించాలి. ప్రతి ఉద్యోగికి ఆ రోజు వేతనం ఆ రోజునే చెల్లించాలి.

- మానవున్ని గౌరవించి చట్టం, అతని హక్కులను కాపాడటం
- సామాజిక శ్రేయస్సు, అభివృద్ధి
- న్యాయములో స్థిరత్వం, భద్రత ఉండాలి.

ఒక వ్యక్తి ప్రవేట్ ఆస్తి కలిగి ఉండటం చట్టబద్ధమైనది కాదు. ఇది మానవ జీవిత ఉనికిని కొనసాగించడానికి కూడా ఇది అవసరం. యేసుక్రీస్తు పేదలను "ధన్యులు" అని పిలుస్తారు. (మత్తయి 5:3) శ్రమ, దుఃఖంలో ఉన్న వారి ఓదార్పుకోసం తన వద్దకు రావాలని ఆయన ప్రేమతో ఆహ్వానిస్తున్నాడు. బెల్జియంలో క్రైస్తవకార్మిక ఉద్యమం (Christian Labour Movement) జరిగింది. అందువల్ల ప్రతి సంవత్సరం మే 1న మనం కార్మిక యోసేపుగారి పండుగను జరుపుకుంటున్నాం. 1930లో ఆంటోనియో డి బలివెరా సాలజర్ ఆధ్వర్యంలో పోర్చుగల్ ఫాసిస్ట్ పాలన అధికారంలోకి రావడంతో ఈ ఎన్‌సిక్లికల్ నుండి అనేక ముఖ్య ఆలోచనలు పోర్చుగీస్ చట్టంలో చేర్చబడ్డాయి. ఈ ఎన్‌సిక్లికల్ లియో జగద్గురువులు పేదలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. శ్రీసభ కోరిక ఏమిటంటే పేదరికం తగ్గాలి. వారి జీవిత పరిస్థితి మెరుగ్గా ఉండాలి. దీనికోసం శ్రీసభ ఎంత బలమైన ప్రయత్నం ఎప్పుడూ చేస్తుంటుంది.

## 1. ఈ లేఖలోని సంక్షిప్త సమాచారం, నైతిక అంశాలు: రాజకీయ బోధనలు

11వ పయస్ పాపుగారు 19వ శతాబ్దంలో రాజరికానికి మొగ్గు చూపకుండా, ప్రజాస్వామ్యాన్ని త్రోసి పుచ్చిన, అతని పూర్వికుల్లా కాకుండా దానికి భిన్నంగా వివిధ రకాలైన ప్రభుత్వాల ఆచరణాత్మక విధానాన్ని (Pragmatic approach) తీసుకున్నారు. కతోలిక శ్రీసభ తన హక్కులను కాపాడుకుంటూ ఉంటుంది. ఏ ప్రభుత్వానికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వదు. శ్రీసభ అందరితో కలిసి మెలసి ఉంటుంది.

## 2. సామాజిక బోధనలు (Social Teaching)

11వ భక్తినాధ పాపుగారు మత విలువల ఆధారంగా ఆర్థిక, రాజకీయ జీవితాన్ని పునర్మించాలని వాదించారు. సోషలిజం, అనియంత్రిత పెట్టుబడిదారి విధానాన్ని ఈ లేఖ హెచ్చరిస్తుంది. క్వాడ్రాజెసిమో అనోలో, పయస్ 11 సామాజిక, ఆర్థిక సమస్యలు శ్రీసభకు సాంకేతిక కోణం నుండి కాకుండా, నైతిక, నైతిక సమస్యలపరంగా ముఖ్యమైనవి అని పేర్కొన్నారు.

## 3. వ్యక్తిగతమైన ఆస్తి

శ్రీసభకు సామాజిక సమస్యలను చర్చించడంలో ఎంతో పాత్రఉంది. కతోలిక శ్రీసభలో అనేక విరుద్ధమైన అభిప్రాయాలు ఉన్నాయి. 11వ పయస్ జగద్గురువులు మానవ అభివృద్ధికి స్వేచ్ఛకు వ్యక్తిగతమైన ఆస్తి తప్పనిసరి అని ప్రకటించారు. వ్యక్తిగతమైన ఆస్తిని తిరస్కరించేవారు. వ్యక్తిగత స్వేచ్ఛను, అభివృద్ధిని నిరాకరిస్తారు.

## 4. మూలధనం శ్రమ (Capital and Labour)

11వ పయస్ పాపుగారు మూలధనానికి శ్రమకు న్యాయమైన వేతనాలు ఉండాలి అని అన్నారు. శ్రీసభ వేతనాలను ఇవ్వడానికి మూడు అంశాలను నిర్ణయించింది. 1. కార్మికుల కుటుంబం, 2. సంస్థ ఆర్థిక పరిస్థితి, 3. ఆర్థిక వ్యవస్థ. కుటుంబం అభివృద్ధి చెందాలంటే ఆర్థిక వ్యవస్థ ఎంతో అవసరం ఉంది.

## 5. సామాజిక క్రమం (Social order)

11వ పయస్ పాపుగారు పారిశ్రామికీకరణ వల్ల వ్యక్తిగతంగా మత స్థాయిలో తక్కువ స్వేచ్ఛ లభిస్తుందని నమ్మారు. ఎందుకంటే అనేకమైన ఉచిత సామాజిక సంస్థలు వచ్చాయి. ప్రజలు సామూహికంగా, వర్గ సమాజంగా మారిపోయారు. యజమాని, ఉద్యోగుల మధ్య పరస్పర సహకారం ఉండాలని జగద్గురువులు తెలియజేసారు.

## 6. Communism and Socialism

సామవాదం, సోషలిజంలో పెరుగుతున్న తేడాలను పాపుగారులు గుర్తించాలి. జగద్గురువులు కమ్యూనిజాన్ని ఖండించారు. దానికి సహాయపడే సామాజిక పరిస్థితులను ఖండించారు. గౌరవం, మానవ స్వేచ్ఛ మనిషికి ఉండాలి.

### ఈ సమస్యలకు పరిష్కారాలు

మొట్టమొదటిగా మనం ఇచ్చే వేతనాలు వారికి సరిపడే విధంగా ఉండాలి. శ్రీసభ ఎప్పుడూ సామాజిక సమస్యలను గుర్తించి వారికి సహాయం చేస్తుంది. మానవుడు ఆధ్యాత్మికంగా, మానసికంగా ఎదగాలి. మహిళలకు సమాన హక్కులు, మర్యాద ఇవ్వాలి. ఎవరికి ఎటువంటి పక్షపాతం చూపించకూడదు. ప్రతివ్యక్తి హక్కులను గౌరవించాలి. సామాజిక మాధ్యమాలు బాధ్యతాయుతంగా ఉపయోగించాలి. యజమానులు విధులు పాటిస్తూ ఉండాలి.

### భారతదేశ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు

ఈ అధికార లేఖలో జగద్గురువులు చర్చించిన అంశాలు, సమస్యలు భారతదేశ పరిస్థితులకు చాలా దగ్గరగా ఉన్నాయి. భారతదేశంలో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు సరియైన వేతనాలు ఇవ్వడం లేదు. మన దేశంలో పేదవారు ఎవరంటే రైతులు. వారికి సరియైన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ నిర్ణయించలేదు. కార్మికుల చేత, రైతులచేత యజమానులు వారికి కావలసినంత పని చేయించుకుంటారు. కాని ఒకవేళ దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలకు సహాయం చెయ్యరు. మనదేశంలో స్త్రీలకు సరియైన సమాన హక్కులు లేవు. సరియైన గౌరవం లేదు. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట హత్యలు, అత్యాచారం, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయి. కార్మికులకు సరియైన పని లభించడం లేదు. ధనవంతులు ధనవంతులుగా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నారు. ఈ అధికార లేఖ ద్వారా ప్రజలలో చైతన్యం రావాలని కోరుకుందాం.

**ముగింపు**

"నిన్ను నీవు ప్రేమించుకున్నట్లు నీ పొరుగువానిని ప్రేమించుము" (మార్కు 12:31). కనుక ప్రియ సహోదరులారా, పౌలుగారు ఈ విధంగా అంటారు "సేవకులుగా మీ పనిని సంతోషముతో చేయుడు. కేవలము మానవులను సేవించుచుంటిమి అని అనుకొనక, ప్రభుసేవ చేయుచుంటిమి అని భావింపుడు" ఎఫెసీ 6:7. ఈ వాక్యం ద్వారా మనం అర్థం చేసుకొనేది ఏమిటంటే, జగద్గురువులను, పీఠాధిపతులను, శ్రీసభను ప్రేమించాలి. ఈవిధంగా అయితే పవిత్ర గ్రంథమంతయు దైవ ప్రేరణ వలననే కలిగి సత్యమును బోధించుటకును, దోషమును ఖండించుటకును, తప్పులు సరిదిద్దుటకును, నీతియందు నడిపించుటకును ఉపయోగపడిందో, అదేవిధంగా జగద్గురువులు తమ అధికార పత్రాలు ద్వారా, లేఖ ద్వారా ప్రజల తప్పులను సరిదిద్దుటకును, దోషములను ఖండించుటకును, నీతియందు నడిపించుటకు ఎప్పుడూ ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

11వ పయస్ పాపుగారి కాలంలో ఎన్నో యుద్ధాలు, రాష్ట్రాల మధ్య ఎన్నో సమస్యలు, మతాధికారులు, దేవాలయ గొడవలు, క్రైస్తవుల హింసలను చూచి, వాటికి భయపబడక ఎంతో ధైర్యం, ప్రార్థన శక్తితో శ్రీసభను ప్రేమబాటలో నడిపించడానికి ఎంతో శ్రమించారు. 11వ పయస్ పాపుగారు ప్రజలు ఆధ్యాత్మిక అవసరాలకోసం నిరంతరం పనిచేసేవారు. మరిముఖ్యంగా తన అధికార పత్రాలను ప్రజలకు అందిస్తూ ఉండేవారు. మనం చూచిన ఈ అధికార పత్రాలు అన్ని ఈయనే అందజేసారు. "దివిని ఇల్లియస్ మూజిస్ట్రి" అనే అధికార పత్రం ద్వారా ఆయన క్రైస్తవ విద్య, తల్లిదండ్రుల పీఠాధిపతుల, గురువుల బాధ్యతను గుర్తు చేసారు. "దిదిని కల్టస్" అంటూ క్రైస్తవ సంగీత ప్రాముఖ్యతను, దైవార్చనకు సంబంధించిన అంశాలను ఆయన తెలియచేసారు. ఈయన వ్రాసిన అధికార పత్రాలు మానవునికి, నేటి తరానికి, రాబోతున్న తరానికి చక్కటి జీవితం జీవించడానికి ఎంతో దోహదపడతాయి, నైతిక జీవితానికి ఎంతో ఉపయోగపడతాయి.

# 4. పునీత ఇరవై మూడవ జాన్ పాపుగారు - నైతిక పరమైన విశ్వలేఖలు, పత్రాలు

– బ్రదర్ తాళ్ళూరి రాజీవ్



**పునీత 23వ జాన్ పాపుగారి సంక్షిప్త జీవిత చరిత్ర**

శ్రీసభ చరిత్రలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన పేరు పునీత 23వ జాన్ పాపుగారు. రెండవ వాటికన్ మహాసభలకు పిలుపునిచ్చి శ్రీసభలో ఒక నూతన శకానికి శ్రీకారం చుట్టారు. కాలానుగుణంగా శ్రీసభలో వలసిన మార్పులను, శుద్ధీకరణను, సంస్కరణలను తీసుకొనివచ్చి ఆధునిక శ్రీసభకు నడుం బిగించారు. శ్రీసభలో ఇంతటి అభ్యుదయాన్ని తీసుకువచ్చిన ఇంత గొప్పకాపరి జీవిత విశేషాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

పునీత 23వ జాన్ పాపుగారి అసలు పేరు అంజెలో జుసిప్పె రోన్‌కాలి (Angelo Guiscippe Roncalli) వీరు ఉత్తర ఇటలీలోని లొంబార్డి అనే గ్రామంలో 25 నవంబరు 1881న జన్మించారు. వీరి తండ్రి పేరు జీవాత్రి బత్తెస్తా రొంకాలి (Giovatri Battista Roncalli), తల్లిపేరు మరియన్న గిల్‌వియో మజొలా (Marianna Gilvia Mazzola). వీరికి 13 మంది సంతానం. జాన్‌గారు వీరి 13 మంది సంతానంలో మధ్య వారు. వీరి తండ్రిగారు కౌలురైతుగా పనిచేసేవారు.

వీరి గురు పిలుపును, తన ప్రయాణాన్ని మనం గమనిస్తే తన 12వ యేట బెల్గామో లోని సెమినరీలో ప్రవేశించి తన తర్ఫీదులను ముగించుకొని ఆగస్టు 10, 1904న గురువులుగా అభిషిక్తులయ్యారు. అటు తరువాత 1905వ సంవత్సరంలో

అప్పటి బెర్గామో పీఠాధిపతులైన జ్యోకోమో రాడిని తెదెసెట్టి (Giocomo Radini Tedeseti) గారికి సెక్రెటరీగా ఉన్నారు. 1914లో ఆ బిషప్‌గారు మరణించే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. 1915లో మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఆయన రాయల్ ఇటాలియన్ ఆర్మీలో అధిపతిగా (Sergeant) గా పనిచేసిన తరువాత గురువుగా (Chaplin) గా సేవలను 11వ పయస్ పాపుగారు ఆయనను బుల్గారియాకు అపోస్తొలిక సందర్శకునిగా నియమించారు. 1935లో టర్కీ, గ్రీసు దేశాలకు అపోస్తోలిక రాయబారిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ బాధ్యతలో ఉన్నప్పుడు ఆయన తన పదవిని ముఖ్యముగా యూరోపా దేశాలలో ఉన్న ఎంతమంది వలస యూదులను కాపాడడానికి వినియోగించారు. 1944లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఈయన ఫ్రాన్సు దేశానికి అపోస్తోలిక రాయబారిగా నియమితులైనపుడు మానవ వినాశనము (Holocaust) సమయంలో వలస యూదులను నాజీల నుండి కాపాడటానికి ఎన్నో ప్రయత్నాలు సల్పారు.

1953లో 12వ పయస్ పాపుగారు ఆయనను కార్డినల్‌గా నియమించారు. 1958లో 12వ పయస్ పాపుగారి మరణానంతరం 11 బ్యాలెట్ల తరువాత రొంకాలిగారు పాపుగారుగా ఎన్నుకోబడ్డారు. ఎన్నిక తరువాత వీరు 23వ జాన్‌గా పేరు ధరించారు. 28 అక్టోబరు 1958న ఈయన పాపుగారుగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటికే ఈయన వయస్సు 77 సంవత్సరాలు పైబడిన ఇతని వయస్సును చూచి అందరూ ఇతనిని ఒక ఆపద్ధర్మ పాపుగారిగా పరిగణింపవచ్చు కాని ఈయన శ్రీసభ చరిత్రలోనే మరచిపోని మైలురాయిని రెండవవాటికన్ మహాసభలకు పిలుపునిచ్చి ప్రారంభించారు. ఈయన ఈ మహాసభలు ముగిసేదాక జీవించినప్పటికీ రెండవ వాటికను సభలను ప్రారంభించడం కోసం ఆయన చేసి ముమ్మర ప్రయత్నాలు ప్రశంసనీయం.

వీరు తన పదవీకాలంలో 12 అధికార పత్రాలను వ్రాసారు. అక్టోబరు 1962 రెండవ వాటికన్ మహాసభల మొదటి సమావేశాన్ని నిర్వహించారు. తరువాత ఆయన జీర్ణకోశ కాన్సర్‌తో బాధపడి 1963 జూన్‌లో తన 81వ యేట తుది శ్వాస విడిచారు. సెప్టెంబరు 2000వ సంవత్సరంలో పునీత రెండవ జాన్‌పాల్ పాపుగారు ఈయనకు ధన్యత పట్టాన్ని ఇచ్చారు. ఫ్రాన్సిస్ పాపుగారు ఈయనను 27 ఏప్రిల్ 2014న పునీతులుగా ప్రకటించారు.

**అధికార పత్రాలు**

పునీత 23వ జాన్ పాపుగారు తన 5 సంవత్సరాల కాలవ్యవధిలో ఎనిమిది అధికార పత్రాలు వ్రాశారు.

1) పాపుగారిగా ఎన్నిక చేయబడిన 8 నెలలకు పేతురుగారి అధికార బోధనా పీఠంపై "Ad petri Cathedram to the Chair of Peter" అను తన మొదటి అధికార పత్రాన్ని వ్రాశారు. ఈ పత్రిక సామాజిక దృక్పథం గురించో లేక దైవశాస్త్ర చర్చల గురించి కాక సత్యం, ఐక్యత, శాంతి అనే విలువల గురించి చర్చించింది.

2) తన రెండవ పత్రమైన గురుత్వపు ఆరంభం నుండి Sacerdotii Nostri Primordia అనే పత్రాన్ని పునీత జాన్ మరియ వియాన్ని గారి 100వ మరణ వార్షికోత్సవాన్ని స్మరిస్తూ జారీ చేశారు.

3) Grata Recordatio with Joyful recollection అను తన మూడవ అధికార పత్రం ద్వారా జపమాల ప్రాధాన్యతను, లాభాలను గురించి తెలియచేసారు.

4) తన నాలుగవఅధికార పత్రి అయిన కాపరులకే కాపరియైన Princeps pastorum or prince of shepherds లో పేతురు 5:4వ వచనాన్ని ఆధారంగా చేసుకొని కతోలిక మిషనరీలను ప్రశంసించారు.

5) తన ఐదవ అధికార పత్రికగా తల్లియు, గురువు Mater et magistra or mother and master ను ప్రపంచానికి అందజేశారు. ఈ పత్రికను ముఖ్యంగా 13వ లియో పాపుగారి పత్రిక నూతనమైన వాటి గూర్చి Rerum Novarum or of New things యొక్క 70 వసంతాలను కొనియాడుతూ రేరుర్‌నోవారుమ్ వ 40 సం. Quadragesimo anno ను గుర్తు చేస్తూ ఈ పత్రిక వ్రాశారు.

6) వీరి ఆరవ పత్రిక అయిన Aaterna Dei Sapienta or God's eternal wisdom లో 1వ లియో పాపుగారి మరణాన్ని స్మరిస్తూ కమ్యూనిజం, లౌకిక వాదనాన్ని దీటుగా ఎదుర్కోవటానికి క్రైస్తవులందరు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

7) పశ్చాత్తాపాన్ని స్వాగతించటం Paenitentiam agere or exhort penance పశ్చాత్తాపాన్ని స్వాగతించటం అను తన 7వ అధికార పత్రంలో పాపక్షమాపణ గురించి, రాబోతున్న రెండవ వాటికన్ మహాసభల గురించి ప్రస్తావించారు.

8) తన చివరి అధికార పత్రిక అయిన ధరణిపై శాంతి Pacem in terris or peace on earth ను తన మరణానికి రెండు నెలలు ముందుగా రచించారు. ఈ పత్రిక యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే ఈ పత్రిక చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఒక పాపుగారు కేవలం క్రైస్తవ బోధకులకు, విశ్వాసులకే కాకుండా మంచి మనసు గల ప్రజలందరికీ అని సంబోధిస్తూ వ్రాశారు.

## నైతిక సమస్యలపై పునీత 23వ జాన్ పాపుగారి స్పందన

ప్రజలందరి కాపరిగా పునీత 23వ జాన్ పాపుగారు సమాజంలో కొరవడుతున్న నైతికతను గమనించి వాటికి తన అధికార లేఖల ద్వారా స్పందించి, సమాజంలో అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిస్తారు. తన 4 అధికార లేఖలలో ముఖ్యంగా సమాజంలోని సమస్యలను, మనిషి శాంతివంతమైన జీవితం జీవించడానికి పాటించ వలసిన కొన్ని సూచనలను అందులో పొందుపరిచారు. వాటికై ఇప్పుడు విశ్లేషిద్దాం.

## 1. Ad Petri Cathedram - The Chair of Peter: పేతురుగారి బోధనా పీఠం

### 1.1. పత్రిక పేరు యొక్క అర్థం

Ad Petri Cathedram అనే లాటిన్ పదములకు The Chair of Peter అని అర్థం. తెలుగులో దీనిని “పేతురుగారి బోధనా పీఠం” అని తర్జుమా చేయవచ్చు. పాపుగారు ఈ పత్రికను ‘‘Raised to the See of St. Peter’’ అని ప్రారంభించారు. అంటే పేతురుగారి స్థానానికి మేము ఎన్నుకోబడ్డాము అని ప్రారంభ వాక్యాలతో ఈ పత్రికను ప్రారంభించారు.

### 1.2. పత్రికకు దారితీసిన చారిత్రక నేపథ్యం

ఈ అధికార పత్రికను 23వ జాన్‌పాపుగారు పాపుగారిగా 8 నెలలు గడచిన తరువాత వ్రాశారు. దీనిని 29 జూన్ 1959న అందించారు. ఇది ఎట్టి కోణంలోనూ

వేదాన్ని గాని మతాన్ని గూర్చి గాని కాకుండా ప్రజలందరు సత్యం, శాంతి, సామరస్యాలతో ప్రేమ నిండిన హృదయాలతో సమాజంలో మెలగాలని తండ్రిగా తన సందేశాన్ని ఇచ్చారు.

సమాజంలో వినయత్వం పెరిగిపోతుంది. పెరుగుతున్న ఆధునికత మనిషి ఎదుగుదలకు తోడ్పడక అతనిని కుంటు పరచి కొన్నిసార్లు వినాశనానికి కూడా దారి తీస్తున్నాయి. ప్రజలమధ్య, దేశాలమధ్య సంబంధాలు తెగిపోతున్నాయి. ఫలితంగా రెండు ప్రపంచ యుద్ధాలు సంభవించాయి. ఆధిపత్య పోరుకై దేశాలు ప్రాకులాడుతూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో శాంతికి పిలుపునిస్తూ ఈ అధికార పత్రాన్ని విడుదల చేశారు. సాంకేతిక పరిజ్ఞానం సత్యాన్ని కనుమరుగు చేసి అసత్యాలను వల్లిస్తూ ప్రజలను మభ్యపెడుతుందని, అందరూ సత్యాన్ని అనురించాలని, తద్వారా శాంతి, సమగ్రతలతో జీవించగలరని ఈ లేఖలో పేర్కోన్నారు. రాబోతున్న రెండవవాటికన్ మహాసభలను దృష్టిలో ఉంచుకొని చాలాసార్లు పరోక్షంగా వాటిని ఈ పత్రికలో సూచించారు.

## 1.3. Ad Petri Cathedram: పత్రిక సారాంశము

సత్యం యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను గూర్చి ప్రస్తావిస్తూ సత్యాన్ని తెలుసుకోకపోవడమే అన్ని అనర్థాలకు దారితీస్తుంది అని అన్నారు. కొన్నిసార్లు సత్యాన్ని తెలుసుకోకపోవడమే కాకుండా దానివైపు వ్యతిరేక భావాన్ని చూపిస్తున్నాయని కాని దేవుడు అందరికీ సత్యాన్ని గ్రహించడానికి వలసిన జ్ఞానాన్ని దయచేశారని, ఆ జ్ఞానాన్ని మనం విన్నప్పుడే దేవుడిని అనుసరిస్తున్నామని పేర్కొన్నారు.

మీడియాను ప్రస్తావిస్తూ కొందరు ఎప్పుడూ కూడా ఎరుకపరచబడిన సత్యాన్ని అబద్ధంగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని, వారి మాటలతో, రాతలతో అసత్యాలు వల్లిస్తున్నారని, దీనివలన యవకుల ఆలోచనలు వక్రీకరిస్తున్నారని వాపోయారు. అటువంటి అసత్యాలను ఆపి, నిజ సమాచారం అందించే వ్యక్తులుగా మరీ ముఖ్యంగా యువకుల ఆలోచనలను క్రమపరిచే విధంగా ప్రవర్తించాలని పిలుపునిచ్చారు. రేడియో, సినిమా, టెలివిజన్‌ల గురించి ప్రస్తావిస్తూ అవి మంచిని పెంపొందించుటకు, విలువలను అవలంభించుటకు సాయపడగలవని కాని,

దురదృష్టవశాత్తు అవి అసత్యాలను, పాప ప్రేరణకు మూల కారణాలుగా తయారయ్యాయని, ఇటువంటి వాటిని ఖండించి విలువలను పెంపొందించుటకు వీటిని వినియోగించాలని కోరారు. మతాన్ని ప్రస్తావిస్తూ సత్యాన్ని తెలుసుకోక పోవడమూ కూడా సత్యానికి విరుద్ధం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు దేవుని చేరుకొని సువార్తను తెలుసుకొని ఆత్మలో ఆనందాన్ని పొందాలని చెప్పారు.

ఒకసారి సత్యాన్ని గ్రహించిన తరువాత అది మనలను ఐక్యతకు, శాంతికి దారితీస్తుందని సత్యాన్ని తెలుసుకోకపోవడం అసహనానికి, వివాదాలకు దారితీస్తుందని చెప్పారు. ఈ శానితి, సమగ్రతల వైపు అందరినీ నడుపవలసిన బాధ్యత ప్రభుత్వాలది అని, దీనిని స్థాపించాలంటే ముందు సోదరభావం అందరిలో మెలగాలని సెలవిచ్చారు. దేవుడు మనుష్యులను శత్రువులుగా ఉండుటకుగాక సోదరులుగా ఉండుటకు సృష్టించాడని, ఈ ప్రపంచమంతా ఒక కుటుంబమని, ఇందులో వివిధ దేశాల ప్రజలు వివిధ సమాజాలకు చెందిన ఒకే సోదరులు అని చెప్పారు. కాబట్టి అందరి క్షేమాన్ని, ఐక్యతను కాంక్షించాలి. ఐక్యతకు వ్యతిరేకం అయిన అత్యాశను, లోభితనాన్ని, వివాదాలను తీసివేయాలని సూచించారు. మనమందరమూ సోదరులుగా పిలువబడ్డాము కాబట్టి ముమ్మాటికి సోదరులమే. మనమందరి జీవిత గమ్యం ఒకటే. కాబట్టి ఎందుకు ఈ వివాదాలలో కూరుకుపోతున్నారు? ఎందుకు ఇతరులపై ద్వేషం పెంచుకుంటున్నారు. యుద్ధం వలన ఎంతో వినాశనం చోటు చేసుకుంది. ఆ రక్తంతో భూమి తడిసిపోయిందని వాపోయారు. కాబట్టి ఇక శాంతి, సమగ్రత, ఐక్యతవైపు అడుగులు వేయాలని, దానిని ప్రథమంగా దేశాలవైపు ఐక్యత పెరగాలని వాపోయారు. దేవునికి విధేయులమై ఆయన అందించే విచక్షణ జ్ఞానంతో జీవిత అర్థం కనుగొనాలని పిలుపునిచ్చారు. దేశాల మధ్యనేగాక, ఒకే దేశంలో వసించు వివిధ సంఘాల మధ్య కూడా ఐక్యత ఎదగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశాలమధ్య, నాయకులు, సమాజాలమధ్య కోరుకునే శాంతి, ఐక్యత కుటుంబాలలో ఉండాలని చెప్పారు. శాంతి, సమాధానాలు లేని కుటుంబం సమాజానికి తగినట్టుగా ఉండలేదని చెప్పారు. ఇంటి యజమాని దేవుని ప్రతినిధియని, తన అధికారం, సుమాతృక ద్వారా కుటుంబాన్ని మంచి జీవితంలో నడిపించాలని చెప్పారు. తల్లి తన ప్రేమ హృదయంతో పిల్లలను

దయకలవారిగా పెంచాలని చెప్పారు. తన భర్తను ఎల్లప్పుడూ ప్రేమిస్తూ, అర్థం చేసుకుంటూ నడుచుకోవాలి అన్నారు. దీని వలన పిల్లలు ఎల్లప్పుడూ తల్లిదండ్రులను ప్రేమిస్తూ, గౌరవిస్తూ మంచి గుణాలను అలవరుచుకుంటారని పిలుపునిచ్చారు.

## 1.4. భారతదేశానికి సమయోచితమైన అంశాలు

సమాజంలో సత్యం, ఐక్యత, శాంతి ఆవశ్యకతలను తెలియజేస్తూ సమాజం సత్యంపై పునాదులు వేసుకొని కొనసాగాలని ప్రేమ, శాంతి, సోదరభావంతో ఐక్యతను సాధించాలని పిలుపునిచ్చిన పేతురుగారి అధికార బోధన పాఠం (Ad Petri Cathedram) అధికార పత్రిక భారతదేశానికి ఎంతో చక్కని సందేశాన్ని అందిస్తుంది. పరోక్షంగా ఈ పత్రిక భారతదేశ పరిస్థితులను గమనించి వాటిని చక్కదిద్దడానికే వ్రాశారా అన్నట్టు ఉంటుంది. ఈ పత్రిక చదివే భారతీయులకు ఆ విధంగా ఈ పత్రిక భారతదేశ సామాజిక, రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టింది. సత్యమేవ జయతే అన్నారు గాంధీగారు. సత్యం ఎల్లప్పుడు గెలుస్తుంది అని దీని అర్థం. ఇది ఎంత వరకు నిజం అనేది అందరికీ ప్రశ్నార్థమే. చట్టం కళ్ళు కప్పి, నిజాలను కప్పి పుచ్చుతూ ఎన్నో ధారుణాలు చిన్న రంగాల నుండి పెద్ద రంగాల దాకా అన్ని చోట్ల, అన్ని వృత్తులలో జరుగుతూనే ఉంటాయి. భారతదేశంలో అందరూ ధర్మాన్ని అనుసరించాలి. కానీ, చాలాసార్లు అధర్మమే ధర్మముగా చలామణి అవుతుంది.

పాపుగారు చెప్పినట్లు భారతదేశంలోనూ సత్యాన్ని తికమక చేయడంలో మీడియా పాత్ర ఎంతగానో ఉంది. మీడియా తలచుకుంటే నందిని పంది చేస్తుంది, పందిని నంది చేస్తుంది. వారి స్వార్థ లాభాలకోసం, కొండంత దానిని రవ్వంత చేసి, రవ్వంత దానిని కొండంత చేసి సత్యాలను కనుమరుగుచేసి అసత్యాలను ప్రజలలో నాటుతున్నారు. ప్రజల తరపున ఉండవలసిన వారు, ప్రజలకు సమాచారం అందించవలసిన మీడియా నైతిక విలువలు మరచి, డబ్బుకు రుచిమరిగి, రాజకీయ పార్టీలకు, సంపన్నులకు కొమ్ముకాస్తూ, దోషులను, అవినీతిపరుల అక్రమాలను కప్పిపుచ్చుతూ వారందరినీ నిర్దోషులుగా చిత్రీకరించటంలో నిమగ్న మయ్యారు. మీడియా ప్రజల స్వరం అన్న విలువలు మరచి ఇటువంటి పనులలో నిమగ్నమైన

జర్నలిస్టులందరూ పాపుగారి పిలుపును అందుకొని సమాజాన్ని సత్యంపై నిర్మించి ప్రజలందరికీ సత్యాన్ని తెలియజేసే గౌరవ భాధ్యత వారు స్వీకరించాలని గుర్తెరిగి, తగువిధంగా నడుచుకునేలా సహాయపడుతుంది.

భిన్నత్వంలో, ఏకత్వం అనేది భారతదేశ గొప్ప సంపద. భారతదేశంలో ఎన్నో కులాలు, మతాలు భాషలు, జాతులు, తెగలు, వర్గాలు ఉన్నప్పటికీ అందరూ ఐక్యంగా ఉంటారు. ఈ ఐక్యతను ఇలానే కొనసాగించాలి. శాంతి, సమగ్రతలవైపు ప్రజలను నడుపవలసిన బాధ్యత ప్రభుత్వాలదే అని పాపుగారు సెలవిచ్చారు. ప్రజల మధ్య హెచ్చు తగ్గులు తొలగించి, రాగద్వేషాలకు అతీతంగా వారికి పాలన అందిస్తూ అందరినీ ఒకే త్రోవలో నడపడమే రాజకీయ సూత్రం. కాని మళ్ళీ అధికారం కోసం, స్వలాభాల కోసం కులాలు, మతాలను ఆధారం చేసుకొని వర్గ బేధాలు తీసుకొస్తూ ప్రజలలో ఐక్యతను, సఖ్యతను పోగొడుతూ నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఈ అధికార పత్రిక ప్రజలకు, నాయకులకు ఒక కను విప్పు కావాలి.

## 2. Mater et magistra - Mother and Master: మాతా, దర్శకురాలు, బోధకురాలు

### 2.1. పత్రిక పేరు యొక్క అర్థం

Mater et magistra (mother and master) అనే లాటిన్ పదమునకు ఆంగ్లములో mother and teacher అని అర్థం. దీనిని తెలుగులో "తల్లి బోధకురాలు అయిన శ్రీసభ" అని చెప్పవచ్చు. తల్లిగా, బోధకురాలిగా శ్రీసభ పాత్రను ఈ లేఖలో పాపుగారు తెలియజేస్తున్నారు.

### 2.2. పత్రికకు దారి తీసిన చారిత్రక నేపథ్యం

ఈ పత్రికను పాపుగారు మే 15, 1961న విడుదల చేశారు. దీనిని ప్రథమంగా క్రైస్తవత్వం సమాజ అభివృద్ధిని ఉద్దేశించి వ్రాశారు. ఈ పత్రికను 13వ లియో పాపుగారి అధికార పత్రిక అయిన 70 వసంతాలను స్మరణ చేసుకుంటూ ఈ లేఖలో ప్రస్తావించిన సామాజిక న్యాయం నేటి రోజుల్లోనూ ఎంతో అవసరమని తెలియజేస్తూ వ్రాశారు. అంతేకాకుండా ఇందులో ముఖ్యంగా 1941వ సంవత్సరంలో

11వ పయస్ పాపుగారి రేరుమ్ నొవారుమ్ 40 సం. తరువాత Quadragesimo Anno లోని సాంఘిక బోధనలను మరలా విస్ఫుటించారు.

## 2.3. పత్రికలోని ముఖ్య విషయాలు

ఇందులో ముఖ్యంగా నూతనమైన వాటి గూర్చి Rerum Novarumలో సాంఘిక అంశాలను ప్రస్తావించి ప్రశంసించారు. ఈ Rerum Novarumను కతోలిక సామాజిక బోధన, సూత్రాల యొక్క సంగ్రహంగా కీర్తించారు. Rerum Novarumలోని ముఖ్య అంశాలు అయిన పని, ఆస్తి, ప్రభుత్వ పాత్ర సంఘ నిర్మాణానికి హక్కు, మానవత్వం అనువాటిని క్లుప్తంగా విశదీకరించారు. రేరుమ్ నొవారుమ్ 40 సంవత్సరం తరువాత Quadragesimo Anno లోని ముఖ్య ఉద్దేశ్యాన్ని రెండు సూత్రాలతో వివరించారు. మొదటిగా, స్వార్థ ప్రయోజనాలు కాకుండా అందరి క్షేమాన్ని కాంక్షించడమే ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్ష్యం కావాలని చెప్పారు. రెండవదిగా, జాతీయ, అంతర్జాతీయ సూత్రాలను మెరుగుపరచి సామాజిక న్యాయాన్ని అందజేసి అందరి క్షేమాన్ని కోరుకుంటూ దానిపై పాటుపడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేసారు. పెరుగుతున్న ఆలోచనలతో ప్రపంచంలో పలు రంగాలలో చోటు చేసుకున్న మార్పులను వివరించారు. శాస్త్రీయ రంగాన్ని ఉద్దేశించి, అణుశక్తి, కృత్రిమ పదార్థాలు, ఆధునిక వ్యవసాయం, సామాజిక మాధ్యమాలు, వేగవంతమైన రవాణా, అంతరీక్షం మొదలైన వానిని ప్రస్తావించారు. సామాజిక రంగాన్ని ఉద్దేశించి సామాజిక భద్రత, మెరుగైన విద్య, వర్గ భేద, సామాన్య మానవుడు రైతు ప్రజా వ్యవహారాలపై అవగాహన కలిగి ఉండటం గురించి ప్రస్తావించారు. ఆర్థిక రంగంలో వ్యవసాయానికి, పరిశ్రమకు మధ్య కొరవడిన ఆర్థిక సమతుల్యత, దేశాల మధ్య క్షీణించిన ఆర్థిక సంబంధాలను గూర్చి ప్రస్తావించారు. రాజకీయ రంగంలో విచ్ఛిన్నమైన వలసవాదం, ఆసియా, ఆఫ్రికాలోని అనేక దేశాలు స్వాతంత్ర్యం సాధించిన విషయాన్ని ప్రస్తావించారు. వీటన్నింటిని గురించి మాట్లాడుతూ అన్ని రంగాలలో అందరి సహజ శ్రేయస్సు కాంక్షించడమే కావలసిన సమతుల్యత అని తరచు గుర్తు చేస్తూ ఉన్నారు.

రెండవ ముఖ్యమైన అంశంగా వ్యవసాయశ్రమకి తగిన గౌరవ స్థానం గురించి, ఆర్థిక వృద్ధిరీత్యా ప్రజలు వ్యవసాయాన్ని వీడి పట్నాలకు వెళ్ళి స్థిరపడటాన్ని గురించి

ప్రస్తావించారు. వ్యవసాయానికి మూలమైన గ్రామీణ ప్రాంతాలలో కనీస వసతులు, సౌకర్యాలు లేకపోవడం కూడా ఈ వలసలకు కారణమని వాపోయారు. పారిశ్రామిక రంగానికి, వ్యవసాయ రంగానికి సమతుల్యత ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో మంచి వసతులతో అభివృద్ధి జరగడం ద్వారా వ్యవసాయకుల జీవితాలు కూడా పట్నం వాసుల జీవితాలుగా మెరుగుపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనాన్ని మెరుగుపరచడానికి ఈ క్రింది సలహాలు, సూచనలు ప్రతిపాదించారు.

- రోడ్లు బాగు చేయటం, శుభ్రమైన నీరు, సాంకేతికత, గృహ కల్పన, పాఠశాలలపై శ్రద్ధ చూపుట
- ఆధునికత వలన వ్యవసాయాన్ని వీడి వెళ్తున్న ప్రజలను గమనించి వారి నూతన పరిధిలో స్థిరపడటానికి సహాయం చేయుట
- పన్నుల విషయంలో వారిపై కొంత భారం తగ్గించుట
- అందరిలానే రైతులు కూడా సామాజిక భీమా కలిగి ఉండేలా చూడటం
- ధరలు జాగ్రత్తగా చూసుకోవలసిన ప్రభుత్వాల బాధ్యత
- వ్యవసాయంలో కొత్త పద్ధతుల గురించి నేర్పించుట

ఇక మూడవదిగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందని దేశాలకు అగ్రదేశాలు చేయూతనిచ్చి సహాయపడాలని తెలిపారు. న్యాయం, మానవత్వంతో ఆహారం, ఇతరత్రా సరుకులు వేరే దేశాలతో పంచుకోవాలని సూచించారు.

## 2.4. భారతదేశానికి సమయోచితమైన అంశములు

1891లో వచ్చిన నూతనమైన Rerum Novarum వాటి గూర్చి సంస్మృతిని పునరుద్ధరిస్తూ, 1931లో వచ్చిన Quadragesimo Anno ను జ్ఞప్తికి తెస్తూ 23వ జాన్ పాపుగారు ఈ లేఖను వ్రాశారు. ఈ 30 సంవత్సరాలలో రాజకీయంగా, ఆర్థికంగా ప్రపంచం ఎంతో నవీనతను చూసింది. మన దేశంలో కూడా ఎంతోమంది గురువులు, మఠకన్యలు, సామాన్య ప్రజలు, పేద, బడుగు వర్గాల హక్కులకోసం, వారి గౌరవ స్థానం కోసం మతాలకు అతీతంగా వారికొరకు పాటుబడ్డారు. ఏ పని అయినా అందరిమంచి కోసం జరగాలని, ప్రతివారు సమానంగా వేతనాలు పొంది

గౌరవ జీవితం జీవించాలని ఈ లేఖ తెలియజేసింది. మన దేశంలోని అనేక రంగాలలో దీనికి భిన్నమైన సంస్కృతి నడుస్తుంది. కష్ట జీవులు ముష్టిజీవుల్లాగే ఉంటున్నారు. చాలాచోట్ల శ్రమ, దోపిడి జరుగుతుంది. పనివారికి సరియైన వేతనాలు లేవు. ఒకరి కష్టం ద్వారా ఒకరు సంపన్నులవుతూ వారు ఆ పేదరికంలోనే కూరుకుపోతున్నారు.

వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నా పాపుగారి పిలుపు దేశంలో ప్రతి రాష్ట్ర ప్రభుత్వాలకు వినపడి రైతుల క్షేమం కోసం పథకాలు తేవాలి. రైతు ఎదగాలంటే సరైన ధరలు ఉండాలి. దళారుల చేతిలో రైతులు బలైపోతున్నారు. ప్రభుత్వాలు జాగ్రత్త తీసుకోవాలి. రాష్ట్రాల మధ్య నీటి, విద్యుత్, ఇతరత్రా వివాదాలు తొలగి వారి వనరులను ఇతరులతో పంచుకుంటూ రాష్ట్రాలు దేశం ఎదగాలి.

## 3. Pacem in terris - Peace on earth: ధరితిపై శాంతి

### 3.1. పత్రిక పేరు యొక్క అర్థం

Pacem in terris అనే లాటిన్ పదమునకు ఇంగ్లీషులో peace on earth అని అర్థం. దీనిని మన తెలుగులో "భువిపై శాంతి" అని తర్జుమా చేసుకోవచ్చు. క్రీస్తుప్రభువు ఈ భువిపై జన్మించిన తరువాత దేవదూతలు పాడిన గ్లోరియాను ఆధారం చేసుకొని భువిపై శాంతిని కాంక్షిస్తూ వ్రాశారు.

### 3.2. పత్రికకు దారితీసిన చారిత్రక నేపథ్యం

వ్యక్తులు, దేశాలమధ్య హక్కులు, బాధ్యతలను గురించి తెలియజేస్తూ పునీత 23వ జాన్ పోపుగారు ఈ లేఖను 11 ఏప్రిల్ 1963న విడుదల చేశారు. ఇదే 23వ జాన్‌పాపుగారి ఆఖరి అధికార పత్రిక. ఈ పత్రికను విడుదల చేసిన రెండు నెలలకు ఆయన మరణించారు. ఈ లేఖను పాపుగారు పవిత్ర గురువారం నాడు విడుదల చేసి, ఇది తాను అందరికి ఇచ్చే ఈష్టరు కానుకగా చెప్పారు. ఈ లేఖను అందరూ పాపుగారి ఆఖరి కోరికగా భావిస్తారు.

ప్రపంచంలో యుద్ధాల వలన కలుగుతున్న నష్టాలు, దేశాల పాలనాధికారుల మధ్య సఖ్యత లేకపోవటం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో చూసిన పాపుగారు

ప్రపంచ శాంతి నెలకొనాలని, ప్రజలమధ్య, దేశాలమధ్య సఖ్యత పెంపొందించుకోవాలని కోరుతూ ఈ లేఖ వ్రాశారు.

## 3.3. పత్రిక యొక్క ముఖ్య సారాంశము

ఈ పత్రికను ఐదు భాగాలుగా విభజించవచ్చు. మొదటి భాగంలో మనుష్యుల మధ్య ఉండవలసిన సంబంధాల గురించి చెప్పారు. రెండవ భాగంలో సగటు వ్యక్తికీ, అధికారులకు మధ్య ఉండవలసిన సంబంధాల గురించి చెప్పారు. మూడవ భాగంలో దేశాలమధ్య ఉండవలసిన సంబంధాల గురించి వివరించారు. నాలుగవ భాగంలో మనుష్యులకు, ప్రపంచంలోని అన్ని రాజకీయ సంఘాలకు ఉండవలసిన సంబంధాల గురించి చర్చించారు. చివరిగా ఐదవ భాగంలో మత ప్రబోధాలు చేశారు.

మనుష్యుల మధ్య సంబంధాల గురించి మాట్లాడుతూ ఏ సమాజంలోనైనా ప్రతి మనిషిని కూడా మేధస్సు, స్వేచ్ఛ కలిగిన వ్యక్తులుగా గుర్తించాలని, ఈ కారణమున ప్రతి వ్యక్తికి కూడా హక్కులు, బాధ్యతలు ఉన్నాయని తెలియజేస్తుంది.

### పాపుగారు తెలియజేసిన మానవ హక్కులు

- ప్రపథమంగా ప్రతి మనిషికి జీవించడానికి, తన జీవనానికి అవసరమయ్యే తిండి, బట్ట వసతి విశ్రాంతి, వైద్యంను కలిగి ఉండటానికి హక్కు ఉంది.
- ప్రతి వ్యక్తికి కూడా తన సహజ స్వభావం, తన సంస్కృతిని కలిగి ఉండటానికి హక్కు ఉంది
- ప్రతి వ్యక్తికి కూడా తన అంతరాత్మ చెబుతున్న దేవున్ని వ్యక్తిగతంగానూ, బహిరంగంగానూ ఆరాధించడానికి హక్కు ఉంది.
- ప్రతి వ్యక్తికి కూడా తన జీవన స్థితిని ఎంచుకునే హక్కు ఉంది.
- సమాజంలో ఆర్థికంగా మానవునికి ఎన్నో హక్కులు ఉన్నాయి. పనికి తగిన జీతం, పనిచేసేవారు తన కుటుంబాన్ని పోషించుకొని మంచి స్థితిలో ఉండటానికి కావలసిన వేతనాలు పొందే హక్కు ఉంది.
- సమావేశాలు, సంఘాలు కలిగి ఉండటానికి హక్కులు ఉన్నాయి

- ప్రతి వ్యక్తికి తన సరిహద్దులు దాటి వలస వెళ్ళడానికి హక్కులు ఉన్నాయి.
- ప్రతి వ్యక్తికి రాజకీయాలలో పాలు పంచుకునే హక్కు ఉంది.
- మనిషికి తన హక్కులను తెలియజేసి, అటు పిమ్మట తన బాధ్యతలను గుర్తుచేస్తున్నారు. హక్కులు, బాధ్యతలు విడదీయలేనివని, హక్కులు బాధ్యతలతో సమానంగా నడుస్తాయని తెలియజేసారు.
- తన సహజ స్వభావాన మనిషి సామాజిక వాది కాబట్టి సమాజంలో ప్రతి ఒక్కరితో కలిసి ఉంటూ, అందరి క్షేమాభివృద్ధికై కృషి చేయాల్సిన బాధ్యత ఉంది.
- అంధకారంలో ఉన్నవారు అందరి అభివృద్ధి కాంక్షిస్తూ ఆజ్ఞలు జారీ చేస్తేనే అవి ప్రజలకు ఇవ్వాలని, అభివృద్ధి కొరకు కాక ఇతరత్రా కోసం జారిచేసిన ఏ ఆజ్ఞ అయినా దేవుని చిత్తానికి వ్యతిరేకం అని స్పష్టంగా తెలియజేసారు.

దేశాలమధ్య ఉండవలసిన సంబంధాలను గూర్చి ప్రస్తావిస్తూ దేశాలమధ్య ఉండే ఆజ్ఞలు సత్యం న్యాయంపైన ఆధారపడి ఉండాలని చెప్తున్నారు. సత్యం, న్యాయంపైన పునాదులు లేని రాజ్యాలు బందిపోటు గృహాలు అని పేర్కొన్నారు. ప్రపంచం అంతా ఒక కుటుంబం. ఏ దేశంకోసం తన ప్రజలను తన పరిధిలోనే కట్టడి చేయకూడదని, ఎక్కడైనా స్వేచ్ఛగా జీవించగలిగే వాతావరణం దేశాల నాయకులు తీసుకురావాలని కోరారు. సంఘాల శ్రేయస్సు కోసం దేశాలమధ్య స్నేహ సంబంధాలు పెరగాలని, దేశాలమధ్య వచ్చే సమస్యలు ఆయుధాలతో కాక రాయబారులతో పరిష్కరించుకోవాలని సూచించారు.

## 3.4. భారతదేశానికి సమయోచితమైన అంశములు

దేశాలమధ్య వివాదాలు తొలిగిపోయి ప్రపంచం అంతా శాంతి నిలయంగా మారాలని కాంక్షిస్తూ పాపుగారు అందజేసిన ఈ అధికార లేఖ ప్రతితరం వారికి ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. పాపుగారు చాలా చక్కగా మానవునికి ఉండవలసిన హక్కులు, బాధ్యతల గురించి తెలియజేసారు. 1950వ సంవత్సరంలో భారత రాజ్యాంగం రూపుదిద్దుకున్నప్పటినుండి భారతదేశంలోని ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు, బాధ్యతలు ఉన్నాయి. హక్కులు మనకు ఇచ్చిన వరం కాదు. మన మానవ జీవితమే హక్కులతో నిండినదన్న అవగాహన ప్రజలలో రావాలి.

పనిచేసేవారు తనకుటుంబాన్ని పోషించుకొని మంచి స్థితిలో ఉండటానికి కావలసిన వేతనాలు పొందే హక్కు ఉందని పాపుగారు తెలియజేస్తున్నారు. ఇది భారతదేశంలో ముమ్మాటికీ ప్రశ్నే. పాపుగారు ప్రస్తావించిన ఈ హక్కును ముఖ్యంగా మన కతోలిక సంస్థలు పాటించాలి. స్కూళ్ళల్లో, విచారణలో ఇంకా అనేక సంస్థల్లో మనవద్ద పనిచేసే పనివాళ్ళకు వాళ్ళ శ్రమకు గౌరవప్రధమైన భత్యాన్ని ఇవ్వగలుగుతున్నామా లేదా అని ఆలోచించుకోవాలి.

### 4. Paenitentiam agere - Exhort on Penance: పాపక్షమాపణకు సంధి

Paenitentiam agere అను లాటిన్ పదమునకు ఆంగ్లములో "To repent" అని అర్థం. దీనికి తెలుగులో పశ్చాత్తాపం / పశ్చాత్తాప పడుట అని అర్థం. పాపముల కొరకు పశ్చాత్తాపం చెందడమే పాపమన్నింపుకు, శాశ్వత రక్షణ సాధించుటకు తొలిమెట్టు అన్న పలుకులతో ఈ లేఖ ప్రారంభమవుతుంది. కాబట్టి దీనిని మనం ముఖ్యంగా క్రైస్తవుల ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం వ్రాసిన పత్రికగా గుర్తించవచ్చు.

### 4.2. చారిత్రక నేపథ్యం

ఆధునిక యుగంలో తిరుసభకు కూడా కాలానుగుణంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో శ్రీసభ సంస్కరణ కోసం జరుగబోతున్న రెండవ వాటికను మహాసభల గురించి ప్రజలకు తెలియజేస్తూ, జీవితంలో పశ్చాత్తాప హృదయాలు దేవునికి ప్రీతికరమైనవని, మహాసభలు సక్రమంగా జరగడానికి అందరూ ప్రార్థనలు చేయాలని ఈ లేఖలో పేర్కొన్నారు.

### 4.3. పత్రిక యొక్క ముఖ్య సారాంశం

ఎట్టి క్రైస్తవుడు అయినా కూడా పశ్చాత్తాపం లేకుండా పరిపూర్ణుడు కాలేడు అని, రాబోతున్న మహాసభలకు ఆధ్యాత్మిక తయారుగా అందరూ ప్రార్థనలు, ఇతర క్రైస్తవ సుకృతాల ద్వారా సిద్ధపడాలని కోరారు. పశ్చాత్తాపం గురించి చెప్తూ దేవుడు ఎన్నడూ కూడా ప్రార్థన, పశ్చాత్తాపం లేనివారికి ఎరుక పరచలేదని, ప్రవక్తలు కూడా ప్రజలకు ఇదే విషయాన్ని బోధించారని ప్రార్థన, పశ్చాత్తాపం వల్లె వారు దేవుని ప్రజలు కాగలిగారని చెప్పారు. మనుష్యావతారమెత్తిన క్రీస్తు సైతం పరలోక

రాజ్యం కోసం హృదయ పరివర్తన చెందాలని సెలవిచ్చారు. అపోస్తలులు సైతం ఆత్మ తమపై దిగి వచ్చిన తరువాత, ప్రజలందరికీ హృదయ పరివర్తన చెందాలని బోధించారు. అదే కార్యాన్ని తిరుసభ కొనసాగిస్తుందని తెలియజేసారు.

ఇంతకు ముందు జరిగిన సభలకు కూడా పాపుగారులు ప్రజల ప్రార్ధనలు, సుకృతాలు చేయవలసిందిగా కోరారని అదే మనవిని ఈ మహాసభలకు తాను చేస్తున్నట్లు తెలియజేసారు. ఈ ప్రార్ధనలో ఏకగ్రీవతను తేవడానికి అందరూ పవిత్రాత్మ నవదిన ప్రార్ధనలు చేయాలని, వాళ్ళ ధర్మక్రియలను రెట్టింపు చేయాలని కోరారు. బాహ్య ప్రార్ధనలే కాకుండా అందరిలో అంతర్గత పశ్చాత్తాపం కలగాలని, పాపసంకీర్తనలు, దివ్యబలిపూజలో అందరూ పాల్గొనాలని తెలియజేసారు.

## 4.4. భారతదేశానికి సమయోచితమైన అంశములు

ప్రజలతో కలిసి కాకుండా దూరంగా ప్రయాణిస్తుందని తెలుసుకున్న శ్రీసభ సంస్కరణకు తనను తాను సిద్ధపరచుకుంది. జరగబోయే మార్పులను ఆహ్వానించడానికి ప్రార్ధనలు, పశ్చాత్తాపం ద్వారా తనను తాను సిద్ధపరచుకుంది. మార్పుకోసం దేశం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే కాకుండా వ్యవస్థలో వలసిన మార్పులను ప్రజల శ్రేయస్సుకై ప్రభుత్వాలు కృషి చేయాలి.

## ముగింపు

నేను జీవమునిచ్చుటకును, దానిని సంపూర్ణముగా ఇచ్చుటకును వచ్చియున్నాను (యోహాను 10:10) అన్నారు యేసుప్రభువు. తాను స్థాపించిన శ్రీసభను అన్ని విధాలుగా మంచి దానికి పరిపూర్ణతను ఇచ్చారు. కాలం గడుస్తున్న కొద్దీ ప్రపంచం ముందుకు కలుదుతుంటే, అనేక విధాలుగా కుంటుబడక, శ్రీసభకు పవిత్రాత్మ ప్రేరణతో మరలా ఆ సంపూర్ణ వస్త్రాన్ని కట్టడానికి కృషి సల్పిన వ్యక్తి పునీత 23వ జాన్ పాపుగారు. శ్రీసభ చరిత్రలో మరుపులేని ఇటువంటి కాపరిని గూర్చి తెలుసుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని మిగిల్చింది.

నేను చదివిన ఆయన అధికార పత్రాల ద్వారా ఆయన తన మంద గురించి

ఎంతగా తపిస్తున్నారో అర్థం చేసుకున్నాను. కేవలం క్రైస్తవులే కాకుండా ప్రపంచమంతా కూడా ఒకే కుటుంబమని, అందరూ శాంతి జీవితాన్ని జీవించాలని ఆయన చేసిన ప్రయత్నాలు ప్రశంసించదగినవి. మనిషి అన్ని రంగాలలో ఎదిగారని, ఆ ఎదుగుదలలో తాను దేవుని రూపంలో సృష్టించబడిన వాడని, దేవుడు తనకు ఇచ్చిన గొప్ప స్థానాన్ని గుర్తెరిగి నడుచుకొని దేవుని తెలుసుకోవాలని కోరారు.ఆయన లేఖలలో నన్ను బాగా ప్రేరేపించినది ఆయన మనిషి నుండి కోరుకొనిన ఐక్యత శాంతి. నేటి రోజులలో కూడా మనం వీటికోసమే వేచిచూస్తున్నాం. వాటిని సాధించి, పునరుద్ధరించి, ప్రపంచాన్ని శాంతి కుటుంబంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కూడా కృషి సల్పాలి.

# 5. పునీత ఆరవ పౌలు పాపుగారు - నైతిక పరమైన సాంఘిక విశ్వలేఖలు, పత్రాలు

- బ్రదర్ గంగారపు అనుకిరణ్



## 1. ఉపోద్ఘాతం

ఎక్కడైతే, చీకటి అలుముకుంటుందో అక్కడ తన వెలుగును ప్రసరించడానికి దేవుడు ప్రవక్తలను, నాయకులను ఎన్నుకుంటాడు అనే నానుడి పునీత ఆరవపౌలు పాపుగారి జీవితాన్ని పరిశీలిస్తే అది అక్షర సత్యం అని రుజువవుతుంది. ద్వితీయ వాటికన్ మహాసభ ఉదయించిన సమయం, ఆధునీకరణ ద్వారా నైతికత హస్తమిస్తున్న సమయంలో, శ్రీసభ కిరణాలు ప్రతి మానవున్ని తాకేలా, నైతికత అనేది ప్రతి క్రైస్తవుని, మానవుని మార్గచూపరిగా చేసి, యావత్ శ్రీసభకు గొప్ప నాయకునిగా సేవలు అందించిన మహానీయుడు మన ఆరవ పౌలు పాపుగారు ప్రపంచీకరణ ద్వారా శ్రీసభకు, క్రైస్తవులకు మధ్య ఏర్పడిన దూరాన్ని, ఆధునీకరణ ద్వారా నైతికత లేక గతి తప్పుతున్న మానవులను తన లేఖల ద్వారా, అధికార పత్రాల ద్వారా ప్రపంచాన్ని సరైన త్రోవలో నడిపిన తీరును ఈ వ్యాసం ద్వారా తెలుసుకుందాము.

## 2. పునీత ఆరవ పౌలు పాపుగారి జీవిత చరిత్ర

పునీత ఆరవ పౌలు పాపుగారు 26 సెప్టెంబరు 1897లో ఇటలీకి సమీపంలోని కాన్సెసియో (Concesio) అనే గ్రామములో జన్మించారు. ఈయన అసలు పేరు జియోవన్ని లాటిస్తా మోంటిని (Giovanni Battista Montini) ఈయన

తల్లిదండ్రులు జియోరిజియో మోంటిని (Giovanni Montini) జియోడెట్టా అల్‌గిసి (Giudelta Alghisi). పునీత ఆరవ పాల్‌గారు ఒక మధ్యతరగితికి చెందిన వ్యక్తి. ఈయన తండ్రి న్యాయవాధి, జర్నలిస్ట్, రాజకీయవేత్త. వీరి తల్లిగారు కూడా ఈ నేపథ్యానికి చెందినవారే. పాపుగారు తన ఆరోగ్య సమస్యల కారణంగా తన విద్యాభ్యాసాన్ని ఎక్కువ శాతం ఇంట్లోనే ఉంటూ పూర్తిచేశారు. తరువాత బ్రెస్సియాలో తన పై చదువులను పూర్తి చేసుకున్నారు. 29 మే 1920లో గురు తర్ఫీదు పూర్తి చేసుకుని గురువుగా అభిషిక్తులైనారు. గురువైన తరువాత తన ఉన్నత చదువుల కోసం రోము నగరానికి తన పీఠ కాపరి ద్వారా పంపబడ్డాడు. అటు తరువాత వాటికన్ దౌత్యసేవకు (Vatican Diplomatic Service) నియమితులైనారు. ఆ పిమ్మట అతను వాటికన్ దౌత్యవేత్తలకు శిక్షణా పాఠశాల అయిన ఎక్లెసియాస్టికల్ అకాడమీలో ప్రత్యేక అధ్యయనాలను అభ్యసించారు. అదే సమయంలో వాటికన్ సెక్రెటరియేట్ ఆఫ్ స్టేటస్‌లో పనిచేశారు. రోమ్‌లో ఆయన 30 సంవత్సరాలకు పైగా ప్రాముఖ్యమైన పదవులలో కొనసాగారు. 1954లో 12వ పయస్ పాపుగారిచే మిలాన్ అగ్రపీఠాధిపతులుగా నియమితులైనారు. 1958లో 23వ జాన్‌పాపుగారిచే కార్డినల్‌గా నియమించబడినారు. 23వ జాన్‌పాపుగారి మరణానంతరం 21 జూన్ 1963లో పాపుగారిగా ఎన్నికై పౌలు VI గా పేరును స్వీకరించారు.

ద్వితీయ వాటికన్ సభ జరుగుతున్న సమయంలో పాపుగారిగా నియమితులవ్వడం ద్వారా ఒక పెద్ద గురుతర బాధ్యతను తన భుజాలపై మోసుకొని ద్వితీయ వాటికన్ సభను సమర్థవంతంగా నడిపి, ఆ సభలో తీర్మానం చేసిన అన్ని నిర్ణయాలను అమలు పరచి, సభను పూర్తిచేసి, చరిత్ర పుటల్లోకి ఎక్కారు. ఇది మొత్తం శ్రీసభనే ప్రభావితం చేసింది. శ్రీసభను ఆధునికి ప్రపంచానికి దగ్గర చేసింది. ఈయన 6 ఆగస్టు 1978 కాసెల్ గండల్ఫ నందు (Castle Gandolfo) తన తుదిశ్వాసను విడిచారు. 19 అక్టోబరు 2014లో ధన్యత పట్టం, 19 అక్టోబరు 2018లో పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారిచే పునీతులుగా ప్రకటించబడ్డారు. ఈయన ఇటాలియన్ పాపుగారిగా (1963–1978) తమ అమూల్యమైన సేవలు అందించి, శ్రీసభను క్రొత్త పుంతలు త్రొక్కించారు. ఈయన తన ఆలోచనలతో, ఉద్దేశాలతో, ఆచరణాత్మకమైన నిర్ణయాలతో ముఖ్యంగా ద్వితీయ వాటికన్ మహాసభను నడిపించిన

తీరు ద్వారా చరిత్ర పుటల్లో ఒక చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈయన నైతిక పరమైన రెండు అధికార పత్రాలు, ఒక అపోస్తోలిక లేఖను వ్రాశారు. జూలై 25, 1968లో హుమానావీటే (Humane Vitae), పాపులొరుమ్ ప్రొగ్రేషియో (Populorum Progressio) 26 మార్చి 1967 అనే అధికార పత్రం, విశ్వలేఖలను వ్రాసారు. అదే విధంగా ఆక్టజెనిమా అడ్వెనియాన్ (Octogesima Adveniens) అనే అపోస్తోలిక లేఖను 14 మే 1971లో వ్రాసారు.

## 3. Humanae Vitae - Human Life: మానవ జీవితం

హుమానే వీతే అను లాటిన్ పదానికి ఆంగ్ల అర్థం "of Human Life" (ఆఫ్ హ్యూమన్ లైఫ్) అదేవిధంగా తెలుగులో అయితే హూమానా అనగా మానవుడు, వీతే అనగా జీవితం అని అర్థం. అనగా మానవుని జీవితం గూర్చి అను అర్థం వస్తుంది. ఈ అధికార పత్రాన్ని 25 జూలై 1968లో ఆవిష్కరించారు. ఈ విశ్వలేఖలో పొందుపరచిన ప్రధాన అంశం "సంతాన నియంత్రీకరణ" (Regulation of Birth).

### ఈ విశ్వలేఖ/అధికార పత్రం వ్రాయుటకు చారిత్రక నేపథ్యం

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రకృతిలో వైవిధ్యమైన మార్పులు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఆధునీకరణ, వైద్యరంగంలో అభివృద్ధి కారణంగా, జనాభా పెరుగుదల వేగంగా ప్రపంచంలో పెరిగింది. తద్వారా అందుబాటులో ఉన్న వనరులకంటే ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతుందనే భయం అందరిలో పెరిగింది. ముఖ్యంగా పాశ్చాత్య దేశాలతోపాటు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎక్కువ కలవరపడ్డాయి. అందరికి పని, గృహ పరిస్థితులు, ఆర్థిక, విద్యా మొదలైన కనీస అవసరాలు తీర్చడం ప్రశ్నార్థకంగా మారుతుంది. కనుక ఇలాంటి పరిస్థితులను, ప్రమాదాన్ని నివారించుటకు సంపన్న దేశాల, అధికారులు పూనుకున్నారు. ఈ క్రమంలోనే శాస్త్రవేత్తలు, వైద్యులందరూ కూడా జనాభా కనుగొనడం ప్రారంభించారు.కుటుంబ నియంత్రణ కాకుండా, ఖచ్చితమైన ఔషధాలు కనుగొనడం ప్రారంభించారు. కుటుంబ నియంత్రణ కాకుండా, ఖచ్చితమైన ఔషధాల ద్వారా గర్భనిరోధన చేయాలని పరిశోధనలు ప్రారంభించారు. క్రమంలోనే అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (Food and Drug Administration)

ఎన్వోయిడ్ పిల్ (Envoid Pill) వాడుటకు అనుమతినిచ్చింది. ఈ మాత్ర కోసం 900 మంది మహిళల 10,000 సంతానోత్పత్తి చక్రాల (Fertility Cycle) పై ప్రయోగాలు చేసి మీ 1960న పిల్స్/మాత్రలు వాడుటకు అనుమతి నిచ్చింది. ఇలాంటిది ఎలాంటి దుష్ప్రభావాలు చూపవని నిరూపించింది.

1960లో నోటి ద్వారా వేసుకొనే పిల్స్ వాడుకలోకి రావడం, జనాభా పెరుగదల కావడం ద్వారా 23వ జాన్ పాప్‌గారు ఒక కార్యనిర్వాహక సంఘాన్ని కుటుంబ నియంత్రణ పద్ధతులను అవగాహన చేయాలని ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గం / కార్యనిర్వాహక సంఘమే ఆరవ పౌలు పాపుగారి హయాంలో కూడా కొనసాగింది. ఈ కార్యనిర్వాహక సంఘంలో 58 మంది గురువులు, వేద పండితులు, వివాహితులు, స్త్రీలు సభ్యులుగా ఉన్నారు. ఈ కార్య నిర్వాహక సంఘం వివాహితులకు, దంపతులకు గర్భ నిరోధక మందులు / మాత్రలు ఉపయోగించుటలో స్వేచ్ఛను ఇవ్వాలని ప్రతిపాదించారు. దీనికి 69 మంది కమిటి సభ్యులలో 64 మంది మద్దతు పలికారు. 5 గురు మాత్రమే తిరస్కరించారు. 16 మంది పీఠాధిపతుల్లో 9 మంది అంగీకరించారు. అందరూ పాపుగారు ఒప్పుకుంటారని, పిల్స్ వాడుటకు అనమతిస్తారనీ భావించారు. కాని 2 సంవత్సరాల తర్వాత గర్భ నిరోధకాలపై (Contraceptives) స్పందిస్తూ (Humanae vitae) హూమానా వితే వ్రాస్తూ గర్భ నిరోధకాలని ఖండించారు. హ్యూ మానా వినే వ్రాయుటకు గర్భ నిరోధకాలు ఒక కారణం అయితే స్త్రీల పట్ల గౌరవం చూపించాల్సిన తీరు, మరొక కారణం. స్త్రీపై గౌరవం, సమాజంలో ఆమె స్థానం ఏమిటని ప్రశ్నిస్తూ ఈ అధికార పత్రం ద్వారా స్త్రీ విలువను, ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. అలాగే వివాహబంధంలో దంపతులు ప్రేమను ఎంతవరకు నిలుపుకుంటున్నారని ప్రశ్నిస్తూ, అంతేగాక వివాహ సంయోగంలో దంపతులు ప్రేమను వ్యక్తపరుస్తున్నారా లేదా కామ వాంఛలకు మాత్రమే చోటునిస్తున్నారా అని ప్రశ్నిస్తూ, ఈ అధికార పత్రంలో వివాహ సంయోగ ప్రేమను గూర్చి క్లుప్తంగా వివరించాడు.

ఈ అధికార పత్రం యొక్క సంక్షిప్త వివరణ, ఇందులో పొందు పరచబడిన నైతిక సమస్యలు

దేవుడు మన సృష్టికర్త, ఆయన సృష్టించిన జీవితాలు అన్ని పవిత్రమైనవి. అందరూ ఆయన పోలికలో సృష్టించబడినవారే. కనుక మన జీవితాలకు, మరణంపై ఆయనకై సర్వ అధికారాలు ఉన్నాయి. కనుక ఒక నూతన సృష్టి (గర్భంలో), మరణాన్ని మనం చేతులోకి తీసుకొని దేవుని అధికారాన్ని భంగపరచలేము. మనం ఆయనను తెలుసుకొని, ప్రేమించి సేవించుటకు సృష్టించబడినాము. అదేవిధంగా పునరుత్పత్తి (Reproductivity) ఈ సంబంధానికి అడ్డం పడుతుంది. కనుక గర్భస్రావం (Abortion) లేదా గర్భ నిరోధకం (Contraceptives) ద్వారా జీవితాన్ని ముగించే ఏ ప్రయత్నమైన దేవుని చిత్తాన్ని ధిక్కరించడమే. అలాగే వివాహ జీవితంలో సంతానోత్పత్తి గుండె వంటిది. కనుక నిస్వార్ధంగా దంపతులు, శరీరం, ఆత్మ తీరు మనస్సులను ఒకరినొకరికి అర్పించుకొని దేవునితో ఒక నూతన జీవంను సృష్టించుటలో తోడ్పడాలి. వివాహ జీవితంలో స్త్రీ గౌరవాన్ని పెంచుతుంది. కనుక సంయోగంలో స్త్రీని ఒక ఆనందాన్ని, సుఖానుభూతినిచ్చే ఒక వస్తువుగా పురుషులు చూడకుండా, స్త్రీ, పురుషులు ఒకరినొకరు గౌరవిస్తూ, ప్రేమించుకుంటూ, ప్రశంసించుకుంటూ, వివాహ ఏకైక లక్ష్యం చేరుకోవాలి. దంపతులు ఎల్లప్పుడు సంతానోత్పత్తికి తెరచి ఉండాలి. అలాగే పిల్లల పెంపకం వారి బాధ్యత. పిల్లల్ని సన్మార్గమందు నడిపించి, ప్రయోజకులను చేయాలి. వారి వారి ఆర్థిక పరిస్థితిని బట్టి పిల్లల్ని కనుటను గూర్చి నిర్ణయించుకోవాలి. కేవలం సహజమైన కుటుంబ నియంత్రణ పద్ధతులనుపయోగించి మాత్రమే పిల్లల్ని కనటాన్ని నిర్ణయించుకోవాలి. గర్భనిరోధకాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే గర్భ నిరోధకారుల వలన ఎన్నో నష్టాలు మానవాళికి పొంచి ఉన్నాయి. గర్భనిరోధకాలు వలన నైతిక విలువలు తగ్గుతాయి. వైవాహిక జీవితంలో అవిశ్వాసం, అనుమానాలు పెల్లుబుకుతాయి. స్త్రీల పట్ల గౌరవం తగ్గి ఆమెను ఒక లైంగిక చర్యకు ఉపయోగపడే వస్తువుగా మాత్రమే చూడాల్సిన దృష్టికోణం ఏర్పడుతుంది. ప్రతి జీవికి జీవించే హక్కు ఉంటుంది. కాని గర్భనిరోధకాల వాడకం ద్వారా దంపతులు ఆ హక్కును హరించి

వేస్తున్నారు. లైంగిక చర్యల ద్వారా ఏర్పడి జీవనానికి జీవించే హక్కు ఉన్న, గర్భ నిరోధకాల ద్వారా ఆ జీవిని, ఆ హక్కును చంపివేస్తున్నారు. కనుక ఆరవ పౌలు పాపుగారు ఈ విశ్వలేఖ ద్వారా గర్భనిరోధకాల వాడకాన్ని తీవ్రంగా ఖండించారు.

## భారతదేశానికి సమయోచితమైన అంశాలు

ప్రస్తుతం భారతదేశంలో రెండు పరిస్థితులు నెలకొని ఉన్నాయి (1) ప్రారంభం నుండి భారతదేశంలో కుటుంబ నియంత్రణపై అవగాహన తక్కువ (2) ప్రభుత్వాలు కూడా ఎప్పుడూ కుటుంబ నియంత్రణ చర్యలు చేపట్టలేదు. కావున భారతదేశ జనాభా రోజురోజుకి రెట్టింపు అయ్యింది. అలాగే నిరక్షరాస్యత, హైందవ మత సిద్ధాంతాలు కూడా దీనికి కారణం. కాలక్రమేణా 20వ దశకంలో కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగాక, కుటుంబ నియంత్రణ, శస్త్ర చికిత్సలు చేసుకోవడం ప్రారంభించారు. దీనిని ప్రభుత్వాలు కూడా ప్రోత్సహించాయి. చివరకు క్రైస్తవులు కూడా ఈ పద్ధతిని అవలంభించారు. ప్రస్తుత భారతదేశ పరిస్థితుల దృష్ట్యా, భారతదేశం పాశ్చాత్య సిద్ధాంతాలను, పోకడలను అనుసరిస్తుంది. ఎందుకనగా సరోగసి, అబార్షన్, IVF, గర్భనిరోధకాలు, సహజీవనం మొదలగునవి, భారతదేశంలోకి ప్రవేశించిన నూతన పద్ధతులు. ఈ గర్భనిరోధకాలు ప్రస్తుతం బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ముఖ్యంగా యువత, నవ దంపతులు ఈ మార్గాలను అనుసరిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా వీటికి అనుమతినిచ్చింది. ఈ పరిస్థితుల దృష్ట్యా పాపుగారి ఈ అధికార పత్రం భారతదేశ పరిస్థితులకు సమయోచితమైనది. ఈ అధికార పత్రం (విశ్వలేఖ) ఈ పద్ధతులను పాటించువారికి కనువిప్పు కలిగించే సాధనం, నైతిక జీవితానికి మార్గ చూపరి అంతేగాకుండా వివాహం యొక్క గొప్పతనానికి, చుక్కాని వంటిది. అలాగే స్త్రీని అగౌరపరచే పురషులకు ఈ అధికార పత్రం చెంపపెట్టు వంటిది.

## 4. Populorum Progressio - ప్రజలు అభివృద్ధి

పాపులొరుమ్ (Populorum) అనగా ప్రజలు అని, ప్రొగ్రేషియో (Progressio) అనగా అభివృద్ధి అని అర్థం. తెలుగులో ప్రజల అభివృద్ధి అని అర్థం. ఈ విశ్వలేఖను మార్చి 26 1987లో ఆవిష్కరించారు.

### ఈ అధికార పత్రం / విశ్వలేఖ యొక్క చారిత్రాత్మక నేపథ్యం

"నేను పోప్ కావడానికి ముందు రెండు ప్రయాణాలు. లాటిన్ అమెరికాకు (1960), ఆఫ్రికాకు (1962) చేశాను. అలాగే అందరికి జ్ఞానతండ్రి అయిన తరువాత మేము పవిత్ర భూమికి (Holy Land) భారతదేశానికి మరిన్ని ప్రయాణాలు చేసాము. ఈ క్రమంలో ప్రజలను చుట్టుముట్టే చాలా తీవ్రమైన ఇబ్బందులను చూడగలిగాము. వాస్తవంగా తాక గలిగాము.' ఇలా ఈ అధికార పత్రంలో పాపుగారు తన బాధను, వ్యధను, పేద, ధనిక, తారతమ్యాలను వ్యక్తపరిచారు. ఈ మాటలే ఈ అధికారపత్రం యొక్క చారిత్రక నేపథ్యాన్ని సుస్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇదిలా ఉండే 1700 నుండి 1800 ల స్థానిక పెట్టుబడి దారి విధానం (Local Capitalism) మొదలవడం, 1800 నుండి 1900ల మధ్య స్థానిక పెట్టుబడి దారి విధానం జాతీయ స్థాయి పెట్టుబడి విధానం, అంతర్జాతీయ పెట్టుబడి దారి వ్యవస్థకు మార్గం సుగమం అయింది. అయితే ఈ వ్యవస్థ ఒక వైపు స్పష్టంగానే ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో ధనిక, పేదల మధ్య వ్యత్యాసం పెరిగేలా చేసింది. పేద దేశాలు, మరింత పేదరికంలోకి, ధనిక దేశాలు మరింత ధనికమైన దేశాలుగా, పేదవారు మరింత పేదవారుగా, ధనికులను మరింత ధనికులుగా ఈ వ్యవస్థ మార్చివేసింది. తద్వారా పేద దేశాలు ధనిక దేశాలపై ఆధారపడటం, ధనిక దేశాలు దోపిడి హెచ్చు పెరగడం జరిగింది. ఈ క్రమంలోనే 1962 వరకు ఆరవ పౌలు పాపుగారు చాలా పేద దేశాలను, ధనిక దేశాలను సందర్శించినపుడు, పేద దేశాలలో ఆయన చూపిన హృదయ విదారక సంఘటనలు, ధనిక దేశాలు పేద దేశాలను దోచుకునే విధానం చూసి, కలత చెంది ఈ అధికార పత్రాన్ని వ్రాసారు.

## ఈ అధికార పత్రంలో (విశ్వలేఖలు) పొందుపరిచిన నైతిక సమస్యలు/అంశాలు

ఈ అధికార పత్రంలో (1) మనిషి యొక్క పూర్తి అభివృద్ధి (2) సమైక్యత స్ఫూర్తితో మానవ జాతి అభివృద్ధి అను రెండు భాగాలుగా విభజించబడినది.

**1. మనిషి పూర్తి అభివృద్ధి:** ప్రస్తుత కాలంలో మనుషులు కోరుకునేది ఒక్కటే. మరింత పని, మరింత అన్వేషణ, మరింత అభివృద్ధి. ఒక వైపు బ్రతుకుటకు కొందరు నానా విధములైన కష్టాలు, పడుతుంటే మరోవైపు ఇంకా, ఇంకా కావాలనే అత్యాశ. ప్రతి మానవునికి కావాల్సింది కష్టాలనుండి స్వేచ్ఛ, ఆరోగ్యం, స్థిర ఉపాధి, భరోసా. అదేవిధంగా ఏ విధమైన అణచివేత లేకుండా స్వేచ్ఛగా సుఖంగా జీవించడం. కాని ప్రస్తుతం సమాజం నిరంకుశ భావజాలం, హింసాత్మక పరిస్థితులలో ఆర్థిక అసమానతలతో నిండి ఉంది. ఈ ప్రస్తుత సమాజం అధిక ధనార్జన కోసం, అధికారం కోసం ప్రాకులాడుతుంది. తద్వారా సమాజంలో అసమానతలు పెచ్చు పెరుగుతున్నాయి. ప్రతి వ్యక్తి అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకు సాగిపోతూ, తన తోటి వారిని మరచిపోతూ ఉన్నాడు. అయితే నిజమైన అభివృద్ధి అంటే కేవలం ఆర్థికపరమైన అభివృద్ధికాదు. అభివృద్ధి పరిపూర్ణమైనదిగా, ప్రామాణికమైనదిగా ఉండాలంటే అది సమగ్రమైన అభివృద్ధిగా ఉండాలి. అనగా ప్రతి మనిషి తన సహోదరుని యొక్క మంచిని, అభివృద్ధిని ప్రోత్సహించాలి. ప్రతి వ్యక్తి కూడా దైవసృష్టియే. అలానే సమాజంలో సభ్యుడే. కనుక సమాజంలోని, ప్రతి వ్యక్తి, ప్రకృతిలోని ప్రతి దానిపై హక్కు ఉంటుంది. అది కొందరికి సంబంధించినది కాదు. అలానే దేవుడు భూమిపై ఉన్న ప్రతిదీ, ప్రతి మానవునికి సమానంగా ఉపయోగించుకోవాలని ఉద్దేశించాడు. కనుక ఆస్తి, స్వేచ్ఛ వాణిజ్యం ఇలా ప్రతి దానిపై అందరికి సమాన హక్కులు ఉంటాయి. అలానే సాంఘిక పురోగతికి ప్రాథమిక విద్యా ప్రధానమైన ఆయువు పట్టు. ప్రాథమిక విద్యే అభివృద్ధికి మార్గం.

**2. సమైక్యత స్ఫూర్తితో మానవజాతి అభివృద్ధి:** సంఘీభావ స్ఫూర్తితో అభివృద్ధి, లేకుంటే పరిపూర్ణంగా మానవ అభివృద్ధి జరగదు. ఇది సంపన్న దేశాల బాధ్యత. అభివృద్ధి అంటే కేవలం ఆకలిని తొలగించే విషయం ఒక్కటే కాదు. కాని ప్రతి వ్యక్తి, జాతి, మతం, రంగు కులం అనే తేడా లేకుండా స్వేచ్ఛగా దాస్య విముక్తి

పొందే ఒక పరిపూర్ణమైన మానవ జీవితం జీవించడం. ప్రతి దేశం తన నివాసులందరికి మానవ జీవన ప్రమాణాలకు కావల్సిన మెరుగైన వస్తువులను ఉత్పత్తి చేయాలి. మానవ జాతి అభివృద్ధికి దోహదం చేయాలి. పాపుగారు ఈ విశ్వలేఖలో మానవ జాతి అభివృద్ధికి మూడు మార్గదర్శకాలను ఇచ్చారు (1) ప్రపంచనిధి ఏర్పాటు (World Fund) (2) సమానమైన వాణిజ్య సంబంధాలు (Unity in Trade Relations) (3) ప్రపంచ దాతృత్వము (Universal Charity). చివరగా అభివృద్ధికి మరోపేరు శాంతి. యుద్ధం చేయకుండా ఉండటమే శాంతి అనిపించుకోదు కాని సమాజంలో మనుషులమధ్య ఉండే పరిపూర్ణమైన న్యాయమే శాంతి.

### భారతదేశ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు

భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోయింది. నిజానికి భారతదేశం అభివృద్ధి చెందాల్సి ఉంది. కాని కొందరి వ్యక్తుల స్వలాభం, స్వార్థం ద్వారా భారతదేశం అభివృద్ధిలో ముందుకు సాగడం లేదు. ఈ దేశం అభివృద్ధికి కావాల్సిన అన్ని వనరులున్న అవికొందరి చేతుల్లో ఉండటం ద్వారా అభివృద్ధి అనేది ఆగిపోయింది. అలానే ప్రపంచ సంపన్నుల జాబితాలో భారతీయులు కూడా భాగస్తులే. అలానే అత్యంత పేద దేశాల్లో మన దేశం కూడా ఒకటి. ఇలా ఒక వైపు భారతదేశంలో ధనికులు రెట్టింపు ధనార్జనతో ముందుకు సాగుతుంటే, పేదవారు మరింత పేదవారిగానే మిగిలిపోతున్నారు. అందరికి అందాల్సిన కనీస అవసరాలు ధనికులచే దొంగిలించబడి దేశం పేదరికంలో మ్రగ్గుతుంది. ఈ క్రమంలో పాపుగారి ఈ విశ్వలేఖ భారతీయ పరిస్థితులకు అద్దం పట్టేలా ఉంటుంది. ఇందులోని అంశాలు భారతీయ ధనవంతులకు గొడ్డలిపెట్టు వంటిది.

## 5. Octogesima Adveniens: ఎనభైయవ వార్షికోత్సవం

లాటిన్ భాషలో ఓక్తోజేసిమా (Octogesima) అనగా ఎనభై (80) అని, అద్వేనియెన్స్ (Adveniens) అనగా వార్షికోత్సవం అని అర్థం. అనగా ఎనభైయవ వార్షికోత్సవం అని అర్థం. ఈ అపోస్తలిక లేఖను 13వ లియో పాపుగారు వ్రాసిన

"రేరుమ్ నొవారుమ్" (Rerum Novarum) అనే అధికారపత్రం యొక్క 80 వార్షికోత్సవ సందర్భంగా వ్రాశారు. ఇది బహిరంగ లేఖ, దీనిని ఆరవ పాల్ పాపుగారు 14 మే 1971లో కార్డినల్ రాయ్ గారికి వ్రాసారు.

## ఈ లేఖ యొక్క చారిత్రాత్మక నేపథ్యం

ఇది అపోస్తలిక లేఖ (Apostolic Letter) అయినప్పటికి దీనిని శ్రీసభ యొక్క సామాజిక బోధనలో (Social Teaching of the Church) ఒకటిగా పరిగణింపబడుతుంది. ఈ లేఖ గౌదియుమ్ ఎత్ స్పెస్ (Gaudium et Spes) మాథేర్ ఎత్ మేజిస్త్రా (Mater et magistra) ల్లో అంశాలకు కొనసాగింపుగా, వ్రాయబడింది. అదేవిధంగా Rerum Novarum అధికార పత్రం యొక్క ఎనభైవ వార్షికోస్తవాన్ని గుర్తు చేసుకుంటూ వ్రాయబడింది. అంతేకాకుండా ఈ లేఖను పాపుగారు Pontifical Commission for Justice and Peace కి ప్రెసిడెంట్ అయిన కార్డినల్ రాయ్‌కి వ్రాయబడిన బహిరంగ లేఖ. పాపుగారు తన యొక్క విదేశీ పర్యటనలో భాగంగా, ఇజ్రాయేల్ (1964), అమెరికా (1965), ఇండియా (1966), టర్కీ, పోర్చుగల్ (1967), మెడల్లిన్, కొలంబియా (1968), ఉగాండాకు (1969) మొదలగు దేశాలకు వెళ్ళినపుడు, క్రైస్తవులను విపత్కర, వైవిధ్యమైన పరిస్థితిలో ముఖ్యంగా పేదరికం, వారి కష్టాలను చూసి చలించిపోయి, అహర్నిశలు వారికోసం ఆలోచించారు. అలానే ఆనాటి కాలంలో జరుగుతున్న పరిణామాలు, ముఖ్యంగా విద్యార్థుల అశాంతి, హింస, యుద్ధం, మారణహోమం ఆయనను కదిలించాయి. అలానే రాబర్ట్ ఎఫ్ కెనడి, మార్టిన్ లూథర్ కింగ్ హత్యలు ఆయనను కలచివేశాయి. అంతేకాకుండా యిశ్రాయేలు, అరబ్ దేశాలు మధ్య జరిగిన 6 రోజుల యుద్ధం ఆయనను క్రుంగదీసింది. ఇంకా వియాత్నంలో చెక్ సోవియట్ మరియు బియోఫ్రా అంతరుద్ధ్యాలు మారణహోమాలు ఆయనపై ప్రభావం చూపాయి. ఈ సందర్భంలోనే సమయ సంకేతాలపై (Reading signs of times) అవగాహన, కార్మికులు, మహిళల సంక్షేమం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సమస్యలను, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ అపోస్తలిక లేఖను వ్రాసారు.

## ఈ లేఖ యొక్క సంక్షిప్త సమాచారం, ఇందులోని నైతిక అంశాలు

మారుతున్న ప్రపంచంలో విరుద్ధమైన భావజాలం, అభివృద్ధి చెందుతున్న దేశాలు, వివిధ దేశాలలో జరిగే సామాజిక ఉద్యమాల ద్వారా తీవ్రంగా చీలిపోయిన ప్రపంచాన్ని ఎదుర్కొంటున్నాం. ఇది "స్పష్టమైన అసమానతలను" సూచిస్తున్నాయి. అవి ఏమిటనగా! కొన్ని ప్రాంతాలు భారీగా పారిశ్రామికీకరణలో ఉన్నప్పటికీ, మరికొన్ని వ్యవసాయ దశలోనే ఉన్నాయి. కొన్ని దేశాలు సిరిసంపదలతో అలరారుతుండగా మరికొన్ని దేశాలు ఆకలి సమస్యకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. కొంతమంది ప్రజలు ఉన్నతస్థాయి సంస్కృతిని కలిగి ఉండగా, మరికొందరు నిరక్షరాస్యతను తొలగించడంలో నిమగ్నమయ్యారు.

ఈ లేఖలో పాపుగారు కొన్ని సమస్యలు సంధించారు. అవి ఏమనగా, గ్రామీణ పేదలు పట్టణాలలో మెరుగైన జీవితాన్ని కోరుతూ నగరాలకు వెళ్ళి, వ్యవసాయ జీవితాన్ని బలహీనపరుస్తున్నారు. నగరాల్లో రద్దీ అసమానతలు పెరుగుతున్నాయి. యువత వారి స్వంత ఆకాంక్షలను కనుగొనడం, భవిష్యత్తు గురించి అభద్రతకు లోనౌతున్నారు. స్త్రీలకు, పురుషులకు వలె సమానమైన గౌరవ మర్యాదలు కల్పించాలి. వారికి పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించాలి. కార్మికుల హక్కులను గౌరవించాలి. ముఖ్యంగా పనిచేసే హక్కును, తగిన వేతనం పొందే హక్కును గౌరవించాలి. మీడియా ప్రభావం ప్రజలపై తగ్గి, సత్యంవైపు నడవాలి. అలానే పర్యావరణ దుర్వినియోగాన్ని ఖండించారు. ఈ క్రమంలోనే పాపుగారు మార్క్సిస్ట్ భావజాలాలను వ్యతిరేకించారు. మానవున్ని పూర్తి స్వతంత్రునిగా (without obligations) చేయడం ద్వారా అతడు బాధ్యతారాహిత్యంగా మారే ప్రమాదం ఉంటుంది. అలానే పాపుగారు ప్రపంచ వ్యాప్త న్యాయం గూర్చి నొక్కి వక్కాణించాడు. అలానే శక్తివంతమైన బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు.

## భారతీయ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు

ఈ అపోస్తలిక లేఖలో పాపుగారు సంధించిన అంశాలు, సమస్యలు, భారతదేశ పరిస్థితులకు అద్దం పట్టేవిగా ఉన్నాయి. అందులోని ప్రధానమైన అంశాలు...

– గ్రామీణ, పేదలు వలసలు: గ్రామీణ పేదలు భారతదేశంలో ఎవరంటే రైతులే.

రైతుల పంటలకు ప్రభుత్వాలు భరోసా ఇవ్వక, గిట్టుబాటు ధరలు నిర్ణయించక రైతులను నష్టాల పాలు చేస్తున్నారు. తద్వారా రైతులు గ్రామాలను వదలి పట్టణాలలో కూలీలుగా పనిచేస్తూ, వారి గౌరవాన్ని కోల్పోతున్నారు.

- యువత: ప్రపంచంలో అత్యధిక యువత ఉన్న దేశం భారతదేశమే. కాని ఈ దేశంలో యువతకు భవిష్యత్తు లేదు. ఉద్యోగాలు లేక ఏమి లేనివారిగా మిగిలిపోతున్నారు.

  మీడియా – ప్రస్తుతం ప్రతివ్యక్తి, బలోపేతం చేసే శక్తి మాధ్యమాలను ఈ దేశం కలిగి ఉంది. నేటి రోజులలో మీడియా రాజకీయ నాయకుల చేతుల్లో ఆట వస్తువుగా మారిపోయింది. నిజాయితీగా, అన్యాయాన్ని ఖండిచాల్సిన మీడియా అన్ని ప్రలోభాలకు లొంగి తన ఆస్తిత్వంను కోల్పోయింది.

- స్త్రీ, పురుషుల మధ్య ఈ దేశంలో అసమానతలు ఎక్కువే. కార్మికులు, కర్షకులు అదే స్థానంలో ఏళ్ళ తరబడి ఉంటున్నారు. కాని ధనవంతుల స్థానాలు మాత్రం పెరుగుతున్నాయి. ఇలా అనేక రుగ్మతలు కలిగిన దేశంలో ఈ అపోస్తలిక లేఖ ఈ దేశానికి, అవినీతి పాలనకు అవినీతిపరులకు చెంపపెట్టు. వారు మారుటకు ఇది దిక్సూచి వంటిది. పైన పేర్కొన్న సమస్యలపై పోరాటం సల్పుటకు ఒక మార్గదర్శిని వంటిది.

## 6. Gaudium et Spes - Joy and Hope: ఆనందం, నిరీక్షణ

వాటికన్-II మహాసభ యొక్క అధికారపత్రం – ఆధునిక ప్రపంచంలో శ్రీసభ Gaudium et Spes (గౌదియుమ్ ఎత్ స్పెస్) అనే లాటిన్ పదానికి తెలుగులో ఆనందం, నిరీక్షణ అనే అర్థం వస్తుంది. ఈ అధికార పత్రాన్ని 7 డిసెంబరు 1965లో విడుదల చేసారు.

### ఈ అధికార పత్రం యొక్క చారిత్రక నేపథ్యం

19వ శతాబ్దంలో సమాజం, ప్రపంచం నూతన ఒరవడితో సాంకేతికతో, శాస్త్రీయ జ్ఞానంతో పరుగులు పెడుతూ మానవులను ఆధునిక ప్రపంచంలో నిలబెట్టింది. అయితే ఆధునిక ప్రపంచంలో నెలకొని ఉన్న పరిస్థితులు యావత్

మానవ జాతిని, క్రొత్త పుంతలు త్రొక్కించింది. మునుపెన్నడు కనివిని ఎరుగని సిరిసంపదలు ఆధునిక ప్రపంచంలో పొంగి పొరలుతున్నాయి. సరికొత్తవనరులను సమకూర్చుకుంటూ ఆధునిక మానవులు ఆర్థికంగా సంపన్నులవుతున్నరు. కాని శ్రీసభ మాత్రం ఆధునిక ప్రపంచానికి, ఆధునిక మానవునికి దూరంగా వుండిపోయింది. అంతేకాకుండా ఆధునికతను "అన్ని మత విశ్వాసాల సంశ్లేషణగా" (Synthesis of all Heresies) పదియవభక్తినాధ పాపుగారిచే ఖండించబడింది. ఇలా ప్రపంచం ఒక ప్రక్క నూతన విధివిధానాలతో ముందుకు పోతుంటే, శ్రీసభ మాత్రం పాలక వర్గ నిర్మాణ క్రమంతో (Hierarchical structure) ప్రజలకు వారి భావనలకు దూరంగా ఉండిపోయింది. ఈ క్రమంలోనే 1962లో 2వ వాటికన్ మహాసభ సమయంలోనే, ఆధునిక ప్రపంచంలో శ్రీసభ పత్రానికి భీజం పడింది. శ్రీసభను నూత్నీకరించే పనిలో భాగంగానే, ఆధునిక ప్రపంచానికి చేరువ కావాలనే ఉద్దేశ్యంతో, ఆధునిక ప్రపంచంలో శ్రీసభ పాత్రను గుర్తించి ఈ అధికార పత్రాన్ని 1965లో విడుదల చేశారు. అలానే "సమయ సంకేతాలపై (Signs of the times) దృష్టి సారించి, శ్రీసభను "దేవుని ప్రజలుగా" అభివర్ణించింది. ఈ అధికార పత్రంలో శ్రీసభ ఐదు వేదాంత అంశాలను ప్రస్తావించింది. అవి, చారిత్రాత్మక సాపేక్షతపై చికిత్స, ఆధునిక ప్రపంచంలో సంభాషణ, క్రీస్తు రిక్తత, సమయ సాంకేతాలపై దృష్టి. ఈ పత్రంలో ముఖ్యంగా ఆధునిక యుగంలో మానవుడు ఎదుర్కొంటున్న నైతిక సమస్యలు చెప్పుకోదగినవి.

## ఆధునిక ప్రపంచంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలు

ఒక ప్రక్క కొందరు నడిమంతర సిరులతో, సుఖ భోగాలు అనుభవిస్తూ ఉంటే మరో ప్రక్క ఆకలి బాధలతో, రోగాలు, నిరక్షరాస్యతా, అధిక సంఖ్యాకులైన ప్రజలు నిర్భాగ్య జీవనం గడపడం ఆధునిక ప్రపంచంలో కనిపిస్తున్న ప్రధాన వైరుధ్యం. ఒకవైపు మానవులు స్వేచ్ఛ సమానత్వాలను కోరుతూ, మరో ప్రక్క సరికొత్త రూపాల్లో సాక్షాత్కరించే బానిసత్వపు బంధనాలలో చిక్కువడి అంతరంగిక స్వేచ్ఛను చేజేతులా జారవిడుచు కుంటున్నారు. వారి ఆలోచనల్లో, భావన ప్రపంచంలో భావదాస్యం, సుఖ విలాసాల జీవనంలో అనుకరణ జాఢ్యం, ఇలా పలు రకాల దాస్యాలు మనిషిని భానిసగా మార్చి వేస్తున్నాయి. అదేవిధంగా ఒక ప్రక్క ఆధునిక సామాజిక జీవనం

మానవుల మధ్య పరస్పర సహకారాన్ని శాంతియుత సహజీవనాన్ని సఖ్యతను ప్రోత్సహిస్తుంటే, మరోప్రక్క అదే ఆధునికత పేరుతో మానవుల మధ్య వర్గ వైషమ్యాలను జాతిమత వైరాన్ని రగుల్కొలిపి విచ్ఛిన్నకర శక్తులు సరికొత్త రూపాలతో విజృంభిస్తున్నాయి. వాటి ప్రభావంతోనే రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో నిత్యము అనిశ్చిత, ఆరాచకం, అవినీతి తాండవిస్తున్నాయి.

## ఆధునిక ప్రపంచంలో వివాహం

ఆధునిక ప్రపంచంలో ఒక ప్రక్క వివాహ కుటుంబ వ్యవస్థల వికాసానికి దోహదం చేసే శుభ పరిణామాలు సంభవిస్తుంటే, మరో ప్రక్క వికృత చర్యలు, దృష్టి సాంప్రదాయాలు, బహుభార్యత్వం, విడాకుల సమస్య, స్వేచ్ఛా శృంగారం వంటివి వివాహ వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నాయి. అంతేగాక దాంపత్య జీవితంలో చొరబడే స్వార్థ పరత్వం, ఆనందవాదం, గర్భనిరోధక పద్ధతులు దాంపత్య బంధానికి గల గౌరవాన్ని, మంటగలుపు తున్నాయి.

## ఆధునిక ప్రపంచంలో ఆర్థిక రంగం

ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న తపనతో ఆధునిక మానవులలో అనేక మంది ధనార్జనలో పడి, దారి తప్పుతున్నారు. చాలామంది ఆర్థికంగా లబ్దిని పొందడమే వారి ప్రధాన ధ్యేయంగా మలచుకుంటున్నారు. వారి ఆలోచనలు, మాటలు, చేతలు అన్ని కూడా ఆర్థిక లావాదేవీలు, లాభనష్టాలు చుట్టూనే భ్రమిస్తూ ఉంటాయి. దీని ద్వారా ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదవారు మరింత పేదవారుగా మిగిలిపోతున్నారు.

## రాజకీయం

ఎన్నడూ లేనంతగా నేడు ప్రజలలో రాజకీయ చైతన్యం పెరిగి, పాలనా వ్యవస్థలో వారు చురుకుగా పాల్గొనడానికి ముందుకు వస్తున్నారు. ఇందుకు భిన్నంగా కొన్ని దేశాలలో ప్రజలకు, రాజకీయ నాయకులకు మధ్య అగ్గి రగులుతుంది. ప్రజలు ప్రభుత్వ పాలనాధికారాన్ని ధిక్కరిస్తున్నారు. పాలకులు తమను ధిక్కరించే ప్రజలను అణచివేతలకు గురిచేస్తూ పౌర హక్కులను కాలరాస్తున్నారు.

## యుద్ధాలు

ఆధునిక ప్రపంచంలో అనేక అనర్థాలు ప్రపంచాన్ని తీవ్ర సంక్షోభానికి గురిచేస్తున్నాయి. నేడు ప్రపంచ ప్రజలను పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్య యుద్ధాలు. ఈ యుద్ధాల వల్ల అపారమైన ప్రాణనష్టం ఆస్తినష్టం వాటిల్లడమే కాకుండా ఆయా దేశాల జన జీవనం చెల్లా చెదరవుతుంది. లక్షలాది మంది నిరాశ్రయులుగా అనాధలుగా వీధిన పడుతున్నారు. కనుక యుద్ధభీతితో నేడు యావత్ మానవ జాతి నిలువెల్లా వణకిపోతూంది.

## ఆధునిక ప్రపంచంలో ఈ సమస్యలకు శ్రీసభ చూపిస్తున్న పరిష్కారాలు

భౌతిక ప్రపంచం ప్రగతితోపాటు, ఆధ్యాత్మిక వికాసానికి సముచితమైన స్థానం కల్పించాలి. అలానే వైజ్ఞానిక, శాస్త్రీయ రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలకు నిత్యనూతనంగా వర్ధిల్లే నైతిక విలువలు వేదాంత సత్యాలకు జోడిస్తే, సామాజిక జీవనం నిలకడగా పురోగమిస్తుంది. ప్రతి మానవుడు దేవుని ప్రతిరూపం అని గుర్తించి, పొరుగు వారిని గౌరవిస్తూ, ఒకరికొకరు ఆదరణతో జీవించాలి. వైవాహిక జీవితంలో దంపతులు మచ్చలేని యేసుని కనబరచాలి. ఆర్థికాభివృద్ధి మానవ వికాసం కోసమే కాని మానవుని గమ్యస్థానం మాత్రము మరొకటని గుర్తించాలి. యుద్ధ రంగం, యుద్ధాలు చట్ట వ్యతిరేకమని ప్రకటించాలి. యుద్ధ నివారణ చర్యలు ప్రతి దేశం చేపట్టాలి.

## భారతదేశ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు

ఈ అధికార పత్రంలో పొందుపరచిన ఆధునిక యుగ సమస్యలు, భారతదేశ పరిస్థితులకు దగ్గరగా వుంటాయి. ప్రధాన సమస్యలైన వివాహం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు, యుద్ధాలు భారతదేశంను కూడా వెంటాడుతున్నాయి.

**వివాహం:** వివాహం భారతదేశంలో ఒక పవిత్రమైన కార్యం, అది నూతన జీవితానికి ద్వారం. స్త్రీపురుషులు మూడు ముళ్ళతో ముడపడి, ఏడు అడుగులతో ఐక్యమై, మరణం వద్దకు వారిని కలిసి ఉంచేది వివాహం. అంత పవిత్రంగా భావించే వివాహం, ఆధునిక యుగంలో అల్లరిపాలు అవుతుంది. వివాహేతర సంబంధాలు,

సహజీవనం, లైంగిక చర్యగా వివాహాన్ని అర్థం చేసుకోవడం లాంటివి భారతీయ వివాహ సాంప్రదాయాన్ని మంటగలుపుతున్నాయి.

**ఆర్థికవ్యవస్థ:** భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ అందరికి అందని ద్రాక్ష. అనగా అది దనవంతుల కాళ్ళ క్రింద నలుగుతూ, పేదవాని నుదిటిని చిందే చమటై నాట్యం చేస్తుంది. అనగా ఆర్థిక వ్యవస్థ అంతా కూడ ధనికుల చేతిలోనే ఉంటూ, పేదవారు నిరుపేదలుగా చేయబడుతున్నారు.

**రాజకీయాలు:** పేరుకు భారతదేశం ప్రజాస్వామ్య దేశమే అయినా, దేశం నడిచేది మాత్రం రాజకీయ నాయకుల చేతులపైనే. కాని ఈ దేశ రాజకీయ నాయకులు దేశ అభివృద్ధితో పనిలేకుండా, అధికారం డబ్బే రాజకీయాల అజెండగా మారింది.

**యుద్ధాలు:** భారతదేశానికి పొరుగున ఉన్న దేశాలు పాకిస్తాన్, చైనా అవి భారతదేశానికి పంటిక్రింది రాయిలా తయారైయ్యాయి. భారతదేశానికి, చైనాకి సరిహద్దు సమస్యలు ఇలా ఏ క్షణం ఏమి జరుగుతుందో అని ఉత్కంఠ, ఈ రెండు దేశాల సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు అలుముకున్నాయి. ఈవిధమైన పరిస్థితులలో ఈ అధికార పత్రం ఈ దేశానికి ఎంతో అవసరం. ఇది ఎంతో సముయోచితమైనది. అలానే ఈ పత్రంలో పొందుపరచిన ప్రతి సమస్యకు చాలా పరిష్కార మార్గాలను శ్రీసభ ప్రవేశపెట్టింది. కనుక యేసుక్రీస్తు సువార్త విలువలననుసరించి రూపొందించిన విలువలు, పరిష్కార మార్గాలు ఈ దేశానికి ఎంతో అవసరం.

## 7. Personae Humanae - Of Human Person: లైంగిక నీతి

ఇది Sacred Congregation for the Doctrine of Faith (SCDF) ద్వారా 26 డిసెంబరు 1975లో జారీ చేయబడింది. పర్సోనే హుమానే (Personae Humanae) ఆంగ్లంలో Of Human Person అని అర్థం వస్తుంది. ఈ అధికార పత్రం మానవుని లైంగిక సమస్యల గూర్చి మరియు లైంగిక నీతి శాస్త్రం గూర్చి బోధిస్తుంది.

## ఈ అధికార పత్రంలో పొందుపరచిన అంశాలు

ఈ పత్రంలో లైంగిక నీతి శాస్త్రంలోని కొన్ని సమస్యలను ఉద్దేశించి ప్రకటించబడింది. ఈ పత్రం మొత్తం 13 వ్యాసాలను కలిగి ఉంది. క్రైస్తవ విలువలకు, నైతిక విలువలకు విరుద్ధంగా ఉన్న అంశాలు క్రైస్తవులపై, వారి రక్షణపై ప్రభావం చూపకుండా విశ్వాసులను జాగరూకులై ఉండాలని ఈ పత్రం హెచ్చరిస్తుంది. ఈ పత్రం లైంగిక సమస్యలను గూర్చి వివరిస్తూ, శ్రీసభ యొక్క నియమాలను, వైఖరిని తెలియజేస్తుంది. పెరుగుతున్న ఆసక్తితో, ఆధునీకరణతో దురదృష్టవశాత్తు మీడియా మరియు వినోదం ద్వారా నైతికతలో భయంకరమైన క్షీణత ఏర్పడింది. వికృత అభిప్రాయాలు, అలవాట్లు, భిన్న సంస్కృతులు వ్యాప్తి చెందాయి. ముఖ్యంగా లైంగిక పరమైన క్రొత్త సమస్యలకు దారితీశాయి.

## అందులో మొదటిది వివాహానికి ముందే లైంగిక సంబంధం (Premarital sex)

ఇలాంటి చర్యను సమర్థించేవారిని శ్రీసభ ఖండిస్తుంది. ఈ చర్యను కూడా శ్రీసభ తీవ్రంగా తప్పు పట్టింది. లైంగిక సంపర్కం పవిత్రమైనదని, అది వివాహం తరువాతనే జరగాల్సిన కార్యం అని శ్రీసభ బోధిస్తుంది. అనగా వివాహానికి, లైంగిక సంపర్కానికి విడదీయలేని బంధం ఉంది. కనుక ఈ చర్యను ఖండించి వైవాహిక జీవితానికి తగిన గౌరవమివ్వాలి.

## రెండవది స్వలింగ సంపర్కం (Homosexuality)

ఈ స్వలింగ సంపర్కం రెండు రకాలు. (1) తాత్కాలికమైనది లేదా నయం చేయగలిగేది (2) శాశ్వతమైనది లేదా నయం చేయలేనిది. రెండవ రకం సంపర్కాన్ని లేదా స్వలింగ సంపర్క సంబంధాలను సమర్థించేవారు, వాదించేవారు లేకపోలేదు. ఎందుకంటే ఇది వారి స్వభావంలో అంతర్గతంగా ఉంటుందని వాదించే వారి ఉద్దేశ్యం. ఏదేమైనా కూడా ఈ రకమైన లైంగిక సంబంధాలు నైతిక చట్టానికి విరుద్ధంగా ఉన్నందున శ్రీసభ ఈ చర్యను తీవ్రంగా ఖండించింది.

## మూడవది హస్త ప్రయోగం (Masturbation)

హస్తప్రయోగాన్ని ఈ అధికార పత్రం తీవ్రంగా ఖండించింది. దీనిని అంతర్గత, క్రమరాహిత్య చర్యగా అభివర్ణించింది. మానవ శరీరంలో ఇది శారీరక, మానసిక వికాసం యొక్క సహజ ప్రక్రియలో ఇది భాగమని శాస్త్రీయ రంగంలో చాలామంది చెప్పుకొన్నప్పటికి వివాహం వెలుపల లైంగిక శక్తులను ఉద్దేశ పూర్వకంగా ఉపయోగించడం చట్ట విరుద్ధం అని శ్రీసభ బోధిస్తుంది. అదేవిధంగా ఈ చర్య పూర్వకంగా ఉపయోగించడం చట్ట విరుద్ధం అని శ్రీసభ బోధిస్తుంది. అదేవిధంగా ఈ చర్య పాపంగా పరిగణింపబడుతుంది. ఎందుకనగా ఈ విషయంలో పురుషులు ఈ చర్యను విచక్షణతో, తెలివితో తనకు తానే స్వయంగా చేస్తాడు కాబట్టి. ఈ చర్య పాపంగా పరిగణించబడుతుంది. అలానే ఈ చర్యను పదే పదే చేసేవారు ఈ చర్యకు బానిసలై, లైంగిక పరమైన విషయంలో బలహీనులుగా మారతారు. అదేవిధంగా ఈ చర్య వారిని బలహీనపరుస్తుంది. కనుక ఈ చర్యను శ్రీసభ తీవ్రంగా ఖండిస్తుంది.

## 8. Questro de abortu - Declaration on Procured Abortion: ఉద్దేశపూర్వకంగా చేయబడిన గర్భస్రావం

Questro de abortu అనే లాటిన్ పదానికి ఆంగ్ల అర్థం (Declaration on Procured Abortion) డిక్లరేషన్ ఆన్ ప్రొక్యూర్డ్ అబార్షన్. తెలుగులో అయితే ఉద్దేశపూర్వకంగా చేయబడిన గర్భస్రావం అని అర్థం. ఈ అధికార పత్రం Sacred Organisation for the Doctrine of Faith ద్వారా 18 నవంబరు 1974లో జారీ చేయబడింది. ఈ అధికార పత్రం ఉద్దేశపూర్వకంగా చేయబడిన గర్భస్రావం గూర్చి వ్రాయబడింది.

### ఈ లేఖ యొక్క చారిత్రక నేపథ్యం

ప్రపంచ వ్యాప్తంగా వివిధ సమాజాలు గర్భస్రావం ప్రక్రియలను చట్టబద్ధం చేయడం, వివిధ ప్రభుత్వాలు ఈ వైఖరిని సరళీకృతం చేయడం ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో రోమన్ కథోలిక శ్రీసభ గర్భస్రావంపై తన వైఖరిని, స్థితిని స్పష్టం చేయదలచింది. అంతేగాకుంగా ఈ మార్పులకు స్పందించాల్సిన అవసరం ఉందని

భావించింది. ముఖ్యంగా అమెరికాలో జరిగిన ఒక సంఘటన ఈ పత్రం వ్రాయుటకు అవకాశానిచ్చింది. అది 1973లో అమెరికాలోని సుప్రీంకోర్టులో దాఖలైన కేసు. అమెరికా ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన దేశం. ఈ దేశంలో విస్తృతమైన గర్భస్రావం ప్రక్రియలను చట్టబద్ధం చేయటం ద్వారా, ప్రపంచం అంతా ఆశ్చర్యానికి గురిఅయింది. అందరిలో, అన్ని దేశాలలో చర్చనీయాంశంగా మారింది. వాటికన్ ప్రతిస్పందనగా ప్రిఫెక్ట్ ఫ్రాన్సీస్కన్, ఆర్చ్‌బిషప్ హీరోనియస్ హయర్ మార్గదర్శకత్వంలో "ఉద్దేశపూర్వకంగా చేయబడిన గర్భస్రావం" Procured Abortion అనే అధికార పత్రం ఆరవ పౌలు పాపుగారిచే జూన్ 28 1974న ధృవీకరించబడింది.

## ఈ లేఖలో పొందుపరచిన నైతిక అంశాలు

ఈ అధికార పత్రంలో, ఉద్దేశపూర్వకమైన గర్భస్రావం, విశ్వాసం, విశ్లేషణ (Reason) నైతికత (Morality), చట్టం అనే నాలుగు కోణాల నుండి విశ్లేషించడం జరిగింది.

## విశ్వాసకోణంలో

(జ్ఞాన 1:13) "మృత్యువును దేవుడు కలిగింపలేదు. ప్రాణాలు చనిపోవుట చూచి ఆయన సంతసింపడు. (నిర్గమ 20:13) "హత్య చేయరాదు" మానవుని జీవితం దేవునికి అమూల్యమైనది. దేవుడు ప్రతి ఒక్కరిని బ్రతికించాలనే కోరుకుంటాడు. అలానే ప్రతి ఒక్కరు ఒకరినొకరు గౌరవించుకొని ప్రేమించుకోవాలనే దేవుని కోరిక. బైబిల్ గ్రంథంనుండి పొందిన ప్రేరణ ద్వారా శ్రీసభ కూడా ఇతరులకు హాని కలిగించుట తప్పు అని బోధిస్తుంది. శ్రీసభ ఎల్లప్పుడు కూడా గర్భధారణ సమయంనుండి (Concept) మానవుడు చనిపోయేంత వరకు ఆయనను గౌరవించాలని, కాపాడాలని బోధిస్తుంది. ఎందుకంటే ఒక జీవికి ప్రాణం పడేది గర్భధారణ సమయంలోనే (At the very moment of conception) కాని మనిషి పుడితేనే జీవి అని కొందరు భ్రమపడతారు. ప్రతిజీవి కూడా దేవుని నుండి ఆత్మను పొందేది గర్భధారణ సమయములోనే. కనుక గర్భస్రావం అనేది హత్యతో సమానం. అది చావైన పాపంతో సమానం అని అందరూ గుర్తుంచుకోవాలి.

## తాత్విక కోణంలో

మానవునిగా ఎదుగు ప్రారంభ దశలో కూడా ప్రతి వ్యక్తికి, జీవన హక్కు ఉంటుంది. ఈ జీవన హక్కు అన్ని హక్కులలోకెల్ల ప్రథమమైనది. ఈ జీవన హక్కును ఏ చట్టం, సమాజం ఆ వ్యక్తినుండి తీసివేయలేదు. ఈ జీవించే హక్కును వారి నుండి తీసివేసే అర్హత ఎవ్వరికి లేదు. కాని దానిని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది. ముఖ్యముగా గర్భధారణలో ఉన్న సమయంలో రక్షణ ఎంతో అవసరం.

## నైతికత, చట్టం ప్రకారం

ఏ దేశమైతే గర్భస్రావంనకు అనుమతిస్తారో లేదా గర్భస్రావం చట్టబద్ధం చేస్తారో వారు సహజ చట్టానికి (Natural Law) విరుద్ధంగా ప్రవర్తించినవారు అవుతారు. అదేవిధంగా ఇలా చేస్తే బలహీనమైన, అమాయక, అట్టడుగున ఉన్న వారిని రక్షించాల్సిన బాధ్యతను ఉల్లంఘించినట్లవుతుంది. అదేవిధంగా పుట్టబోయే వారిని చంపడం చట్టబద్ధం చట్టబద్ధం చేయడం ద్వారా ఒక మానవ జీవితాన్ని అగౌరపరచి, ఒక సమాజాన్ని వెనుకడగు వేయించడమే అవుతుంది అని ఈ అధికార పత్రం హెచ్చరిస్తుంది. అలానే మానవ జీవితానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞాన దుర్వినియోగాన్ని తప్పుగా శ్రీసభ పరిగనిస్తుంది. ప్రారంభ జీవితాన్ని తారుమారు చేయడం, గర్భస్రావం చేసే పద్ధతుల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం నిషేధించాలని సూచిస్తుంది. సంతానోత్పత్తిని శత్రువుగా భావించకుండా, శ్రీసభ సభ్యులందరూ, జీవితాన్ని గౌరవించే సమాజాన్ని సృష్టించడానికి, ప్రతి వ్యక్తి జీవన హక్కును గౌరవించడం ద్వారా మానవ సమాజంలోని కొత్త సభ్యులను స్వాగతించిన వారమవుతామని ఈ అధికార పత్రం బోధిస్తుంది.

## Convenientes ex universo - Justice in the world: ప్రపంచంలో న్యాయము

Convenientes ex universo అనే లాటిన్ పదానికి “జస్టిస్ ఇన్ ద వరల్డ్ (Justice in the world) అని, అదే తెలుగులో అయితే “ప్రపంచంలో న్యాయము” అనే అర్థం వస్తుంది.

## ఈ అధికార పత్రం యొక్క చారిత్రాత్మక నేపథ్యం

ప్రపంచ పరిస్థితులు మారుతున్న దృష్ట్యా, లోకంలో పెరుగుతున్న అన్యాయానికి చికిత్స చేయాలని, అదేవిధంగా ఒక ప్రక్క ఏకీకృత సమాజానికి కొందరు పనిచేస్తే, మరికొందరు శక్తివంతమైన వ్యక్తులు విభజనను, విరోధాన్ని సమాజంలో పెంచాలని పనిచేస్తున్న సందర్భముగా పీఠాధిపతుల సమాఖ్య సదస్సును, సమాజ అసమానతలను తొలగించుటకు, నిర్ణయాలను తీసుకొనుటకు 30 నవంబరు 1971లో నిర్వహించారు. ప్రపంచం అనుసరిస్తున్న అణచివేత ధోరణి, అన్యాయం, యుద్ధాలు, పేద ప్రజలపై హింసలు, అనావృష్టి, సాంకేతికత దుర్వినియోగం, అనారోగ్యం, నిరక్ష్యరాస్యత, రాజకీయ పరిణామాలు, అంతర్జాతీయ ఆదిపత్య వ్యవస్థల అణచివేత, నాస్తికత్వం, యుద్ధ ఖైదీలను అమానవీయంగా చూడడం, వ్యక్తిగత హక్కులను కాలరాయడం, అణగారిన వ్యక్తులను అణచివేయడం లాంటి అమానవీయ సంఘటనలు ఈ పత్రం వ్రాయుటకు విడుదలకు దారి తీసాయి.

## ఈ పత్రంలో పొందుపరిచిన నైతిక సమస్యలు

ఈ పత్రం ద్వారా సమాజంలోని వివిధ రంగాలలో జరిగే అసమానతలను ప్రజల ముందుకు తీసుకు రావడం జరిగింది. పర్యావరణం విషయానికోస్తే, భూమిపై జీవనానికి అవసరమైన వనరులు మానవుని అత్యాశ వలన ప్రమాదంలో పడిపోతున్నాయి. సహజ వనరులు, గాలి, నీరు, భూమిపై ఉన్న అన్ని ప్రాణులకు కూడా తప్పనిసరిగా అవసరం. కాని మానవుని తీరని అత్యాశలవల్ల అవి అందరికి అందడం లేదు. అలానే ఆయుధాల సమూపార్జనతో ప్రపంచానికి చాలా ముప్పు పొంచి ఉంది. ఇది పేద ప్రజలను మరింత దయనీయంగా చేస్తుంది, అదే సమయంలో ధనవంతులను శక్తివంతులను చేస్తుంది. ప్రధానంగా ఇది శాంతికి భంగం కలిగిస్తుంది, జీవితాలను ప్రమాదంలో పడవేస్తుంది. ఆర్థిక రంగంలోనైతే అవకతవకలు కోకొల్లలు. ఆర్థిక అన్యాయంతో ప్రాథమిక, మానవ హక్కులు, పౌర హక్కులు కాలరాయబడుతున్నాయి. ఈ ఆర్థిక అన్యాయం ద్వారా ఆకలి, పేదరికం, వేగంగా జనాభా పెరుగుదల, నిరక్ష్యరాస్యత, గ్రామీణ స్తబ్ధత, వ్యవసాయ సంస్కరణ లేకపోవడం, పట్టణ వలసలు, నిరుద్యోగం వంటివి ఏర్పడతాయి. అసమాన పంపంకం ద్వారా వాణిజ్యం, పెట్టుబడి, ధనం అంతా మూడువంతుల జనాభాలో

ఒక వంతు వారి దగ్గర మాత్రమే ఉంటుంది. ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలను ఇవ్వటంలో వివక్ష. వలసదారులు పట్టణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, వివక్ష, అభద్రత. అనేకమంది శరణార్థులు, జాతి వివక్ష, గిరిజనులు హింసించబడుట వంటివి నేటికి సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు. అయితే శ్రీసభ ఈ సమస్యలను అధిగమించడానికి కొన్ని సూత్ర ప్రాయాలను ఇచ్చింది. అవి ఏమనగా, అన్ని ప్రభుత్వాలు యుద్ధంతో కాకుండా శాంతి మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలను, అభివృద్ధి చెందిన దేశాలు ప్రోత్సహించాలి. పర్యావరణం నాశనం కాకుండా ఉండటానికి అందరు తక్కువ వ్యర్థాలతో కూడిన భౌతిక జీవన విధానాన్ని అంగీకరించి, అనుకరించాలి. అంతర్జాతీయంగా అన్ని దేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలి. ప్రతి ఒక్కరు సమ సమాజ, నవ సమాజాన్ని నిర్మించుటకు కృషి సల్పాలి.

**ముగింపు**

"యోహాను పుత్రుడవైన సీమోను! నీవు నా గొఱ్ఱెలను కాయుము" (యోహాను 21:15) అనే పిలుపు ద్వారా దేవుని ప్రజలను నడుపు బాధ్యత పేతురుకు లభించింది. అయితే ఈ బాధ్యత కేవలం ఆధ్యాత్మిక పరమైన బాధ్యత మాత్రమే కాదు. ఖచ్చితంగా అది సామాజిక పరమైన బాధ్యత కూడ. అదేవిధంగా "కాల సంకేతాలను" (Signs of the times) గమనిస్తూ అన్ని విధాల దేవుని ప్రజలను నడిపించు బాధ్యత పేతురుగారికి ఇవ్వబడింది. అందుకు ప్రత్యేక ఉదాహరణమే (అ.కా. 15:1-31)లో సున్నతి పొందే ఆచారం తొలగింపబడిన విధానం. పేతురు, యోకోబు, పౌలు, బర్నబాల సమక్షంలో యెరూషలేములో జరిగిన పెద్దల సమావేశంలో అన్యులు సున్నతి పొందనవసరం లేదు అనే ఆదేశాన్ని జారి చేశారు. అలా ఆనాడు కాల సంకేతాలకు ప్రతిస్పందించడమే, ఈనాటి అసమానతలు, తారతమ్యాలకు, అనైతిక సమస్యలను ఖండించుటకు ఒరవడి దిద్దింది (భీజం పడింది). అపోస్తలిక వారసత్వం ద్వారా పేతురు గారి స్థానంలో వచ్చిన పాపుగార్లు కూడా సామాజిక పరమైన బాధ్యతను ఎరిగి, మారుతున్న కాలంలో, మారుతున్న సాంకేతిక ప్రపంచంలో, సామాజిక దుష్టశక్తుల ద్వారా తప్పు త్రోవలో నడుస్తున్న మానవున్ని తమ అధికార పత్రాల ద్వారా మార్గనిర్దేశం చేస్తూ వస్తున్నారు. అలానే పునీత ఆరవ పౌలు

(St. Paul VI) పాపుగారు కూడా ఈ గురుతర బాధ్యతను గుర్తెరిగి సామాజిక అసమానతలను ఖండిస్తూ, పెడద్రోవ పట్టిన ప్రజానీకాన్ని తన లేఖల ద్వారా మంచి మార్గంలో ముందుకు నడిపించారు. అంతేకాకుండా ద్వితీయ వాటికన్ మహాసభను పూర్తిచేసి, శ్రీసభ రూపురేఖల్ని మార్చి, తన ప్రత్యేకతను శ్రీసభ చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించిన వ్యక్తి పునీత ఆరవపౌల్ పాపుగారు. ఆయనయే పాతతరానికి క్రొత్త తరానికి మధ్య వారిధి. ఆరవపౌల్ పాపుగారు ప్రజల ఆధ్యాత్మిక బాధ్యత మాత్రమే కాక సామాజిక పరమైన బాధ్యతను కూడా గుర్తెరిగి, తన అధికార పత్రాల ద్వారా ఎప్పటికప్పుడు, మానవాళి మార్గాన్ని సరిచేస్తూ, శ్రీసభను మరింతగా ప్రజలకు చేరువ చేశారు. తగిన సమయంలో తగిన విధంగా, తగునన్ని అధికార పత్రాలతో నైతిక విలువలుగల లేఖలతో పడిపోతున్న మానవాళిని మేల్కొలిపి, దిశానిర్దేశం చేశారు. హుమానా వితే అంటూ మానవ జీవిత గొప్పతనాన్ని తెలియపరిచారు. పాపులోరుమ్ ప్రొగ్రెషియో అంటూ ప్రజల ఆర్థిక అసమాతలను ఖండించారు. ఓక్తోజేసిమా అద్వేనియెన్స్ అంటూ కార్మికుల, కర్షకుల హక్కులకై పోరాడారు. ఇంకా ఇతర అధికార పత్రాలు, లేఖలు మానవునికి చుక్కానిగా నిలిచాయి. ఈయన వ్రాసినటువంటి అధికార పత్రాలు, నేటి సమాజానికి, రాబోతున్న తరానికి, మానవ జీవన ప్రమాణాలుగా జీవితం అనే పాఠశాలలో పాఠ్యాంశాలుగా, గమ్యం తెలియని జీవితానికీ దిక్సూచిగా, సముద్ర ప్రయాణం లాంటి జీవితంలో చుక్కానిగా, ఒక నైతిక పరమైన, అర్థవంతమైన జీవితం జీవించుటకు దోహదపడతాయి.

# 6. పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు - సాంఘిక అధికార పత్రాలలోని నైతిక అంశాలు (1)

- బ్రదర్ తెర్లాపు యేసు



## పునీత రెండవ జాన్ పౌలు పాపుగారి జీవిత చరిత్ర

పునీత్ రెండవ జాన్ పాలు పాపుగారి అసలు పేరు కరోల్ జుజుస్ వోజ్జినా. 1920 మే 18వ తేదీన పోలెండ్ దేశంలో వాడోవైస్ అనే పట్టణంలో జన్మించారు. తల్లిదండ్రులు కారోల్, ఏమిలియా కాజో రోస్క వీరికి ముగ్గురు సంతానం వారిలో చిన్నవాడే మన రెండవ జాన్ పౌలు పాపుగారు.అతని చిన్న వయసులోనే తల్లిని పోగొట్టుకున్నారు. అతని పెద్దన్నయ్య వైద్యుడు ఆయన కూడా కొంత కాలానికి మరణించారు.పాపు గారి నాన్నగారు పోలాండ్ సైనిక దళంలో ఒక ఆఫీసరుగా పనిచేశారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఆయన మరణించారు. ఇలా చిన్న వయసులోనే అందరిని పోగొట్టుకున్నారు. తన కుటుంబాన్ని పోషించడానికి ఫ్యాక్టరీలో పని చేశారు. కొన్ని సంవత్సరాల తరువాత గురువిద్యాలయంలో చేరారు. 1946వ సంవత్సరం నవంబరు ఒకటవ తేదీన గురువుగా అభిషేకింపబడ్డారు.ఆ తర్వాత పీఠాధిపతిగా, అగ్ర పీఠాధిపతిగా, కార్డినల్‌గా నియమించబడ్డారు. 1978లో అక్టోబరు 16వ తేదీన పోపుగారుగా నియమితులయ్యారు. అక్టోబర్ 22వ తేదీన అధికారికంగా శ్రీసభ బాధ్యతలను స్వీకరించారు. అటు తర్వాత 14 అధికారిక పత్రాలను, 45 అపోస్తలిక లేఖలను, మరి ఇంకెన్నో రచనలకు శ్రీకారం చుట్టారు. ఈయన సమయంలో 482 మందిని పునీతులుగా ప్రకటించారు. విముక్తి సంవత్సరం, అంతర్జాతీయ యువకుల దినోత్సవం ఇలాంటివి ఎన్నో చేశారు. 2005 ఏప్రిల్

2వ తేదీన రాత్రి 09:37 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. ఏప్రిల్ 8 వ తేదీన అంత్యక్రియలు Saint Peter's Basilicaలో ఖననం చేశారు. 2011 మే 1వ తేదీన 16వ బెనడిక్ట్ పాపు గారు ధన్యత పట్టాన్ని ఇచ్చారు. 2014 ఏప్రిల్ 27వ తేదీన పునీత పట్టాను పొందారు.

**ఉపోద్ఘాతం**

రెండవ జాన్ పౌలు పాపుగారు ఆయన యొక్క జీవితంలో ఎన్నో అంశాలపై ఎన్నో లేఖలు రచించారు అధికార పత్రాలు రచించారు వాటిలో ఏవైతే మానవున్నియొక్క జీవితము గురించి మానవుని యొక్క విలువలు గురించి, మానవుడు సమాజంలో సంపుము'ఏ విధంగా జీవించాలి అనేటువంటి అంశాల పై చర్చిస్తూ ఉన్నాయో అటువంటి అధికార పత్రాలు గురించి మాత్రమే ఇప్పుడు మీకు తెలియజేస్తున్నాను మా యొక్క జీవితం దేవుడిచ్చిన అటువంటి గొప్ప వరం అటువంటి ఒక జీవితాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలి అదేవిధంగా బైబిల్ ప్రకారం దేవుడు జీవితం గురించి ఏ విధంగా తెలియజేస్తున్నారు వంటి అంశాలపై తన అధికార పత్రంలో క్లుప్తంగా వివరించారు పోపుగారు రచించినటువంటి 14 అధికారి పత్రాలలో 6 అధికారి పత్రాలను తీసుకొని వాటి గురించి ఈ దిగువ వివరించడం జరిగింది

1. Laborem Exercens - on doing work: కార్మికుని శ్రమ
2. Sollicitudo Rei Socialis - Social Concern: సాంఘీక పరిస్థితులు, అభివృద్ధి.
3. Centesimus Annus - Hundredth Year: వందవ వార్షికోత్సవం
4. Veritatis Splendor - The Splender of the Truth: సత్యం యొక్క వైభవం
5. Evangelium Vitae - The Gospel of Life: జీవ వాక్కు
6. Fides et Ratio - Faith and Reason: విశ్వాసం మరియు వివేకం

ఈ అధికార పత్రాలు గురించి ముఖ్యంగా నేను తెలియజేసినటువంటి అంశములు, పత్రిక యొక్క పేరు, దానియొక్క అర్థము అదేవిధంగా పత్రం రచించడానికి దారితీసిన చారిత్రక నేపథ్యాన్ని అదే విధముగా అధికార పత్రం

యొక్క సారాంశం దేనిని గురించి చర్చిస్తుంది అదేవిధంగా పత్రిక భారత దేశానికి ఏవిధంగా ఉపయోగపడుతుందో అనే విషయాలపై వివరించడం జరిగింది.

## 1. Laborem Exercens - On Doing Work: కార్మికుని శ్రమ

### 1.1. పత్రికపేరు యొక్క అర్థం

పత్రికపేరు యొక్క అర్థం - Laborem Exercens అనే పదాన్ని ఆంగ్లంలో తర్జుమా చేసినట్లయితే On Doing Work అని అర్థం వస్తుంది అనగా కార్మికుని శ్రమ లేదా పని అని తెలుగులో అర్థం. ఈ యొక్క పత్రికలో పాపుగారు ముఖ్యముగా మానవ పని మరియు గౌరవం మీద దృష్టి కేంద్రీకరించారు.

### 1.2. పత్రికకు దారితీసిన చారిత్రక నేపథ్యం

రచనలను ప్రకటించడం ఒక ఆచారముగా ఆనవాయితీగా సంప్రదాయంగా మారింది.ఆ విధంగా రచించినటువంటిదే Laborem Exercens. రేరుం నొవారుం 90వ సంవత్సర వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్న సందర్భంలో వ్రాయబడినది! Laborem Exercens. దీనిని మే 15వ తేదీ 1981లో విడుదల చేయాలి కాకపోతే పాపు గారి యొక్క హత్యాయత్నం కారణంగా కొన్ని నెలల తర్వాత అనగా సెప్టెంబర్ 14,1981లో ఈ పత్రికను విడుదల చేశారు. ఈ పత్రిక రాయడానికి గల కారణం గడచిన తొంభై ఏళ్ళలో ఏ ఒక్కరు కూడా ఉపాధి, శ్రమకు సంబంధించిన సమస్యలకు చర్చ్ ప్రాముఖ్యతను ఇవ్వలేదు, ఎందుకంటే సమాజంలో జరుగుతున్న మార్పులు, పరిణామాలను శాస్త్రీయంగా విశ్లేషించడం చర్చి యొక్క పని కాదు. సమాజాన్ని ఒక ప్రామాణికమైన మార్గంలో నడిపించడంలో సహాయ పడటమే చర్చి యొక్క విధి, మొట్టమొదటిసారిగా రెండవ జాన్ పౌల్ పాపు గారు సమాజంలో జరుగుతున్న సమస్యలపై ఈ లేఖ ద్వారా స్పందించారు.

### 1.3. Laborem Exercens: పత్రిక యొక్క సారాంశం

**ఉపోద్ఘాతం**

పని ద్వారా మనిషి తన రోజువారి ఆహారాన్ని సంపాదించాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన పద్ధతిలో ఉపయోగించాలి, నిరంతరం దానిని అభివృద్ధి చేయాలి.

ప్రతి ఒక్క కుటుంబం, ప్రతి ఒక్కరు సమాజ అభివృద్ధికి దోహదపడాలి, ఎందుకంటే ప్రతి ఒక్కరు సమాజంలో మిలితమై ఉన్నారు కాబట్టి సంస్కృతి పరంగా సాహిత్య పరంగా నైతిక విలువల పరంగా సహకరించాలి అని పాపు గారు అందరినీ ఆహ్వానించారు.

అదే విధముగా కార్మికుని యొక్క శ్రమలు గురించి వారి యొక్క హక్కులను గురించి అదేవిధంగా వ్యవసాయదారులు ఏ పరిస్థితుల్లో ఉన్నారు వ్యవస్థాపకులు ఏ విధంగా పరిపాలిస్తున్నారు వికలాంగుల హక్కులు, ఆధ్యాత్మికముగా ఏవిధంగా ఎదగాలో తెలియజేస్తూ ఉన్నారు.

సామర్థ్యం ఉన్న వారందరికీ తగిన ఉపాధి కల్పించాలని కుటుంబం గురించి స్పందించారు. కార్మికుని కుటుంబానికి కనీస మద్దతు ఇవ్వాలని, కార్మికునికి, యాజమాన్యానికి మధ్య సంబంధంలో భాగంగా ఆరోగ్య భీమా, ప్రమాద భీమా లాంటివి ఉండాలని పాపుగారు స్పష్టం చేశారు.అదే విధముగా వ్యవస్థాపకులు యొక్క హక్కు గురించి ప్రస్తావిస్తూ ఈ యొక్క హక్కు పారిశ్రామిక కార్మికులకు మాత్రమే కాదు ప్రతి తరగతి, అభివృద్ధి చెందినది, వ్యవస్థాపకులు తమ పోరాటాన్ని ప్రత్యర్థులపై పోరాటం కాకుండా సామాజిక న్యాయం కోసం పోరాటంగా చూడాలని ఆయన కోరారు. ఈ యొక్క లేఖలు వ్యవసాయదారులు. వీరు ఎదుర్కొంటున్న అటువంటి ప్రత్యేక ఇబ్బందులను, అన్యాయాలను కళ్ళకు కట్టినట్టుగా పేర్కొన్నారు. అదేవిధంగా వికలాంగులు హక్కులను ప్రస్తావిస్తూ వికలాంగులకు వారి సామర్థ్యాలకు అనుగుణంగా పని ఇవ్వాలని ఎందుకనగా మనలో ఒకడు, అతడు కూడా మనలాంటి మానవత్వం కలిగిన వాడు అని గుర్తించాలి అన్నారు. అదేవిధంగా వలస కార్మికుల గురించి ప్రస్తావిస్తూ, వలస అనగా ఒక దేశం నుండి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి దూరంగా పనిచేసే వ్యక్తులు, దీని ద్వారా దేశానికి నష్టం, స్వదేశానికి దూరంగా పనిచేసే వ్యక్తులు దోపిడీకి గురయ్యే అవకాశం ఉంది అని స్పష్టంగా తెలియజేశారు.

ఈ యొక్క లేఖలో చివరి మాటలుగా పోపుగారు ఆధ్యాత్మిక పని గురించి తెలియజేస్తూ ఉన్నారు పని, విశ్రాంతి సృష్టికర్తయైన దేవుని కార్యములో ఒక భాగం

ఆధ్యాత్మికతను అభివృద్ధి చేయడానికి, బోధించడానికి పోపుగారు చర్చిని ప్రోత్సహించారు.

## 1.4. భారతదేశానికి సరితూగే అంశములు

పాపుగారు ఈ యొక్క పత్రికలో ప్రతి ఒక్క దేశము అభివృద్ధి చెందాలని ఆహ్వానిస్తున్నారు. చిన్నప్పుడు పాఠ్య పుస్తకాల్లో చదువుకున్నాం అభివృద్ధి చెందిన దేశాలు, చెందుతున్న దేశాలు, చెందవలసిన దేశాలు అని,అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోయింది. అందుకు కారణాలు లేకపోలేదు కార్మికులు చేయు పనిని గుర్తించలేకపోవడం, సరిపడే వేతనాలు లేకపోవడం, వారి హక్కులను సంరక్షించకపోవటం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి రాజకీయ నాయకులు,పేదరికం,వలస ప్రజలు వీటన్నింటి గురించి తెలియాలంటే ఉదయాన్నే వచ్చే వార్తా పత్రికను చూసినట్లయితే అర్థమవుతుంది.రాజకీయ నాయకులు మధ్య ఉన్న విభేదాల కారణంగా వికలాంగులు వ్యవసాయదారులు, రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలు ఏ విధంగా సమస్యలకు గురవుతున్నారో తెలియజేస్తుంది. ఆర్థికముగా వారిని ఎవరు ఆదుకోకపోవటం వలన వారు వలసజీవిత ప్రయాణాల దారి పడుతున్నారు వీటి కారణంగా భారత దేశం అట్టడుగు దేశం గానే మిగిలిపోతుంది.

# 2. Sollicitudo Rei Socialis - Social Concern: సాంఘిక పరిస్థితులు, అభివృద్ధి

## 2.1. పత్రిక యొక్క అర్థం

Sollicitudo Rei Socialis అనే లాటిన్ పదమునకు అర్థం Social Concern అని అంటారు. సాంఘిక పరిస్థితులు లేదా సాంఘిక అభివృద్ధి అని అంటారు.ఈ పత్రిక సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను గూర్చి క్లుప్తంగా తెలియజేస్తుంది.ఈ పత్రికలో Gaudium et Spes ఇతివృత్తం, ఆనందాలు, ఆచారాలు ఈ యుగపు ప్రజల బాధలు, ఆందోళనలు ముఖ్యముగా పేదలు ఏవిధంగా బాధపడుతున్నారు దృశ్యాలను కళ్లకు కట్టినట్లుగా చెప్పారు. ఈ మాటలు పత్రాన్ని ప్రేరేపించే విధంగా ప్రాథమిక ఉద్దేశాన్ని వ్యక్త పరుస్తున్నాయి. ఈ పత్రిక కొన్ని

కోట్ల పేద ప్రజల అభివృద్ధి చెందని పరిస్థితులు నివసిస్తున్నారని తెలియజేయడంతో ఈ పత్రిక ప్రారంభం అవుతుంది.

**2.2. పత్రిక యొక్క చారిత్రక నేపథ్యం**

1967లో 6వ పౌలు పాపుగారు రచించిన Populorum Progressio పత్రిక 20 సంవత్సరాలు ముగించుకొన్న సందర్భంలో విడుదల చేశారు. ఈ పత్రికను రెండవ జాన్ పాల్ పాపుగారు 1987 లో రచించి విడుదల చేశారు. తూర్పు, పాశ్చాత్య కూటముల మధ్య సంఘర్షణ పరంగా ప్రస్తుత అభివృద్ధి స్థితిని విశ్లేషించిన సందర్భం లోనిది.

**2.3. పత్రిక లోని ముఖ్య అంశాలు**

పోపులోరుం ప్రోగ్రెస్‌యొ అధికార పత్రం ఆధారంగా రెండవ జాన్ పౌలు పాపుగారు Sollicitudo Rei Socialisను రచించారు. ఈ పత్రిక Populorum progressio ను వర్ణించడంతో ప్రారంభం అవుతుంది. సమకాలీన ప్రపంచంలోని పరిస్థితుల పర్యవేక్షణలో పోపుగారు ప్రపంచంలో పేదరికం ఎక్కువగా ఉందని దేశ విభజన నిరక్షరాస్యత సాంఘిక, మతపరమైన, అనారోగ్యం సమాజంలో ప్రజల పరిస్థితి ఘోరాతిఘోరంగా, దిగజారి దీనమైన స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాపుగారు ఈ భాగంలో ఆయుధ ఉత్పత్తి ఆయుధ వ్యాపారం, జనాభా నియంత్రణ విధానాలను గురించి మాట్లాడుతూ మానవ అభివృద్ధి తప్పుడు భావనతో తప్పుదారి పట్టిందని వ్యాఖ్యానించారు. నిజమైన మానవ అభివృద్ధి అనగా సంఘీభావం, స్వేచ్ఛ, దేవుని ప్రేమ, పొరుగువారి ప్రేమ, విలువలు, ప్రకృని గౌరవించడం ఎప్పుడైతే చేస్తారో అప్పుడే నిజమైన మానవ అభివృద్ధి చెందినట్లు అని తెలియజేశారు. ఆధునిక సమస్యలపై దైవశాస్త్ర పఠనం ఏ విధంగా స్పందిస్తుందో కూడా తెలియజేశారు.

ఈ భాగంలో శాంతి, న్యాయం, సాధారణ మంచి, క్రైస్తవత్వం సమాజానికి ఒక ప్రతీకగా ఆదర్శంగా నిలవాలని సూచించారు. అభివృద్ధికై సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక మార్గదర్శకాలుకూడా తెలియజేశారు. పేదలకు ప్రాముఖ్యత నివ్వాలి, దేశ అభివృద్ధికై దేశపౌరుల అక్షరాస్యత పెరగాలి, రాజకీయ నాయకులు,

ఆయా ప్రాంతాలలో ఉన్న వారు ఒకరికొకరు సహకరించుకోవాలి అని ప్రోత్సహించారు. పత్రిక చివరిలో విముక్తి దైవశాస్త్రం ఏం తెలియజేస్తున్నదో తెలియజేశారు, మతాల ధర్మాన్ని ఆచరించమని అన్ని మత ప్రజలను ప్రోత్సహించారు.

### 2.4. భారతదేశానికి సరితూగే అంశములు

ఈ పత్రికను క్షుణ్ణంగా పరిశీలించి నట్లయితే జనాభా పెరుగుదల, పేదరికం, నిరక్షరాస్యత, మతపరమైన విభేదాలు, పర్యావరణం అనే పదాలు కనిపిస్తాయి. పైన పేర్కొన్న ప్రతి ఒక్కటి భారతదేశంలో లేకపోలేదు. ఈ పత్రిక పాపుగారు ప్రత్యేకించి భారతదేశం కొరకు మాత్రమే వ్రాశారు అన్నట్టుగా ఉంది. భారత దేశంలో రోజురోజుకీ జనాభా పెరుగుతూనే ఉన్నది. దీని మూలంగా పేదరికం ఒక శాపంగా మారింది. కారణం చదువుకునే అవకాశాలు లేక సరైన జ్ఞానం లేక మతాల మధ్య విభేదాలు,మా మతం గొప్పదంటూ ప్రతి ఒక్కరు కొట్టుకు చస్తున్నారు. భారతదేశంలో నగర నిర్మాణం కోసం రోడ్ల నిర్మాణం కోసం చెట్లను నరుకుతూ ఉన్నారు దీని మూలంగా కార్బన్‌డయాక్సైడ్ పెరిగిపోతుంది, పరిశ్రమలు, నీటి కాలుష్యం వీటన్నింటినీ తగ్గించినప్పుడే మానవుడు ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటాడు అని పాపుగారు సెలవిచ్చారు.

## 3. Centesimus Annus - Hundredth Year: వందవ వార్షికోత్సవం

### 3.1. పత్రిక పేరు యొక్క అర్థం

Centesimus Annus అనగా హండ్రెడ్త్ ఇయర్ తెలుగులో దీని 100వ వార్షికోత్సవం అని అర్థం వస్తుంది.

### 3.2. పత్రికకు చారిత్రక నేపథ్యం

ఈ పత్రికను రెండవ జాన్ పౌలు పాపుగారు - Rerum Novarum యొక్క 100 వ సంవత్సరం సందర్భంగా 1991 మే 1న విడుదల చేశారు. దీనిలో 1991 ప్రచ్ఛన్న యుద్ధం చివరి రోజులలో సమకాలీన రాజకీయ, ఆర్థిక సమస్యలను ప్రత్యేకంగా పరిశీలిస్తుంది. మార్క్సిస్ట్, కమ్యూనిస్టు భావజాలాన్ని తిరస్కరిస్తుంది. ఈ పత్రికలో పాపుగారు రాష్ట్రాన్ని పేదలకు న్యాయం చేసే ఒక వ్యక్తిగా ఉండాలని మానవ హక్కులును పరిరక్షించాలని పేర్కొన్నారు.

## 3.3. పత్రికలోని ముఖ్య విషయాలు

ఈ యొక్క భాగంలో Rerum Novarum యొక్క లక్షణాలను తెలియజేస్తున్నారు. ఈ భాగమును 13వ లెయో పాపుగారికి అంకితం చేశారు. రెండవ జాన్ పౌలు పాపుగారు దీనిలోని లక్షణాలు చరిత్ర, ప్రస్తుత సంపదల విశ్లేషణ సామాజిక మతపరమైన విధులను హక్కులను తెలియజేస్తుంది. హక్కుల రక్షణ మానవ గౌరవం కోసం పోరాడటం,దీనిలో ఇలాంటి మొదలగు లక్షణాలు కలవు, కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడేటప్పుడు వారికి సహాయం చేయాలి.రాష్ట్రం ఎప్పుడూ కూడా ప్రజలను లేదా కార్మికులను నిరుత్సాహ పరిచే విధంగా ఉండకూడదు ఎప్పుడైతే ప్రజలకు రాష్ట్రం సహకరిస్తుందో అప్పుడే రాష్ట్రం సానుకూల పాత్ర పోషిస్తుంది.

1989 వ సంవత్సరం గురించి పాపుగారు తెలియజేస్తూ,1989 ఈ భాగం తూర్పు, మధ్య ఐరోపా అంతటా అనేక నిరంకుశత్వ ప్రభుత్వాలు ఒక తరంలో కూలిపోయిన ఆ సంవత్సరపు విశ్లేషణ సంపుటనలను తెలియజేస్తుంది. ప్రైవేట్ ఆస్తి, భౌతిక వనరుల అంత్యమ స్థానం. ఈరోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగి ఉండటం ఎంత అవసరమో సృష్టిలో బౌతిక వనరుల సంపద కలిగి ఉండడం అంతే అవసరం అని తెలియజేశారు.

రాష్ట్రం, సంస్కృతుల గురించి విభజిస్తూ రాష్ట్రం, సంస్కృతిలో అంతిమ సత్యాన్ని గుర్తించడం మీద మానవ స్వేచ్ఛ ఆధారపడి ఉంటుందని హెచ్చరించారు. మానవ హక్కులు జీవన్ హక్కులతో ప్రారంభమై మతస్వేచ్ఛతో మానవ జీవనం ముగిస్తుంది. రాష్ట్రంలో స్థిరమైన కరెన్సీకి హామీ ఇవ్వాలి. సమర్థవంతమైన ప్రజాసేవ భద్రత ఉండాలి,సంఘాల మధ్య దేశాల మధ్య సంస్కృతి మీద ఆధారపడి సంఘీభావపు మద్దతు ఇవ్వాలి అని తెలియజేశారు.

మానవ జీవితంలో శ్రీసభ యొక్క మార్గనిర్దేశం, ఈ శ్రీసభ మానవుని రక్షణ కార్యములో ఒక భాగం. శ్రీసభ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి వ్యక్తికి సంరక్షణ బాధ్యత కల్పించడం సమాజానికి, సంఘాలకు అన్నింటికీ ఇది సువార్తను సాధనంగా చేసి, మానవులను మోక్షం చేర్చడానికి సహకరిస్తుంది.

### 3.4. భారతదేశానికి సరితూగే అంశములు

ఈ పత్రికలో రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ప్రభుత్వాలను పరిశీలించారు. యుద్ధాల కారణంగా ప్రభుత్వాలు కుప్పకూలిపోయాయి, యుద్ధాల కారణంగా ఆర్థిక పరిస్థితులు, వినియోగ వస్తువులను తగినంత ఉత్పత్తి చేయకపోవడం వలన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చిందని తెలియజేశారు. ఈ సన్నివేశాన్ని భారతదేశానికి అందించినట్లయితే ప్రపంచ యుద్ధం తరువాత మన దేశానికి స్వతంత్రం వచ్చింది మన దేశాన్ని బ్రిటిష్ వారు విడిచి పోతూ పోతూ మన దేశంలో ఉన్న గొప్ప సంపదలను ఆస్తిని కొల్ల కొట్టుకుపోయారు. ఇందుమూలంగా భారతదేశానికి గడ్డు కాలం దాపురించింది. ఆర్థిక పరిస్థితులు మన దేశంలో అలుముకున్నవి వినియోగ వస్తువుల ఉత్పత్తి పడిపోయింది.

ఈ యొక్క పత్రిక మనదేశానికి కచ్చితంగా వర్తిస్తుంది అని చెప్పవచ్చు. పాపుగారు ఆధ్యాత్మికతను ప్రస్తావిస్తూ ప్రజలు ఆధ్యాత్మిక జీవితాన్ని జీవించడం లేదని, మన దేశం కోసం ప్రస్తావించినట్లు తేటతెల్లం అవుతున్నది. ప్రస్తుతం భారతదేశంలో ప్రతి ఒక్కరు మతాల గురించి చర్చిస్తున్నారు, కొట్లాటలు గొడవలు పడుతున్నారు కాని, ఏ ఒక్కరూ మత ధర్మాన్ని పాటించడం లేదని తెలియజేశారు.

## 4. Veritatis Splendor - The Splender of the Truth: సత్యం యొక్క వైభవం

### 4.1. పత్రిక యొక్క అర్థం

Veritatis Splendor అనే లాటిన్ పదమునకు ఆంగ్లములో The Splender of Truth దీనిని తెలుగులో తర్జుమా చేసినట్లయితే "సత్యం యొక్క వైభవం లేదా చర్చి యొక్క నీతి బోధనలు".

### 4.2. పత్రికకు దారితీసిన చారిత్రక నేపథ్యం

ఈ పత్రిక రాయడానికి గల కారణం 1962-65 మధ్య కాలంలో వాటికన్ మహాసభలు తరువాత జరిగిన సంపుటనలను దృష్టిలో ఉంచుకొని ఉద్దేశపూర్వకంగా వ్రాయబడినది. దైవశాస్త్ర ప్రశ్నలకు ఈ పత్రిక ఎంతగానో స్పందించింది. ఇది

రెండవ జాన్ పాల్ పాపు గారు రాసిన అధికార పత్రిక. దీనిని 1993వ సంవత్సరంలో ఆగస్టు 6న విడుదల చేశారు.

## 4.3. పత్రిక యొక్క ముఖ్యసారాంశం

వెలుగునకు సాక్ష్యమీయ వచ్చెను అదియే నిజమైన వెలుగు ఆ వెలుగు లోకమునకు వచ్చి ప్రతి మానవునకు వెలుతురును తెలియపరచుచున్నది యోహాను సువార్త 1వ అధ్యాయం 9వ వాక్యం తో ఈ పత్రిక ప్రారంభమవుతుంది. మంచిని చెడు నుండి ఎలా గుర్తించగలం? మోక్షం చేరటానికి నేను ఏమి చేయాలి? అనే ప్రాథమిక ప్రశ్నల నుండి ఏ ఒక్కరూ తప్పించుకోలేరు,వాటికి సమాధానం చెప్పలేరు ఒక్క ఈ అధికార పత్రం తప్ప అని పోపుగారు నొక్కివక్కాణించారు. అలాంటి ప్రశ్నలన్నింటికీ ఈ పత్రికే సమాధానం అని సూటిగా తేల్చి చెప్పారు.

బోధకుడా నిత్యజీవము పొందుటకు నేను చేయవలసిన మంచి పని ఏమి? మత్తయి సువార్త 19వ అధ్యాయం 16వ వచనం చర్చిస్తుంది. ఏది మంచిది అనే ప్రశ్నకు దేవుడు మాత్రమే సమాధానం ఇవ్వగలరు ఎందుకంటే అతను ఒక్కడే మంచివాడు. ఈ భాగంలో ఒక ధనవంతుడు ప్రభు దగ్గరకు వచ్చాడు, అతను చేయవలసిన మంచిని గురించి అడుగుతున్నాడు ఎందుకంటే నిత్యజీవం పొందడానికి,అప్పుడు క్రీస్తు ప్రభువు అన్న మాటలు దైవాజ్ఞ ఆచరింపుము అని చెప్పినా సంతృప్తి చెందని ధనవంతుడు వెళ్లి పేదలకు దానం చేసి ఆయనను అనుసరింపమని ఆహ్వానించారు.

లోకములోని ఉన్న వస్తువులకు అంటిపెట్టుకుని ఉండకుడు ప్రపంచానికి అంటిపెట్టుకొని ఉండకుడు. ధనవంతుడైనయువకుడు అప్పటికే ప్రపంచ వ్యామోహంలో కూరుకు పోవటం వలన క్రీస్తును అనుసరించక బాధతో వెళ్లిపోయాడు క్రీస్తు సువిశేషం లోచెప్పినట్లు" మీరు నా మాటపై నిలిచి యున్నచో నిజముగా మీరు నా శిష్యులై ఉందురు".

పాపుగారు ఈ అధికార పత్రం చివరిలో క్రీస్తు యొక్క సిలువ విలువ కోల్పోకూడదు అని ప్రస్తావించారు. స్వతంత్రులుగా జీవించుటకు క్రీస్తు మనలను విముక్తులు గావించెను గలతీయులకు వ్రాసిన లేఖ 5వ అధ్యాయం 1 వచనం

క్రీస్తు ఒక అమరవీరుడుగా పేర్కొన్నారు. మనలను వెలుగులో నడవమని క్రీస్తు యొక్క అడుగుజాడలలో నడవమని పోపు గారు మనల్ని అందర్నీ ఆహ్వానిస్తున్నారు.

### 4.4. భారతదేశానికి సరితూగే అంశములు

నేటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పాపుగారు ఈ పత్రికను రచించారు. నేటి ప్రపంచంలో ఏది సత్యమో ఏది అబద్ధమో చెప్పడానికి కూడా నీళ్లు మింగుతున్నారు కొన్ని సార్లు మౌనమే అర్ధాంగికారంగా మిగులుతుంది. మరి ముఖ్యంగా మనిషి చనిపోయిన తరువాత ఆత్మ ఎక్కడికి చేరుకుంటుంది? అనే ప్రశ్నకు అన్ని మతాలలో సమాధానం ఉన్నప్పటికి ఆ సమాధానం రకరకాలుగా ఉంటుంది. భారతదేశం అన్ని మతాల సమ్మేళనం కాబట్టి ఇలాంటి సందర్భాల్లో ఎంతో మంది ప్రజలు సందిగ్ధానికి లోనవుతున్నారు. అందుకే పోపుగారు అందరిని దృష్టిలో పెట్టుకుని సత్యాన్ని తెలుసుకొని మత ధర్మాన్ని పాటించమని తెలియజేస్తున్నారు, క్రైస్తవులందర్నీ కూడా క్రీస్తు యొక్క మార్గంలో అడుగు జాడల్లో నడవమని పిలుపునిచ్చారు. భారత దేశాన్ని ఉద్దేశించే విధంగా ఈ యొక్క పత్రికను రచించారు.

## 5. Evangelium Vitae - The Gospel of Life: జీవ వాక్కు

### 5.1. పత్రిక పేరు యొక్క అర్థం

Evangelium Vitae అనే లాటిన్ పదమునకు ఆంగ్లములో The Gospel of Life జీవ వాక్కు తెలుగులో దీని అర్థం" జీవిత సువార్త లేదా జీవ వాక్కు". ఈ పత్రం గర్భస్రావం, జనన నియంత్రణ, సుఖమరణం వంటి జీవిత హక్కులపై దృష్టి పెడుతుంది.

### 5.2. పత్రికకు దారితీసిన చారిత్రక నేపథ్యం

ఈ పత్రికను 1995 మార్చి 25న ఇటలీలోని (రోమ్) రెండవ జాన్ పౌలు పాపుగారు విడుదల చేశారు. ఈ పత్రిక రాయడానికి గల కారణం 1991 ఏప్రిల్ నెలలో జరిగిన కార్డినల్స్ సభలో ఏకగ్రీవంగా పేతురు వారసుడిగా అధికారంతో మానవ జీవిత విలువలు మానవ ప్రాణహాని గురించి స్పందించమని పోప్‌గారిని కోరారు ఈ సందర్భంలో ఈ అధికారి పత్రాన్ని రచించారు.

## 5.3. పత్రికలోని ముఖ్య విషయాలు

ఈ పత్రిక కయిను ఆబెల్ బైబిల్ కథ ద్వారా ప్రారంభమవుతుంది. కయిను ఆబేలును చంపడం తెలిసిన దేవుడు కయినును శిక్షిస్తాడు కానీ చంపడు. ఈ కథ ద్వారా పౌలు పాపుగారు పాపం చేసిన వ్యక్తిని శిక్షించడానికి మనం ఎవరు వారిని దేవుడు శిక్షిస్తాడని తెలియజేశారు. ఈ భూమిపై జీవించినంతవరకు స్వేచ్ఛగా బ్రతకమని దేవుడే పిలుపునిచ్చారు. మానవజీవితానికి ఒక గౌరవం కలదు. ఇతర మానవుల జీవితం పట్ల బాధ్యత ఉందని పుట్టబోయే పిల్లలకు గౌరవం ఉందని వారిని రక్షించాలని అభిప్రాయపడ్డారు.మనిషి జీవితానికి అధికారి కాదు మరణానికి గురువు కాదు అని తేల్చి చెప్పారు, జీవితం అనేది దేవుడిచ్చిన గొప్ప వరం అటువంటి జీవితాన్ని ఏ మానవుడు కూడా సాటి మానవుని జీవితాన్ని హతమార్చరాదు అని తెలియజేశారు.నరహత్య చేయరాదు మానవ జీవితం రక్షింపబడాలి అని పవిత్ర గ్రంథంలోను చర్చి యొక్క పత్రాలలోనూ సమర్థించ బడ్డాయి. ఈ సందర్భంలో పాపు గారు మరణం యొక్క సమస్యలను పరిగణిస్తూ సమాజాన్ని రక్షించాల్సిన అవసరం ఉన్న సందర్భంలో మాత్రమే మరణ శిక్ష అనుమతించబడుతుంది అని పేర్కొన్నారు. గర్భస్రావం, గర్భనిరోధకం మరియు స్టెరిలైజేషన్ మరియు సుఖ మరణం.గర్భస్రావం అనేది ఎవరైనా పుట్టకుండా నిరోధించడానికి ఉపయోగించే హత్య ఇది తీవ్రమైన మరియు దుర్చరమైనది గా పరిగణించబడింది మీరు చంపకూడదు అనే దేవుని ఆజ్ఞను పుట్టబోయే బిడ్డకు కూడా విస్తరించాలి గౌరవించాలి అని బోధించారు. గర్భ నిరోధకం, స్టెరిలైజేషన్, గర్భనిరోధక, స్టేరిలైజేషన్ ఈ రెండూ కూడా బహుళ పేర్లలో పేర్కొనబడినవి. ఇవి జనన రేటు గణనీయంగా తగ్గించడానికి కారణం గర్భనిరోధకం, గర్భస్రావం ఒకే చెట్టు యొక్క పండ్ల వలే తరచుగా దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి అని పత్రిక చెబుతుంది.సుఖ మరణం అనగా నిర్దాక్షిణ్యంగా ఒక వ్యక్తిని చంపడం. ఒక మానవ వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా నైతికంగా ఆమోదయోగ్యం కాని హత్య. మానవ జీవితాన్ని ప్రేమించాలి రక్షించాలి కాని దానిని బలి తీయకూడదని, జీవితం యొక్క అర్థం ప్రేమించాలి, ప్రేమించబడాలి ప్రతి ఒక్క ప్రాణి ప్రతి ఒక్క మానవ జీవితాన్ని గౌరవించాలి, గర్భస్రావం అనాయాస వంటి వాటిని తిరస్కరించాలని ఇవి ఆరోగ్య సంరక్షణ వృత్తికి వ్యతిరేకం అని

తెలియజేశారు. జీవిత విలువలను రక్షించడానికి జీవితం సువార్త మార్గాలను అమలుచేయాలని ప్రోత్సహించారు.

## 5.4. భారతదేశానికి సరితూగే అంశములు

ఈ పత్రికలో పాపు గారు మానవుని యొక్క ప్రాణం ఎంత విలువైనదో తెలియజేశారు. ఈ పత్రిక భారతదేశానికి సరిపడే విధంగా వ్రాశారు భారతదేశ పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతూ ఉన్నాయి అని తెలియచేసారు.కొందరికి ఆడపిల్ల అని గర్భ నిర్ధారణ పరీక్షలు తెలియగానే పిండాన్ని తొలగిస్తున్నారు, మరికొందరు పుట్టిన ఆడ పిల్లలను పెంచలేక పారేస్తున్నారు లేదా ప్రాణం తీస్తున్నారు,నేటి సమాజంలో ఎప్పుడు ఎక్కడో ఒక చోట చిన్న పిల్లలు మరణిస్తున్నారు,ఆఖరికి చిన్న పిల్లలను లైంగికంగా వేధించి మరీ చంపుతున్నారు. వృద్ధులను లేదా అంగవైకల్యం కలిగిన అటువంటి వారిని, దీర్ఘకాలిక వ్యాధులతో జీవిస్తున్న వారిని సుఖ మరణం అనే పేరుతో వారికి మరణాన్ని ప్రసాదిస్తున్నారు లేదా మరణిస్తున్నారు. ఈ విధంగా ఎంతోమంది తమ యొక్క ప్రాణాలను సాటి మానవుని చేతిలోనే విడిచి పెడుతున్నారు. ఈ లేఖలో పాపుగారు సాటి మానవుల ప్రాణం తీసే హక్కు మనకు లేదని మానవ జీవితాన్ని ప్రేమించాలి, రక్షించాలి అని తెలియజేశారు.

# 6. Fides et Ratio - Faith and Reason: విశ్వాసం–వివేకం

## 6.1. పత్రిక పేరు యొక్క అర్థం

Fides et Ratio అనే లాటిన్ పదాన్ని ఆంగ్లంలో Faith and Reason అని తెలుగులో విశ్వాసం, 'వివేచన' అని అంటారు,

## 6.2. పత్రికకు దారితీసిన చారిత్రక నేపథ్యం

13వ లియో పాపుగారి యొక్క పత్రిక Aeterni Patris (1879) తర్వాత మొదటిసారిగా పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు విశ్వాసం, వివేచన మధ్య సంబంధాన్ని పరిష్కరించడానికి పూనుకున్నారు. పాపుగారు తనతోటి పీఠాధిపతులకు 1998లో ఈ పత్రికను రచించారు.

## 6.3. పత్రిక యొక్క సారాంశం

విశ్వాసం, వివేచన రెండు రెక్కలు లాంటివి. దేవుడు సత్యాన్ని మానవుని హృదయములో ఉంచాడు తద్వారా దేవుని తెలుసుకుంటాడు అని అన్న మాటలతో ఈ పత్రిక ప్రారంభం అవుతుంది. ఈ పత్రికలో కొన్ని సందేహాలు లేవనెత్తారు నేను ఎవరు?నేను ఎక్కడి నుండి వచ్చాను? నేను ఎక్కడికి వెళుతున్నాను? ఈ జీవితం తర్వాత ఏమిటి? అనే ప్రశ్నల వైపు మొగ్గుచూపుతోంది. విశ్వాసం దారితప్పే మార్గాలను వివేచన హెచ్చరిస్తుంది,ఇది సత్యాన్ని తెలుసుకోవడానికి సహకరిస్తుంది.

పునీత జాన్ పౌలు పాపుగారు శాస్త్రవేత్తలకు, దైవశాస్త్ర నేతలకు సవాల్ విసరడంతో ఈ అధ్యాయాలు ముగిస్తున్నారు. ముగింపులో జ్ఞానం యొక్క మాత అని, మరియమాత గురించి పేర్కొనబడింది. జ్ఞానం కోసం అన్వేషించే వారికి మరియమాత ఎల్లప్పుడు సహాయ పడుతుంది అని తెలియజేశారు. ఈ విధంగా ఆయన పత్రికలన్నింటిని మరియమాతతో ముగించారు.

## 6.4. భారతదేశానికి సరితూగే అంశములు

ఈ యొక్క పత్రికలు పాపుగారు విశ్వాసులు అందరిని విశ్వాసము, వివేచన అనే ఒకే త్రాటిపై నడవమని ఆహ్వానిస్తున్నారు. అది మన దేశంలో వెలితిగా కొరతగా కనబడుతుంది, ఎందుకంటే కొందరు సైన్స్ గొప్పదంటారు, మరికొందరు మతం గొప్పది అంటారు. ఈ రెండు కూడా మనిషికి రెండు కళ్ళు లాంటివి దురదృష్టవశాత్తు మన దేశంలో ఎవరూ దానిని గ్రహించ లేకపోవడం వలన మనదేశం భిన్నత్వంలో ఏకత్వం అయినప్పటికీ భిన్న రూపాలు ధరించింది. దీనికి కారణం సరైన విచక్షణ వివేకం జ్ఞానము లేకపోవడం. మానవుడు ఎప్పుడైతే అతని యొక్క జ్ఞానం ద్వారా సత్యాన్వేషణ చేస్తాడో అప్పుడే దేవున్ని తెలుసుకుంటాడు అని పాపుగారు తెలియజేశారు.

## ముగింపు

"సర్వశక్తిమంతుడు నా యెడల గొప్ప కార్యములు చేసెను" (లూకా 1:49). ఈ యొక్క వాక్యము పునీత రెండవ జాన్ పౌలు పాపుగారి యొక్క జీవితంలో అక్షరాలా నెరవేరింది. పునీత రెండవ జాన్ పౌలు పాపుగారి గురించి ఎంత చెప్పినా

ఎంత రాసిన సరిపోదు పాపుగారు రచించి నటువంటి పత్రికలను చదువు తున్నంతసేపు సాంఘిక సమస్యలు నా కళ్ళ ముందు మెదిలాయి ఎందుకంటే కళ్లకు కట్టినట్టుగా రచించారు. కాపరి లేని గొర్రెల వలె చెదరి ఉన్నటువంటి ప్రపంచ ప్రజలను చూసి పాపు గారి కడుపు తరుక్కుపోయింది. ఎవరికి వారుగా యమునా తీరుగా జీవిస్తూ ఉన్నటువంటి ప్రపంచంలో తన యొక్క పాదాన్ని మోపారు. అంతటితో ఆగక ప్రజల కొరకు ప్రజల యొద్దకు ప్రజల మధ్యకు వెళ్ళి వారి గుండెల్లో క్రీస్తు సువార్తను నాటి చాటి చిరస్మరణీయమైన స్థానం దక్కించుకున్న టువంటి ఏకైక వ్యక్తి మన రెండవ జాన్ పౌలు పాపుగారు. ఆఖరికి ప్రజల గుండెల్లో పాతుకుపోయిన సన్నివేశం ఆయన జీవితంలో జరిగింది అదే అతనిపై జరిగినటువంటి హత్యాయత్నం. ఆ సమయంలో మరియమాత సహాయంతో రక్షింపబడ్డారు అని తెలియజేశారు. అదేవిధంగా ఏ వ్యక్తి అయితే అతను చంపాలని ప్రయత్నించాడో అదే వ్యక్తిని క్షమించి విడిచి పెట్టారు ఆ మరుక్షణమే ప్రజల గుండెల్లో పునీత పట్టాని పొందారు. ఈ సందర్భంలో పాపుగారు తెలియజేసిన ముఖ్య విషయం ఏంటంటే మరియ మాత పై భక్తి, క్షమాగుణాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు.

ఇటు కతోలికుల హృదయాల్లో అటు అన్యమతస్తుల గుండెల్లో చెదరని చెరగని ముద్రను సంపాదించారు. ఒకవైపు పునీత పేతురు వారసత్వాన్ని కాపాడుతూ శ్రీ సభ బాధ్యతలను చేపడుతూ మానవ విలువల కై ఎనలేని కృషిని చేసి అందరిని ఒక త్రాటిపై నడిపించారు.

# 7. పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు - సాంఘిక అధికార పత్రాలలోని నైతిక అంశాలు (౨)

**- బ్రదర్ కురెళ్ల వినోద్‌బాబు**



పునీత రెండవ జాన్ పౌలు ఆయన పోలాండ్ దేశంలోని వాడోవైస్ అనే పట్టణంలో 18 మే 1920 సంవత్సరంలో జన్మించారు. వారి తండ్రిగారి. పేరు కార్లో. తల్లి పేరు ఎమీలియా కాజోరిస్కా. వీరికి ముగ్గురు సంతానంలో చిన్నవాడు జాన్ పౌలు జగద్గురువులు. తొలకరి చిన్న వయసులోనే 1929వ సంవత్సరంలో తల్లిని పోగొట్టుకున్నారు. ఆయన తండ్రీ గారు పోలండ్ సైనిక దళంలో ఒక ఆఫీసర్‌గా పని చేసేవారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఆయన కూడా మరణించారు. ఈ విధంగా పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు చిన్న వయసులోనే అందర్నీ పోగొట్టుకున్నవాడు అయ్యారు. కానీ దేవుని మీద ఎప్పుడూ విశ్వాసాన్ని విడనాడలేదు అందుకే దేవుని పిలుపును అందుకుని క్లాన్ డైస్టిన్ గురువిద్యాలయంలో చేరారు. జాగొలియన్ విశ్వవిద్యాలయంలో దైవ శాస్త్రాన్ని పూర్తిచేశారు. పునీత జాన్ పౌలు పాపుగారు 1 నవంబర్ 1946 వ తేదీన పీఠాధిపతులు ఆడడం స్టీఫెన్ సోఫియా చేతులమీదుగా గురువుగా అభిషేకింపబడినారు. 1948వ సంవత్సరంలో జగద్గురువులు దైవ శాస్త్రంలో డాక్టరేట్ పట్టాను పొందారు. 12వ భక్తినాథ పాపుగారు ఆయనను కార్కోవా అనే పట్టణానికి పీఠాధిపతులుగా నియమించారు. ఆరవ పౌలు పాపుగారు  ఆయనను అగ్రపీఠాధిపతిగా కార్డినల్‌గాను నియమించారు. రెండవ జాన్ పౌలు పాపుగారు అగ్రపీఠాధిపతిగా ద్వితీయ వాటికన్ మహాసభలో పాల్గొని ''Gaudium et Spes'' అనే అధికార పత్రాన్ని పొందుపరిచటానికి కృషి చేశారు.

మొదటి జాన్ పౌలు పాపుగారి మరణానంతరం ఆయన అక్టోబర్ 22వ తేదీన విశ్వ శ్రీసభ నాయకునిగా తమ బాధ్యతలను చేపట్టారు. ఎన్నికైన తర్వాత 145 మత సంబంధమైన సందర్శనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 104 దేశాలను సందర్శించి ఆయా దేశాల మత పెద్దలతో కలిసి చర్చించారు. 14 అధికార పత్రాలను, 15 ఆపోస్తలిక ఉపదేశాలు, 11 అపోస్తలిక రాజ్యాంగాలు, 45 అపోస్తలిక లేఖలను ఆయన రాయటం జరిగింది. 33 మే 1981వ సంవత్సరంలో పాపుగారి పై హత్యాయత్నం జరిగింది. తల్లి మరియ తనను కాపాడిందని చెప్పేవారు. హత్యాయత్నం చేసిన వ్యక్తిని కలుసుకుని ఆయనను క్షమించడం జరిగింది. ప్రతి బుధవారం జరిగే సాధారణమైన దర్శనమునకు 17.6 మిలియన్ల మంది యాత్రికులు హాజరయ్యేవారు. రెండవ జాన్ పౌలు పాపుగారు అపోస్తలిక ప్యాలెస్లో 2005 వ తేదీన 09:37 కు తన తుది శ్వాస విడిచారు. 1 మే 2011 వ తేదీన 16వ బెనడిక్ట్ పాపుగారికి ధన్యత పట్టాన్ని ఇచ్చారు. ఏప్రిల్ 27, 2014 వ తేదీన ఫ్రాన్సిస్ పాపుగారు ఆయనకు పునీత పట్టాన్నీ ఇచ్చారు.

## 2. Ecclesia in Asia: ఆసియాలోని శ్రీసభ

ఆసియాలోని శ్రీసభ అనే ఈ అధికార లేఖను రెండవ జాన్ పాల్ జగద్గురువులు సినడ్ పీఠాధిపతులకు రాస్తూ ఆసియాలో సువార్త వ్యాప్తికి ప్రతి ఒక్కరు ఎలా పనిచేయాలని అనేక విషయాలను ఈ లేఖలో పొందుపరిచారు. అందుకే జగద్గురువులు ఈ లేఖను ప్రారంభిస్తూ “మొదటి సహస్రాబ్దిలో క్రీస్తు ప్రభువు ఐరోప గడ్డపై, ఇక రెండవదిగా అమెరికా ఆఫ్రికా ఖండాలలో ఇప్పుడు ప్రత్యేకంగా ఆసియా ఖండంలో దైవ రాజ్య విలువలను బోధించాలని జగద్గురువులు ఈ లేఖ ద్వారా తెలియజేశారు. విశేషమేమిటంటే ఈ అధికార పత్రాన్ని మన భారతదేశంలోని ఢిల్లీలో ఆవిష్కరణ చేశారు.

### చారిత్రక నేపథ్యం

పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు నవంబర్ 10, 1994వ సంవత్సరంలో (Tertio Millennio Adveniente” (as the third millenium draws near) మూడవ సహస్రాబ్ది దగ్గర పడుతున్న సమయంలో” అనే అధికార లేఖను రాయడం

జరిగింది. ఆ లేఖలో జగద్గురువులు 2000 జూబిలీ సంవత్సరంలో సువార్త వ్యాప్తి వివిధ ప్రాంతాల్లో ఎలా ఏర్పాటు చేయాలని ప్రణాళికను ఈ లేఖలో పొందుపరిచారు. ప్రతి ఖండానికి సంబంధించిన సినడ్ పీఠాధిపతులను సమావేశపరిచి వారితో ప్రతి ఖండము యొక్క సామాజిక పరిస్టితులను గురించి చర్చించారు. ఆ లేఖలోనే ఆసియా ఖండాన్ని గురించి ఉద్దేశిస్తూ "ప్రపంచంలోని పురాతన, స్థానిక సంస్కృతులకు ఆసియా ఖండం పుట్టినిల్లు." అటువంటి ఆ ఖండంలో సువార్త వ్యాప్తి చేయడం కష్టంతో కూడుకున్న పనిగా మారింది. ప్రతి ఒక్కరూ సువార్త వ్యాప్తికి కృషి చేయాలని సూచించారు. దేవుని కృప వలన ఏప్రిల్ 18 నుండి మే 14, 1998వ సంవత్సరంలో ఆసియా ఖండం లో ఉన్న పీఠాధిపతులు అందరికీ వాటికన్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దాదాపు ఒక నెల రోజుల పాటు ఆసియా శ్రీసభ గురించి అనేక వాదోపవాదాలు జరిగాయి. ప్రత్యేకంగా ఈ సినడ్ కు మయన్మార్, వియత్నం, కంబోడియా మంగోలియా, వివిధ ప్రాంతాల నుండి అనేక పీఠాధిపతులు సమావేశమయ్యారు. కాని చైనా నుండి ఎవరూ పాల్గొనలేదు. వారు నిర్ణయించిన అంశాలన్నీ ఈ "ఆసియాలోని శ్రీసభ" అనే అధికార లేఖలో పొందుపరచడం జరిగింది. రెండవ జాన్ పాల్ జగద్గురువులు భారతదేశ సందర్శనానికి వచ్చినప్పుడు ఢిల్లీలో నవంబర్ 5, 1995వ సంవత్సరంలో అధికారకంగా జారీ చేశారు.

## "ఆసియాలోని శ్రీసభ" అపోస్తలిక లేఖ లోని నైతిక అంశాలు

### శ్రీసభ సామాజిక సిద్ధాంతం

ఆసియా ఖండంలో అనేక మంది పేదవాళ్ళు ఉన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు మానవ శ్రేయస్సుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న ధనవంతులు అందరూ సంపదను పెంచుకుంటూ పేదవాళ్ళను వెలివేస్తున్నారు. అభివృద్ధి అనే పేరుతో ప్రజలను అణచివేతకు గురి చేస్తున్నారని జగద్గురువులు వాపోయారు. మొదటిగా సువార్త ప్రచారంలో ఉన్న ప్రతి ఒక్కరూ సామాజిక సిద్ధాంతాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మానవ అభివృద్ధికి అనుకూలంగా మార్గ నిర్దేశకాలను ప్రజలకు బోధించాలని సూచించారు. పౌర సమాజంలో జరుగుతున్న అవినీతి విషయాలను వారికి తెలియచేయాలని చెప్పారు.

## మానవ వ్యక్తిపై గౌరవం

అభివృద్ధి చెందటం అంటే సంపద, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవడం కాదు. దేవుని స్వరూపంలో ఉన్న మానవ వ్యక్తికి మనం ఇచ్చే గౌరవం. దేవుడు మానవునికి ఇచ్చిన గౌరవం మానవ హక్కులను కలిగి ఉంది. అందువలననే వివిధ అంతర్జాతీయ సంస్థలు మానవ హక్కులపై వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ప్రపంచ స్థాయిలో మానవ వ్యక్తి పట్ల గౌరవాన్ని ప్రదర్శింప చేసేలా చేస్తున్నాయి. దీనినే ఉద్దేశిస్తూ జగద్గురువులు సువార్త ప్రచారంలో ఉన్న ప్రతి ఒక్కరు మానవ హక్కులపై అవగాహన పెంచాలని సూచించారు. ముఖ్యంగా ఆసియా ఖండంలో నివసిస్తున్న ప్రజలు వివక్షతకు, దోపిడీకి గురవుతున్నారు. మానవ హక్కుల రక్షణకు న్యాయం, శాంతి నెలకొల్పాలని పాపుగారు ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు.

## పేదవారిపై ప్రేమ

శ్రీసభ పేదల పట్ల కనికర హృదయాన్ని కలిగి ఉంటుంది. ఎందుకంటే ప్రభువు వారితో జీవించారు. ఆయన ఒక పేదవానిలా జన్మించాడు. కనుక ఆకలితో ఉన్నవారిని, నిరాశ్రయులను వైద్య సంరక్షణ లేని వారిని మనము ఆదరించాలి. వారిని మనం విస్మరించటమంటే తన ద్వారము వద్ద పడుకుని ఉన్న లాజరు ఎవరో తెలియదని నటించిన ధనవంతుని లాగా మారటం. ఆసియా ఖండం నాగరికతలకు చాలా ప్రముఖమైనది. కానీ అసంఖ్యాకమైన ప్రజలు వారి సంస్కృతి, జాతి, వారి ఆర్థిక పరిస్టితులను బట్టి వారిని వివక్షకు గురి చేస్తున్నారు. సంస్కృతిని, మత వారసత్వాన్ని కాపాడటానికి వారందరికీ మద్దతు పలకాలని జగద్గురువులు సూచించారు. పిల్లలు దైవరాజ్యానికి చిహ్నాలు. వారిని హింసలకు బలి చేయడమే కాకుండా బాలకార్మికులుగా, ఒక చోట నుండి మరొక చోటికి చేర్చే సాధనాలుగా పిల్లలను ఉపయోగిస్తున్నారు. పిల్లలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఆసియా ఖండంలో మహిళలను వస్తువులు గానే పరిగణిస్తున్నారు. వ్యభిచారం, పర్యాటకుల వినోదం కోసం వారిని వాడుకుంటున్నారు. ఇలా వివక్షతకు గురి అవుతున్న మహిళల కోసం పోరాటం కొనసాగించాలి. స్త్రీలపై మానవత్వం లేకపోవటమే ఆధ్యాత్మిక దారిద్యానికి దారితీస్తుందని పాపుగారు వాపోయారు.

## ఆరోగ్య సంరక్షణ

యేసుప్రభువు రోగులపై తన కరుణ చూపిన విధంగా ఆసియా ఖండంలో ఉన్న సువార్త ప్రచారకులు రోగులపై కరుణను ప్రదర్శించాలి. ఎయిడ్స్ వ్యాధి ఎక్కువగా ప్రబలుతున్న కారణంగా ఆ వ్యాధిపై వారికి అవగాహనను కలిగించాలి. మాదకద్రవ్యాలకు గురవుతున్న వ్యక్తులకు మానసిక స్థిమితం లేని వారిని అవయవాలు కోల్పోయిన వారిని ఆదరించాలి. ఆసియా ఖండంలో ఆరోగ్య సంబంధిత ఆస్పత్రులు కూడా లేవు. వారికి కనీస ఆరోగ్య సంబంధిత సదస్సులను నెలకొల్పాలని జగద్గురువులు ఉపదేశించారు.

## శాంతి భద్రతలు

20వ శతాబ్దం నుండి ప్రపంచంలో విభేదాలు, యుద్ధాలు సృష్టించే శక్తులు బలంగా ఏర్పడ్డాయి. ఆసియా ఖండము కూడా దీనికి మినహాయించపడలేదు. యుద్ధం వదిలేసే రోజు కోసం శ్రీసభ ఎదురు చూస్తోందని జగద్గురువులు అన్నారు. ఆసియా ఖండంలో చాలా దేశాలు ఆయుధాలను సంపాదించుకోవడానికి జాతీయ బడ్జెట్‌లో ప్రజలకి వినియోగించే డబ్బులను వ్యర్థంగా ఖర్చు చేస్తున్నారు. ఇక కొన్ని చోట్ల ల్యాండ్ మైను పెట్టి అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఇలా చేయడం వలన ఆహార ఉత్పత్తికి ఉపయోగపడే సారవంతమైన భూమిని నాశనం చేస్తున్నారు. ఇలా దేశాలు సంక్షోభానికి గురికాకుండా పరిష్కారం తీసుకోవాలని సూచించారు.

## ప్రపంచీకరణ

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ పేద దేశాలను సంక్షోభానికి గురిచేస్తున్నాయి. ఆసియాలో చాలా దేశాలు ప్రపంచ మార్కెట్లో తమ వస్తువులకు సరైన ధరలు కూడా లేవు. ఆధునిక సమాచార మాధ్యమాలను విడుదల చేయడం ద్వారా సాంప్రదాయ కుటుంబ విలువలు కూడా క్షీణించిపోతున్నాయి. విదేశీ రుణాలు తీసుకోవడం అప్పుల బాధ తట్టుకోలేక పోవడం వలన ప్రస్తుత, భవిష్యత్తు తరాలపై ప్రభావం విస్తృతంగా ఉంటుంది. అంతర్జాతీయ రుణ పరిస్థితులను తగ్గించే మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## పర్యావరణం

దేవుని సృష్టి మానవునికి ఒక బహుమతి అటువంటి పర్యావరణం పట్ల నిర్లక్ష్యంగా ఆగౌరవం కొనసాగుతుంది. పర్యావరణాన్ని తమ సొంత ప్రయోజనం కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం ఉంచటం ఒక నైతిక విధి.

## భారత దేశానికి సముయోచితమైన అంశాలు

భారతదేశం కూడా ఆసియా ఖండంలో ఒక దేశం కనుక ఈ అధికార లేఖ మన దేశానికి చాలా దగ్గరగా సమయోచితమైనది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం. సాంకేతిక పరంగా ఇతర దేశాలతో కలిసి పోటీ పడుతోంది. కానీ పేదవాళ్ళు అనేక మంది ఉన్నారు. పేదవాళ్ళను ఇంకా పట్టించుకోవడం లేదు. భారతదేశంలో స్త్రీ జాతికి ఇచ్చే గౌరవం ఏ దేశాల్లో కూడా ఇవ్వరు. అనేక మంది స్త్రీ దేవతలను పూజించే మన దేశం స్త్రీలను ఇంకా వస్తువుగానే పరిగణిస్తున్నారు. వ్యభిచారం, పర్యాటకులు వినోదం కోసం పవిత్రంగా ఉండే స్త్రీలను వివస్త్ర చేస్తున్నారు. గ్రామాలలో ఇంకా కనీస వసతులు లేక చాలా మంది గర్భిణీ స్త్రీలు జ్వరాలు వచ్చి చనిపోయిన వారిని మనం వార్తాపత్రికల్లో చూస్తున్నాం. భారతదేశంలో సాంకేతిక పరికోధనలను సాధించుకోవటానికి బడ్జెట్లో కనీసం 40% కేటాయిస్తున్నారు. కానీ మురికివాడల్లో నివశిస్తున్న ప్రజలకు కనీసం పది శాతం కూడా కేటాయించటం లేదు. ఇలా అనేక సందర్భాలలో ఈ అధికార లేఖ భారతదేశానికి సమయోచితమైనది.

## 3. Familiaris Consortio: ఆధునిక కుటుంబంలో వ్యక్తుల సహచర్యము

ఈ అధికార లేఖను ఆంగ్లంలో “The Fellowship of the people in modern family” అని అనువదించారు. తెలుగులో దీనిని కుటుంబంలోని వ్యక్తుల సాహచర్యం” గా అనువదించవచ్చు. ఈ అధికార లేఖను 22, నవంబరు 1981 లో జగద్గురువులు అధికారికంగా జారీ చేశారు. ఈ అధికార లేఖలో జగద్గురువులు వివాహం, కుటుంబం సమాజానికి ఎలా ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు. కుటుంబ జీవితంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించాలి అని కూడా ఈ అపోస్తలిక లేఖ ద్వారా తెలియజేశారు.

## చారిత్రిక నేపథ్యం

పవిత్ర వివాహం పట్ల, కుటుంబం యొక్క స్థితిగతులు ఆధునిక సమాజంలో మారుతున్న కారణంగా కృత్రిమ జనన నియంత్రణను, గర్భ నిరోధక వస్తువులను జగద్గురువులు ఖండిస్తూ ''Humane Vitae'' అనే అధికార పత్రంలో జగద్గురువులు అధికారికంగా వెల్లడి చేశారు. దానిని మరింతగా ప్రతిఘటిస్తూ గర్భస్రావం పట్ల శ్రీసభ వ్యతిరేకత గురించి చెప్తూ కుటుంబ బాధ్యత, కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ ఈ అపోస్తలిక లేఖలో సూచించారు. 1980 సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 25 వరకు రోమ్ లో జరిగిన సమావేశాలకు హాజరైన పీఠాధిపతులు ఆలోచించిన విషయాలన్నీ ఈ లేఖలో పొందుపరిచారు. ఈ అధికార లేఖను 1980 లో అధికారికంగా జారీ చేశారు.

## "కుటుంబంలోని వ్యక్తుల సహచర్యం" లేఖలోని నైతిక అంశాలు

సమాజంలో మహిళలు, వారి గుర్తింపు కుటుంబ జీవితంలో ఒక నిర్దిష్టమైన పాత్రను పోషించగలిగిన ఏకైక వ్యక్తి "స్త్రీ". సాంఘికంగా, సంస్కృతికి అనుకూలంగా స్త్రీని ఒక భార్యగా, ఒక తల్లిగా భావిస్తోంది. మరి ఇటువంటి మహిళలకు సమాజంలో సమానమైన గౌరవం కల్పించలేకపోతున్నాము. వారి పాత్ర కేవలం కుటుంబ తలుపుల వరకు మాత్రమే పరిమితమై పోతుంది. ఇతర ప్రజా వృత్తులతో పాటు వారు చేస్తున్న సేవకు వారు పోషిస్తున్న పాత్రకు విలువ ఇవ్వాలని సూచించారు. మహిళల విద్యకు, బహిరంగ కార్యక్రమాలలో పాల్గొనడానికి వారికి హక్కు కల్పించాలని జగద్గురువులు తెలియజేశారు.

స్త్రీ మానవత్వం యొక్క సంపూర్ణత మహిళల గౌరవానికి వ్యతిరేకంగా అనేక నేరాలు జరుగుతున్నాయి. మహిళలను బానిసలుగా చేసుకోవటం, అశ్లీలత, వ్యభిచారం ఇలా నిర్దిష్ట వర్గాలు మహిళలను ప్రభావితం చేస్తున్నాయి. భర్త లేని మహిళలను, విడిపోయిన లేదా విడాకులు తీసుకున్న మహిళలు, అవివాహితులు ఎంతో బాధను దిగమింగుతూ రోదిస్తున్నారు. వీరందరిపై తీవ్రమైన, ఆవేశంతో కూడిన మత సంబంధమైన చర్యలు తీసుకోవాలని జగద్గురువులు సూచించారు. ఇలా చేయడం వలన భవిష్యత్తరాలు తప్పుదారి పట్టే అవకాశం ఉందని జగద్గురువులు వాపోయారు.

## కుటుంబాలలో వృద్ధుల వ్యధలు

"వృద్ధుల కిరీటం వారి పిల్లలు" అని ఉపదేశకుడు గ్రంథం 17:6 వచనం చెబుతోంది. పౌర, మత సమాజంలో వృద్ధుల పాత్ర అచంఛల మైనది. వృద్ధాప్య జీవితం మానవ విలువల స్థాయిని తెలియజేయటానికి సహాయపడుతుంది. వృద్ధులు కుటుంబాలలో వస్తున్న అంతరాలను తగ్గించే తేజస్సులు. అటువంటి వృద్ధులను భారంగా భావించి, వారిని వదిలివేయటం వారిని పట్టించుకోకపోవడం అన్యాయమని, దేవుని ప్రజలు ఒకరిమీద ఒకరు ఆధారపడి ఉండాలని జగద్గురువులు తెలియజేశారు.

## మానవ విలువలను పిల్లలకు బోధించటం

ప్రతి సమాజానికి అవసరమైన సామాజిక ధర్మాలలో కుటుంబం మొదటి పాఠశాల. జీవితానికి అవసరమైన విలువలతో కూడినటువంటి శిక్షణను పిల్లలకు ఇవ్వాలి. పిల్లలు భౌతిక వస్తువులు, సాంకేతిక పరికరాలు ఉపయోగంలో సరైన స్వేచ్ఛ వైఖరితో ఎదగాలి. సరళమైన, కఠినమైన జీవనశైలిని పిల్లలకు నేర్పించడం ద్వారా "మనిషి తన వద్ద ఉన్న వస్తువుల కంటే మనిషి విలువైనవాడు" అని తెలుసుకుంటారు. పేదలకు, అవసరంలో ఉన్నవారిని హృదయపూర్వకంగా సాయం చేసే మంచి మనిషిగా పిలల్లను తయారుచేయాలని జగద్గురువులు తెలియజేశారు.

## గర్భనిరోధకాలు, కుటుంబ నియంత్రణ

భార్య భర్తలు తమ దాంపత్య జీవితంలో గర్భనిరోధకాలను వాడినప్పుడు దేవుని చిత్తంలో స్త్రీపురుషులను సంతాన అభివృద్ధి కోసం ఏర్పరిచిన వివాహబంధాన్ని అగౌరవపరిచినట్లే అని తెలియజేశారు. తమ జీవితాలను తమ ఆధీనంలో ఉంచుకొని మానవ లైంగిక జీవితాన్ని మరువలేని మచ్చగా మారుస్తూ దైవ చట్టాన్ని కాలరాస్తున్నారు. స్త్రీపురుషులు సమానంగా తమ ప్రేమను పెంచుకునే లైంగిక వ్యవస్థను సొంత స్వలాభాలకు వాడుకుంటూ పాపము కట్టుకుంటున్నారు. ఆడవాళ్ళ ఋతు చక్రంలో లైంగికంగా పాల్గొని గర్భం ధరించిన సమయాలలో దేవుని చిత్తానికి విధేయించి ఒకరినొకరు గౌరవించు కుంటూ ఒకరి పరిమితులలో ఒకరు ఉండాలని జగద్గురువులు తెలియజేశారు.

### భారతదేశానికి సమయోచితమైన అంశాలు

"ఎప్పుడైతే దేశంలోని స్త్రీలు మెరుగైన స్థితిలో ఉంటారో అప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుంది" అని స్వామి వివేకానందగారు అన్నారు. భారతదేశంలో వంద శాతం మంది ఆడవాళ్ళలో ఇంకా 48 శాతం మంది నిరక్షరాస్యులే ఉన్నారు. హింసాత్మకమైన దాడులు స్త్రీలపై రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ప్రతి 78 గంటలకు ఒక అత్యాచారం, ప్రతి గంటకు లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. 19-76 శాతం వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గృహహింసలు ఎక్కువైపోయాయి. జగద్గురువులు తెలిపినట్లు ఇలా చేయటం వలన మన భవిష్యత్ తరాల పరిస్టితి ఏమిటి అనే సందర్భంలో ఈ లేఖ మన దేశానికి సమయో చితమైనది. 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో 104 మిలియన్ల వృద్ధులు ఉన్నారు. 2025 నాటికి ఇది 158.5 మిలియన్ల వరకూ పెరగవచ్చు. కానీ వారిని భారంగా భావిస్తున్న ప్రజలు శరణాలయాలు, బస్టాండ్లో వదిలేస్తున్నారు: సామాజిక గౌరవాన్ని కూడా వారికి కలిగించటం లేదు. దేవుని ప్రజలు ఒకరిమీద ఒకరు ఆధారపడాలని ఈ లేఖ తెలియజేసిన సందర్భంలో ఇది భారతదేశానికి సమయోచితమైనది.

భారతదేశంలో 70 శాతం మంది యువతీ యువకులు ఉన్నారు. చెడు వ్యసనాలకు బానిస అవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ సంవత్సరం పరీక్షల్లో తప్పి, ఆత్మహత్య చేసుకున్న వాళ్ళు అనేక మంది ఉన్నారు. వారి జీవితాలకు అవసరమైన విలువలతో కూడిన, ధైర్యంగా శిక్షణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని జగద్గురువులు తెలియజేసిన విధానంలో ఈ లేఖ మన భారతదేశానికి సమయోచితమైనది.

## 4. Salvific Doloris: మానవ బాధలకు ఇచ్చే అర్థము

ఈ అపోస్తలిక లేఖను పాపుగారు ఫిబ్రవరి 11, 1981 లో అధికారికంగా జారీ చేశారు.

### చారిత్రిక నేపథ్యం

పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు 1983 ఫిబ్రవరి నుండి 1984 ఫిబ్రవరి 11 సంవత్సరాన్ని విమోచన సంవత్సరంగా ప్రకటించారు. ఈ విమోచన

సంవత్సరాన్ని ప్రకటించటానికి ముఖ్యమైన కారణం యేసుప్రభువు మరణించి 1950 సంవత్సరాలు ముగిసాయి. దానికి గుర్తుగా పాపుగారు ఆ సంవత్సరాన్ని పవిత్ర సంవత్సరంగా ప్రకటించారు. పవిత్రమైన కార్డినల్స్ సమూహం పేరు మీద వారిని సమావేశపరిచి 4 రోజుల పాటు ఈ విమోచన సంవత్సరాన్ని గురించి చర్చించారు. వారు చర్చించిన విషయాలన్నిటినీ పాపుగారు ఈ అధికార లేఖలో పొందుపరిచారు.

## "మానవ బాధలకు క్రైస్తవత్వం ఇచ్చే అర్థం" లేఖలోని నైతిక అంశాలు

మనిషి చరిత్రలో బాధలు మనిషి జీవితానికి ముగింపు కాదు. భూమిపై నివసించే ప్రతి మనిషి బాధలు అనుభవించటం అనేది ఒక నిజం. పౌలు రోమీయులకు వ్రాసిన లేఖలో "మొత్తం సృష్టి ఇప్పటివరకు బాధ పడుతుంది" అని అన్నారు. దీనిని ఉద్దేశిస్తూ విముక్తి సంవత్సరం కొనియాడుతున్న సందర్భంలో బాధలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఎందుకంటే విముక్తి క్రీస్తు సిలువ ద్వారా సాధించబడింది. బాధలను ప్రేమతో స్వీకరించడం వలన క్రీస్తులో ప్రతి మనిషి శ్రీసభకు దగ్గర అవుతాడు. మానవ బాధ కరుణను రేకెత్తిస్తుంది. ఇది గౌరవాన్ని కూడా ప్రేరేపిస్తుంది. క్రీస్తు బలి ద్వారా విముక్తి మానవాళికి వచ్చింది. ఇది బాధలు ద్వారా వచ్చింది. దీనిని తప్పుగా అర్థం చేసుకొని చాలా మంది నాస్తిక వాదానికి దగ్గర అవుతున్నారు. యోబు స్నేహితులు బాధలు కేవలం తప్పు చేసే వారికే పాపానికి న్యాయమైన శిక్ష అని భావిస్తారు. పాత నిబంధనలో ఈ ఆలోచనా విధానం ఉంది. ఇది నైతిక చెడును శిక్షగా సమర్థిస్తుంది. కాని బాధలు ధర్మానికి పరీక్ష. శరీరం నుండి ఆత్మ వేరు అవ్వడమే ప్రపంచంలో మనిషి బాధ యొక్క చివరి అనుభవం. యేసుప్రభువు తన బాధను పూర్తి జ్ఞానంతో తన తండ్రికి పూర్తి విధేయతతో ఎదుర్కొన్నారు. శరీరంలో బాధలు అంతర్గత పరిపక్వత, వీరత్వాన్ని ప్రదర్శించటానికి అవకాశాన్ని సృష్టిస్తాయి. ఇతరులకు ఉదాహరణగా నిలుస్తాయి. బాధ అనేది ఆనందానికి మూలం. బాధపడేవారికి ప్రేమను చూపించే అవకాశాన్ని సృష్టిస్తోంది. ఉదాహరణకు మంచి సమరయుని కథ.

### భారతదేశానికి సమయోచితమైన అంశాలు

భారతదేశంలో అణగారిన ప్రజలు అనేక మంది ఉన్నారు. బాధలు అనుభవిస్తున్న వాళ్ళు, అంగవైకల్యంతో, ఇతర వ్యాధులతో బాధపడుతున్నారు. భారతీయ సంస్కృతి ప్రకారం హిందూ సిద్ధాంతమైన "కర్మ సిద్ధాంతం" ప్రజలలో తప్పుడు భావనలను సృష్టిస్తుంది. తప్పు చేశారు కాబట్టే వారు శిక్షను అనుభవిస్తున్నారు అని సమాజం తప్పుగా చూస్తూ వారిని పట్టించుకోవటం లేదు. పునీత రెండవ జాన్ పాల్ జగద్గురువులు చెప్పినట్లు బాధ అనేది ధర్మానికి పరీక్షే కానీ వారు చేసిన తప్పు కాదు అది చెప్పిన సందర్భంలో ఈ అధికార లేఖ భారత దేశానికి సమయోచితమైనది.

## 5. Mulieris Dignitatem : మహిళలకు దైవాంకిత పిలుపు

పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు 1988 వ సంవత్సరంలో ఈ లేఖను అధికారికంగా జారీ చేశారు.

### చారిత్రిక నేపథ్యం

పాపుగారు ఈ అపోస్తలిక లేఖ రాయడానికి రెండు ముఖ్యమైన కారణాలున్నాయి. మొదటిది 1987వ సంవత్సరంలో ద్వితీయ వాటికన్ సమావేశాల వెలుగులో సినడ్ పీఠాధిపతులు సమావేశమయ్యారు. వారు ముఖ్యంగా సామాన్య క్రైస్తవుల లక్ష్యం గురించి అధ్యయనాలు చేశారు. వాటిలో ముఖ్యంగా స్త్రీ లేదా పురుషునికి నిజమైన అర్థం ఏమిటి అన్న విషయం మీద తర్కించారు. రెండవదిగా 1988వ సంవత్సరాన్ని జగద్గురువులు "మరియ సంవత్సరం" గా ప్రకటించారు. అందువల్ల మహిళల మీద గౌరవం, వారి వృత్తి ప్రాముఖ్యత పై దైవశాస్త్ర అవగాహన ఇవ్వటం సమయోచితమైనదని సినడ్ పీఠాధిపతులకు తెలియజేశారు.

### "మహిళలకు దైవంకిత పిలుపు"లో పొందుపరిచిన నైతిక అంశాలు

స్త్రీపురుషులను దేవుడు సమానంగా సృష్టించారు. ఇందులో ఒకరు ఎక్కువ కాదు తక్కువ కాదు. స్త్రీ పురుషులు, పరస్పర సంబంధం కోసం సృష్టించబడ్డారు. స్త్రీ ఏ విషయంలో తక్కువో పురుషుడు కూడా అదే విషయంలో తక్కువ. సమకాలీన

సమాజంలో తల్లి, ఉపాధ్యాయురాలు కుమార్తె ఇలా మహిళ అనేక సాంప్రదాయ పాత్రలను పోషిస్తుంది. అగస్టిన్ గారి తల్లి మౌనిక, మక్రినా కీవ్ యొక్క వోల్టా ఇలా అనేక మంది మహిళలు వారి పాత్రను పోషించారు కాబట్టే ఎంతోమంది ధన్యులయ్యారు. ఈ లేఖలో జగద్గురువులు పురుష అర్చకత్వం యొక్క సిద్ధాంతాన్ని గురించి చెప్పారు. పురుషులను మాత్రమే తమ అపోస్తులులుగా పిలవడంలో పూర్తిగా స్వేచ్ఛగా, సార్వభౌమ పద్ధతిలో క్రీస్తు ప్రభువు వ్యవహరించారు. అలా చేస్తున్నప్పుడు క్రీస్తు ప్రభువు తన ప్రవర్తనలో నాటి చట్టం ద్వారా మంజూరు చేయబడిన సాంప్రదాయాలకు అనుగుణంగా లేకుండా మహిళల యొక్క గౌరవాన్ని వారి వృత్తిని తెలియజేశారని జగద్గురువులు అన్నారు. దీనికి ఉదాహరణగా మరియతల్లి గురించి చెబుతూ మరియ తనను తాను "పనిమనిషిగా" దేవునికి సమర్పించుకుంది. ఎటువంటి స్థానం కోసం చూడకుండా జీవించింది. మగవారు, ఆడవారు దేవునిలో పూర్తి ఐక్యత కొరకు సృష్టించబడ్డారు. యేసుప్రభువు కూడా మహిళల మీద ప్రేమతో, గౌరవంతో ప్రవర్తించారు. సువార్త పరిచర్యలో సమరియ స్త్రీతో, వ్యభిచారంలో పట్టుబడిన స్త్రీకి వారి బాధ్యతలను గుర్తు చేశారు. అనేక మంది స్త్రీలు ప్రభువుని అనుసరించారు. మరి ముఖ్యంగా సిలువ దగ్గర ఉన్న వారు స్తీలే అని గుర్తు చేశారు. విశ్వాసము, విశ్వసనీయతలో మహిళలు ముందంజలో ఉన్నారు. సమాధి వద్ద ప్రభువు కోసం ఎదురుచూసిన మగ్దల మరియ మంచి ఉదాహరణ. మనిషి తన పితృత్వాన్ని తల్లి నుండి నేర్చుకోవాలి. ఒక బిడ్డ జన్మనివ్వడంలో తల్లిదండ్రులకు సాధారణ బాధ్యత ఉంటే వ్యక్తిత్వ పునాదికి తల్లి సహకారం నిర్ణయాత్మకమైనది.

**భారతదేశానికి సమయోచితమైన అంశాలు**

ప్రాచీన కాలం నుండి భారతదేశంలో అనేక మంది స్త్రీ దేవతలు ఉన్నారు. స్త్రీని గౌరవించే వారు ఉన్నప్పటికీ పురుషాధిక్యం ప్రతి కుటుంబంలో నెలకొని ఉంది. ఇంకా స్త్రీలను వస్తువులు గానే సూచిస్తున్నారు. స్త్రీ పురుషునితో ఏ మాత్రం తక్కువ కాదు అని జగద్గురువులు చెప్పిన సందర్భంలో సమయోచితమైనది. భారత దేశంలో మాత్రం రెండవ పెళ్లి చేసుకోవచ్చని ఆగస్టు 25, 2018 వ తేదీన ధృవీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో మహోభుబ్ నగర్ జిల్లాలో మహిళా పోలీస్ ఆఫీసర్‌ను రాళ్లతో, కర్రలతో దాడి చేశారు. ఇలా భారతదేశంలో స్త్రీలపై అనేక

హత్యలు, లైంగిక దాడులు ఎన్నో జరుగుతున్నాయి. మహిళలపై నిరర్థకమైన ప్రేమ కలిగి ఉండాలని జగద్గురువులు సూచించిన సందర్భంలో ఈ లేఖ భారతదేశానికి సమయోచితమైనది.

## మానవ శరీర ధర్మ శాస్త్రం

పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు బుధవారం తనను దర్శించటానికి వచ్చే ప్రేక్షకులకు సెప్టెంబరు 5, 1979 నుండి నవంబర్ 28, 1984 వరకు 129 సందేశాలను ఇచ్చారు. ఈ సందేశాలన్నీ ఒకే విషయానికి సంబంధించినవి "శరీర ధర్మ శాస్త్రం వివాహం యొక్క ఐక్యత, ఆవశ్యకత". వీటన్నింటి సమూహాన్ని కలిపి "మానవ శరీర ధర్మ శాస్త్రము" అనే పుస్తకంగా విడుదల చేశారు.

## చారిత్రిక నేపథ్యం

1979 కి ముందు సినడ్ పీఠాధిపతులు అందరూ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది 1981లో జరిగే సమావేశానికి "క్రైస్తవ కుటుంబాల యొక్క పాత్ర" అనే ఇతివృత్తంగా తీసుకోవడం జరిగింది. వారు ఆలోచించిన విషయాలు క్రైస్తవ జీవితాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయని చెబుతూ వివాహం గురించి ప్రస్తావించిన విషయాలు మత్తయి, మార్కు, ఆదికాండం ఆధారంగా చెబుతూ ప్రతి బుధవారం ప్రజలకు బోధించేవారు.

## "మానవ శరీర ధర్మ శాస్త్రం" లోని నైతిక అంశాలు

### వివాహం

యేసు ప్రభువు చెప్పినట్లు వారిరువురూ ఒకరే రెండు కాదు. ప్రారంభంలో సృష్టికర్త వారిని స్త్రీ పురుషునిగా జతచేశారు. ఐక్యత అంటే ఇదే. సృష్టికర్త ఈ చట్టాన్ని ధ్రువీకరించారు.

### మానవ శరీరం

మానవునికి బహిరంగంగా కనిపించే భాగాలలో శరీరం ఒకటి. అతని శరీరం గురించి అర్థం చేసుకోవడానికి అతనికి మనం సహాయం చేయకపోతే ఈ విషయం

గురించి తెలియదు. ఆదాము తన సొంత శరీరం ఆధారంగా ఇతర జీవులతో సమానమైన వాడు అని అర్థం చేసుకున్నాడు. దేవాది దేవుడు మట్టి నుండి మనిషిని తయారు చేసినపుడు మానవ శరీరానికి ప్రాముఖ్యత ఇవ్వలేదని కాదు ఒక శరీరం నుండి ఒక ఎముకను తీసి స్త్రీని సృష్టించారు. అప్పుడే వ్యక్తి పక్కన ఉన్న ఆమెతో "నా ఎముకలలో ఎముక" ఆమెను స్త్రీ అని పిలిచాడు. లైంగికంగా వ్యక్తి యొక్క భాగం కేవలం ఒకటి కాదు రెండు. కనుక పురుషుడు స్త్రీ వెలుగు లో తనను తాను చూసుకోవాలి. భార్యాభర్తలిద్దరూ వారి సంయోగ చర్యలో సృష్టి యొక్క రహస్యాన్ని గుర్తిస్తారు. స్త్రీ యొక్క నిర్దిష్టమైన తన శరీరాన్ని లైంగిక సంయోగ చర్య ద్వారా ఆమె స్త్రీ తత్వాన్ని ఆమెలో కలిగి ఉంటుంది. స్త్రీ యొక్క మాతృత్వం పురుషునిలో ఉంది. అందుకే దాని రహస్యాన్ని పునరుత్పత్తి ద్వారా వెల్లడి చేస్తున్నారు.

## కామం

వ్యభిచరింపరాదు" అనేది తండ్రి దేవుడు ఇచ్చిన ఆజ్ఞలలో ఒకటి. కాని క్రీస్తు ప్రభువు ఒకానోక సందర్భంలో స్త్రీని కామంతో చూసిన వారు వారి హృదయములలో ఆమెతో వ్యభిచరించినట్లే" అన్నారు. పురుషుడు తన భార్య కానీ స్త్రీ పట్ల కామంతో చూడటం అంటే వేరే స్త్రీని వస్తువుగా పరిగణించడం. ఆమె వేరే వ్యక్తి భార్య కావచ్చు ఆమె వివాహ జీవితానికి కట్టుబడి ఉండక పోవచ్చు అయినా కామంతో చూడటం పాపం. ప్రస్తుత ప్రపంచంలో ఉన్న ప్రేమ, కోరికలు తీర్చుకునేదిగా మారిపోయింది. దీని వలన స్త్రీకి పురుషునికి ఒకరిపై ఒకరు ఆధిపత్యం చెలాయించాలని అనుకుంటున్నారు. ఇలా సృష్టికర్తను, ఆయన క్రియలను వక్రీకరిస్తున్నారు.

## వ్యభిచారం

వ్యభిచారం అనేది శరీరక పాపం. స్త్రీ కి సంబంధించినంతవరకూ చాలాసార్లు పాపపు ఆలోచనలు మోహింప చేసే వ్యక్తిగా కనిపిస్తుంది. ఈ విషయాన్ని సామెతలు. ఉపదేశకుడు గ్రంథాలలో తెలియజేశారు. " ఆమె మండుతున్న ఒక అగ్ని" (ఉప 9:8-9) అని ఆకర్షించే స్త్రీల నుండి తప్పుకోండి అని తెలియజేస్తున్నారు. పౌలుగారు ఇది " క్షీణతకు బానిసత్వం' అని అన్నారు. సంభావ్య సంతృప్తి కోసం ఇలా చేయడం క్రీస్తు ప్రభువు చెప్పిన విముక్తి యొక్క నీతికి వ్యతిరేకం. మానవ శరీర విముక్తి మనిషి తనను తాను నిరాడంబరంగా ఉంచుకోవటం.

## భారతదేశానికి సమయోచితమైన అంశాలు

భారత దేశ పరిస్థితులు రోజు రోజుకూ దిగజారి పోతున్నాయి. చిన్నపిల్లలను కూడా లైంగికంగా వేధించడం వారిపై అత్యాచారం చేసి చంపేయడం వంటి సంఘటనలు ఎక్కువైపోతున్నాయి. ఇతరులను వస్తువులుగా పరిగణించి వారిపై తమ కోరికలు తీర్చు కోవడం పాపమని సూచించిన విధానంలో భారతదేశానికి సమయోచితమైనది. మానవ శరీరాన్ని అదుపులో పెట్టుకోవాలి. వ్యభిచారం అనేది భారతదేశంలో ఒక వృత్తిగా మారిపోయింది. ఇది మన శరీర బానిసత్వానికి నిదర్శనం.

## ముగింపు

"మీకు ఆనందం కావాలని కలలు కంటున్నప్పుడు క్రీస్తు ప్రభువు మన అందరి కోసం సిలువ మరణం అనుభవించారు" అని పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు అన్నారు. ఒక వ్యక్తి పునీతునిగా అయ్యారంటే ప్రభువులా ఎన్నో బాధలు భరించారని మనం అర్థం చేసుకోవాలి. 9వ భక్తినాథ పాపుగారు తర్వాత 27 సుదీర్ఘ సంవత్సరాలు ప్రభువు ఆజ్ఞకు విధేయించి కతోలిక శ్రీసభను ఒకే తాటిపై నడిపించిన మహానుభావులు. అందుకే చాలా మంది కతోలికులు ఆయనను పునీత జాన్ పౌలు ది గ్రేట్ అని గౌరవంగా పిలుస్తారు. ఈ బిరుదును కేవలం మతపరమైన వ్యక్తిగా కాకుండా ఇతర మతస్తులతో ఆయన సంబంధాలను మెరుగుపరచుకోవడం ద్వారా సాధించారు. పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు నైతిక శాస్త్ర అధ్యాపకునిగా మానవతా భావాలను పెంపొందించేలా పోరాటం చేశారు. కృత్రిమ గర్భనిరోధకం, మహిళల అర్చకత్వం, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా పోరాడారు. చాలామంది పీఠాధిపతులు ఆయనను వ్యతిరేకించినా నిస్వార్థ సేవ చేసిన వ్యక్తి. ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చడానికి ప్రయత్నించారు. తనను చంపాలనుకున్న వ్యక్తిపై గొప్ప కరుణను, సానుభూతిని చూపిన వ్యక్తిని మన జీవితకాలంలో చూడలేమేమో?. అటువంటి అసామాన్యమైన కరుణ కలిగిన వ్యక్తి. ప్రపంచములో ఉన్నటువంటి కమ్యూనిస్టు నాయకులను కలిసి వారితో శాంతి స్థాపన ఏర్పరచాలని సూచించారు. మసీద్ లోపలికి అడుగు పెట్టిన మొదటి వ్యక్తి కూడా వీరే. వీరి విశ్వాసంతో ప్రజలను

ఏకం చేయడానికి కృషి చేశారు ప్రతి ఒక్కరికి ఒక చక్కని ఉదాహరణ. ఆయనకు దక్కిన గౌరవం ఈ ఆధునిక కాలంలో ఎవ్వరూ పొందలేదు.

ప్రపంచం నుండి ఇవన్నీ ఆయన ఏమీ ఆశించలేదు. ఆఖరి సమయంలో కూడా ప్రజలకు ఏదో చేయాలని తపించేవారు. క్యూబాకు ఆయన చేసిన పర్యటన ఫీడెల్ కాస్ట్రోను సైతం మార్చుడానికి దోహదపడింది. ఆయన సుదీర్ఘ కాల నిస్వార్థ సేవ మరువలేనిది. ప్రపంచం పట్ల ప్రజలందరూ రక్షింపబడాలి అనే ఆలోచన ఆయన తపన నన్ను చాలా ఆకట్టుకుంది.

# 8. పదహారవ బెనడిక్ట్ పాపుగారు - శ్రీసభ సాంఘిక అధికార పత్రాల అంశాలు

- బ్రదర్ బొడ్డు వినయ్



## సంక్షిప్త జీవిత చరిత్ర

16వ బెనెడిక్ట్ పాపుగారి పూర్తి పేరు జోసఫ్ అలోషియస్ రాత్‌సింగర్. వీరు 1927, 16వ తేదీన మర్కటల్ అను గ్రామంలో బవేరియా అను పట్టణము గల జర్మనీ దేశంలో జన్మించారు. వీరి తండ్రి జోసఫ్ రాత్ సింగర్. జర్మనీదేశ రక్షణ దళంలో రక్షణాధికారి. తల్లి మరియ పెట్నర్. బోజన సత్రంలో వంటి మనిషి జోసఫ్ రాత్‌సింగర్‌కి ఒక అన్న. ఒక అక్క కలరు. అన్న పేరు జార్జ్ రాత్‌సింగర్. ఈయన కూడా కతోలిక గురువు అక్క పేరు మరియ రాత్‌సింగర్. ఈమె తల్లిదండ్రులకు ఇచ్చిన మాట ప్రకారం తన జీవితాంతం తన సహోదరుల యోగ క్షేమాలు చూసుకోవడంలో నిమగ్నమైపోయింది. మరియ రాత్‌సింగర్ వివాహం కూడా చేసుకోలేదు. పాపుగారు అందరికన్నా చిన్నవాడు, మూడవవాడు. వీరిది విశిష్టమైన మంచి కతోలిక సాంప్రదాయక కుటుంబం. అందువల్లనే జోసఫ్ రాతసింగర్ కి చిన్ననాటి నుండే గురువు కావాలని గట్టి బీజాలు తన మనస్సులో ఏర్పడ్డాయి. తన 12 యేట అనగా 1939వ సంవత్సరంలో గురు విద్యాలయంలో చేరారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయములో యువకులు ఖచ్చితంగా హిట్లర్ సైన్యములో చేరటం ఆనాటి ఆజ్ఞ అయింది. రాత్‌సింగర్ 1942 నుండి 1945 వరకు వివిధ రకాలుగా సైన్యంలో పనిచేసారు. 1945 నుండి తత్వ దైవశాస్త్రాలను ముగించుకొని 1951లో గురువుగా అభిషేకం

పొందారు. 1953లో పలు దైవ శాస్త్రంనందు పట్టాను పూర్తిచేసారు. 1957 నుండి 1969 వరకు వివిధ గురువిద్యా సంస్థలలో పలు బాధ్యతలను, బోధించడం చేసారు. రెండవవాటికన్ మహాసభలకు కార్డినల్ జోసఫ్ సహాయకుడుగా చాలా చురుగ్గా పాల్గొన్నారు. 1972లో ఆరవ పౌలు పోపుగారు రాత్‌సింగర్ మురికే, ఫేసిక్ కి అగ్రపీఠాధిపతులుగా నియమించారు. మరలా మూడు నెలల తరువాత కార్డినల్‌గా నియమింపబడ్డారు. పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు 1981లో రాత్‌సింగర్‌ని దైవశాస్త్ర విశ్వాస శాఖకు (SCDF) అధ్యాపకులుగా నియమించారు. 2002లో కార్డినల్స్ అందరికి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. 2005లో పునీత రెండవ జాన్ పౌలు పాపుగారి మరణం తరువాత ఏప్రిల్ 19, 2005న జోసఫ్ రాత్‌సింగర్ 265వ పాపుగారిగా ఎన్నుకోబడ్డారు. వారి సమయంలో చిన్న పిల్లల మీద అరాచకాలను, మఠకన్యల గురుత్వ గురువుల పెండ్లి, స్వలింగ లైంగిక సంబంధాలు. ఇంకా ఎన్నో సమస్యలను చాలా సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. అనారోగ్య సమస్యల వలన 2013, ఫిబ్రవరి 28న స్వతహాగా పోపుగారి పదవినుండి విరమణ పొందారు. మీరు 68 పుస్తకాలను, 3 మహా అధికార పత్రాలను, 3 చిన్న పత్రాలను, దాదాపు 50 లేఖలను ఇంకా ఎన్నో రచనలను చేసారు. జీవితం జీవించాలని, అప్పుడు శాంతికి, న్యాయానికి, సమానత్వానికి మార్గలు ఏర్పడతాయని తెలియజేస్తున్నారు. ఆఫ్రికాలోని సమాజ వనరులు ఆఫ్రికా ఖండాన్ని పోషించగలదు. కాని స్వార్ధ ధనవంతులు అందరు ఏకమై పేదవారిని ఇంకా లోతైన పేదరికంలోకి అణగద్రొక్కుతున్నారు. దీనివల్ల పేదరికం ఎక్కువౌతుంది.

**సారాంశం**

ప్రేమలేని సమాజము అభివృద్ధి చెందదు. ఆఫ్రికా ప్రజలు మనిషికి నీరు, ఆత్మ వంటివారు. మానవ బాధలు, హింసలు, అన్యాయాల చోట వారి న్యాయంకోసం వారు పోరాడాలి. ఆఫ్రికా సయోధ్య కోసం ప్రతి ఒక్కరు ప్రేమతో జీవించాలి. అవసరమైతే త్యాగాలకైన సంసిద్ధులుగా ఉండాలి. అప్పుడు శాంతి, న్యాయం ఎదుగుతాయి. మనిషి యొక్క బాహ్య బలాల్లో ఒకటి సంస్కృతి, సంప్రదాయాలు. వాటిని బాగా ప్రోత్సహించాలి. దీని ద్వారా మార్పు రావడానికి అవకాశం ఉంది. జాతులు, మతాల మధ్య సరిహద్దులు తెగిపోవాలి. ప్రాథమిక బోధనలు, సమాజ

లక్షణాలు కుటుంబంలో మొలకెత్తుతాయి. కాబట్టి కుటుంబాన్ని సంరక్షించాలి. సయోధ్య క్షమ, శాంతి, సంస్కృతిని కాపాడుటలో మొదటి స్థానాన్ని వహిస్తుంది. దివ్యబలిపూజ Africase munus: Post-Synodal Apostolic Exhortation on the Church in Africa in Service to Reconciliation, Justice & Peace, 19-11-2011.

**ఆఫ్రికా శ్రీసభలో క్షమ, న్యాయం శాంతి అను విలువపట్ల పరిచర్య సేవ**

**ఉపోద్ఘాతం**

ఆఫ్రికా ఖండంలో అందరికి శాంతి, సమానత్వం, న్యాయం నిజాయితీగా జరగాలని పాపుగారు ఈ లేఖను వ్రాసారు. ఆఫ్రికన్లు భూమికి ఉప్పు వంటివారు అలాంటివారు సామాజిక, రాజకీయ, జాతి, ఆర్థిక, రంగు వివిధ కోణాల్లో సమానత్వాన్ని ఎదుర్కొంటున్నారు. జాతి సమూహాల మధ్య ఘర్షణలు బానిస వ్యాపారం, వలస రాజ్యాల ఫలితంగా ఆఫ్రికా స్థితి చాలా దారుణంగా ఉంది. మత, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, శాస్త్రీయ వర్గాల సభ్యులలో సంభాషణను పెంపొందించడం ద్వారా ఆశ పెరిగి, క్రొత్త మార్గాలు వస్తాయి. ఆఫ్రికా దేశంలో ప్రధానంగా సయోధ్య, శాంతి, న్యాయం ఉండాలని పాపుగారు కాంక్షిస్తున్నారు. క్రైస్తవులు దేవుని వాక్కు ద్వారా ఇతరులకు ఆదర్శ వెలుగునుండి శక్తి, ప్రేమ వచ్చినట్టు కుటుంబం నుండి ప్రేమ, శక్తి వస్తుందని బైబులు ద్వారా నేర్చుకొన్న మంచి విషయాలు అనుసరణలో ఉంచాలి. అప్పుడు సమాజం మంచి త్రోవలో ఎదుగుతుంది. ఆఫ్రికాలో వృద్ధులను గౌరవిస్తారు. వారిని ఇంటినుండి బయటకు గెంటి వెయ్యరు. వారి జ్ఞాన సంపదను, అనుభవ ఐశ్వర్యాన్ని వారి వారసులకు చాలా మేలు చేస్తుంది. భార్యా భర్తలుగా పిల్లను సన్మాన మార్గంలో పెంచడం ద్వారా సమాజానికి వారిచ్చే గొప్ప బహుమతి. స్నేహితుడు కోసం ప్రాణం అర్పించే ప్రేమకన్నా మరో ప్రేమలేదు. (యోహాను 15:13) కాబట్టి ఇంట్లో భార్య, పిల్లల కోసం భర్త ఆనంద వాతావరణాన్ని తీసుకురావాలి. దానిద్వారా వ్యక్తిగత అభివృద్ధి కూడా పెరుగుతుంది. "సృష్టించబడిన వ్యక్తులలో ప్రేమ మూలాన్ని ఈ లోకంలోకి మొదటిగా తీసుకొచ్చేది స్త్రీ" అని పునీత రెండవ జాన్ పాపుగారు అన్నారు. అలాంటి స్త్రీకి కుటుంబంలో, సమాజంలో

గౌరవంగాని, హక్కులు విషయంలోగాని మగవారి కన్నా తక్కువ శక్తి ఉంది. స్త్రీ, పురుష సమాన గౌరవాన్ని గుర్తించాలి. ధృవీకరించాలి.

ఆఫ్రికా జనాభాలో యువతి చాలా ఎక్కువ. యవ్వనం అనేది దేవుని నిధి. ఈ సమయంలో వారి భవిష్యత్తును రూపుమార్చే విద్యా. ఉపాధ్యాయులు, సాక్షులు లేక పోవడం వల్ల వారు నిరాశ, తిరస్కరణలకు బలైపోతున్నారు. యువకులు ఆకర్షణకు ప్రలోభాలకు అనగా భావజాలాలు, వర్గాలు, డబ్బు, మాదక ద్రవ్యాలు, లైంగిక సంబంధాలకు, హింసలకు లోనవ్వకుండా అప్రమత్తంగా ఉండాలి. క్రీస్తుప్రభువు తన తండ్రి కార్యం యవ్వనంలో ఉన్నప్పుడే పరిపూర్ణంగా ఇవ్వబడింది. దానిని ఆయన సంపూర్ణంగా పరిపూర్తి చేశాడు. మీరు కూడా క్రీస్తు ద్వారా మీ జీవిత లక్ష్యాన్ని తెలుసుకొని సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి. పుట్టబోయే అమాయక బిడ్డలను చంపడం దేవుని చిత్తానికి విరుద్ధం. ఎందుకంటే మానవ జీవితం తల్లిగర్భం నుండే ప్రారంభమౌతుంది. కాబట్టి జీవితం యొక్క విలువ, గౌరవం తల్లి గర్భంనుండి సహజ మరణం వరకు రక్షించబడాలి. లైంగిక విద్యపై అవగాహన లేకపోవటం ద్వారా ఎయిడ్స్ వ్యాధికి చాలామంది బలైపోతున్నారు. ఈ విషయంలో అంతర్జాతీయ సంఘాలు, శ్రీసభ ఎంతగానో సేవ చేస్తున్నాయి. ఇంకా మరెన్నో ఉదార సంస్థలు ముందుకు వచ్చి వీరి సంక్షేమం కోసం పని చేయాలి. భూమి, నీరు, ప్రాథమిక వనరులను సక్రమంగా కాపాడుకోవాలి. వీరుడు యొక్క హంతక రాజకీయ శక్తినుండి పారిపోతున్నపుడు పవిత్ర కుటుంబానికి ఆఫ్రికా ఒక ఆశ్రయం కల్పించింది. ఆఫ్రికా ఖండంలో చాలా సాంప్రదాయాలు, సంస్కృతులు, పద్ధతులు ఉన్నాయి. ఆధ్యాత్మిక, నైతిక విలువలను గుర్తించి వాటిని ప్రోత్సహించాలి. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా మతాన్ని ఎన్నుకొనే న్యాయం కూడా ఆఫ్రికాలో రావాలి.

**ముగింపు**

శ్రీసభలో చాలామంది చాలా విధాలుగా పిలువబడ్డారు. బిషప్పులు, గురువులు, డీకన్లు, ఉపదేశులు ఇలా అందరు సమాజంలో శాంతికి పాటుబడాలి. శాంతి అనేది క్రీస్తు నుండే వస్తుంది. విధేయత, ప్రేమ ప్రజలలో ఉండాలి. అపుడే గౌరవం పెరుగుతుంది. కతోలికులు కానివారు కూడా (మతంలోనికి రాకపోయినా) మీ ద్వారా నీతి జీవితం జీవిస్తారు. గురువులు పవిత్రంలో బ్రహ్మచర్యలో జీవించాలి.

తద్వారా శాంతి అనేది మీ ద్వారా ఇతరులకు ఆదర్శంగా ఉంటుంది. ఉపగురువులుగా ఎన్నుకోబడిన వారు శ్రద్ధగా, నిజాయితీతో వారి కర్తవ్యాన్ని నిర్వహించాలి. అనారోగ్యంతో, మానసికంగా, శారీరకంగా బాధపడుతున్న వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పునీత స్టీవెన్, పునీత లారెన్సు, పునీత విన్సెంటు మాదిరిగా ఉపగురువులు ఉండాలి.

**భారతదేశానికి సారూప్యతగల అంశాలు**

ఈ పవిత్ర భారతదేశానికి ఆఫ్రికా చాలా దగ్గరగా కలసి ఉంటుంది. ఎందుకంటే ఆఫ్రికా సంప్రదాయాలు, ఆచరాలు కుడి యెడంగా భారతదేశంలానే ఉంటాయి. సమాజంలో ఎక్కడైనా మార్పు అనేది రావాలంటే మార్పు అనేది శాంతియుతంగా జరగాలి. దీనిని ఆధారం చేసుకొనే మన జాతి పితామహులు శాంతితో స్వతంత్ర ఉద్యమం దిగ్విజయంగా సాధించారు. అంత ఘనత సాధించినా ఇంకా అన్యాయాలు, అక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. మంచి సమాజం ఏర్పడడానికి కుటుంబం, పిల్లలు, యువతీ యువకులు, చదువు, ఆరోగ్యం పెంచుకోవడం ద్వారా అభివృద్ధి చెందవచ్చు. భారతదేశం అనగా ఉమ్మడి కుటుంబానికి మారుపేరు. అవి ముక్కల ముక్కల కుటుంబాలుగా తయారు కాకూడదు.

## Homily of His Holiness Benedict XVI, St. Peter's Basilica, on Tuesday, 1st January, 2008: మానవ కుటుంబం: సమాజ శాంతి

**ఉపోద్ఘాతం**

ఇది పాపుగారి సందేశం 1-01-2008వ తారీఖున, మరియమాత దివ్య మాతృత్వ పండుగ వేడుకల గురించి పునీత పేతురుగారి మహా దేవాలయ ప్రాంగణంలో సమస్త తిరుసభ కుటుంబాలను ఉద్దేశించి ఈ చిన్న సందేశాన్ని ఇచ్చారు.

**సారాంశం**

మనిషి, స్త్రీ ఐక్యత అనేది ప్రేమ ద్వారా కలుగుతుంది. పరిశుద్ధ వివాహం ద్వారా కొత్త కుటుంబం, స్థిరమైన ఐక్యతను ఏర్పరచుకుంటారు. ఐక్యతతో సాగే జీవితం, ప్రేమ మానవత్వాన్ని మరింతగా పెంపొందిస్తుంది. అలా ఎదిగిన

కుటుంబమే సాదారణ సమాజంలా తయారువుతుంది. ఐక్యత, ప్రేమ ఉండటం వలన శాంతి కలుగుతుంది. ఈ గుణాలు కుటుంబాలలో అలవరచుకోవడం ద్వారా కుటుంబంలోని తల్లిదండ్రులు, పిల్లలు సేవా గుణం, క్షమ, దయను, అర్థం చేసుకొనే తత్వాలను కలిగి ఉంటారు. అందువలననే కుటుంబం అనేది మొదటి గురువు. పిల్లలు తల్లిదండ్రుల మాటలు, బోధనలు కన్నా వారు చేసే పనులను, కార్యాలను త్వరగా నేర్చుకుంటారు. కుటుంబంలోని విలువలు, శాంతిగల జీవితం సాంఘీక సమాజ నిర్మాణానికి పునాదులు. కాబట్టి బాధ్యత గల జీవితాన్ని నేర్చుకోవాలి. ఈ బాధ్యతే మానవత్వానికి దారి తీస్తుంది. కుటుంబంలో నైతిక విలువలు, ఆధ్యాత్మికత ఉన్నప్పుడే శాంతి కలుగుతుంది. మన కుటుంబంలో అవసరమైనన్ని ఉన్నప్పుడు ఆ కుటుంబం శాంతితో ఉంటుంది. సంపద అనేది కుటుంబాన్ని నైతికంగా, అక్కరలను తీర్చే ఆనందంగా ఎదగడానికి ఉపయోగపడాలి. నైతిక విలువలు చాలా అవసరం. నైతిక విలువలు లేకపోతే అధికారం పేరుతో ఎవరి స్థాయికి తగినట్లు వారు వారి సొంత ఆలోచనలతో ఒంటరివారౌతారు. సాధారణ నైతిక నియమం ఏ భేదాలను చూపదు. మనిషి మనిషికి మధ్య బంధాన్ని బలపరుస్తుంది. మంచి, చెడు, న్యాయం అన్యాయాన్ని తెలుసుకొనే జ్ఞానాన్ని ఇస్తుంది. నైతిక నియమావళి ద్వారా మానవ హక్కులు కలుగుతాయి. స్వతహాగా రాష్ట్రాలు, అన్ని కూడా మానవ హక్కులను ఏర్పరచాలి. దేశాల మధ్య మంచి సంభాషణ ద్వారా ఈ అణుబాంబుల ప్రయోగాలను ఆపివేయాలి. అప్పుడు శాంతి అనేది పూర్తి స్థాయిలో ఎదుగుతుంది.

**ముగింపు**

మనిషి అనే వాడు ఎక్కడైనా, ఏ మతమైనా, ఏ రంగు అయినా, ఏ జాతి అయినా అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారనే భావం రావాలి. అప్పుడే అందరూ అన్ని రంగాలలో త్వరగా లబ్ది పొందుతారు.

**భారతదేశానికి సారూప్యత గల అంశాలు**

ప్రపంచంలో ఎక్కడైనా కుటుంబం అనగానే ప్రతి ఒక్కరికి గుర్తోచ్చే దేశం భారతదేశం. ఎందుకంటే ఆదినుండి నేటివరకు భారతదేశంలో ఎన్నో వ్యవస్థలు కుటుంబంలో నుండి వెలువబడ్డాయి. కాబట్టి ఈ సందేశ లేఖ భారతదేశానికి

లోబడి ఉంటుంది. భారతదేశంలో అన్ని మతాలు, కులాలు, జాతులు, భాషలు, ప్రాంతాలు ఏకమై కలిసి ఉంటాయి. నేటికాలంలో మాత్రం కుటుంబం చిన్న చిన్న కుటుంబాలుగా విడిపోయి శాంతిని కోల్పోతున్నాయి. కాని ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు పిల్లల్ని అది చేయి, ఇది చేయి అని వారికి స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. కుటుంబ విలువలతో తల్లిదండ్రుల మాట ప్రకారం పెరిగిన గాంధీ దేశానికే ఉదయతార అయ్యాడు. కుటుంబంలో ప్రేమ, ఐక్యత ఉన్నప్పుడే శాంతి వస్తుంది. తల్లిదండ్రులు ఎప్పుడు ఇంట్లో ఈ వాతావరణాన్ని కల్పించాలి. లేకపోతే పిల్లలు ఘోరంగా తయారై నిర్భయ, దిశా లాంటి వాటికి బలౌతారు.

## Caritas in Veritate - Charity in Truth: సత్యంలో దాతృత్వం

### ఉపోద్ఘాతం

క్రీస్తు ప్రభువు తన జీవితం ద్వారా మరీ ముఖ్యంగా తన మరణం, పునరుత్థానం ద్వారా సత్యానికే సాక్షమిచ్చాడు. ఈ రహస్యమే ప్రతి మనిషి అభివృద్ధికి మూలాధారము. ప్రేమ అనేది దేవుడు మనుషులందరిని ధైర్యంగా, ఉదారంగా న్యాయంగా, శాంతిగా ఉంచి, సమాజం ఏర్పాటుకు దోహదపడుతుంది. మనిషి ప్రేమ ద్వారా దేవునితో సంబంధం కలిగి, సత్యాన్ని కనుగొంటాడు. తద్వారా స్వేచ్ఛగా జీవిస్తాడు. దేవుడు ప్రతి మనిషిలో ప్రేమ, సత్యాన్ని తన హృదయంలో, తమ మనస్సులో నాటారు. క్రీస్తు ద్వారా ప్రతి మనిషి సోదరభావంతో కలిసి మెలసి జీవించాలని దేవుని ప్రణాళిక. ఈ ప్రేమ అనేది దేవుడు అతి ప్రియంగా ప్రతి మానవునికి ఇచ్చిన అపారమైన గొప్ప వరం.

### సారాంశం

దాతృత్వం ద్వారా సమాజాన్ని ఏర్పరచుకోగలము. దాతృత్వాన్ని సత్యంలో సాధన చేయడం ద్వారా అని సమాజానికి మూల పునాదులు అవుతున్నాయి. దాతృత్వం, దేవుడు తన కుమారునికి ఇచ్చిన కృపా వరం. ఈవిధంగా ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి సామాజిక బాధ్యత, అవగాహన, సేవ అనేవి ఏర్పడతాయి. అత్యాశ కోర్కెలు ద్వారా సేవ అనేది నశించిపోతుంది, ప్రేమ ఆవిరైపోతుంది. కాబట్టి ఇది మనందరికి ఒక సవాలు. శ్రీసభ ఎల్లప్పుడు మానవ అభివృద్ధికే పాటు

పడుతుంది. అందుకే మనిషికి అవసరమైన అన్ని రంగాల్లో శ్రీసభ ఆదరువుగా ఉంటుంది. క్రైస్తవ ప్రేమ ద్వారా ప్రతి ఒక్కరు సేవ సమాజాన్ని ఏర్పరచాలి. సాంఘిక బోధనలు చెయ్యాలి. సమాజ ఎదుగుదల మూలరాయి కావాలి. ఎందుకంటే ప్రేమ అనేది దేవుని నుండే రాగలదు. దేవుని నుండి క్రీస్తుకు, క్రీస్తునుండి మనందరికి లభిస్తుంది. ఎదుగుదల లేదా అభివృద్ధి అంటే కేవలం సాంకేతిక పరిజ్ఞానం పొందడమే కాదు కాని సమాజంలో అందరూ సమానంగా ఎదిగే అవకాశాలు కల్పించాలి. ప్రతి మనిషికి ఒకజీవితం ఉంది. ఆ జీవితానికి ఒక అర్థం ఉంది. ఆ అర్థాన్ని కనుగొని దానికి తగ్గట్టుగా జీవించాలి. స్వేచ్ఛ బాధ్యత కలిగిన మనిషి ఈఅర్థాన్ని కనుగొని దాని ద్వారా జీవిస్తాడు. మరీ ముఖ్యంగా క్రైస్తవ విశ్వాసికి తన గురించే కాక ఇతరుల గురించి జీవించే బాధ్యత ఉంది. ఎందుకంటే ప్రతి క్రైస్తవుడు ఇతరుల అభివృద్ధిని ఆకాంక్షిస్తాడు. ఇదే శ్రీసభ బోధన. మనిషి ఎదుగుదలను ప్రోత్సహించే ఆలోచనలను అనుసరణలోఉంచాలి. వాటిని అణగద్రొక్క కూడదు. అన్యాయం, అక్రమాలు లేదా భేదాలు ద్వారా ఎవ్వరిని అణగద్రొక్క కూడదు. డబ్బు, ఆస్తి కలిగి ఉండటం మంచిదే కాని అవి నిజమైన మానవ సమాజం ఏర్పాటుకు తోడుగా ఉండాలి. లేకపోతే కౄరత్వానికి దారితీస్తుంది. భూమి మీద ఉన్న సహజ వనరులను కాపాడుకోవాలి. మానవ మనుగడకు ఇవి మూలాధారాలు. ప్రస్తుత నవ సమాజంలో అభివృద్ధి అనగా భవనాలు నిర్మంచడం కాదు. అపూర్వమైన జీవితాన్ని గౌరవించడం, కాపాడడం, స్వేచ్ఛను కలిగి అంతర్గత జీవితాన్ని, తెలుసుకోవడం. అప్పుడే మానవ నైపుణ్యాలు, ఆలోచన విధానం, అన్నిటికి మించి ప్రపంచంలో ప్రేమ కలుగుతుంది. మనిషి పుట్టుకతోనే మానవ అభివృద్ధిని దేవుడు మనకు ఒసగాడు. ఇది ఏ ఇతర ఆటంకాల వల్ల ఆగకూడదు. మానవ నైతిక బలం, ఆధ్యాత్మిక బలాల కన్నా ఏ బలం మిన్న లేదు. ఇవికూడా దైవ ప్రేమను తెలుసుకోవడానికి చాలా ఉపయోగపడతాయి. విజ్ఞానం అంటే ఆలోచనలకు మాత్రమే చెప్పిందికాదు. మానవ కార్యాలను నిజమైన వెలుగులో నడిపించేదే విజ్ఞానం. సాంకేతిక పరిజ్ఞానం, నైతిక విలువలు దాతృత్వంతో ముందుకు సాగితే సమాజంలో ఉన్న చీకటి, ఆటంకాలు, తొలిగిపోతాయి. ఆర్థిక సంపద అనేది మనిషి ప్రఖ్యాతలను చెప్పడానికి మాత్రమే పరిమితం కాకూడదు. మనిషి జీవితాలను మార్చడానికి, నడిపించడానికి

ఉపయోగపడే రహదారిలా ఉండాలి. సామాజిక ఆలోచన, సామాజిక ప్రేమ ఉన్నప్పుడే ఇది సాధ్య మవుతుంది. సత్యంలో దాతృత్వం అనేది నిజమైన సమజాన్ని నిర్మించే గొప్ప శక్తి. నిర్దిష్టమైన అభివృద్ధికి మానవ ప్రాథమిక హక్కులు ఎంతో అవసరం. హక్కులు ఎవ్వరికి బానిసత్వం కాకూడదు. అవి అందరికి సమానంగా ఉండాలి. వాటిని గౌరవించాలి, ఎల్లప్పుడు కాపాడుకోవాలి. ప్రజల అభివృద్ధి ముందుగా కుటుంబం ద్వారానే సాధ్యపడుతుంది. కాబట్టి వివాహం, లైంగిక చర్యల గురించి ప్రజలకు వివరంగా తెలియపరచాలి. సమాజంలో ఆర్థిక వ్యవస్థ సరిగా పనిచేయడానికి ప్రజలకు కేంద్రీకృతమైన నీతి చాలా అవసరం. ఆర్థిక, పర్యావరణ, మానవ అభివృద్ధికి అంతర్జాతీయ సహకారం అందించాలి. ప్రకృతిని కేవలం లాభాలకోసమే చూడకూడదు. ప్రకృతిని ప్రేమించాలి. ఎందుకంటే మన ప్రాణ వాయువు ప్రకృతినుండే లభిస్తుంది. ప్రకృతిని కాపాడటంలో అంతర్జాతీయ సమైక్యత చాలా అవసరం. ఈ ప్రకృతి ఫలాలను భావితరాలకు అందించాలి. శాంతి, నిజమైన మానవ సమాజాన్ని బలహీనమైన మనిషి ఏర్పరచలేడు అది కేవలం దేవుని నుండే లభిస్తుంది. కావున దేవుని వాక్కును ఆలకించాలి. పాటించాలి.

**భారతదేశానికి సారూప్యత గల అంశాలు**

భారతదేశ ప్రభుత్వ వ్యవస్థకు, ప్రభుత్వేతర వ్యవస్థలకు అతి ముఖ్యమైనవి నిజాయితీతో పనిచేయడం. ఈ పత్రిక యొక్క ప్రధానమైన సారాంశం ప్రతి ఒక్కరు భాధ్యతతో ఏ పనినైనా సత్యంలోనే చెయ్యాలని బోధిస్తుంది. భారతదేశం ఓ పెద్ద దేశం కావున ఈ పత్రిక భారతదేశానికి చాలా అనుగుణంగా ఉంటుంది. ప్రభుత్వ వ్యవస్థలలో, ఇతర వ్యవస్థలో ఏ చిన్న పని చెయ్యాలన్నా లంచం లేకుండా పనిచేయడం లేదు. ఈ వ్యవస్థ పోతేనే నిజమైన మానవ సమాజం ఏర్పడుతుంది. మనిషి స్వేచ్ఛ ద్వారా బాధ్యత పెంచుకొంటాడు. మన దేశంలో స్వేచ్ఛ ఉంది కాని ఆ స్వేచ్ఛను పూర్తిగా వినియోగించుకొనేటప్పుడు ఎన్నో ఇబ్బందులు వస్తాయి.

## Spe Salvi - Saved in Hope: నిరీక్షణలో రక్షింపబడటం

### ఉపోద్ఘాతం

క్రైస్తవ విశ్వాసుల ప్రకారం "రక్షణ" అనేది కేవలం ఇవ్వబడినది మాత్రమే కాదు. మన నిత్యజీవితంలో మనకు ఎదురయ్యే సమస్యలను రక్షణ ద్వారా జయించగలమని, అది మనకు ఇవ్వబడిన గొప్ప ఆశ. ఈ ఆశ ద్వారా ఎలా, ఎప్పుడు రక్షింపబడతాము?

**సారాంశం: విశ్వాసం, ఆశ తరచుగా ఒకేలా అనిపిస్తాయి.**

ఈ రెండు ఒక దానికి ఒకటి ఇమిడి ఉంటాయి. 1 తెస్స 4:13 "ఆశలేని ఇతరుల వలె మీరు దుఃఖించకూడదు" నిరీక్షణతో జీవింపుడు. ఆశ ఎంత బలంగా ఉంటే అంత బలంతో వర్తమానంలో జీవిస్తాము. కాబట్టి క్రైస్తవ జీవితం పెదాలతో ప్రకటించే శుభవార్తే కాదు ప్రకటించే శుభవార్తను నిజ జీవితంలో జీవించాలి. ఆశ ఉన్నవాడు భిన్నంగా జీవిస్తాడు. క్రొత్త జీవితానికి నాంధి పలుకుతాడు. బకితా అనే ఆఫ్రికా అమ్మాయి ఘోరంగా బానిసత్వంలో నశించిపోయింది. ఇటలీమన్ వ్యక్తి ఆమెను కొన్నప్పుడు అక్కడ ఆమె క్రీస్తును గురించి పూర్తిగా తెలుసుకుంది. క్రీస్తులో క్రొత్త జీవితం కనుగొంది. మఠకన్యత్వం పొందింది. తరువాత పునీత పట్టం కూడా పొందింది. జీవితం అంటే ప్రపంచానికి ప్రపంచ చట్టాలను అనుసరించడమే కాదు. జీవితం అంటే నిజాయితీగా స్వేచ్ఛలో జీవించాలి. ప్రతి మనిషికి స్వేచ్ఛ ఉంది. ఆ స్వేచ్ఛ, తెలుసుకుని స్వేచ్ఛగా జీవించాలి.

ప్రతి మనిషి తెలుసుకొనే రెండు విషయాలు: (1) జననం, (2) మరణం. మరణాన్ని కూడా జయించి మరో మార్గం చూపించింది యేసు కాబట్టి ఆయన్ను అనుసరించాలి. క్రైస్తవ విశ్వాసం అనగా నిరీక్షించు, విషయములందు స్థిరంగా ఉండడం. ఈ రాబోవు సమయాన్ని ప్రస్తుత సమయంలో అన్వయించుకోవాలి. అప్పుడు మన జీవితాలకు విశ్వాసం బలంగా ఉంటుంది. తద్వారా క్రొత్తగా ఆలోచించి, క్రొత్తగా జీవించగలుగుతాము. శ్రీసభ కేవలం ఆధ్యాత్మిక పనులకే కాక సమాజానికి కూడా సాయపడుతుంది. శ్రీసభ ఎక్కడ ఉంటే అక్కడ ప్రజలు

ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, సిరిసంపదలతో అభివృద్ధి చకచక జరుగుతుంది. అందరి ఎదుగుదల కోసం కార్ల మార్క్స్ సిద్ధాంతాలు చీకటి వ్యవస్థను పడగొట్టడానికి బాగానే ఉంటాయి కాని తరువాత వాటిని ఎలా ముందుకు నడిపించాలో చెప్పలేదు. నవ సమాజం ఏర్పడాలంటే విమర్శలను కూడా స్వీకరించాలి. అందరి ఆశలను, ఆలోచనలను స్వీకరించాలి. మరీ ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు సమాజంలో చోటే ఉండదు అలాంటి వారి దగ్గర నుండి కూడా జ్ఞానాన్ని సంపాదించాలి. మనం నిర్మించుకున్న భవనాలు, రాసుకొన్న నియమాలు మనిషికి స్వేచ్ఛను ఒసగాలి. నేటి విజ్ఞాన శాస్త్రం మనిషికి కావలసిన వాటిని చక్కగా చేకూర్చుతుంది. బాగా అభివృద్ధి చెందే మానవునిగా ఎదగటానికి మరింతగా దోహదపడుతుంది. కాని మనిషికి మాత్రం అంతర అభివృద్ధి కేవలం ప్రేమ ద్వారానే కలుగుతుంది. ఈ ప్రేమే మనిషి అంతర్గత స్వేచ్ఛను ముందుకు నడుపుతుంది. యువకులు ప్రతిరోజు ఎన్నో ఆశలను సాధించుకొంటారు. దాని ద్వారా పెద్ద ఆశలను గమ్యంగా ఏర్పరచుకొంటారు. ఆశ యొక్క పునాది దేవుడు. అది ప్రార్థన ద్వారా లభిస్తుంది. న్యాయం, ప్రేమ లక్షణం బాధలలో దృఢంగా ఉండటం. సమాజంలో ఎవరైనా బాధపడితే వారికి ఓదార్పును ఇవ్వాలి తద్వారా వారికి నూతన ఉత్తేజము కలుగుతుంది. సత్యం, న్యాయం కొరకు బాధలను అంగీకరించే సామర్థ్యం కేవలం మానవత్వానికే ఉంది కావున అందరూ దీన్ని అవలంబించుకోవాలి. దాన్ని ఎంత వరకు మోయగలమో అనేది మన ఆశ మీద ఆధారపడి ఉంటుంది.

**భారతదేశానికి సారూప్యత గల అంశాలు**

భారతీయులంతా ఎప్పుడు క్రొత్త ప్రభుత్వాలు వచ్చినా వారి జీవితాలకు ఏదో మంచి జరగుతుందని గంపెడు ఆశతో ఎదురుచూస్తారు. ఉద్యోగాలు కోసం యువతీ యువకులు కాళ్ళు అరిగేలా తిరుగుతుంటారు. నీటికోసం రైతులు, ఆహారంకోసం పేదవాడు, ఇంకా ఎంతో మంది వివిధ అవసరాలకోసం యేళ్ళ తరబడి ఎదురుచూస్తారు. ఈ ఆశకోసం అన్వేశించే శక్తిని మొత్తాన్ని అందరూ ఏకమై పనిలో ఏకాగ్రతను పెడితే త్వరగా మంచి ఫలితాలు వస్తాయి.

## Deus Caritas Est - God is Love: దేవుని ప్రేమ

### ఉపోద్ఘాతం

సమస్తముకూడ దేవుని ప్రేమలో ఉంది. కాబట్టి మనుషులందరు దేవున్ని ప్రేమించటం ఓ ఆజ్ఞ. మేధాశక్తి, స్వీయబలం దేవుని ప్రేమను గుర్తించడంలేదు కాని మన శక్తి, ధైర్యం, మేధాశక్తి అన్ని దేవుని ప్రేమనుండే వస్తున్నాయి. ప్రతి ఒక్కరు దేవుని ప్రేమను పూర్ణ హృదయంతో తెలుసుకోవాలని తద్వారా మరింత క్రొత్త శక్తిని దేవుని నుండి మనము పొందాలని పోపుగారు కాంక్షిస్తున్నారు.

### సారాంశం

గ్రీకు భాషలో ప్రేమకు మూడు అర్థాలున్నాయి అవి ఫిలియో, ఎరోస్ అగపే. వీటిలో అగపే అన్నింటికన్నా శ్రేష్టమైనది. దానిని దేవుడు తన కుమారుడు క్రీస్తు ద్వారా ఈ లోకానికి ఇచ్చారు. ఆయన జననం, మరణం, పునరుత్థానాలే దీనికి నిదర్శనం. ఈ అనంతమైన ప్రేమ తీతరులకు, సమస్త జనంకోసం ప్రాణాలు సైతం పొగొట్టుకుని తనను తాను పూర్తిగా మరణం వరకు అర్పించుకొన్నారు. అదేవిధంగా మనము కూడా మన సోదరుల పట్ల ఇదే ప్రేమను ప్రదర్శించాలి. పునీత మదర్ తెరిస్సా గారు దీనినే అనుసరించారు. అందుకే ఆమె అంతలా దైవసేవ చేయగలిగారు. మనము ప్రేమను సంఘంలో సాధన చేయాలి అలా ఉండటానికి నిజాయితీ, ధాతృత్వపు పనులు ఎంతో అవసరం. దీని ద్వారా దేవుని ప్రేమ మరింత త్వరగా ప్రపంచానికి వ్యక్తపరచవచ్చు. క్రైస్తవులకు ప్రేమను ఈ లోకంలో పంచడానికి మరింత బాధ్యత ఉంది. ఎందుకంటే మనమంతా శ్రీ సభ బిడ్డలము. మన జీవితాల ద్వారా మాటల ద్వారా, కార్యాల ద్వారా ఆ ప్రేమను ఇతరులకు పంచాలి. అప్పుడు అన్యులు సైతం దేవుని ప్రేమను త్వరగా తెలుసుకొంటారు. దీని ద్వారా న్యాయంగల సమాజం ఏర్పడుతుంది.

శ్రీసభలో క్రీస్తును ప్రగాఢంగా అనుసరించేవారు ఎందరో ఉన్నారు. మరియతల్లి, పునీతులు, పితృపాదులు, సామాన్య క్రైస్తవులు ఇంకా ఎందరో ఉన్నారు. వీరి జీవితాల ద్వారా ఇతరులకు చాలా త్యాగాలు చేసారు. వారి అవసరం కన్నా ఇతరుల అవసరం

తీర్చడంలో ముందున్నారు. వీరిని మనము ఆదర్శంగా తీసుకొని మన జీవితాల ద్వారా దేవుని ప్రేమను మరింతగా విస్తరింపజేయాలి.

**ముగింపు**

కేవలం వారి విశ్వాసము వలన మాత్రమే కాక, వాని చేతల వలన మానవుడు నీతిమంతుడుగా ఎంచబడును" యాకోబు 2:24. మనిషిలో విశ్వాసం, నైతిక జీవితం లేక అహంకార గర్వంలో విర్రవీగుతున్నాడు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది మనిషికి కావలసినన్ని అరచేతితో నొక్కితే అర నిమిషంలో అరంగుళం దూరంలో ఉన్నాయి. మానవ మేధాశక్తితో మానవుడే గొప్ప అని దైవభయం పోతుంది. ఈలాంటి తరుణంలో విశ్రాంత పదహారవ బెనడిక్ట్ పాపుగారు అటు విశ్వాసాన్ని, ఇటు మానవ నైతిక విలువలతో కలిపి తన లేఖల ద్వారా క్రీస్తు ప్రభువు స్థాపించిన సమాజం కోసం ఎంతగానో మనుషులు వారు చేయవలసిన బాధ్యతలు సమాజం ఎదుగుదలకు ఆటంకపరిచే అంశాలు, సమాజ అభివృద్ధికి నూతన మార్గాలు,శాంతి సమాజ ఏర్పాటుకు అవసరమయ్యే వాటిని చక్కగా తెలియజేసారు. నేను చదివిన ఆయన పత్రికలు, సందేశాలతో ఎక్కువగా ప్రపంచాన్ని మొత్తాన్ని ఒక ఇల్లుగా భావించి వ్రాసిన తీరు నన్ను బాగా ఆకట్టుకొంది. ఆయన బాగా ఎక్కువగా కుటుంబానికి, యువతీ యువకులకు ప్రాముఖ్యతను ఇచ్చారు. దీని ద్వారా సమాజం పట్ల ఆయనకు ఎంత ప్రేమ ఉన్నదో తెలుస్తుంది. ఆయన ఏ విషయం మాట్లాడినా అందులో దేవుని విషయాలు లేకుండా అస్సలు మాట్లాడలేరు. ఈ రచనలు ఎవ్వరైనా శ్రద్ధగా చదివితే వారు వాటి ప్రేమలో మునిగి పోవాల్సిందే. మరొక అంశం ఏమిటంటే వ్యక్తిగత స్వేచ్ఛ అన్ని వ్యవస్థలలో కుటుంబంతో, సమాజంలో, విధ్యావిధానంలో, ఉద్యోగాలలో, ఇంకా ఎక్కడైనా చాలా అవసరం అని చక్కగా వర్ణించారు. ప్రియ మిత్రులారా! పాపుగారి లేఖలు ఇంకా వివిధ రచనలు చదివిన తర్వాత నేను నా మాటలలో ఆ లేఖల మొత్తం సారాంశాన్ని ఒక్క మాటలో ఇమిడ్చి చెప్పేదేమనగా "మార్పు అనేది ఎవ్వరో తెచ్చిది కాదు అది నీలో రావాలి. నీలోనే ప్రారంభం కావాలి. ఎవ్వరెన్ని అనుకొన్నా ఏఏ ఆటంకాలు ఎదురొచ్చిన మంచికోసం ఎప్పుడు సత్ప్రవర్తనతో క్రీస్తును ఆదర్శంగా తీసుకొని జీవించాలి.

# 9. ఫ్రాన్సిస్ పాపుగారు - నైతిక పరమైన సాంఘిక విశ్వలేఖలు, పత్రాలు

- బ్రదర్ కచ్చా వెళంగణి రాజు



## ఎ. పరిచయం

### ఫ్రాన్సిస్ పాపుగారి సంక్షిప్త జీవిత చరిత్ర

ఫ్రాన్సిస్ పాపుగారు అసలు పేరు జార్డ్ మరియ భర్గోగ్లియో, ఆయన 17 డిసెంబర్ 1936న బ్యూనస్ ఎయిర్స్, అర్జెంటీనాలో పుట్టారు. ఆయన తల్లిదండ్రులు మరియా జోస్ భర్గోగ్లియో, రెజీనా మరియా సావోర్. ఆయన కెమిస్ట్రీలో డిప్లమా పట్టభద్రుడయ్యారు. కొన్ని సంవత్సరాలు ప్రయోగశాలలో రసాయన శాస్త్రవేత్తగా పని చేశారు. 1955వ సంవత్సరంలో అతను బ్యూనస్ ఎయిర్స్లో చదువును ప్రారంభించారు. మార్చ్ 11,1957వ సంవత్సరంలో సొసైటీ ఆఫ్ జీసస్ సభలో ప్రవేశించి, చిలీలోని శాంటి యాగోకు వెళ్లి అక్కడ మానవీయ శాస్త్రాలను అభ్యసించారు. మార్చ్12, 1960వ సంవత్సరములో తన ప్రారంభ ప్రమాణాలను తీసుకున్నారు. 1960లో ఉపాధ్యాయునిగా పనిచేశారు. శాంటి ఫే మరియు అర్జెంటీనాలోని సాహిత్యం, మనస్తత్వ శాస్త్రం బోధించారు. 1998లో బ్రునోస్ మేత్రాణులుగా నియమింపబడ్డారు. 2001వ సంవత్సరములో కార్డినల్ గా జాన్ పౌలు పాపుగారిచే ఎంపిక చేయబడ్డారు. 28-2-2013 సంవత్సరంలో 16వ బెనడిక్ట్ పాపుగారు రాజీనామా చేసిన తర్వాత ఒక పేపల్ సమావేశం ఏర్పరచి మార్చి13న భర్గోగియను అతని వారసునిగా ఎన్నుకున్నారు. ఆయన పునీత అసిస్సిపురి ఫ్రాన్సిస్ గారి పేరు మీదగా ఫ్రాన్సిస్ అనే పేరును తీసుకున్నారు. ఆయన ముఖ్యముగా వినయము దారిద్ర్యము, సువార్తల సాంప్రదాయ సూత్రాలను

నొక్కిచెప్పారు. ఆయన విలాసవంతమైన అపార్ట్‌మెంట్లను వ్యక్తిగతంగా తిరస్కరించారు. సాధారణ వస్త్రాలు, సాధారణమైన వసతి గృహాలలో నివసించడానికి ఇష్టపడుతున్నారు.

### మునుపటి పదవులు

1973 నుంచి 1979వ సంవస్సరం వరకు అర్జెంటీనా లోని సొసైటీ ఆఫ్ జీసస్ ప్రోవిన్స్ సుపీరియర్‌గా నియమితులయ్యారు.

1992 నుంచి 1997వ సంవస్సరం వరకు బ్యూనస్ ఎయిర్స్ సహాయక బిషప్, ట్యూటీలర్ బిషప్ ఆఫ్ బెకాగా నియమితులు అయ్యారు.

1998 నుంచి 2003 వరకు బిషప్ ఆఫ్ బ్యూనస్, ఆర్చి బిషప్, అర్జెంటీనాలోని తూర్పు విశ్వాసులకు ఆర్డినరీ ఆఫ్ ద కోఆర్డినేటర్ గా ఎన్నుకున్నారు.

2001 నుండి 2003వ సంవస్సరం వరకు శాంన్ బెల్లర్మిన్కు కార్డినల్గా పనిచేశారు. తదుపరి 16వ బెనెడిక్ట్ పాపు గారి రాజీనామా తర్వాత ఫ్రాన్సిస్ పాపుగారుగా నియమితులయ్యారు.

### బి. ఫ్రాన్సిస్ పాపుగారు రాసినటువంటి అధికార పత్రాలు

ఫ్రాన్సిస్ పాపుగారు ఇప్పటి వరకు 10 అధికార పత్రాలను వ్రాసారు. అవి ఏమనగా:

1. Lumen Fidei (లుమెన్ ఫిడెయి–విశ్వాసపు వెలుగు) ఎన్సీక్లికల్, జూన్ 29, 2013వ సంవత్సరంలో ఈ పత్రము వెలుగులోనికి వచ్చింది.
2. Evangelii Gaudium (ఇవాంజెలియి గౌదియుం: సువార్తానందం) నవంబర్ 24, 2013వ సంవత్సరంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.
3. Laudato Si: Praise be to you on the care of our common home ('లౌదాతో సి': ఉమ్మడి కుటుంబం) మే 24, 2015 సంవత్సరంలో దీనిని వెలుగు లోనికి తీసుకొని వచ్చారు.

4. Amoris Laetitia: Love in the family (అమోరిస్ లేతిషియా: కుటుంబంలో ప్రేమానందం) మార్చి 19, 2016 సంవత్సరంలో ఈ అధికారిక పత్రాన్ని ప్రచురించడం జరిగింది.

5. Vultum Dei Quaerere: Women's Contemplative life (ఉల్తుం దేయి క్వారెరే: స్త్రీల ధ్యాన జీవితం). జూలై 22, 2016 సంవత్సరంలో ఈ అధికార పత్రాన్ని వెలుగులోనికి తీసుకుని వచ్చారు.

6. Misericordia et Misera: Mercy and misery at the conclusion of the extraordinary Jubilee of Mercy (కారుణ్యం శాంతి మరియు దయ) నవంబర్ 20, 2016 సంవత్సరంలో దీనిని ప్రజలకు అందుబాటులోనికి తీసుకుని వచ్చారు.

7. Gaudete et Exsultate (గౌదాతే ఎత్ ఎక్సుల్తాతే: Rejoice and be Glad ఆనందపడు మహానంద పడుడు) Call to Holiness in today's World. మార్చి 19, 2018 వ సంవత్సరంలో వెలుగులోనికి తీసుకుని వచ్చారు.

8. Christus Vivit (క్రిస్తూస్ వివిత్: Christ is Alive: సజీవమైన క్రీస్తు) To the young people and to the entire people of God. దీనిని అక్టోబర్ 3 నుంచి 28 వరకు జరిగినటువంటి మేత్రాణుల 5వ సాధారణ సిన్నోడు అసెంబ్లీ కారణముగా ఫ్రాన్సిస్ పాపుగారు యువత పై విశ్వాసంపై, దైవపిలుపుల నిర్ణయం (డెసిర్నమెంట్) పై ఆయన రాసిన పత్రమే ఈ అధికార పత్రము.

9. Guidelines for the protection of children and vulnerable persons: పిల్లల, దివ్యాంగుల సంరక్షించే మార్గ దర్శకాలు, ఫ్రాన్సిస్ పాపుగారి స్వీయ చౌరవ చట్టం.

10. Fratelli Tutti - On Fraternity and Social Friendship, 3 October, 2020: (సాంఘిక సంబంధాలు ఎలా ఉండాలో తెలియజేస్తూ, ప్రస్తుత ప్రపంచంలో ఎదురుకుంటున్న సమస్యలు అనగా కోవిద్–19 ద్వారా ప్రజలు ఎదురుకుంటున్న సాంఘిక పరమైన ఇబ్బందులు ఇక్కట్టులను నూత్నీకరించడానికి

మన సరిహద్దులను ఆదిగమించి ఇతరుల సహోయార్ధం సంబంధాలు ఏర్పారాచుకోవాలని, ప్రభుత్వపు పథకాలను మెరుగుపరచమని ఈ లేఖలో తెలియజేస్తున్నారు.

ఈ విధముగా ఫ్రాన్సిస్ పాపుగారు మావులకు, ప్రపంచానికి, దేవునికి (Man, world and God) సంబంధించిన అనేకరకములైన సమస్యలకు పరిస్కారాలు చూపించే ముఖ్యమైన పది లేఖలుగా వ్రాసారని మనం పేర్కొనవచ్చు.

**సి. చర్చనీయమైన పత్రములు**

1. Lumen Fidei (లుమెన్ ఫిదేయి: విశ్వాసపు వెలుగు) ఎన్సిక్లికల్ జూన్ 29, 2013.
2. Laudato Si: Praise be to the care of our common home (లౌదాతో సి: ఉమ్మడి కుటుంబం) మే 24, 2015.
3. Amoris Laetitia: Love in the Family (అమోరిస్ లేతిషియా; కుటుంబంలో ప్రేమానందం) మార్చి 19, 2016.
4. Misericordia et misera: Mercy and misery at the conclusion of the extraordinary jubilee of Mercy ( కారుణ్యం శాంతి, దయ) నవంబర్ 20, 2016.
5. ఫ్రాన్సిస్ పాపుగారి స్వీయ భావన చర్చ: Guidelines for the protection of children and vulnerable persons (పిల్లలు, దివ్యాంగుల సంరక్షించే మార్గ దర్శకాలు, మార్చి 26, 2019.

ఈ పత్రములను మనం లోతుగా చర్చించడం జరుగుతుంది.

## 1. Lumen Fidei - The Light of Faith: విశ్వాస వెలుగు

### 1.1. పత్రిక యొక్క అర్థం

లుమెన్ ఫిదేయి అను లాటిన్ పదమును ఆంగ్లంలో లైట్ ఆఫ్ ద ఫెయిత్‌గా, తెలుగులో విశ్వాస వెలుగుగా అనువదించవచ్చు. దీనిని ఎమిరుతుస్ 16వ బెనడిక్ట్ పాపుగారిచే ప్రారంభించబడి, ప్రస్తుత ఫ్రాన్సిస్ పాపుగారిచే ముగించబడింది. అందుకే దీనిని నాలుగు చేతులపనిగా అభివర్ణించారు.

ప్రస్తుత కాలంలో సత్య సంక్షోభం కారణంగా సత్యం అంటే కేవలం సాంకేతిక పరిజ్ఞానమేనని లేదా జీవితాలను సులభం చేసేది ఏదైనా సత్యంగా పరిగణిస్తున్నారని, దీనివలన ఆత్మాశ్రయ అనగా వ్యక్తిగత విశ్వాసానికి (Subjective truth of individualism) చోటు ఇస్తున్నామని ఫ్రాన్సిస్ పాపుగారు తెలియచేస్తున్నారు. ఇంకా సమాజంలో నిరంకుశ ఉద్యమాల ద్వారా ఇదే రకమైన సత్యాన్ని చెప్పడం, వారి వాస్తవ జీవితాలను అణిచివేయడం, తద్వారా సమాజంలో సాపేక్షవాదం (సంపూర్ణ సత్యం లేదని భావించేవారు) తద్వారా దేవుని గూర్చి ప్రశ్నించడం జరుగుతుందని కాబట్టి సత్యముతో కూడిన విశ్వాసం ముఖ్యమని ఫ్రాన్సిస్ గారు ఈ లేఖలో తెలియజేస్తూ ఉన్నారు.

## **1.2. Faith and Reason**: విశ్వాసం హేతువు యొక్క సంబంధం

గ్రీకు ప్రపంచంలో మొదటి క్రైస్తవులు సత్యం కోసం వెతకడం, హేతుబద్ధమైనటువంటి జ్ఞానము కోసం తృష్ణపడడం, మనము గమనిస్తాం. ప్రాచీన ప్రపంచంలో తాత్విక సంస్కృతిలో సువార్త సందేశం ప్రజలందరికీ చేరడానికి దారితీసిందని, వీటి మధ్య పరస్పర చర్చను ప్రేరేపిస్తుందని, ఇది దశాబ్దాలుగా కొనసాగుతుందని ప్రస్తావిస్తూ రెండవ జాన్ పౌలు పాపుగారు తెలిపిన సత్యాన్ని గుర్తు చేస్తూ ప్రతి దానిలో కూడా That Ray of Truth (సత్య కిరణం) ప్రతిబింబిస్తుందని దానిని అర్థం చేసుకోవాలని అలాగే క్రీస్తు ప్రేమ కూడా అలాంటిదే కలిగి ఉందని, అది దేవుని అధిక గమనాన్ని కలిగి ఉందని అన్ని వస్తువులు కూడా పారదర్శకత (ట్రాన్స్పరెన్సీ: Transparency) కలిగి ఉందని, అది దేవుని మంచితనాన్ని తెలియ జేస్తుందని, ఇంకా విశ్వాసం అనేది శాస్త్రవేత్తలు దానిని వర్ణించలేని గొప్పతనాన్ని వాస్తవికతను కలిగి ఉందని ఈ లేఖలో పేర్కొన్నారు.

## **1.3. విశ్వాసం, దైవశాస్త్రం**

విశ్వాసము లేకుండా దైవశాస్త్రము ఉండదని, ఇది ప్రయోగాత్మక శాస్త్ర ధోరణిలో కేవలం విశ్వసించడానికి, అర్థం చేసుకోవడం కంటే ఎక్కువ అని, దైవశాస్త్రం అనేది విశ్వాసము యొక్క ప్రక్రియలో భాగమని ఈ లేఖలో తెలియజేస్తున్నారు.

### 1.4. భారతదేశానికి సమయోచితమైన అంశములు

లూమెన్ ఫిదేయి అను ఈ పత్రిక భారత దేశానికి ఎంతో సమయోచితమైనది. ఎందుకంటే మన దేశంలో అనేక మత విశ్వాసాలు, ఆచారాలకు వైవిధ్యత కలిగి ఉంది. మనదేశం సర్వ భౌమ్య, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా, సమానత్వం స్వేచ్ఛను, సోదర భావం కలిగిన దేశంగా, నైతిక, ఆధ్యాత్మిక, అభివృద్ధికి అవసరమయ్యే హక్కులు కలిగి ఉన్నటువంటి దేశం మన భారత దేశం, మరి ఇలాంటి దేశంలో కూడా స్వేచ్ఛ హక్కులను దుర్వినియోగం చేస్తూ, నిరంకుశ పరిపాలన, సాపేక్ష వాదం, మతోన్మాదం మత విశ్వాసాలు మత లౌకిక వాదం అనే వీటి ద్వారా విశ్వాసాలను దెబ్బతీస్తూ ప్రజల విశ్వాసాలను, దానిలో ఉన్న సత్యాన్ని వాస్తవాన్ని మార్చడం జరుగుతుందని, ఇవి అన్ని విశ్వాసం యొక్క సమస్యలను, భారతదేశంలో ఇంకా జరుగుతున్నాయని, సాంకేతిక పరిజ్ఞానం కలిగినది ఏదైనా సత్యమే అని భావిస్తున్నారు. కాబట్టి ఇలాంటి సందర్భాలలో విశ్వాసమును గూర్చిన ఈ లేఖ ఎంతగానో ఉపయోగపడుతుందని పోప్ ఫ్రాన్సిస్ గారు ఈ లేఖలో పేర్కొన్నారు.

## 2. Laudato Si - Praise be to you on the care of our common home: ఉమ్మడి కుటుంబం

### 2.1. పత్రిక పేరు యొక్క అర్థం

'లౌదాతో సి ' అనే లాటిన్ పదమును ఆంగ్లంలో Praise be to you అని, తెలుగులో మీకు స్తోత్రం అని అర్థముంది. care for our common home అని ఉపశీర్షికను ఉమ్మడి కుటుంబం, కుటుంబ సంరక్షణగా అనువదించవచ్చును. ఈ లేఖలో పాపుగారు మనం నివసిస్తున్న విశ్వభవిష్యత్ ఎలా మారుతుందో ప్రస్తావిస్తూ, ఈ భూమిపై నివసిస్తున్న ప్రతి ఒక్కరూ ఏ విధముగా వినియోగవాదాన్ని, పర్యావరణ క్షీణతను, గ్లోబల్ వార్మింగ్ను పెంచుతున్నారో ప్రస్తావిస్తూ, బాధ్యత పూర్వకమైన అభివృద్ధి అవసరమని అందునిమిత్తము ప్రపంచంలోని ప్రజలందరూ ఐక్యమై మార్పు కోసం ప్రపంచ చర్యను తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## 2.2. పత్రికకు దారి తీసిన చారిత్రాత్మక నేపథ్యం

50 సంవత్సరాల క్రితం ప్రపంచం అణు సంక్షోభం బారిన పడింది. అప్పుడు 23వ జాన్ పౌలు పాపుగారు యుద్ధాన్ని తిరస్కరిస్తూ, Peace on Earth: భూమిపై శాంతి అనే పుస్తకమును రాయటం జరిగింది, అలాగే ఇప్పుడు ప్రపంచ పర్యావరణ క్షీణతతో ఉన్నందున భూమిపై నివసిస్తున్న వారందరికీ ఉమ్మడి కుటుంబం గురించి తెలియజేస్తు, సంభాషణకు పిలుపునిచ్చారు. ప్రకృతిని తప్పుగా పరిగణించి, మానవులు ప్రకృతిని దోచుకుంటున్న కారణంగా, దానిని నాశనం చేస్తున్నకారణముగా, పర్యావరణాన్ని ఎక్కువగా వినియోగం చేసుకునే వారిని ఖండిస్తూ పర్యావరణ మార్పుకి పిలుపునిస్తున్నారు. ప్రపంచం, మన జీవితం దేవుడు ఇచ్చిన బహుమానం. కాబట్టి దీనిని వివిధ శక్తుల నుండి రక్షించాలని, దీనిని రక్షించడానికి మనము చేసే ప్రతి చిన్న ప్రయత్నములోనూ, జీవనశైలిలోనూ ఉత్పత్తిలోనూ, వినియోగ నమూనాలలోను, సమాజాలను పరిపాలిస్తున్న శక్తుల నిర్ధారణలోనూ మార్పు రావాలని తద్వారా మనము ప్రకృతికి బహిర్గతము (Openess) అవుతామని ఫ్రాన్సిస్ పాపుగారు ఈ లేఖలో తెలియజేస్తున్నారు.

## 2.3. పత్రికలోని ఉమ్మడి కుటుంబానికి ఏమి జరుగుతుంది?

### 2.3.1. కాలుష్యం

వాతావరణం కాలుష్య కారకాలకు గురికావడంవలన ప్రజలు అనారోగ్యానికి గురికావడం, ముఖ్యముగా మిలియన్ల ప్రజలు అకాల మరణాలకు కారణం అవుతున్నారు అని తెలియజేస్తూన్నారు. ఉదాహరణకు, వంట గదులలో ఉపయోగించే ఇంధనము నుండి పొగను పీల్చడం, రవాణా పారిశ్రామిక పొగను పీల్చడం, నేల నీటి ఆమ్ల కరణకు దోహదపడే పదార్థాల నుండి కాలుష్యం కలుగుతుందని, ఎరువులు, పురుగుల మందులు, శిలీంద్ర నాశకాలు, కలుపు సంహారకాలు నుండి కాలుష్యము కలుగుతుందని ఈ లేఖలో పేర్కొన్నారు.

### 2.3.2. వాతావరణంలోని మార్పులు

ప్రాంతాలలో ఉన్న ప్రమాదకరమైన వ్యర్థాలు ముఖ్యముగా బయోడిగ్రేడబుల్, అత్యంత విషపూరితమైన రేడియో ధార్మికత, ఇంజక్షన్లు, గృహము వ్యాపారము

నుండి, నిర్మాణము నుండి, ప్రదేశాల నుండి, క్లినిక్, ఎలక్ట్రానిక్, పారిశ్రామిక వనరుల నుండి, భూమి నుండి, మన ఇండ్ల నుండి, వ్యవసాయ ప్రాంతాలలో ఉపయోగించే పారిశ్రామిక వ్యర్థాలనుండి, కాలుష్యం వెలువడి వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయని ఫ్రాన్సిస్ పోపుగారు ఈ లేఖలో తెలియజేస్తున్నారు.

### 2.3.3. నీటి సమస్య

నీటి సమస్య అనేది మానవ జీవితానికి భూ సంబంధమైన వాటికి జల పర్యావరణ వ్యవస్థలకు, ఆరోగ్య సంరక్షణకు, వ్యవసాయానికి, పరిశ్రమలకు, నీటి వనరులు అవసరం, వీటిపై ఆధారపడుతున్న పెద్ద నగరాలు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఉదాహరణకు ఆఫ్రికా, ముఖ్యముగా పేదలకు లభించే నీటి నాణ్యత వలన, అసురక్షితమైన నీరు వలన, సూక్ష్మజీవులు పెరిగి, నీటి సంబంధిత వ్యాధులు, విరోచనాలు, కలరా, సరిపోనీ పారిశుద్ధత వలన కలిగిన వ్యాధుల వలన, చాలా మంది మరణిస్తున్నారని, ఇంకా వ్యవసాయం పరిశ్రమల కాలుష్యం వలన, భూగర్భ జలాలు వనరులు ముప్పు పొందుతున్నాయని, నీటి వనరులను ప్రపంచీకరణ చేస్తూ డబ్బును చేసుకుంటున్నారని తెలియజేస్తూన్నారు.

### 2.3.4. ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య వ్యవస్థ ఉత్పత్తి?

ఆర్థిక వాణిజ్య వ్యవస్థల ద్వారా భూ వనరులను కొల్లగొడుతున్నారు. అడవులు అటవీ ప్రాంతాలు నష్టం భవిష్యత్తులో జాతులకు నష్టం కలిగిస్తుంది. ఆహారం వ్యాధి, ఇతర ఉపయోగకరమైన ఔషధాలను కోల్పోతాము. కాబట్టి వీటి ద్వారా వచ్చేటటువంటి సమస్యలను, వాతావరణ సమస్యలను (అమోరిస్ లెతీషియా.అనే లాటిన్ పదము ఆంగ్లంలో Joy of the love గా, తెలుగులో కుటుంబంలో ప్రేమ లేక ప్రేమానందముగా అనువదించవచ్చు. ఇది 2015 సంవత్సరంలో కుటుంబములపై జరిగిన నోడ్స్ అనుసరిస్తూ వివాహము, కుటుంబ జీవితానికి సంబంధించిన అనేక అంశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా కుటుంబాలు ఎదుర్కొంటున్న సమకాలీన సవాళ్లు గురించి పత్రములో తెలియజేస్తున్నారు. ఇందులో పోపుల పత్రాలను, బోధనలను, మార్టిన్ లూథర్ కింగ్ వంటి ముఖ్యమైన వ్యక్తుల

బోధనలను, ఫ్రాన్సిస్ పాపుగారి సొంత రచనలను జోడీకరించి ప్రజలకు అందించడం జరిగింది.

### 2.4.1. పత్రికకు దారితీసిన చారిత్రాత్మక నేపథ్యం

ఈ పత్రికను రాయటానికి గల కారణం, ఫ్రాన్సిస్ పాపుగారు, నేటి ప్రపంచంలో కుటుంబ పరిస్థితులను పరిశోధించారు. వివాహము, కుటుంబము యొక్క ప్రాధాన్యతను గుర్తిస్తూ అందులో విశాలమైన వినూత్నీకరణ, అవగాహన అవసరమని తెలియజేస్తున్నారు. కుటుంబ జీవనంలో ఎదురయ్యే అసంఖ్యాక, సంక్లిష్ట సమస్యలు శ్రీసభ ప్రబోధన ప్రక్రియలో ఒక నూతన ఆలోచనా ధోరణి వైపు నడిపించాలి. ముఖ్యముగా ఈ సమస్యల వలలో చిక్కుకున్న కుటుంబాలను విమోచించి, సరైన మార్గంలో నడిపించడానికి, సంబంధించిన సిద్ధాంతాలను, నైతిక, ఆధ్యాత్మిక, సువార్త పరమైన పరిష్కారాలను ఇవ్వవలసిన బాధ్యత ఉంది. కాబట్టి ఈ పరిస్థితులలో ఈ పత్రిక అందించడం జరిగింది. పత్రికలోని ముఖ్య విషయాలు.

### 2.4.2 ప్రస్తుత కుటుంబ వాస్తవాలు

ఈనాటి సమాజంలో మానవ జీవితంలోని మార్పులు, సమాజంలో మార్పులు జీవితాలపై ప్రభావం చూపుతున్నాయి. కొన్ని దశాబ్దాల క్రితం స్పానిష్ పీఠాధిపతులు అందరూ కలిసి ఒక తీర్మానం చేశారు.

అందులో కుటుంబ జీవితాన్ని ఆస్వాదించే వారికి సమానమైన స్వేచ్ఛ ఉండాలి అనగా వారి విధులను బాధ్యతలను జీవితాన్ని, పనులను సక్రమంగా నిర్వర్తించాలి. స్వేచ్ఛ ద్వారా అసహనం, ద్వేషం, శత్రుత్వం, అహంభావం, అహంకారం. పెరుగుతున్నాయి. ఈనాడు అనేక దేశాలలో వివాహాలూ కొరవడుతున్నాయి. ఎక్కువ మంది స్త్రీలు పురుషులు ఒంటరిగా జీవించడానికి, సహజీవనం చేయడానికి మొగ్గుచూపుతున్నారు. యువకులు వివాహం అంటే భయపడుతున్నారు కారణం (1) తల్లిదండ్రుల ప్రేమ వారిలో కొరవడడం, ఎప్పుడూ గొడవలు పెరగడం వలన, ప్రేమకలిగి జీవించలేక పోతున్నారని పోపుగారు తెలియజేస్తున్నారు (2) ఆర్థిక సమస్యలు, ఆర్థిక సమస్యల వలన వివాహ జీవితానికి వెనుక అడుగులు వేస్తున్నారు.

నేను ఇంకా చదువుకోవాలి అని గడిపేస్తున్నారు. (3) అవగాహనలేక బ్రతుకుతున్నారు. మరి కొందరు వివాహం అంటేనే విరక్తి చెందుతున్నారు. (4) జనాభా సంఖ్య: దేశ జనాభా గణాంకాలు, పిల్లల జననం ప్రణాళిక బద్ధంగా జరగాలని జనాభా సంఖ్యను తగ్గించాలని, సమాజం ఒత్తిడి వలన ఎంతో మంది వెనుకంజ వేస్తున్నారు. (5) తల్లిదండ్రులు పిల్లలను గాలికి వదిలి వేయడం; మా బాధ్యత జననం ఇవ్వడం మాత్రమే అన్నట్లుగా జీవిస్తున్నారు. వృద్ధులనూ పట్టించుకోవడం లేదు. వారిని భూమికి, కుటుంబానికి భారముగా భావిస్తున్నారు. ప్రేమానురాగాలు లేకుండా పోతున్నాయి. భావోద్వేగాలకు గురి అవుతున్నారు. ఇల్లు లేకపోవడం; అన్యోన్యంగా, సక్రమంగా పిల్లలను నడిపించడానికి జీవించడానికి ఇల్లు అవసరం. కాగా పేదరికం, వివాహేతర సంబంధాలు వలన కలిగిన పిల్లలు ఉండటం, తల్లి తండ్రి మాత్రమే ఉన్నవారు, వీధి బాలలు, బాల బాలికలు వీధుల్లో తిరగడం, తద్వారా లైంగిక దాడులు జరగడం, ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతున్నాయనే వాస్తవాలను పోప్ ఫ్రాన్సిస్‌గారు ఈ లేఖ ద్వారా తెలియజేస్తున్నారు.

### 2.4.3. కుటుంబాలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు

పిల్లల్ని పెంచి ప్రయోజకుల్ని చేయలేకపోవడం మత్తు పదార్థాలు, మారక ద్రవ్యాల ప్రభావం, వివాహ జీవితం సమాజానికి గౌరవనీయం అని గమనించకపోవడం, ఆసహజ ప్రకృతి విరుద్ధ సంబంధాలు కలిగి ఉండటం, స్త్రీలకు తగిన గౌరవం ఇవ్వలేకపోవడం కుటుంబంలో పెద్దదిక్కు అనగా తండ్రి లేకపోవడం ఇలా అనేక సమస్యలు కుటుంబాలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలుగా పరిశుద్ధ పోపుగారు ఈ లేఖలో తెలియజేయడం జరుగుతున్నది.

### 2.4.4. శ్రీసభ అధికార పత్రాలలో కుటుంబం

ద్వితీయ వాటికన్ మహాసభ అధికార పత్రమైనా "ఆధునిక ప్రపంచంలో శ్రీ సభ" అనే పత్రము వివాహబంధం యొక్క పవిత్రతను, ఔన్నత్యాన్ని వివరిస్తూ, బహుభార్యత్వం స్వేచ్ఛ, శృంగారం, దుష్టసంప్రదాయాలు వివాహ వ్యవస్థకి గొడ్డలి పెడుతున్నాయని, దాంపత్య జీవితంలో స్వార్థపరత్వం, గర్భనిరోధక పద్ధతులు, చట్టవిరుద్ధమైన కుటుంబనియంత్రణ వంటివి దాంపత్య బంధాన్ని మంటగలుపుతున్నాయని, ఇలా ఎన్ని సమస్యలు వచ్చినా వివాహబంధం

చెక్కుచెదరకుండా పటిష్టంగానే ఉందని, కారణం నైతిక నిబద్ధత అని తెలియజేస్తూ, దీని వలన మానవులు సామాజిక పరిణామాలు సృష్టించే సంక్షోభాలను సమర్థవంతముగా ఎదుర్కొంటూ, కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని అని తెలియజేస్తున్నారు.

## 2.4.5. ప్రేమలోని లైంగిక కోణం

దేవుడే లైంగికతను సృష్టించాడు. ఇది ఒక అద్భుతం. దీనిని తరతరాలవారు అనుభవిస్తున్నారు. ఇది సక్రమంగా సాగాలంటే అమూల్యమైన లైంగికత దిగజారకుండా చూడాలి. సృష్టి కొనసాగింపుకు లైంగికత అవసరము. కాబట్టి దీనిని చిన్నచూపు చూడవద్దు అని, ప్రతి మనిషి కూడా తన సంబంధాలతో పరిపూర్ణత, సంపూర్ణత పరిపక్వత, క్రమశిక్షణ, నిలకడ కలిగిన సరైన విలువలను తెలుసుకోవడానికి కృషి చేయాలని లైంగికత అనగా ఏవో కొన్ని కోరికలు తీర్చుకునే క్రియ ప్రక్రియ కాదని, అది ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే ప్రేమ అని తెలియజేస్తూ, ఇది లైంగికంగా కనిపించినా, ఇది దేహవిలువను, దేవుని వరము యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది అని ఈ లేఖలో తెలియజేస్తున్నారు,

## 2.4.6. హింసా బలత్కారం

లైంగికతలో ఉన్న మంచిని ఆధారముగా చేసుకొని చాలామంది చాలాసార్లు ఇది అనారోగ్యకరంగా మృగత్వం కలిగినదిగా మారుతుందని, ఇది మనిషి స్వార్థ కోరికలు తీర్చుకోవడానికే దారితీస్తుందని, ప్రస్తుతం ప్రపంచంలో వాడుకుని వదిలే అనే మనస్తత్వం లైంగికతను పాడుచేస్తుందని, లైంగిక కోరిక తీర్చుకోవడానికి, మనిషిని ఒక వస్తువుగా చూస్తున్నారు, తదుపరి తిరస్కరిస్తున్నారు. ఇంకా లైంగికతలలో ఉన్న పూర్తి అర్థాన్ని తెలుసుకొనక ఒకరిపై ఒకరు ఆధిపత్యం చలాయించే బంధాన్ని దుర్వినియోగ పరచడం, లైంగిక ఇబ్బందులు, మానభంగం, బలత్కారం మానవ విలువలను ప్రక్కనపెట్టి క్షణిక ఆనందం కోసం పాకులాడడం, కొన్నిసార్లు వివాహంలోనే లైంగికత జరుగుతున్నాయని తెలియజేస్తూ, భార్య సమ్మతి లేదా భర్త సమ్మతి లేకుండా కలవడం నిజమైన ప్రేమ కాదని అది భార్యభర్తల మధ్య ఉన్న విలువలను దెబ్బతీస్తాయని తెలియజేస్తున్నారు.

## 2.4.7. ప్రేమ, గర్భధారణ

గర్భధారణ చాలా కష్టమైన కాలం, కాని అది అద్భుతమైన కాలం, ఎందుకు అంటే స్త్రీ జీవనాన్ని భూమి పైకి తీసుకురావడానికి దేవునితో జత కలుస్తుంది. స్త్రీ శరీరతత్వం ఫలభరితమైన శక్తిని కలిగి ఉంటుంది. కనుక తన భర్తతో ప్రేమలో ఏకమై సృష్టించే ప్రక్రియలో దేవునితో మమేకమవుతుంది. గర్భము ధరించిన ప్రతి మహిళ కూడా పుట్టబోయే బిడ్డ కోసం తొమ్మిది నెలలు కలలు కంటుంది. కాబట్టి ఈ కలల ప్రపంచము నుండి భార్య భర్తలను విడదీస్తే, పిల్లలు ప్రేమను పొందలేరు. ఈనాటి కాలంలో శాస్త్ర పరిజ్ఞానం ద్వారా పుట్టబోయే బిడ్డ మగబిడ్డ ఆడబిడ్డ లేదా నలుపు రంగా లేదా తెలుపు రంగా, రోగంతో పుడతాడా లేదా ఏ కాలంలో ఏ రోగం అని వైద్యులు పరిశీలించి తెలుపుతున్నారు. కానీ బిడ్డ జన్మకు కారకులైన దైవానికే, వైద్యునికే – ఎక్కువగా. తెలుసు. ఎందుకంటే దేవుడే సర్వమునకు మూలం. మరి మనం చేయవలసినదిమాత్రం: మంచి బిడ్డను ఇవ్వమని దేవునికి ప్రార్థన చేయడం. మీరు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండండి, మాతృత్వపు సంతోషము ద్వారా ఇతర విషయాలు దూరము కాకుండా చూసుకోండి. మీ శిశువు మీ సంతోషానికి కారణం అవ్వాలి అని ఫ్రాన్సిస్ పాపుగారు ఈ లేఖలో తెలియజేస్తున్నారు.

## 2.5. భారతదేశానికి సమయోచితమైన అంశము

ప్రేమానందం–కుటుంబ బాంధవ్య అనుబంధం అనే ఈ పత్రిక సాక్షాత్తు భారతదేశంలో జరుగుతున్న కుటుంబపరమైన సమస్యలు అధ్యయనం చేసి పత్రిక రాసినట్లు అనిపిస్తుంది. ఈ పత్రికలో మనం చాలా విషయాలను చూస్తాం. భారతదేశంలో ప్రస్తుత సమాజంలో కుటుంబ విలువలు మారుతున్నాయి. అప్యాయత,అనురాగాలు సన్నగిల్లుతున్నాయి. పరస్పర అవగాహన, అంగీకారం చేజారిపోతున్నాయి. ఇవి అన్నీ కూడా నేటి పరిస్థితులు, మరి పోపుగారు కుటుంబ జీవితాన్ని అన్ని క్లిష్టమైన కోణాలలో పరిశీలించి, ఎన్నో సమస్యలు కలిగిన ప్రపంచానికి ముఖ్యంగా భారతదేశానికి ఈ పత్రికను వ్రాసారు అని చెప్పుకోవడంలోను, చాలా ఉపయోగపడుతుంది, సమయోచితమైనది అని చెప్పుకోవడంలో సందేహం లేదు.

## 4. Misericordia Et Misera - Mercy and Misery at the conclusion of the extraordinary Jubilee of Mercy: కారుణ్యం శాంతి, దయ

### 4.1. పత్రిక పేరు యొక్క అర్థము

మిసెరికోర్డియ అనే లాటిన్ పదమును ఆంగ్లములో Mercy, Merciful, to pity అని, తెలుగులో కరుణ, దయ జాలి అని, misera అనగా ఆంగ్లములో Sad, the miserable అని, దీనిని తెలుగులో బాధాకరమైనదిగా, దుఃఖకరమైనదిగా అనువదించవచ్చు. అసాధారణమైన జూబ్లీ వేడుకలను ముగియనున్న సమయములో, ఫ్రాన్సిస్ పాపుగారు ఈ లేఖను జారీ చేయడం జరిగింది. ఈ Mercy and misery అనే అంశమును వ్యక్తీకరిస్తూ, సువార్త సన్నివేశాలను వివరించడానికి ఉపయోగిస్తూ, ముఖ్యముగా వ్యభిచారంన పట్టుబడిన స్త్రీని రాళ్లతో కొట్టాలి అనుకున్నారు కానీ యేసు ఆమెను క్షమించారని దయచూపారని, దీనిని ఆధారంగా చేసుకుని ఫ్రాన్సిస్ పోపుగారు దయ, క్షమ, మన్నింపు అనే అంశాల గురించి తెలియజేస్తు, మనము కూడ దయ క్షమ మన్నింపులను ఇతరులపై ప్రదర్శించాలని ఈ పత్రికలో తెలియజేస్తున్నారు.

### 4.2. పత్రికకు దారితీసిన చారిత్రాత్మక నేపథ్యం

The year of mercy అనగా డిసెంబర్ 8, 2015, నిష్కళంకమాత పండుగ (Immaculate conception) నుండి 20 నవంబర్ 2016 మధ్యకాలాన్ని, రోమన్ క్యాథలిక్ ప్రార్ధన కాలంగా పరిగణించారు, ఎందుకంటే, మునుపటి జూబ్లీ వలె శ్రీసభ దేవుని మన్నింపును ఆధారంగా చేసుకుని మన పాపాలు పరిహారం కోసం, దేవుని క్షమాభిక్షను, దయను పొందే కాలంగా గుర్తించారు. కాబట్టే అసాధారణమైన జూబ్లీ ఆఫ్ మెర్సీ ముగింపుపై వెలుగును ఇవ్వడానికి, ప్రజలకు తెలియజేయడానికి, భవిష్యత్తులో ఇదే మార్గాన్ని అనుసరించమని తెలియజేస్తూ, మన సమాజాలలో దీనిని జరుపుకోవడం, జీవించడం కొనసాగాలని, శ్రీసభ దీనిఉనికి కలిగి ఉండాలని, దీనిద్వారా సువార్త యొక్క లోతైన సత్యాలు స్పష్టంగా కనిపిస్తాయని, ప్రతీది కూడ ఆయన దయలో తెలుస్తుందని, తండ్రి ప్రేమలో ప్రతిదీ కూడా పరిష్కరించబడుతుందని తెలియజేయడానికి ఫ్రాన్సిస్ పాపుగారు ఈ పత్రికను రాయడం జరిగింది.

## 4.3. పత్రికలోని ముఖ్య విషయాలు

### 4.3.1. కుటుంబాలు ప్రేమానందొ

ఫ్రాన్సిస్ పాపుగారు ప్రేమానందం (Amoris Laetitia) లో చెప్పిన అంశమును మరల నొక్కివక్కానిస్తూ కుటుంబంలో విచక్షణ (6606/11414 యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రస్తావిస్తూ, ప్రతి ఒక్కరు కూడా కష్టాలు బాధలు అనే చరిత్రను కలిగి ఉంటామని, దానిని దృష్టిలో ఉంచుకొని మన జీవితం, దాని ఆనందాలు, సంతోషాలు దేవుని దయగల చూపుల క్రింద జరిగే ప్రక్రియని, మరి మన కుటుంబాలలో సోదరీ సోదరులు విచార బాధల సమయాల్లో క్షమ, ఓదార్పు, వివేచన, ఆప్యాయత, పరస్పర మద్దతు అందించే దయను మనము వ్యక్తపరచాలి. ముఖ్యముగా గురువులు వారి ఆధ్యాత్మికతలో జాగ్రత్తగా, లోతైన వివేచనమును కలిగి ఉండాలని, తద్వారా మనము దేవుని బిడ్డలుగా గుర్తిస్తామని ఈ లేఖలో తెలియజేస్తున్నారు.

### 4.3.2. బాధపడుతున్న వారికి సహాయ చర్యలు

చాలా మంది ప్రజలు ఆకలి దప్పికలతో బాధపడుతున్నారు. అనేక మంది ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఆహారం, నీరు, నీడ, కూడు, గూడు, గుడ్డ, శాంతి కోసం ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇంకా జైలు బారిన పడిన వారు మానవతా జీవితాన్ని కోల్పోతున్నారని ముఖ్యముగా సాంఘిక భావాన్ని, ఇతరుల కొరకు తీసుకునే బాధ్యత తగ్గిపోతుందని తెలియజేస్తూ, ఇది మానవ జీవితపు గౌరవాన్ని ఉల్లంఘిస్తూ, దానిని గుర్తించడానికి అడ్డుగా నిలుస్తుందని తెలియజేస్తూ (Creativity of Mercy) దయ అనే శక్తిని ఉత్పత్తి చేయవలసిన సమయం ఆసన్నమైందని, దేవుని వరములు ఫలములు నూతనముగా అర్థవంతంగా తీసుకురావడానికి పిలుపునిచ్చారు.

### 4.3.3. అబార్షన్ (గర్భస్రావం)

అబార్షన్ అనేది పాపం. ఇది రక్షణలోని జీవికి, పిండానికి ముగింపు పలుకుతుంది. కాబట్టి ఆ దేవుని దయ అలాంటి వారికి చేరువ అవ్వాలని ముఖ్యముగా వైద్యులు ఇలాంటి దయకలిగిన హృదయాన్ని ప్రదర్శించాలని ప్రస్తావిస్తూ గురువులు

కూడా ఇలాంటి వారికి మార్గదర్శిగా మద్దతుగా, ఓదార్పు నిచ్చే ఎటువంటి వారిగా ఉండాలని తెలియజేస్తున్నారు.

## 4.4. భారతదేశానికి సమయోచితమైన అంశములు

ఈ పత్రిక భారతదేశానికి చాలా ఉపయోగకరమైనది. ఎందుకంటే భారతదేశంలో చాలా కుటుంబాలు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థను తగ్గుతూ, అతి చిన్న కుటుంబాలు అనేవి పెరుగుతున్నాయి. దీని కారణముగా కుటుంబాలలో సంభాషణ సంబంధాలు వివేచనతో కూడిన ఆలోచనలు అన్నీ కూడా తగ్గుతున్నాయి. సరైన అవగాహన లేకుండా కష్టాలతో జీవనం సాగిస్తున్నారు. భారతదేశంలో ఆహారం లేకుండా బ్రతుకుతున్నారు. అనేక కోట్లాది మంది పోషకాహారలోపంతో ఉన్నారు. ఒక రోజుకు ఏడు వేలకు పైగా భారతదేశంలో ఆకలితో మరణిస్తున్నారు. మిలియన్ల మంది ప్రజలు నిరాశలో ఉన్నారు. అనేక కుటుంబాలకు మంచి గృహాలు లేవు. 73 మిలియన్ల అబార్షన్లను భారతదేశంలో జరుగుతున్నాయని స్టాటస్టిక్స్ తెలియజేస్తున్నాయి. ఈ విధముగా చాలా ఆహార సమస్యలు, నీరుసమస్యలు బిడ్డలసమస్యలు ఇండ్లసమస్యలు భారతదేశంలో ఉన్నాయి. మరి ఇలాంటి సందర్భాలలో పరిస్థితులలో దయ, కనికరము చూపిస్తూ వారికి సహాయం చేయాలని ప్రస్తావిస్తూన్న ఈ పత్రిక, భారత దేశానికి ఎంతో అవసరం ఎంతో సమయోచితమైనదని చెప్పుకోవడంలో సందేహములేదు.

# 5. Mottu Proprio - Guidelines for the protection of children and vulnerable persons: పిల్లలు, దివ్యాంగులను సంరక్షించే మార్గదర్శకాలు

## 5.1. పత్రిక యొక్క అర్థం

Mottu Proprio అను లాటిను పదమునకు ఆంగ్లములో of one's own accord అని అర్థము, దీనిని తెలుగులో ఇతరుల సలహాలు లేకుండా పాపుగారు జారీ చేసిన కొన్ని పత్రాలు అని తర్జుమా చేయవచ్చు. ఈ పత్రము ఫ్రాన్సిస్ పాపుగారు తన సొంత ప్రేరణతో తీసుకున్న అధికారిక చర్యను వివరిస్తుంది. ఈ పత్రము చిన్నార్లు దుర్భలమైన వ్యక్తుల రక్షణపై అనగా పిల్లలను, దివ్యాంగుల సంరక్షణ నిమిత్తమై వ్రాయబడినది. ఇది లైంగిక వేధింపుల ఆరోపణలను నివేదించడానికి, అవసరమైన క్రొత్త శాసనాన్ని జారీ చేశారు.

## 5.2. పత్రికకు దారితీసిన చారిత్రాత్మక నేపథ్యం

పిల్లలను, దివ్యాంగుల సంరక్షణ అనే Mottu Proprio లేఖను 7వ ఇన్నోసెంట్ పాపుగారు 1484వ సంవత్సరంలో జారీ చేయడం జరిగింది. ఇది ఒక సాధారణ Papal Rescript రూపంలో కొనసాగుతుంది. అనగా పోప్ లేదా రోమన్ క్యూరియా వ్రాతపూర్వకంగా వ్యక్తుల ప్రశ్నలకు లేదా పిటిషన్లకు ప్రతిస్పందన ఇది. దీనిని మైనర్ ప్రోప్రియోగా కూడా పిలువబడుతుంది. ఈ శాసనం జూన్ నుండి అమల్లోకి వస్తుంది. ఈ లేఖ వాటికన్ నగర అధికారులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్నా ధర్మవేత్తలకు వ్రాస్తూ లైంగిక వేధింపుల ఆరోపణలు వెంటనే అధికారులకు నివేదించాలని తెలియజేశారు. మైనర్లపై వేధింపులు, రక్షణను పరిష్కరించడానికి ఫిబ్రవరిలో వాటికన్లో సమావేశమైన చర్చి నాయకుల అంతర్జాతీయ సమావేశం తర్వాత రోమన్ క్యాథలిక్ మిషనరీలో కదలించిన లైంగిక వేధింపుల కుంభకోణాలకు ప్రతిస్పందిస్తూ, స్థాపించిన నియమావళి Mottu Proprio.

## 5.3. పత్రిక యొక్క ముఖ్య సారాంశం

చిన్నారుల, బలహీన వ్యక్తుల రక్షణ అనేది సువార్త సందేశాలలో అంతర్భాగం. మరి దీనిని చర్చి, దాని సభ్యులందరూ ప్రపంచవ్యాప్తంగా ప్రకటించడానికి పిలువబడ్డారు. వాస్తవానికి బలహీనమైన వారిని రక్షణలేని వారి సంరక్షణను మనకి అప్పగించారు. మత్తయ్య 18:5 ఎవరైతే నా పేరు మీద ఇలాంటి బిడ్డలను స్వీకరిస్తారో వారు నన్ను స్వీకరిస్తారు. కాబట్టి మైనర్లను వారికి హాని కలిగించే వ్యక్తులను రక్షించడం, వారి ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం అవసరం. అందువలన మైనర్లకు హానికలిగించే వ్యక్తుల దుర్వినియోగన్ని నిరోధించడానికి, నియంత్రించడానికి చట్టాన్ని బలోపేతం చేయాలని కోరారు. దీని నిమిత్తం ఫ్రాన్సిస్ పోపుగారు కొన్ని నియమాలను వివరించారు.

1. మొదటిగా శారీరక లేదా మానసిక హింస, దుర్వినియోగం, పరిత్యాగం, నిర్లక్ష్యం దోపిడీని నిరోధించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

2. రెండవదిగా మైనర్లకు లేదా హాని కలిగించే వ్యక్తులపై దుర్వినియోగం చేసిన అన్ని సందర్భాల్లోనూ చట్టప్రకారం సమర్థవంతముగా విచారణ చేయాలి.

3. దోపిడీ, లైంగికవేధింపులు లేదా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పట్టించుకోవడం, వారి కుటుంబాలకు అండగా ఉండటం అనే హక్కులను గుర్తింపబడుతుంది.

4. బాధితులకు, వారి కుటుంబాలకు తగిన మత సంబంధమైన సంరక్షణ అలాగే తగినంత ఆధ్యాత్మిక, వైద్య, మానసిక, చట్టపరమైన మద్దతు ఇవ్వబడుతుంది.

5. నేరము చేసిన వారికి న్యాయమైన, నిష్పాక్షిక విచారణ హామీ ఇస్తూ చట్టపరమైన శిక్షను అమలు చేయాలి.

6. మైనర్ లేదా హాని కలిగించే వ్యక్తులు, దుర్వినియోగం చేసినందుకు వారిని దోషులుగా నిర్ధారించబడినట్లు అయితే వారిని విధుల నుండి తొలగిస్తారు. అదే విధముగా వారి సామాజిక మానసిక ఆధ్యాత్మిక తగిన మద్దతు ఇస్తారు.

7. తప్పుగా ఆరోపణలు ఎదుర్కొన్న వారి మంచి పేరును పునరావాసము చేయడానికి సాధ్యమయ్యే ప్రతిదీ జరుగుతుంది.

8. మైనర్, హాని కావించబడిన స్థానిక వ్యక్తుల రక్షణార్థం, తగిన శిక్షణ ఇవ్వబడుతుందని ఫ్రాన్సిస్ పాపుగారు ఈ లేఖలో పేర్కొన్నారు.

## 5.4. భారతదేశానికి సమయోచితమైన అంశములు

20–21వ శతాబ్దంలో సన్యాసులు పిల్లలపై చేసిన లైంగిక వేధింపుల కేసులో అనేక ఆరోపణలు ఉన్నాయి. వేధింపులకు గురి అయిన వారిలో ఎక్కువగా అబ్బాయిలు బాలికలు కూడా ఉన్నారు. కొందరు 14 సంవత్సరాల వయసులో ఉన్నారు. 2001 నుండి 2010 వరకు సుమారు 300 మంది గురువులు పాల్గొన్న లైంగిక వేధింపుల కేసులు పరిశీలించారు. 2014లో 3,420 మంది మైనర్లపై దుర్వినియోగ కేసులను విచారించారు. అందులో 884 మందిని వారి విధుల నుండి తొలగించారు. వేధింపుల కేసులు అత్యధికంగా నమోదైన దేశం అమెరికా. 13 మే 2019 లో లైంగిక వేధింపుల కేసులు 2000 పైగా ఉన్నాయని పరిశుద్ధ పోపుగారు అంగీకరించారు. అందులో ముఖ్యంగా భారత దేశంలో కూడా ఇలాంటి

లైంగిక వేధింపుల కేసులుచోటు చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా 2002లో 1. మాథ్యూస్ భారత దేశంలో మొట్టమొదటిగా క్యాథలిక్ చర్చిలో లైంగిక వేధింపుల కేసుల గురించి బహిర్గతంగా మాట్లాడారు. 2014లో కొకన్ రాజు, కేరళ త్రిసూర్ 19 ఏండ్ల అమ్మాయిని రేప్ చేసాడు అన్న ఆరోపణలపై అరెస్టు చేశారు. ఆయన కనీసం మూడుసార్లు అనేక సందర్భాలలో చిన్నారిపై అత్యాచారం చేశారు. 2017 లో కన్నూర్ లోని ఒక గురువు 15 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశారని, ఒక బిడ్డకు జన్మనిచ్చారని, శిశువు తల్లి అనుమతి లేకుండా అనాథాశ్రమంలో చేర్చారని సమాచారం. 2018లో బిషప్ ఫ్రాంక ములకల్ను సెప్టెంబర్ 21న కేరళ పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై ఫిర్యాదు చేసిన సన్యాసిని 2014–2016 మధ్య కాలములో పలు సందర్భాలలో రహస్యముగా లైంగిక సంబంధం కలిగి ఉన్నారని ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారు. ఈ విధముగా భారతదేశంలో గురువులు, ఇతర వ్యక్తులు చేసిన లైంగిక వేధింపుల కేసులు చాలా ఉన్నాయి. మరి ఇలాంటి సందర్భాలలో ఈ పత్రం భారతదేశానికి చాలా సమయోచితమైనది నా భావన.

**ముగింపు**

లోకమునకు వెలుగు నేనే, నన్ను అనుసరించివాడు అంధకారమున నడువక జీవపు వెలుగు పొందును (యోహాను 8:13). దేవుడు ప్రపంచాన్ని ఎంతగానో ప్రేమించారు (యోహాను 18:12). దేవుడు తాను ప్రేమించే ఈ ప్రపంచము వెలుగులో కాకుండా చీకటిలో మగ్గుతున్నారు.

కాలం మారింది పరిస్థితులు మారాయి. ఆశలు ఆలోచనలు అంతిమ లక్ష్యం మారాయి. జీవిత ప్రయాణం వేగవంతం అయ్యింది. అతివేగం ప్రమాదకరం అను నానుడి తన రుచిని కోల్పోతుంది. వైజ్ఞానిక పురోగమనంతో జీవితం ఓ యంత్రంగా మారుతుంది. వ్యక్తులు చూపించవలసిన గౌరవం ఇవ్వవలసిన విలువలు వస్తువులుగా మారిపోతున్నాయి. పడితే లేవనెత్తే సమయము లేదు, కుటుంబ పరిస్థితులు కూడా అదే స్థితిలో ఉన్నాయి... కుటుంబ విలువలు మారుతున్నాయి. ఆప్యాయత అనురాగాలు సన్నగిల్లుతున్నాయి. పరస్పర అవగాహన అంగీకారం చేజారిపోతున్నాయి. ఇవి అన్నీ కూడా నేటి ప్రపంచంలోని చీకటి పరిస్థితులు,

అందుకే ఫ్రాన్సిస్ పాపుగారు నేటి ప్రపంచంలో పరిస్థితులను, సవాళ్లను, స్థితిగతులను వినూత్నీకరణ లేదా అవగాహన యొక్క అవసరతను గుర్తించి ఒక నూతన ఆలోచనా ధోరణి నడిపించాలన్న దృక్పథంతో, నైతిక ఆత్మీయ, సువార్తపరమైన పరిష్కారాలు ఇవ్వవలసిన బాధ్యత శ్రీసభపై ఉందని గ్రహించి కేవలం క్రైస్తవుడు మాత్రమేకాక యువత్ ప్రపంచము సమస్యలను పరిష్కరించాలన్న ఆయన దృక్పథం ఎంతో అభినందనీయం నాకు ఎంతో ఆనందదాయకం.

నేను చదివిన ఆయన అధికార పత్రాల ద్వారా ఆయన తన మంద కోసం కాకుండా, ప్రపంచము కోసం ఎంతగా తపిస్తున్నారని అర్థం చేసుకున్నాను. ఆయన ప్రపంచవ్యాప్తంగా మాట్లాడిన విషయాలు నాకు బాగా నచ్చాయి. ముఖ్యముగా పర్యావరణంపై, కుటుంబాలు గురించి, మనుషుల మధ్య సంబంధాలు గురించి, ఆయన రాసిన పత్రాలు నాకు ఎంతో ప్రేరణ కలిగించింది. ముఖ్యముగా పరిస్థితులు మారాలంటే ముందు మనం మారాలి అన్న ఆయన నినాదం నాకు నచ్చింది.

కాబట్టి ప్రతి ఒక్కరూ, ప్రతి చదువరి ఆయన లేఖల ద్వారా ప్రేరణ పొందిన మనం, మనం బ్రతకాలి, ఇతరులను కూడా బ్రతికించాలి. కుటుంబాల మధ్య అవగాహన, మనుషుల మధ్య పరస్పర సంబంధాలు, శాంతి, భద్రతలు, దయ చూపించు మానవులుగా బాధ్యతను చూపెట్టాలని, మరి ఈ లేఖలను చదువుతున్న ప్రతి చదవరి, ప్రతి ఒక్కరు కూడా లేఖల ద్వారా ప్రేరణ పొంది, ప్రభు ఇచ్చినటువంటి పిలుపుకు తగిన విధముగా, ప్రభు మెచ్చినటువంటి జీవితాన్ని జీవించాలని నేను మిమ్ము కోరుకుంటూ, విన్న వించుకుంటున్నాను.

# 10. విశ్వాస సిద్ధాంత సభ - శ్రీసభ సాంఘిక నైతిక విశ్వలేఖలు, పత్రాలు

- బ్రదర్ వెలగడ బాలరాజు



**విశ్వాస సిద్ధాంత సభ ఆవిర్భావము**

ఈ విశ్వాస సిద్ధాంత సభ ప్రస్తుత రూపంను ధరించటానికి నాలుగు ఘట్టాలను దాటుకుంటూ వచ్చింది. చరిత్రను పరిశీలించి చూద్దాం. ఈ సభను మొదటిలో ఈ క్రింది విధంగా పిలిచేవారు.

**ఎ) సుప్రీం విశ్వాస సిద్ధాంత పవిత్ర సభగా పిలిచేవారు**

1542వ సంవత్సరం జూలై 21 తేదీన పరిశుద్ధ ఆరవ పౌలు పాపుగారు ఈ సభను స్థాపించారు. ఆ రోజుల్లో కతోలిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అనేక తప్పుడు సిద్ధాంతాలు (Heresies) ప్రభలమయ్యాయి. అందువలన కతోలిక విశ్వాసంను, సరియైన సిద్ధాంతాలను అనగా (Catholic Doctrines)ను కాపాడే మంచి ఉద్దేశ్యంతో, సామాన్య క్రైస్తవులకు సరియైన అవగాహనను కలిగించటానికి ఈ సభ వెలుగులోకి వచ్చింది.

**బి) సుప్రీం పవిత్ర కార్యాలయ సమ్మేళనసభగా పిలిచేవారు**

1908వ సంవత్సరంలో పరిశుద్ధ పదవ భక్తినాధ పాపుగారు ఈ సభ యొక్క పేరును "సార్వభౌమ కార్యాలయ పవిత్రసభగా మార్చారు. ఈ కాలంలో విశ్వాసులు ఈ సభను పవిత్ర కార్యాలయంగా (Holy Office) పిలిచేవారు.

## సి) కతోలిక విశ్వాస సిద్ధాంత పవిత్ర సభగా పిలుపును పొందుట

రెండవ వాటికన్ సమాఖ్య 1965వ సంవత్సరంలో ఈ పేరును పవిత్ర విశ్వాస సిద్ధాంత సభగా పిలిచారు. (Sacred Congregation for the Doctrine of Faith (SCDF). 1983 సంవత్సరంలో శ్రీసభ చట్ట ప్రకారం "పవిత్ర" అనే విశేషణంను తొలిగించారు. ప్రస్తుతం విశ్వాస సిద్ధాంత సభగా (Congregation for the Doctrine of Faith (CDF) ఈ సభ పిలువబడుతుంది. ఇలా ఈ సభ ఈ పేరును స్థిరత్వము చేసుకుంది.

### ప్రధాన కార్యాలయం

ముఖ్య కార్యాలయం వాటికన్ పట్టణంనకు వెలుపలకొద్దిపాటి దూరంలో ఉంది. ఈ కార్యాలయ బృందంగా కార్డినల్స్, మేత్రాణులు, గురువులు, సామాన్య క్రైస్తవ పండితులు, కతోలిక దైవశాస్త్ర చట్ట న్యాయవాదులు సభ్యత్వంను వహిస్తున్నారు. ప్రస్తుతం ముఖ్య నిర్వాహకులుగా కార్డినల్ లూయిస్ ఫెర్రర్ తమ బాధ్యతలను కొనసాగిస్తున్నారు. 2017 సంవత్సరంలో ఫ్రాన్సిస్ పాపుగారు చేత నియమించ బడ్డారు.

### ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశ్యము

- కతోలిక విశ్వాస సిద్ధాంతమును వ్యతిరేక తప్పుడు సిద్ధాంతాలనుండి కాపాడుట
- సరియైన సిద్ధాంతాలపై సామాన్య క్రైస్తవులకు చక్కని అవగాహన కలిగించటం, ఈ సిద్ధాంతాలను వ్యాపింప చేయుట
- కతోలిక క్రైస్తవ సాంప్రదాయ సంపదను మారుతున్న మార్పులనుండి కాపాడుట

## Roman Curial Structure: కతోలిక పరిపాలనా యంత్రాంగము

జగద్గురువుని పరిపాలనా శాఖలుగా పది శాఖలు ఉన్నాయి. వాటిలో ముఖ్య పాత్ర వహిస్తుంది మన చర్చించే విశ్వాస సిద్ధాంత సభ. ఈ శాఖలను Dicasteries లేదా Congregations అంటారు. వాటి పేర్లును చూద్దాం.

1. విశ్వాస సిద్ధాంత సభ
2. తూర్పు ప్రాంత శ్రీసభలు
3. దైవిక ఆరాధన, దివ్య సంస్కారాల కొరకు సభ
4. పునీత పట్ట ఇవ్వటానికి నియమింపబడిన సభ
5. మేత్రాణుల కోసం కేటాయించిన సభ
6. సువార్త వ్యాప్తికై నియమించిన సభ
7. గురువుల కొరకు నియమించిన సభ
8. పవిత్రము చేయబడిన జీవిత సంస్థల సభ
9. కతోలిక విద్యారంగ సభ
10. సామాన్య క్రైస్తవుల కుటుంబముల కొరకు నియమించిన సభ.

### 1. Quaestio de Aborto - Declaration on Procured abortion: ఉద్దేశ పూర్వకమైన గర్భస్రావంపై అధికార పత్రం

ఈ అధికార పత్రంను నవంబరు 18న, 1974వ సంవత్సరంలో విడుదల చేశారు. ఈ అధికార పత్రంను ఏ సందర్భంలో వ్రాసారో తెలుసుకోబోయే ముందు అసలు ఈ “గర్భస్రావం” (అబార్షన్) అంటే ఏమిటో తెలుసుకుందాము.

### గర్భస్రావం

గర్భధారణ తర్వాత కాన్పయ్యేలోపు పిండంలో ఏ కారణాలతోనయినా నిలబడకుండా వెలుపలికి పడిపోవడాన్ని గర్భస్రావం అంటారు. గర్భంలో పెరుగుతున్న పిండను కావాలని ఉద్దేశ్యంతో చనిపోయేటట్లు చేస్తే అది ఉద్దేశపూర్వక గర్భస్రావం అవుతుంది.

### చారిత్రక నేపథ్యం

చరిత్రను గమనిస్తే ఉద్యేశపూర్వకంగా జరిగే గర్భస్రావంను గూర్చి ప్రపంచంలో దీనిపట్ల వైఖరి ప్రజలను కదిలించి వేసింది. ఈ చర్యను చట్టబద్ధం చేయటం, ప్రజలు స్వేచ్ఛ అంటూ విచ్ఛలవిడిగా ప్రవర్తించుట, ప్రపంచంలో కొన్ని ప్రముఖ

ప్రభుత్వాలు సైతం ఈ చర్యను సరళీకృతం చేయటం వలన ప్రజలు కలతకు గురి అయ్యారు. మానవ జీవితం, విలువలు సమాజంలో ఒక ప్రశ్నరార్థకంగా మారింది. గర్భస్రావం చేస్తే తప్పేంటి? అనే బుద్ధితో కొందరు వాదించుట మొదలు పెట్టారు. గర్భస్రావం చేయుట అనేది తల్లి వ్యక్తిగత స్వేచ్ఛతో ముడిపడి వుంది అని చెప్పుకొందురు.

ఇటువంటి సందర్భంలో ప్రపంచ దేశాలలో ప్రసిద్ధిగాంచిన అమెరికా దేశంలో 1973లో సుప్రీం కోర్టులో ఒకకేసుదాఖలైంది. విస్తృతమౌతున్న గర్భస్రావన ప్రక్రియను అమెరికా చట్టబద్ధం చేసింది. అందువలన అన్ని దేశాలలో కూడా ఈ విషయం ఒక చర్చనీయాంశంగా మారింది.

ఈ తరుణంలో "కతోలిక విశ్వాస సిద్ధాంత సభ" ఈ గర్భస్రావం సమస్యపై తన యొక్క స్పంధనను తెలుపుతూ ప్రిఫెక్ట్ ఫ్రాన్సీస్కస్, ఆర్చిబిషప్ హీర్నియస్ హమర్ మార్గదర్శకత్వంలో ఈ అధికార పత్రంను దృవీకరించారు.

**ఈ లేఖలు పొందు పరచిన అంశాలు**

మానవ జీవితం, దాని మనుగడ, దాని గొప్పతనం చాలా విలువ కలిగి ఉంటాయి. అటువంటి జీవితంను భంగపరచే ఏ చర్యనైనగాని శ్రీసభ సహించదు. కారణం, క్రీస్తుప్రభువు సాక్షాత్తూ దేవుడై ఉండి కూడా మానవుడుగా మన మధ్య అవతరించి, మనలో ఒక సాధారణ సహోదరుడుగా జీవించి, జీవితం యొక్క విలువను తెలియజేసారు. ఆ విలువలనే శ్రీసభ బోధిస్తుంది కాబట్టి.

అందుకే చాలామంది క్రైస్తవులు, వైద్యులు, తల్లిదండ్రుల సంఘాలు, పెద్ద ఉద్యోగ స్థాయిలో వ్యక్తులు గర్భస్రావంనకు వ్యతిరేకతను తెలిపారు. వివిధ మేత్రాణులు విశ్వాస సిద్ధాంతాలను తమ ప్రజలకు తెలియజేస్తూ, మానవ జీవితంను గౌరవించి, కాపాడాల్సిన బాధ్యతను అందరూ గుర్తించాలి అని ఎరుక పరిచారు.

**విశ్వాసంకోణం**

"నేను నిన్ను గర్భంలో రూపొందించేముందు నాకు నీవు తెలుసు. నీవు పుట్టకమునుపే నిన్ను అభిషేకించితిని"

"మృత్యువును దేవుడు కలిగింపలేదు. ప్రాణులు చనిపోవుటను చూచి అతడు సంతసింపడు" సొలొమోను జ్ఞానగ్రంథం 1:13.

"ఇప్పుడు మానవ జాతిని కలిగింతుము. మానవుడు మమ్ము పోలి మావలె ఉండును" ఆదికాండం 1:26

ఈవిధంగా పరిశుద్ధగ్రంథం జీవంను హరించకూడదు దానిని దేవుడు అనుగ్రహించారు. కాబట్టి అందరూ దానిని గౌరవించాలి. అని ఈ లేఖ చెబుతుంది. తెర్టూలియన్ ఈ జన్మను ఆటంకపరిస్తే, హత్యకు పూనుకొనుట అని అంటారు. 5వ స్టెఫెనుపాపుగారు ఎవరైతే గర్భస్రావం చేస్తారో వారు హంతకులని అంటారు. పునీత తోమస్ అక్వినాస్‌గారు "గర్భస్రావం అనేది ప్రకృతికి విరుద్ధం. చావైన పాపం. అందువలన ఈ అధికార పత్రం మానవ జీవితం గర్భధారణ సమయం నుండి చనిపోయినంతవరకు దానిని గౌరవించాలి, కాపాడలని బోధిస్తుంది.

## హేతుకోణం: Reasoning

మానవ జీవితం పట్ల గౌరవం, బాధ్యత కలిగి జీవించటం అందరి కర్తవ్యంగా భావించాలి. ప్రతి మనిషికి హేతువు, ఆలోచన శక్తి ఉంటుంది. ఆలోచన ద్వారా ఏది మంచి ఏది చెడు అని తెలుసుకోగల సామర్థ్యంను దేవుడు అందరికి ఇచ్చారు. ప్రతి వ్యక్తికి ఆధ్యాత్మిక శక్తిగల మనోసాక్షి (Conscience) ఉంటుంది. అది దేవునితో మనలను ఐక్యపరచటానికి సహాయపడుతుంది. మనిషి సంఘంపట్ల బాధ్యతకు జ్ఞానం, హేతువు ఉపయోగపడతాయి. అందవలన ఈ సామర్థ్యంను ఉపయోగించి మానవ హక్కులను, బాధ్యతలను కాపాడాలి అని ఈ లేఖ బోధిస్తుంది.

## నైతిక, చట్టబద్ధమైన కోణం

గర్భస్రావం ఎంతవరకు సమంజసం అనే విషయంపై చాలా వరకు న్యాయస్థానాల్లో వాదోపవాదాలు జరిగాయి. చాలా దేశాలు తమ వ్యక్తిగత నిర్ణయాలకు, నైతిక ఆలోచనకు విడిచి పెట్టారు. కాని శ్రీసభ మాత్రం గర్భస్రావంను ఖండించి. నైతికంగా బిడ్డ జీవితం ముఖ్యం. ప్రాణంను హరించే హక్కు ఎవరికి లేదు. బలహీన ప్రాణిని కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. చట్టం యొక్క

పని ప్రతి విషయంను శాసనం చేయుటకాదు కాని దాని పర్యసానం గమనించి ముందుకు పోవాలి. చట్టం యొక్క పని సమాజంను మెరుగైన స్థానంలో ఉంచాలి. దానికి తగిన చర్యలు కూడా తీసుకోవాలి. ఈవిధంగా ఈ లోకంలోనికి ప్రవేశిస్తున్నా ప్రతి నూతన శిశువుకు స్వాగతం పలకాలి అని లేఖ బోధిస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంను దుర్వినియోగం చేయుటకాదు కాని గర్భస్రావం జరగకుండా రక్షించే లాగున చేయాలి అని ఈ లేఖ బోధిస్తుంది.

**భారతదేశ పరిస్థితులకు ఎంతవరకు ఈ లేఖ సమయోచితం**

- 2017–2018 సంవత్సరాలలో మన దేశం కోల్పోయిన ఆడ శిశువుల సంఖ్య సుమారు 7 కోట్లు అని అంచనా (సాక్షి దిన పత్రిక, మార్చి 3, 2019)
- కాన్పులో అమ్మాయి ఉందని గర్భాన్ని తీసివేసుకున్న వారి సంఖ్య దాదాపు 2.5 కోట్లు.
- స్కానింగ్ సెంటర్ల ద్వారా పిండం ఆరోగ్యంగా ఉందా లేదా అని తగిన చర్యలు తీసుకోవటానికి ముందు జ్ఞానం.
- కానీ ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పిండం అబ్బాయా లేక అమ్మాయా తేలడం ముఖ్యం అయిపోయి, అమ్మాయి అయితే గర్భం తీసేసుకుంటున్నారు.
- లింగ నిర్ధారణ పరీక్ష ఫలితం విచక్షణ లేకుండా దేశంలో కోట్లాది గర్భస్రావాలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి. ఇవన్నీ ఆడ శిశువును వద్దనుకున్నవే.

ఈ విధంగా గర్భస్రావాల వలన మరణిస్తోన్న వారు అసంఖ్యాకులు. అభం శుభం ఎరుగని శిశువుల ప్రాణాలు కాపాడటం ప్రభుత్వ పవిత్ర ధర్మం అని శ్రీసభ తెలియజేస్తుంది.

## 2. Haec Sacra Congregatio - Steritization in the Catholic Hospitals: కతోలిక వైద్యశాలలో సంతాన నిరోధక శస్త్ర చికిత్స

ఈ అధికార పత్రంను మార్చి 13న 1975వ సంవత్సరంలో విడుదల చేసారు. ఈ అధికార పత్రంను ఏ సందర్భంలో వ్రాసారో తెలుసుకోబోయే ముందు అసలు సంతాన నిరోధక శస్త్ర చికిత్స అంటే ఏమిటో తెలుసుకుందాం.

## సంతాన నిరోధక శస్త్ర చికిత్స

సంతానం పొందకుండా చేసే శస్త్ర చికిత్సయే సంతాన నిరోధకశస్త్ర చికిత్స అంటారు. ఇది మగ, ఆడవారిలో కూడా చేయవచ్చును. ఈ శస్త్ర చికిత్స శాశ్వతంగా పిల్లలను పుట్టకండా చేస్తుంది. అదేవిధంగా కాల పరిమితికి అనుగుణంగా కూడా చేయవచ్చు. పురుషుల్లో ఈ చికిత్సను "వంధ్యాకరణ చికిత్స" (vasectomy) అని, ఆడవారిలో చేస్తే "అండ వాహికాచ్ఛేదనం" (tubectomy) అని అంటారు. ఈ విశ్వలేఖను వ్రాయుటకు గల చరిత్రను చూద్దాం.

### చారిత్రక నేపథ్యం

సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది, వైద్య రంగంలో అభివృద్ధి పెరిగింది. ప్రపంచంలో ఉన్న వరనలుకంటే జనాభా ఇంకా వేగంగా పెరగటం ప్రారంభమైంది. అందువలన ప్రభుత్వాలకు ఒక సవాళ్ళు ఎదురైంది. జనాభాకు తగిన వనరులు కొరత ఏర్పడింది.

ఈ క్రమంలో వైద్యులంతా జనాభా నియంత్రణకు కావల్సిన నూతన పద్ధతులు గూర్చి అన్వేషించటం, నూతన ఔషదాలు కనుగొనుట ఆరంభించారు. ఈ పరిస్థితుల్లో 1960 వ సంవత్సరంలో ఆంగ్లికన్ చర్చి. జనన నియంత్రణ పద్ధతులకు అనుమతిచ్చింది. మరి ఈ పరిస్థితుల్లో ఈ విశ్వాస సిద్ధాంతసభ తన లేఖ ద్వారా వైద్యశాలలో ఉన్న కతోలికులు ఏవిధంగా ప్రవర్తించాలో స్పష్టం చేసింది. ముఖ్యంగా ఈ సంతాన నిరోధక శస్త్ర చికిత్స కతోలిక ఆసుపత్రులలో ఎందుకు చేయకూడదు అన్న విషయంపై ఈ సభ స్పందించింది. ఆ కారణంగా ఈ విశ్వలేఖను మార్చి 13న 1975వ సంవత్సరంలో విడుదల చేశారు.

### పొందుపరిచిన నైతిక అంశాలు

ఏ విధమైన సంతాన నిరోధక శస్త్ర చికిత్స ప్రత్యక్షంగా గాని మరి పరోక్షంగా గాని ఈ పనికి పూనుకోకూడదు అని 12వ భక్తినాథ పాపుగారు చెప్పారు. ఎందుకంటే ఈ కార్యం శ్రీసభకు పూర్తిగా విరుద్ధం, నిషేదం. మంచి ఉద్దేశ్యంతో ఇతరుల బాగోగులకోసం ఈ సంతాన నిరోధక శస్త్ర చికిత్స చేయకూడదు. ఎందుకంటే సృష్టిధర్మంకు ఈ పని విరుద్ధమౌతుంది.

- ఏ ప్రభుత్వం, అధికారులు ఈ సంతాన నిరోధక శస్త్ర చకిత్సను సరే అని సమర్థించకూడదు కారణం మానవ గౌరవం, గొప్పతనం భంగమౌతుంది. ఎందుకంటే మానవుడు తాను పొందిన లైంగిక తత్వానికి విరుద్ధంగా ఈ కార్యం పనిచేస్తుంది.

- కతోలిక వైద్యశాలలో ఈ చర్య పూర్తిగా నిషేదం. ఈ పనికి సహకరించినగాని వారు నేరస్తులు అవుతారు. ఆరవ పౌలు పాపుగారు బైబిల్ గ్రంథ ఆధారంగా ఆదిలో "దేవుడు వారిని దీవించి బిడ్డలను పెక్కుమందిని కని వృద్ధి చెందుడు. భూమండలమందంతటను నివసించి, దానిని వశం చేసుకొనుడు" అని చెప్పారు. వివాహం అనేది భార్య భర్తలమధ్య అన్యోన్య ప్రేమ, ఆ ప్రేమకు ప్రతీకలే బిడ్డలు అంతేగాని కేవలం శారీరకమైన, లైంగిక వాంఛలకు కాదు వివాహం అని ఈ సభ చెప్పింది. సహజ సిద్ధమైన కుటుంబ నియంత్రణ పద్ధతులను ఈ శ్రీసభ ప్రోత్సహిస్తుంది.

**భారతదేశ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు**

- భారతదేశం జనాభా చాలా ఎక్కువ అందువలన ప్రభుత్వ నిబంధన మేరకు 1975, 1977లో ఈ సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చాలా జరిగాయి.

- గతంలో సుప్రీంకోర్టులో మాస్ స్టెరిలైజేషన్ మీద ఒక కేసు రావటం వలన ఈ సామూహిక చర్యను నిషేదించింది. చత్తీస్‌గడ్‌లో 2014లో 13 మంది మహిళలు మరణించారు.

- అందువలన ఈ లేఖ మన దేశంనకు చాలా ఉపయోగం, భవిష్యత్తు కాపాడాలి అంటే ఇటువంటి నైతిక విలువలు దెబ్బతీసే పనులు చేయకూడదు.

- ఈ లేఖ లైంగికతపై ప్రజలకు పరిజ్ఞానం పెంచమని ప్రబోధిస్తుంది.

## 3. Personae Humanae, Human Person: మానవుడు

ఈ అధికార పత్రంను 1975వ సంవత్సరంలో 29న విశ్వాస సిద్ధాంత సభ మానవ లైంగిక నీతి శాస్త్రం గూర్చి వివరిస్తూ విడుదల చేసింది.

చారిత్రాత్మక నేపథ్యం: మానవ లైంగిక అనేది అత్యంత పవిత్రమైనది, దాని గొప్పతనంను అందరూ గ్రహించి కాపాడాలని ఈ లేఖ ప్రపంచంనకు బోధించింది. నిజానికి లైంగికత అనేది ఒక మానసిక, ఆధ్యాత్మిక, జీవంనకు ఆధారంగా పేర్కొనబడింది. ఒక మనిషి సంపూర్ణ మానవుడు కావాలంటే స్త్రీ, పురుషుడు వివాహంద్వారా సమ్మేళనం అవుతారు. తద్వారా ఒక సంపూర్ణత కలిగిన సమాజం ఏర్పడితుంది. పరిశుద్ధమైన లైంగికత అనే అంశంను పుస్తకాల్లోను, దినపత్రికల్లో, మీడియాలో ఈ రోజుల్లో ఎక్కువగా చూస్తున్నాం. అందువలన ఈ లైంగికతను తప్పుడుగా అర్థం చేసుకోవడం జరుగుతుంది. లైంగికత అనేది ఒక వినోదానికే అని తప్పుగా అర్థంగా చేసుకోకూడదు. ఈ అధికార పత్రంలో కొన్ని కీలకమైన అంశాలను తెలియజేస్తారు.

**పొందుపరచిన అంశాలు**

ఈ అధికార పత్రంలో చాలా కీలకమైన అంశాలను పొందుపరిచారు. వాటిలో కొన్నింటిని చూద్దాం. క్రైస్తవ విలువలకు, నైతిక విలువలకు విరుద్ధంగా ఉన్న అంశాలు క్రైస్తవులపై ప్రభావం చూపకుండా, విశ్వాసులను జాగరూకులై ఉండాలని ఈ లేఖ హెచ్చరిస్తోంది.

పెరుగుతున్న లైంగికతపై గల ఆసక్తి, దురదృష్టవశాత్తు, మీడియా, వినోదం అంటూ లైంగికత గొప్పతనంను దెబ్బతీస్తుంది. దీని కారణంగా కొత్త సమస్యలు వస్తున్నాయి. ఈ ప్రయత్నంలో శ్రీసభ లైంగికత విలువలను సరిచేసి, సమాజంను మంచి మార్గంలో నడిపిస్తుంది.

మొదటిగా వివాహంనకు ముందే లైంగిక సంబంధం గూర్చి మాట్లాడుతుంది. దీనిని ఆంగ్లంలో (Premarital) అంటాం. జరుగుతున్న అభివృద్ధిలో ప్రజలు ఒక క్రొత్త ధరణిపై తమ ఆసక్తిని తెలుపుతున్నారు. కాని ఈ చర్యను విశ్వాస సిద్ధాంత సభ ఖండించింది. ఎందుకంటే లైంగిక సంపర్కం పవిత్రమైనదని, అది వివాహం తరువాతనే జరగాలని శ్రీసభ బోధిస్తుంది. కారణం వివాహంను, లైంగిక సంప్కరంను విడదీయలేము. కనుక వివాహంను అందరూ గౌరవించాలి అని ఈ సభ బోధిస్తుంది.

రెండవదిగా స్వలింగ సంపర్కం (Homosexuality) గూర్చి మాట్లాడుతూ ఈ చర్య సృష్టికి విరుద్దం, అనైతికం, వివాహంనకు వ్యతిరేకం అని చెబుతుంది. కనుక ప్రభుత్వం ఈ స్వలింగ సంపర్కం చేయకూడదు అని చెబుతూ అలాచేస్తే తప్పు అంటుంది. ఈ చర్యను శ్రీసభ ఖండిస్తుంది.

**మూడవదిగా హస్త ప్రయోగం: Masturbation**

హస్తప్రయోగం అనైతికం అని ఈ అధికార పత్రం తీవ్రంగా ఖండిస్తుంది. మానవశరీరంపైన, మానసిక వికాసం యొక్క సహజ ప్రక్రియను దెబ్బతీస్తుంది. వివాహనంకు వెలుపల ఎటువంటి లైంగిక చర్యయైన తప్పు అని చట్ట విరుద్దం అని ఈ పత్రం చెబుతుంది. వివాహం తరువాత జరగవలసిన కార్యంను వ్యక్తిగతంగా ఒక వ్యక్తి తన స్వార్థంనకు, లైంగిక కోరికను తీర్చుకోవటం కోసం చేయకూడదు అది నేరంగా ఈ లేఖ చెబుతుంది.

**భారతదేశ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు**

మనదేశంలో వివాహంనకు ముందే లైంగిక సంపర్కం అనేది చాలా ప్రబలమై పోయింది. మేము కాబోయే దంపతులము కాబట్టి ఈ చర్య చేయవచ్చుగదా అనే విధంగా మాట్లాడుతున్నారు. కాని ఈ చర్య సరియైనది కాదు అని ఈ విశ్వాస సిద్ధాంతసభ తెలియజేస్తుంది. ఇటువంటి సంఘటనలు చాలా ఎక్కువ అందుకే వివాహాలు అయిన కొద్ది రోజులకే ఈ బంధం విచ్ఛిన్నమై పోతున్నాయి. ఉదాహరణకు విడాకుల సమస్య. మన దేశంలో కూడా స్వలింగ లైంగికత ఎక్కువ అవటం మనం దినపత్రికల్లో చూస్తున్నాం. ఇవి చట్ట విరుద్ధం, మగ, ఆడ, ప్రేమబంధంనకు వ్యతిరేకం, సృష్టి ధర్మమునకు విరుద్ధం అని ఈ సభ బోధిస్తుంది.

**4. Iura et bona - Euthansia: అనాయాస మరణం – సుఖమరణం**

ఈ అధికార పత్రంను విశ్వాస సిద్ధాంత సభ మార్చి 5వ తేదీన 1980వ సంవత్సరంలో "అనాయాస మరణం – సుఖ మరణంను ఉద్దేశించి తన ప్రజలకు బోధింప విడుదల చేసింది.

## అనాయాస మరణం

ఒక రోగి యొక్క జీవితం సాధారణమైన సహజ పద్ధతిలో కాకుండా మరణంను ముందుగానే ఉద్దేశించి వైద్యులుగాని, ఏ వ్యక్తియైనగాని రోగి ప్రాణంను ముగించటాన్ని అనాయాస మరణం అంటారు. దీని ఉద్దేశం రోగిని భరించలేని బాధనుండి ఉపశమనంను పొంద ప్రయత్నించి మరణింప చేయుట.

## చారిత్రక నేపథ్యం

తిరుసభ విశ్లేషించిన అనేక విషయాల్లో ఈ అనాయాస మరణం అంశం ఒకటి. రెండవవాటికన్ (Ecumenical) సమావేశంలో తిరుసభ మానవ జీవితంను గూర్చి దాని ప్రాముఖ్యతను గూర్చి చెబుతూ ప్రత్యేకంగా మానవ జీవితం గూర్చి ఈ లేఖ వివరించింది. ఈ తరుణంలో మానవ జీవితంనకు వ్యతిరేకంగా ఉన్న అనేక నేరాలను ఖండిస్తూ, జీవితం యొక్క గొప్పతనంను ఈ అధికార పత్రం తన ప్రజలకు అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో ఈ అధికార పత్రంను వివరిస్తూ వ్రాసింది. ఈ సందర్భంలో హత్య, జాతి, సంహరణ, గర్భస్రావం, సుఖ మరణంను, ఆత్మ హత్యను ఈ సభ ఖండించింది.

## పొందు పరచిన అంశాలు

నేటి కాలంలో వైద్యరంగంలో అభివృద్ధి చెందుట వలన, సులువైన పద్ధతులు కనిపెట్టుట వలన రోగి తన బాధనుండి విముక్తి పొందుటకు సులువైన మార్గంగా ఈ అనాయాస మరణం ఎంచుకుంటున్నారు. ఇది సరియైన ఆలోచన, పరిష్కారం కాదు అని ఈ విశ్వాస సిద్ధాంత సభ తెలియజేస్తుంది.

ముఖ్యంగా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, అసాధారణ పిల్లలు, బుద్ధి వికాసం లేని వారిని కుటుంబనకు, సమాజంనకు భారంగా భావించి కరుణ చూపి మరణింప (Mercy killing) చేస్తున్నారు. ఈ ధోరణి ఘోరం అని ఈ సభ బోధిస్తుంది.

విశ్వాస సిద్దాంత సభ ఈ విధంగా చెబుతుంది, అమాయక వ్యక్తులను ఏ ఉద్దేశ్యంతో కూడా మరణింప చేయకూడదు. అది గర్భంలోని పిండంనుగాని, చిన్న పిల్లలనుగాని, యువకులనుగాని, వృద్ధులనుగాని, వ్యాధిగ్రస్తులనుగాని మరణింప చేయకూడదు.

ఏ ప్రభుత్వం ఈ అనాయాస మరణంను చట్టబద్ధం చేయకూడదు. కారణం ప్రతి మనిషి దైవ నిర్ణయంనకు కట్టుబడి జీవించాలని, మానవ గౌరవం కాపాడాలని ఈ లేఖ తెలియజేస్తుంది.

భరించరాని బాధతో ఉన్న రోగికి మరణమే మార్గంగా చెప్పకూడదు, వారికి తగిన ప్రేమ, ఆదరణ చూపించాలని శ్రీసభ చెబుతుంది. సరియైన మందులు ఇవ్వాలి. దైవ సహాయంనకై ప్రార్థించాలి. అంతేగాని మరణమే శరణంగా సలహా ఇవ్వకూడదు.

ముఖ్యంగా క్రైస్తవులకు శ్రమలు, బాధలు అనేవి జీవితంనకు ప్రత్యేక అర్థం ఇస్తాయి. కారణం దేవుని కుమారుడైన క్రీస్తు ప్రభువే దీనికి ఆదర్శం. శ్రమలు బాధలు క్రైస్తవ జీవితంలో భాగం.

యేసుక్రీస్తు మానవాళి రక్షణకొరకు అనేక శ్రమలు పడి, సిలువలో తన ప్రాణంను మనకోసం ధారవోసారు. కనుక మనం ఆయన శ్రమలలో పాలుపంచుకొనుట అదృష్టంగా భావించాలేగాని సుఖ మరణంను ఎంచుకోకూడదు.

అందుకే వాటికన్ మహాసభలు అధికార పత్రం "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" అను పత్రంలో 18వ సంఖ్యలో "మరణం ఒక పరమ రహస్యం"గా తెలియజేసింది.

అందుకే "సత్యోపదేశం సంఖ్య 2276"లో దుర్భర జీవులు, బలహీనులు ప్రత్యేక గౌరవానికి అర్హులు. అనారోగ్యంతో, అంగ వైకల్యంతో జీవించే వారిని సాధ్యమైనంత సాధారణ జీవితం జీవించేలా సాయం అందించాలి అని చెబుతుంది.

**భారతదేశ పరిస్థితులకు సమయోచితమైన అంశాలు**

మన దేశంనకు ఈ అధికార పత్రం చాలా ఉపయోగం. మన దేశంలో సుఖ మరణాలు చాలా జరుగుతున్నాయి. కొందరు ఉద్దేశ్య పూర్వకంగా రోగులను, వృద్ధులను శారీరకంగా, మానసికంగా చంపేస్తున్నారు. కారణం పేదరికం, ఆర్థిక వనరుల లోటు. వారు దేవుని సహాయం కోసం అర్థించాలి, ఆధారపడాలని ఈ లేఖ మనకు చెబుతుంది.

మన దేశంలో ఈ మధ్యకాలంలో వృద్ధుల ఆశ్రమాలు ఎక్కువైనాయి. పిల్లలు తల్లిదండ్రులను రోడ్లపై, ఈ ఆశ్రమాలకు పంపిస్తున్నారు. అందువలన తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత పిల్లలదేనని ఈ లేఖ వెల్లడిస్తుంది. చివరిగా (ఆది 3:17-19)లో మానవుడు మట్టిలో కలిసిపోవు వరకు కష్టపడాలే గాని కష్టాలు వచ్చినపుడు కాటికి పోవు ఆలోచన చేయకూడదు అని ఈ లేఖ తెలియజేస్తుంది. మానవ జీవితంలో దేవున్ని ఎందుకు మహిమ పరచాలి?


"మానవ జీవితం - మహా జీవితం"
మానవ జీవితం - మహా హోమం
మానవ జీవితం - మహా రహస్యం
మానవ జీవితాన్ని అర్థం చేసుకోవాలిగాని, వ్యర్థం చేసుకోకూడదు"

**ముగింపు**

"దేవుడైన యావే నేల మట్టి కొంత తీసికొని దాని నుండి మానవుని చేసెను. అతని ముక్కు రంధ్రంలో ప్రాణ వాయువును ఊదెను. మానవుడు జీవంగల వాడయ్యెను" (ఆది 2:7)

ప్రతి వ్యక్తి దేవుని పోలిక అతడు ఏ సంఘంనకు, ప్రాంతంనకు, దేశంనకు చెందిన గాని మనిషిని మనిషిగా చూడటం గుర్తించాలి. జీవితంనకు తగిన గౌరవం ఇవ్వాలి. ఈవిధంగా మనిషి సంఘంలో ఏవిధంగా జీవించాలి, బాధ్యత కలిగి ఇతరలతో నడుచుకోవాలో విశ్వశ్రీసభ తన విశ్వాస సిద్ధాంత సభ ద్వారా ఈ అధికార పత్రాల ద్వారా మానవాళిని ఆహ్వానిస్తున్నాయి.

అందువలన చివరిగా క్రీస్తు ప్రభువు మాటల్లో "నిన్ను నీవు ప్రేమించుకొనినట్లే నీ తోటి వారిని ప్రేమించు" అన్న విషయంను మనస్సులో మరియతల్లి మాదిరిగా పదిలం చేసి మననం చేద్దాం, సంఘాభివృద్ధికి దోహద పడదాం.


Popes and Number of Encyclicals Since Leo XIII
90
16
12
34
42
8
7
0
14
3
3
Leo XIII 1878-1903
St. Pius X '03-'14
Benedict XV '14-'22
Pius XI '22-'39
Pius XII '39-'58
St. John XXIII '58-'63
Paul VI '63-'78
John Paul I 1978
St. John Paul II '78–2005
Benedict XVI '05-'13
Francis '13 – present




**భక్త యోహాను ప్రచురణలు**

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం

రామంతపురం, హైదరాబాదు - 500 013. ఫోన్ : 040-27201427, 27200370

e-mail: stjohnshyd2@gmail.com | www.stjohnseminaryhyd.org

Printed at : Jeevan Institute of Printing